కన్యాశుల్కము

హాస్యరసప్రధానమగు నాటకము

9055

శ్రీ శ్రీ శ్రీ హర్ హైనెస్

ది మహారాజ కుమారికా సాహేబా

ఆఫ్ విజయనగరం మహారాజీ ఆఫ్ మాధోగడ్, రీవా,

సర్కార్‌వారి భృత్యుడగు,

గురజాడ అప్పారావుగారిచే

రచింపబడినది

ప్రచురణ:

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు.

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

1947

రిజిష్టర్డు

వెల రు 1—12—0

హెచ్చరిక

ఈ "కన్యాశుల్కము" అను నాటకముయొక్క శాశ్వత ప్రింటింగు హక్కు స్టేజి హక్కు పూర్తిగా మాకు చెందియున్నది. కాబట్టి మా లిఖితరూపకమైన అనుమతిని పొందనివారు యీనాటకమును ప్రదర్శింప గూడదు.

ఇట్లు

కాపైరైటు హక్కుదారులు,

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు,

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాల. రాజమండ్రి. ఇ. జి. 14-1000.

పాత్రలు

1. అగ్నిహోత్రావధానులు—కృష్ణారాయపురం అగ్రహారీకుడు.
2. వెంకమ్మ—అతనిభార్య.
3. బుచ్చమ్మ—పెద్దకూతురు, వితంతువు.
4. సుబ్బమ్మ—రెండవకూతురు.
5. వెంకటేశం—కుమారుడు.
6. కరటకశాస్త్రి—అగ్నిహోత్రావధానులు బావమరది. విజయనగరం సంస్కృత నాటకకంపెనీలో విదూషకుడు.
7. కరటకశాస్త్రియొక్క శిష్యుడు, పెళ్ళికూతురువేషము, డాన్సరివేషము వేయును.
8. లుబ్ధావధానులు—రామచంద్రపురం అగ్రహారీకుడు.
9. మీనాక్షి—అతనికుమార్తె వితంతువు.
10. రామప్పంతులు—రామచంద్రపురం అగ్రహారం కరణం.
11. గిరీశం—లుబ్ధావధానులుపినతల్లికొడుకు. వెంకటేశముకు చదువు చెప్పుఅయ్యవారు
12. సోజన్యారావుపంతులు—వకీలు.
13. భీమారావుపంతులు—ప్లీడరు.
14. నాయుడు—ప్రైవేటు వకీలు.
15. పూజారి గవరయ్య—వైద్యుడు, మాంత్రికుడు.
16. మధురవాణి—వేశ్య.

డిప్టీకలక్టరు, హెడ్‌కనిస్టీబు, హోలిశెట్టి, సిద్ధాంతి, బైరాగి, దుకాణదారు, గ్రామమునసబు, హవల్దారు, యోగిని, లుబ్ధావధానులుయొక్క నౌకరు, అసిరిగాడు, మనవాళ్ళయ్య, పీరేశ.

కళింగరాజ్యములో మాటలాడుకొను కొన్ని మాటలకు అర్థము.

గుంట=ఆడపిల్ల.
పీక=కంఠము.
పేకాట=చీట్లాట.
బుఱ్ఱ=తల.
సాని=వేశ్య.

గర్భవతి

రచయిత : కోపల్లి వేంకట రమణారావుగారు

పుష్పవతియై యింట్లోఁ గూర్చొని, తలిదండ్రులుఁ గుదిర్చిన వరునిఁ జేం చేసికొనక _ రహస్యముగాఁ దానొకనినిఁ బ్రేమించి, వానివలన గర్భముఁ గాంచి యతనినిఁ దక్క_ వేరొక్క_ని నొల్లనని ప్రతినఁబూన్న "చంద్రలేఖ" యను నొక నుం రాంగి కష్టకథ. ఆమె గర్భమును విచ్ఛిన్నముఁ జేసి తను శిష్యుని కిచ్చి వివాహము జేసెదమని సిద్ధాంతిగారు, వారిభార్య నూకమ్మగారు; వీరినిఁ దప్పించుకొనిపోయి తి మనోరథ మీడేర్చుకొనఁదెంచిన చంద్రలేఖ _ ఆమెను వివాహ మాడుటకుఁ దలిదండ్ర లొప్పుకొనక పోయినను, ఆమె సాంగత్యముఁ బాయలేని కమలాకరము _ ఇలు విడి పాతిపోయినతరువాత వారు పడు కష్టనష్టులు _ తనకుఁ బెండ్లి చేసెదమన్న పిల్ల పాత పోయిన నామెను వెదకు వీరంభొట్లు _ సిద్ధాంతిగారి శిష్యుఁడు _ వేరొక వ్యక్తి _ సత్రము నుమాస్తా _ దురాశలు విఫలమనోరథులగుట _ ఎడనెడ తగవులాటలు _ వృథా ప్రలాపములు నవ్వు కలిగింపక మానవు. మీ మెప్పుదును నవ్వునని భీష్మించుకొని కూర్చున్నవారికిఁ గూడ వీరంభొట్లు, సత్రంగుమాస్తా సంభాషణములు గిలిగింతలుకలుగ జేయకమానవు. నిజముగా నిట్టి సాంఘిక నాటక మిదినరకు తెలుగుభాషలో లేదు. విశేష నాట్యకళానుభవము గలిగిన కోపల్లివారి కలమునుండి వెలువడిన సరిక్రొత్త సాంఘిక నాటకము.

వెల రు 1—0—0

వలయువారు :—

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో
రాజమండ్రి.

శ్రీ

కన్యాశుల్కము – ప్రథమాంకము

౧-వ స్థలము : విజయనగరములో బొంకులదిబ్బ.

[గిరీశము ప్రవేశించును.]

గిరీశ — సాయంకాలమైనది. పూటకూళ్ళమ్మగారి సంతలో సామాను కొనితెడతానని నెలరోజులకింపట యిరవైరూపాయలు పట్టుకెళ్ళి డాన్సింగర్లకింద ఖర్చుపెట్టాను, యీవేళ ఉదయం పూటకూళ్ళమ్మకీ నాకూ యుద్ధమైపోయింది బుట్టి బద్దలు కొడదామా అన్నంత కోపం వచ్చింది గాని, పూర్వీచ్చర్డ చెప్పినట్లు పేషెన్సు వుంటేగాని లోకంలో నెగ్గలేం. ఊలా డబ్బులాగేస్తే యిదివరకు ఎన్నిపర్యాయములు పూరుకుందికాను. ఇప్పుడేదో కొంచెం డాన్సింగర్లుమీద ఆచోకీ కట్టినట్టు కనబడుతోంది. ఓర్చలేని వెధవ యెవడైనా చెప్పి వుంటాడు. ఉదయం కథ ఆలోచిస్తే యిటుపైని తిండి పెట్టేట్టు కానరాదు. ఈబ్రూళ్ళో మరి మన పప్పు వుడకదు. ఎటు చూసినా అందరికీ బాకీలే. వెంకటంతులుగారి కోడలికి లవ్ లెటర్ రాసినందుకు యెప్పుడో ఒకప్పుడు సమయం కనిపెట్టి సేహుద్ధి చేస్తారు.

Can love be controll'd by advice?
Will cupid our mothers obey?

శీఘ్రంగా యిక్కణ్ణించి బిచాణా యెత్తివెళ్ళుడమే బుద్ధికి లక్షణం; గాని మధురవాణిని వదలడమంటే యేమి మనస్కరించకుండా వున్నది.

It is women that seduce all mankind.

నేను యేమో ఉద్యోగాలూ ఊళ్ళూ యేలి తనతో వైభవం వెలగిస్తాననేనమ్మకంతో వుంది, పూర్ క్రీచర్!

ఎవరా వస్తున్నది? నా ప్రియశిష్యుడు వెంకటేశ్వర్లులా ఉన్నాడు. ఈవేళ కిస్‌మిస్ శలవులు యిచ్చివుంటారు. పిడివైఖరి చూస్తే పరీక్ష పోలైనట్టు కనబడుతుంది. వీణ్ణి కొంచెం వోదార్చి వీడికి శలవుల్లో చదువుచెప్పే మిషమీద వీడితో పిడివూరికివుడాయిస్తేచాలాచిక్కులవొదుల్తాయి;అట్నుంచినరుక్కురమ్మన్నాడు.

[వెంకటేశం ప్రవేశించును]

యేమివాయ్ మైడియర్ మేక్స్పియర్, ముఖం వేలవేసినావ్ ?

వెంక—ఇక మీరాన్నతో మాట్లాడకండి. మా మాష్టరు మీతో మాట్లాడొద్దన్నాడు మీసావాసం చేయడంచేత నాపరీక్ష పోయిందని అన్నారు.

గిరీ—నాన్సెన్స్, మొదట్నుంచీ నేను ఆనుమ నిన్తూనే ఉన్నాను. నీమాష్టరుకి నన్ను చూస్తే కిట్టదు. అందుచాత నిన్ను పెయిల్ చేశాడుగాని లేపుంటే నువ్వేవిటి ఫెయిల్ కావడవేవిటి ! అతనికీ నాపూ యెందుకు విరోధం వచ్చిందో తెలిసిందా? అతను చెప్పేదంతా తప్పులతడక. అది నేను న్యూస్ పేపర్లో యేశేశాను, అప్పట్నుంచీ నేనంటే వాడికి కడుపుదుకు.

వెంక—మీవల్ల నాకు ఒచ్చినట్లా చుట్టకాల్చడం వొక్కటే పాఠం చెప్పమంటే యెప్పుడు కబుర్లు చెప్పడవేగాని ఒకమారయినా ఒకముక్క చెప్పిన పాపాన్ని పోయినారూ ?

గిరీ—డామిట్. ఇలాటి మాటంటే నాకు కోపం వొస్తుంది. ఇది బేస్ ఇన్గ్రాటి ట్యూడ్. నాతో మాట్లాడడవేగ ఒక ఎడ్యుకేషన్. ఆమాటకొస్తే నీకున్న లాంగ్వేజి నీమాష్టరుకుందీ? వీడో మారియేజి విషయమై, నాచ్చి కొశ్చన్ విషయమై యెన్ని లెక్చర్లు యిచ్చాను! నాదగ్గిర చదువుకున్నవాడు ఒహడూ అప్రయోజకుడు కాలేదు. పూనా డక్కన్ కాలేజీలో నేను చదువుకున్నప్పుడు ది ఇలెవెన్ కాజస్ ఫర్ది డిజనరేషన్ ఆఫ్ ఇండియాను గూర్చి మూడు ఘంటలు ఒక్కబిగిని లెక్చర్ యిచ్చేసరికి ప్రొఫెసర్లు డంగయిపోయినారు. మొన్న బంగాళీవాడు యీవూళ్ళో లెక్చ రిచ్చినప్పుడు ఒకడికైనా నోరు పెగిలిందీ? మనవాళ్ళు వొట్టి వెధవాయలోయ్, చుట్టనేర్పినందుకుథాంక్ చెయ్యక, తప్పు పట్టుతున్నావ్? చుట్టకాల్చడంయొక్క మజా నీకు యింకా బోధపడకపోవడం చాలాఆశ్చర్యంగా ఉంది. చుట్టకాల్చబట్టే కదా దొర్లింత గొప్పవాళ్ళయినారు. చుట్టకాల్చని యింగ్లీషువాణ్ణి చూశావూ? చుట్టపంపిణిమీదనే స్టీమ్‌యంత్రం పగయిరా తెల్లవాడు కనిపెట్టాడు. లేకపోతేవాడికిపట్టుబణ్ణా? శాస్త్రకారుడు యేవన్నాడో చెప్పానే

సూతఉవాచ—క॥ ఖగపతి యమృతము తేగా – భుగభుగమని పొంగి చుక్క భూమిని వ్రాలెన్ – పొగచుట్టయి జన్మించెను – పొగతాగనివాడు దున్నపోతైపుట్టున్॥ ఇది బృహన్నారదీయం నాలుగవ ఆశ్వాసంలో ఉన్నది. అది అలా వుణ్ణీగాని నీఅంత తెలివైన కుఱవాణి ఫెయిల్ చేసినందుకు నీమాష్టరుమీద నావొళ్ళు మహా మండు

తూంది. ఈమాటు వంటరిగా చూసి వొక తడాఖా తీస్తాను. నీవు శలవుల్లో యిక్కడుంటావా వూరికి వెళతావా?

వెంక—వెళ్ళాల్సిందిగాని, ప్యానుకాలేదంటే మాతండ్రి చావకొడతాడు.

గిరీ—ఆగండంత ప్పేఉపాయం నేనెచ్చెబుతాను, నేచెప్పినట్లల్లా వింటానని ప్రమాణం చాస్తావూ?

వెంక—(గిరీశం కాళ్ళుపట్టుకొని) బాళలవు యెప్పుడు తప్పేను? మాతండ్రికి మాచెడ్డ కోపం. ప్యాసు కాలేనంటే యెవిడకలు విరగ్గొడతాడు. (కన్నీరు చేత తుడుచుకొనును.)

గిరీ—దటీజ్ టిరనీ. యిదే బంగాళీయట్టినాడవుతే యేంజాస్తాడో తెలిసిందా? తాత యేది తండ్రియేది కట్టిపట్టుకుని చమ్డాలెక్కగొడతాడు; మీఆగ్రహారకుట్టువాళ్ళు మరియెవళ్ళయినా యీవూళ్ళో చదువుకుంటున్నారా?

వెంక—మరెవళ్ళూ లేరు.

గిరీ—అయితే నేనో ఉపాయం చెపుతానువిను. నేకూడా నీతో మీవూరొచ్చి పరీక్ష, పాసయినావని మీవాళ్ళతో చెబుతాను; అక్కడ నీకు చదువు చెప్పడానికి ఒచ్చానని మీవాళ్ళతోచెప్పు; శలవులాఖర్ని నిన్ను చవునునూక్లల్లో ప్లైక్లాసులో ప్రవేశపెడతాను.

వెంక—మీరేవొస్తేబతికాను మరేవిటి. కిందటిమాటు శలవులికే మాఅమ్మ మిమ్మల్ని తీసుకురమ్మంది.

—ఆల్రైట్ — గాని — నాకిక్కడే చాలాప్రయవశీరములలో నష్టం వస్తుందే — మన నబుగారి పిల్లల్కి శలవుల్లో పాఠాలెచ్చిపెతే ఫిఫ్టీరుపీస్ యిస్తానన్నారు; అయినా నీవిషయవైే యంత లాస్ వచ్చినా నేను కేర్ చెయ్యను. ఒక భయం మాత్రం ఉంది. మీవాళ్ళు బార్బరస్ పీపిల్గదా, నన్ను తిన్నగా ట్రీట్ చేస్తారో, చెయ్యరో, నీవు నన్ను గురించి మీ మదర్తో గట్టిగా రికమెండ్ చెయ్యవలసి వుంటుంది. కొతపుస్తకాలికి వొక్కజాబితారాయి కొంచెండబ్బుచేతిలోవుంటే నేగాని సిగరట్లకి యిబ్బందికలుగుతుంది. నోటుబుక్కుతీసిరాయి. 1 రోయల్ రీడర్, 2 మాన్యూల్ గ్రామర్, 3 గోఖ్లియా మెట్రీ, 4 బాస్ఆల్జీబ్రా, 5 శ్రీనివాస్ యర్ ఆర్డ్ మెటిక్, 6 నలచరిత్ర, 8 రాజశేఖరచరిత్ర, 8 షెసర్డ జనరల్ ఇంగ్లీష్, 9 వెంకటసుబ్బారావు మేడీజీ, యెన్ని పుస్తకాలయినాయి?

వెంక—తొమ్మిది.

—మరొక్కటి రాయి. ఆగ్రక్కడికే పదీఅవుతాయి. కప్పుసామయ్యర్ మేడ్ డిఫికల్ట్ అక్కడికి చాల్ను. మీవాళ్ళుగాని యింగ్లీషు మాట్లాడమన్నట్టాయినా తణుకూ బెణుకూ లేకుండా పుస్తకాల్లో చదువుకున్న ముక్కలు జ్ఞాపకం వున్నంతవరకు

యాకరుపెట్టు. నీదగ్గిర కాపర్సు యేవైనా వున్నవా? నాదగ్గిర కరన్సీనోట్లు వున్నవిగాని మార్చలేదు. పదణాలు పెట్టి ఓశేరు కాఁపిమిఠాయి కొని పట్టుకురా. రాత్రి మరిసేను భోజనం చెయ్యను. మార్కట్టుకి వెళ్ళి బండికుదిర్చి దానిమీద వా ట్రావెలింగ్ బ్రంకువేసి మెట్టుదిగ్గర బండి నిలబెట్టి ఉంచు. ఇక్కడ కొన్ని రావ కార్యాలు చక్కబెట్టుకుని యంతరాత్రికైనా దొచ్చి కల్సుకుంటాను. గోఎట్వన్స్, మైసుడ్ బోయ్. నువ్ బుద్ధిగావుండి చెప్పినమాటల్లా వింటూంటే నిన్ను సురేంద్ర నాథ్ బానర్జీ అంత గొప్పవాణ్ణి చేస్తాను. నేను నీతో వస్తానన్నమాటమాత్రం పిట్ట కైనా తెలియనియ్యొద్దు. జాగ్రత్త. [వెంకటేశం నిష్క్రమించును].

గిరీశం—యీవ్యవహార మెహటి ప్లేసులైంది. ఈరాత్రి మధురవాణికి పార్టింగ్ విజిట్ యివ్వందీ పోకూడదు.

[రాగవరసతో పాడును.]

నీ సైటు నాడిసైటు;
నిన్ను మిన్న
కాన కున్న
క్వీటు రెచడ్ ప్లైటు,
మూనులేని సైటు

[ఒక బంట్రోతు ప్రవేశించును]

బంట్రోతు—నేను పాటిగరాప్పంతులుగారి నౌఖర్నండీ, లెక్క జరూరుగుందండి పాటిగరాప్రుల కరీదు యెంతనే యిప్పించమన్నారండి.

ఫుల్లుమూనులైటటా,
జాసమిన్నుపైటటా,
మూను కన్న
మెల్ల కన్న
నీదు మోము బ్రైటటా,
టా! టా! టా!

బంట్రోతు—యెంతమందిని పంపినా యిచ్చారుకారటండి, నేవాళ్ళలాగూరుకుండే వోణికానండి.

గిరీ—అయ్య కోనేటికి తోవయిజే;

బంట్రోతు—యక్కడి శెవిటిమాలోకం వొచ్చినయ్యా.

గిరీ—కోవటి దుకాణవాఁడి కస్సాబుజ్జోగాని యిటువేపు లేదు.

బంట్రోతు—(గట్టిగా చెవిగ్గని నోరు పెట్టి) పాటిగరాప్రుల కరీదిస్తారా యివ్వరా?

గిరీ—బస, రాధారీబంగారాలాలో చెయ్యొచ్చును.

బంట్రోతు—(మరీగట్టిగా) యూడాదికించటి మీరూ సాన్డీ కలిసితీసుపన్న పోటిగరా పులకరీను మాపంతులు నిలబెట్టి, పుచ్చుకొమ్మన్నాడు.

గిరీ—ఓహో నీవటోయ్, యెవరో అనుకున్నాను. నింపాదిగామాట్లాడు. నింపాదిగా మాట్లాడు. రేపు ఉదయం యెనిమిది ఘంటలకి పూటకూళ్ళమ్మ యింటికి వొస్తే అణాఫయిసల్తో సొమ్మిచ్చేస్తాను. మీపంతులికి స్నేహం మంచీచెడ్డాఅక్కర్లేదూ?

బంట్రోతు—గూటల్తో కార్యంలేదు. మెల్లో శెయ్యెట్టి నిల్సున్నపాటిని పుచ్చుకొమ్మన్నారండి.

గిరీ—పెద్దమనిషివి గదా; నువ్వు తొంచరపడ్డం మంచిదేనా; నీతండ్రి యెంత పెద్ద మనిషి యీచుట్ట చూడు. యంత మజాగా కాల్తుందో. హఁహాఁనా అంటారు చొర్ణం దీన్ని. రేప్పొద్దున్న రా రెండు కట్టలిస్తాను.

బంట్రోతు—శిత్తం సొమ్ముమాపేం శేలనండి.

గిరీ—చెప్పానుకానా? రేప్పొద్దున్న యివ్వకపోతే మాలవాడికొడుకు ఛండాలుడు.

బంట్రోతు—నూలాడికొడుకు శండాలుడు కాకుంటే మరేటండి.

గిరీ—నీకు నమ్మకం చాలకపోతే యిదిగో గాయత్రిపట్టుకు ప్రమాణం చేస్తాను.

బంట్రోతు—శిత్తం, రేపుపొద్దున్న సొమ్మియ్యకపోతే నా అబోరుండవండి.

గిరీ—అహాఁ. నీఅబోరు ఒగాటేనా?

[బంట్రోతు నిష్క్రమించును.]

ఇన్నాళ్ళకి జంఝుప్పోస వినియోగంలోకి వొచ్చింది. ధియాసాఫిస్టును చెప్పినట్లు మన ఓల్కట్టమ్మ ఆన్నిటికీ యేదో ఒహ ప్రయోజనం ఆలోచించే మనవాళ్ళు యేర్పరిచారు. ఆత్మానుభవం అయితేనే గాని తత్వం బోధపడదు. ఈపిశాచాన్ని వొదుల్చుకునేటికి తలప్రాణం తోకొచ్చింది. శిక్షుబుద్ధిః పలాయనం. పెందరాళే యీవూర్నించి వుడాయిస్తేనేగాని ఆబోరు దక్కదు. యిక మధురవాణి యింటికి వెళ్ళదాం. మేక్ హే వైల్డీ సన్ షైన్స్ అన్నాడు.

౩-వ స్థలము : మధురవాణియింట్లో గది

[రామప్పంతులు కుర్చీమీద కూర్చుండును. మధురవాణి యెదుట కూర్చుండును.]

రామ—(జేబులోనుంచి చుట్టతీసి పంటికొనతో కొరికి) పిల్లా, అగ్గిపుల్ల.

మధురవాణి—(అగ్గిపుల్ల వెలిగించి చుట్ట కందించుచుండగా రామప్పంతులు మధురవాణి బుగ్గనుగిల్లును. మధురవాణి చుట్టకాలకుండానే అగ్గిపుల్ల ఠాల్చి యడంగా నిలబడి కోపం కనపర్చుతూ) మొగాడికయినా ఆడదానికయినా నీతి వుండాలి తాకవద్దంటే చెవిని పెట్టరుగదా?

రామ—నిన్ను ఉంచుకోవడానికి అంతా నిశ్చయమయి కేపోనేడో మంచి ముహూర్తం చూసి మావూరు లివతీసుకువెళ్ళడానికి సిద్ధమయ్యుంటే యింకా యెవ్వడో కొనిక్కాక్కా హేగాడి ఆడాలో వున్నానంటూ పాతివ్రత్యం నటిస్తావేమిటి?

మధు—వేశ్య అనగానే అంతమలకానా పంతులుగారూ? సానిదానికి మాత్రం నీతివుండొద్దా? మాపంతులుగార్ని పిలిచి "అయ్యా యిటుపైని మీతోవమీది, నాతోవ నాది" అని తెగతెంపులు చేసుకున్నాకా నేను పరాధీనురాలినే అని యెంచండి మీరు, దెప్పి పొడిచినట్టు ఆయన వైదికమయితేనేమి కిరస్తానం మనిషైతేనేమి పూటకూళ్ళమ్మను వుంచుకుంటేనేమి నన్ను యిన్నాళ్ళూ ఆదుకొన్న రాజు పోషించుకోడా? మీరంతకన్నా రసికులయినా, నామనస్సు మీరు యంత జూరగొన్నా, ఆయనయెడల విశ్వాసం నాకు మట్టుకు వుండొద్దా?

రామి—పెద్దపెద్దమాటలు ప్రయోగిస్తున్నావు! వాడి బతుక్కి వాడితో పూటకూళ్ళమ్మని వుంచుకోడంకూడానా! పూటకూళ్ళమ్మే వాణ్ణి వుంచుకుని యింత గంజి బోస్తూంది.

మధు—అన్యాయం మాటలు ఆడకండి, ఆయన యెంత చదువుకున్నాడు, ఆయనకి యెంత ప్రఖ్యాతివుంది నేడో రేపో గొప్పయుద్యోగం కాసైయ్యింది.

రామ—ఆహహా (నవ్వుతూ) యెం పెత్తనమ్మకం! నీవు సానివాళ్ళలో తప్పపుట్టావు. గిరీశం గిరీశంగారు అని పెద్దపేరు పెడతావేవిటి, మావూళ్ళోవున్న లుబ్ధావధాన్లు పింతల్లికొడుక్కాడూ వీడూ! గిల్టడని మేం పిలిచేవాళ్ళం. బొట్లేరు ముక్కులు రెండు నేర్చుకోగానే ఉద్యోగాలే! వాడికల్లా పక్కాటే వుద్యోగం దేవుడు రాశాడు. రేపిలో తెలిసిందా? పూటకూళ్ళమ్మయింట్లో దప్పిక్కి చేరి ఆరపాకికి చెయ్యడం.

మధు—యీమాటలు ఆయన్ని అడుగుదునా?

రామ—తప్పకుండా, కావలిస్తే నేనుచెప్పేననికూడా చెప్పు.

మధు—అయినా ఆయన గుణయోగ్యతలతో నాకేం పని? యేవయినా ఆయనమాకు యజమాని. ఆయనతప్పులు నాకళ్ళకు కనపడవ్.

రామ—ఇయితే ఆతడికి విడాకులు యెప్పుడిస్తావు?

మధు—యిక్కడి రుణాలూ వణాలూ తీర్చుకోడానికి మీరు కలవిచ్చిన రెండు వొంగలూ యిప్పిస్తే యీతక్షణం తెగతెంపులు చేసుకుంటాను.

రాము—అయితే యింవ (టేబులోనుంచి నోట్లు తీసి యిచ్చును. మధురవాణి అందుకొంటుండగా రామప్పంతులు చెయ్యిపట్టి లాగును. మధురవాణి కోపంతో చెయి విడిపించుకుని నోట్లు నేలపాలుచేసి మూర్ఖముగా నిలచుండును.)

మధు—మీతో కాలక్షేపం చెయ్యడం కష్టం. ఒక నిర్ణయంమీద నిలవని మనిషిని యేవఁన్నమ్మను ?

రామ—(నోట్లు యెత్తి) క్షమించు అపరాధం, (నోట్లు చేతి కిచ్చును.) లెక్కపెట్టి చూసుకో.

మధు—ఆమాత్రం మిమ్మల్ని నమ్మకపోతే మీతో రానేరాను. ఇంత రసికులయ్యుండీ నానుడన్ను కనిపెట్టజాలినారుకారు గదా! మీనోట్లు మావద్దనే వుంచండి. నేను డబ్బుకక్కుర్తి మనిషినికాను. (నోట్లు యివ్వబోవును.)

రామ—వొద్దు! వొద్దు! వొద్దు! నీమనసు కనుక్కొండామని అన్నమాటగాని మరొకటి కాదు. గాని, యీగిరీశం గుంటవెధవ, వీడెవడో గొప్పవా డనుకుంటున్నా వేవిఁటి?

మధు—ఆయన్ని నాయెదటతూలాడితే యిగుగో తలుపుతీశాను. విజయం చెయ్యండి. (తలుపుతీసి వకచేత పట్టుకుని రెండవచేత పిలుపుతో పైకి తోపుచూపును.) ఆదుగో గిరీశంగారే వొస్తున్నారు. ఆమాటేదో ఆయన్తోటే చెప్పండి.

రామ—వేళాకోళం ఆడుతున్నావూ ?

గిరీ—(వాకట్లోనుంచి) మైడియర్.

రామ—(ఆత్మగతం) అన్న ! పేళగానివేళొచ్చేదు గాడిదకొడుకు, తంతాడుకాబోలు. యేఁవిటి సాధనం, యీమంచంకిందఁ దూరుదాఁ. (మంచంకిందదూరును.)

[గిరీశం ప్రవేశించును]

గిరీ—వెల్, మైడియర్ ఎంప్రెస్, (బుజమునుమీద తట్టబోవును)

మధు—(ఒసిలి తప్పించుకొని) ముట్టబోకండి.

గిరీ—(నిశ్శాంతపోయి) ఆదేమిటి ఆనిశ్చారం.

మధు—ఆశ్చర్యవిశ్చారం.

గిరీ—(ఆత్మగతం) నేను వుడాయిస్తానని దీనికెలా తెలిసింది చెప్మా! సానివాళ్ళకి కర్ణపిశాచి వుంటుందికాబోలు (పైకి) మైలబడితే స్నానంచేసి వేగిరం రా.

మధు—యిప్పుడేం తొంటర, తలంటుకుంటాను.

రామ—(ఆత్మగతం) సభాష్ యేమి నీతియిన పురుషి యిది! వెధవని ముట్టుకోనివ్వ కుండా యెత్తుయెత్తింది!

గిరీ—మైలాగియిలా మాయింగ్లీషువారికి లక్ష్యంలేదు. యిలారా (దగ్గిరికి చేరును.)

మధు—(వేలు చూపి) అక్కడనే ఆగండి. మీరు కిరస్తానం అయితే కావచ్చును. నేను కిరస్తానం యింకా కాలేదే. మీరు కిరస్తానం అన్నమాట యిప్పుడే ఒకసారు చెప్పగా విన్నాను.

రామ—(తనలో) నేచెప్పేనంటుంచా యేమిటి!

గిరీ—ఒకరు చెప్పగా విన్నావూ? యెవరా చెప్పింది? యెవడిక్కడికి రావడానికి మగుడూర్ వుంది? యిలాటి చాడీకోర్ కబుర్లు చెప్పడానికి యెవడికి గుండె వుంది? ఆమాటలు విని నాతో చెప్పడానికి నీకెక్కడ గుండుంది? చెప్పు!

రామ—(తనలో) తం తాము కాబోలు? యరక్క చిక్కడ్డాను.

మధు—మొగాడే చెప్పాలా యేంటి? ఆడవాళ్ళకి దేవుడు నోరివ్వలేదా?

గిరీ—(తనలో) పూటకూళ్ళమ్మండే చెప్పింది కాబోలు (పైకి) ఆడదా? ఆడదాన్ని నోరుబెట్టుకు బతకమనే దేవుడు చేశాడు. పరుషయిన ఆడది నీయింటి కెందు కొస్తుంది.

మధు—పరుషైన మొగా ళ్ళొచ్చినప్పుడు పరుషైన ఆడవా ళ్ళుండకు రాకూడదు? ముందు కూచోండి. తరువాత కోప్పడుదురుగాని, చుట్టతీసుకోండి, ఆదుగో అగ్గిపెట్టి

గిరీ—ముట్టుకోడానికి వల్లకాకపోతే అగ్గిపుల్ల వెలిగించి యివ్వడానికయినా పెట్టి పుట్టానుకానా? యీవేళ మహాఉత్సాహంగా వచ్చాను గాని ఉత్సాహం భంగం చేశావ్.

మధు—యేవిటా భ్రుత్సాహం?

గిరీ—యిదిగో జేబులో హైదరాబాద్ నైజామ్‌వారి దగ్గిరనుంచి వచ్చిన ఫర్మానా. మూనేస్తం నవాబ్ సదరదాలత్ బావుర్లిఖాన్ ఇస్సనూన్ జంగ్ బహద్దర్ వారు సిపార్సు చేసి వెయ్యి సిక్కారూపాయలు జీతంతో ముసాయిబ్ ఉద్యోగం నాకు చెప్పించారు. అనగా హామేషాబాద్షావారి హుజూర్న వుండడం.

రామ—(తనలో) యేవిట్రా వీడిగోతాలు!

గిరీ—యింత శుభవార్త తెచ్చి నాదగ్గిరకు రానిచ్చావుకాదు గదా? నాతో హైదరాబాద్ వస్తావా?

మధు—(తలతిప్పుతూ) నేయెందుకు? పూటకూళ్ళమ్మని తీసికెళ్ళండి.

గిరీ—నిర్ఘాంతపోయి) పూటకూళ్ళమ్మ యేవయినా పెంట పెడుతుందా యేవిటి?

మధు—మీకే తెలియాలి.

గిరీ—నీతెలివితక్కువమాటలే నాకు నవ్వొస్తుంది. యెవడేమాటన్నా నామీద నమ్మకమేనా? యీశూరవైన ఆబద్ధాలు నీతో యెవడు చెబుతున్నాడో కనుక్కోలే ననుకున్నావాయేవిటి? సప్తసముద్రాలాటినా వాడిపిలకట్టుకొని ప్రీస్తోల్తో వొళ్ళు తూట్లుపడేట్లు ధామ్ ధామని కొట్టకపోతినట్లయినా నాపేరు గిరీశమే! నినద భీషణశంఖము దేవదత్తమే! కబడ్దార్!

మధు—నముద్రాలవతలకెళ్లి వెలక్కిరాగలేదు. ఆచెప్పినమనిషి మీయెదటే చెబుతాడు

రామ—(తనలో) యీముండ నన్ను బయలుపెడుతుంది కాబోలా దైవమా!

గిరీ—(తనలో) థాంక్గాడ్. అయితే పూటకూళ్ళదాన్నెబ్బ తగల్లేదు. (పైకి) యిలాంటి దుర్మార్గపుకూతలు ఆయిల్లాలి చెవినిపడితే చాలా ఖేదిస్తుంది. ఆపాపవంతా నిన్ను చుట్టుకుంటుంది. ఆమె యెంత పతివ్రత! యెంత యోగ్యురాలు!

మధు—వెధవముండకి పాతివ్రత్యం ఉన్నమాట యీనాటికి విన్నాను.

గిరీ—దానికి...కాదు ఆమెకి మొగుళ్ళేకపోయినా ఆమెను వెధవనడానికి వీల్లేదు.

మధు—మీరుండగా వెధవెలా ఆవుతుంది?

గిరీ—నాన్సెన్స్ (దీనికో తస్సా చెప్పి రంజింపచేద్దాం) యిదుగో విను. దాని నిజం యేవిటంటే—పూటకూళ్ళమ్మ ముచ్చటగా తప్పటడుగులువేసేనాళ్లల్లోఒకకుర్రవాణ్ణి మనలాడికి కట్టనిశ్చయించారు. ఫుస్తె కట్టబోతూంటేనో కట్టినవుత్తరక్షణంలోనో ఆమనలాడు పెళ్ళికీటలమీదే గుటుక్కుమన్నాడు. అప్పుడు పెళ్ళి ఆయినట్టా కానట్టా అని మీమాంస ఆయింది. కొందరు ఫుస్తి కట్టేడన్నారు. కొందరు కట్టలే దన్నారు. పిల్లతండ్రి, పెళ్ళికొడుకు వారసులమీద దావా తెచ్చాడు. పురోహితుడు వాళ్ళదగ్గిర లంచం పుచ్చుకుని ఫుస్తెకట్టలేదని సాక్ష్యం విచ్చాడు; దాంతో కేసు పోయింది; మరి దాన్నెవరూ పెళ్ళాడారుకారు.

మధు—ఆయితే మరి మీకు తప్పలేదే?

గిరీ—యేవిటెయ్యాళ్ళా త్తమాటలూ! నాకుఆదీఅంతూ తెలియకుండా వుందీ! ఆహాఁ సరసంవిరసంలో దిగుతూంటే! హాస్యానికంటే నివ్వేరడన్నా ఆనందవేఁ, నిజవనిగానీ అంటివా, చూడు నాతడాఖా యెవడీమాటలు వేల్తున్నాడో వాడిపేరు తక్షణం చెబుతావా చెప్పవా?

మధు—రామ.

రామ—(తనలో) సచ్చాన్రా, పేరు చెప్పేసింది!

మధు—రామ! రామ! ఓహరు చెప్పేదేవిటి లోకవంతా కోడై కూస్తూంటేను?

(వీధిలోనుంచి తలుపు తలుపు అని ధ్వని)

గిరీ—(తెల్లబోయి) తలుపుతీయొద్దు, తియ్యొద్దు ఆపిలిచేమనిషి వెట్టిముండ మనుషుల్ని కరుస్తుంది.

మధు—తలుపుతీసేవుంది.

గిరీ—చంగున వెళ్ళి గడియ వేసెయ్;

మధు—ఆదుగో తలుపు తోసుకు వొస్తూంది.

గిరీ—గెంటెయ్; గెంటెయ్.

మధు—ఆ వయ్యారం చూస్తే మీపతివ్రతలా కనిపిస్తూంది. మధురవాణి వాకిట్లోకి వెళ్ళును.

గిరీ—మంచంకింద దూరుదాం (గిరీశం మంచంకింద దూరును.)

(తనలో) దొంగలంజ సరిసుణ్ణి దాచిందోయ్ మంచంకింద. యిదేవిటో మంచి మనిషి అని భ్రమించాను దీన్తస్సాగోయ్యా. సిగపాయి దీసి తందునుగాని యిది సమయం కాదు. అయినా పోయేవాడికి నాకెందుకు రొష్టు, (రామప్పంతులుతో మెల్లిగా) యెపరన్నా మీరు. మహానుభావులు?

రామ—నేను రామప్పంతుల్నిరా, ఆబ్బాయిరా.

గిరీ—తమరా. యీమాత్రానికి మంచంకింద దాగోవాలా, మహానుభావా? నన్నడిగితే యీలాంటి లంజల్ని యిరవైమందిని మీకు కన్యాదానం చేతునే.

రామ—(తనలో) బతికేనాడేవుడా, (పైకి) కువ్వారా బాబూ దీన్నుంచుకున్నావు!

గిరీ—మాటవినపళ్ళేదు కొంచెం యినుంటారండి. (రామప్పంతులు ముందుకు జరుగును. ఆతన్ని తెప్పించుమని గోడవేపు చేరును.)

గిరీ—అన్నా యీలంజని యెన్నాడూ నమ్మకండీ, యిలా యిరవైమందిని దాచగల శక్తుంది, దీనికి.

రామ—రెండువందలు దొబ్బిందిరా బాబూ.

గిరీ—నువ్వు లేంజాగర్త చేశారా?

రామ—అంతేనా?

గిరీ—మరేవిటి?

[మధురవాణిన్ని, పూటకూళ్లమ్మ వల్లెవాటులో చీపురుగట్ట దాచిన్ని ప్రవేశింతురు]

మధు—మీరన్నమనిషి యిక్కడ లేరంటే చెవిని బెట్టరుగదా?

పూట—నీయింట్లో జొరబడ్డాడని వీధులోవాళ్ళు చెబితే నీమాట నమ్మితేనా యేవిటి? ఆవెధవ వుంటే నాకేం కావాలి. వుండకుంటే నాకేం కావాలి. వాడు నీకిచ్చిన యిరువయి రూపాయలూ యిచ్చెయ్.

మధు—యెవడి కిచ్చావో వాణ్ణే అడగవమ్మా.

పూట—వెధవ కనపడితే సిగపాయిదీసి చీపురుగట్టతో మొత్తుదును. యెక్కడదాచావేవిటి?

మధు—నాకు దాచడం ఖర్మవేవిఁ. నేను మొగనాళ్ళి కాను. వెధవముండనీ కాను. నాయింటికొచ్చేవాడు మహారాజులాగ వచ్చిగ్గా వొస్తాడు. (కంటితో మంచము కిందు చూపును.)

పూట—మంచంకింద దాగేడేమో (మంచంకిందుకు వంగి) నీవరువు బుగ్గయినట్టే వుంది లేచిరా (చీపురుగట్ట తిరగవేసి రామప్పంతులును కొట్టును.)

రామ—ఓర్నాయనా, నన్నెందుకొక్కడతావే దండుముండా! మంచం కిందునించి పైకి వచ్చి వీపు తడుముకొనును.)

మధు—ఆయన్నెందుకు కొట్టేవు? నాయింటికొచ్చి యేవిఁటీ రవ్వ?

పూట—అయితే మంచంకింద కెందుకు దూరేడూ?

మధు—నీకెందుకా గోష? అదో సరసం.

పూట—యివో చీపురుగట్ట సరసం,

రామ—(వీపు తడువుఁకుంటూ) నీసిగ తరగా, ఆడదానివై పోయినావే, లేకుంటే చంపేసిపోదును. నీకంటు మొగుణ్ణి కొట్టక వన్నెందు కొట్టేవే ముండా? అందుకా నన్ను ముందుకి తోసి తాను గోడవేపు దాగున్నాడు.

పూట—ఆ వెధవ కూడా వున్నాడూ మంచంకింద! కుక్కా పైకిరా.

గిరీ—వెళ్ళిపో! మంచంకిందికిరా, వెళ్తే వొదలగొడతాను.

పూట—అప్పన్నిట్రా వెధవా నీకు? భయపడతా ననుకున్నావా యేవిఁటి? నీసాని ముండ యెలా అడ్డుకుంటుందో చూస్తాను. (పూటకూళ్ళమ్మ ఒకవేపునుంచి మంచంకిందికి దూరును. మరివొకవేపునుంచి గిరీశం పైకివచ్చి రామప్పంతులు నెత్తి చరచి లఘువేసి పెరటివేపు పరుగెత్తిపోవును.)

రామ—చచ్చాను నాయనా (రెండు చేతులు తలపట్టుకొని) మధురవాణీ యేవిఁ బేహద్బీ! కనిస్టీబుకు కబురంపించూ.

మధురవాణి—యెందుకు పబ్లీకున అల్లరీ అవమానవుఁన్నూ! రేపో యెల్లుండో మీరే వాడికి దెబ్బకి దెబ్బతీసి పగతీర్చుకుందురుగాని.

(మధురవాణి రామప్పంతుల్ని కౌగిలించుకొని తలముద్దెట్టుకొని చేతరాసి)

యేవిఁదుష్టు! మొగవాడయినవాడు యెదుట నిలిచి కొట్టాలి. దొంగదెబ్బ కొడతాడూ? వాడిపొంకం అణుతురుగాని లెండి.

రామ—గవురనుమెంటు జీతవిఁచ్చుంచిన కనిస్టీబులుండగా మనకెందుకు శరీరాయాసం? యీ వెధవని పజ్యెండుకోర్ట్లంటా తిప్పకపోతే నేను రామప్పంతుల్నే కాను చూడు నాతమాషా!

మధు—(రామప్పంతుల్ని ముద్దెట్టుకొని) మాటాడక వూరుకోండి. (మంచంకిందివేపు చూపించి నోరుమూసి) దొంగదెబ్బ కొట్టినవాడిదే అవమానం; మీది కాదు.

రామ—నొప్పెపడేదనుకున్నావు? ఆముండ మంచంకిందనించి రాదేం? చీపురుకట్ట లాక్కో.

పూట—ఘడేల్మంటే పస్తాయించి చూస్తున్నాను. నీ[illegible]గతిసం యేడిసినట్టే ఉంది. (పైకి వచ్చును.)

అంతా నిష్క్రమింతురు

శ్రీ

కన్యాశుల్కము — ద్వితీయాంకము

౧-వ స్థలము : కృష్ణారాయపురం అగ్రహారంలో అగ్నిహోత్రావధానులు యిల్లు.

(అగ్నిహోత్రావధాన్లు జంధ్యాలు వడుకుచుండును. కరటకశాస్త్రుల్లు శిష్యుడిచేత లేనిపేలు నొక్కించుకొనుచుండును. వెంకమ్మ కూర తరుగుచుండును.)

వెంకమ్మ — నిన్నట్నించి శెలవులని కుఱ్ఱవాడు ఉత్తరం రాశాడు. ఎన్నాళ్లో ఐంది వాణ్ణి చూసి, కళ్ళు కాయలు కాసిపోయినాయి. గడియో గడియో రావాలి.

అగ్నిహోత్రావధాన్లు — ఎందుకు వొచ్చినేడుపు? వొద్దువొద్దంటూంటే యీ యింగిలీషు చదువులో పెట్టేవ్. మా సొమ్మంతా వాడికిందయిపోతూంది. కిందటేడు పరీక్ష ఫేలయిపోయినాడు కాదా? యీ యేడు యేలా తగలేశాడో తెలియదు. వాడికి యింగిలీషు చదువు చెప్పరాదని పోరిపోరి చెబితే విన్నావు కావు. మా పెద్దన్న దిబ్బావుధాన్లు కొడుకుని యింగిలీషు చదువుకి పార్వతీపురం పంపించేసరికి వుష్టం వొచ్చి మూడ్రోజుల్లో కొట్టేసింది. బుచ్చబ్బి కొడుక్కి యింగిలీషు చెప్పిద్దావనుకుంటూండగానే చచ్చినంత ఖాయిలా చేసింది.

వెంకమ్మ — మీరెప్పుడూ యిలాంటి వొఘాయిత్యం మాటలే అంటూవుంటారు. డబ్బు ఖర్చయిపోతుందని మీకు బెంగ. మొన్న మొన్న మనకళ్ళెదట మనవాకిట్లో జుత్తు విరబోసుకు గొట్టికాయలాడిన నేమానివారి కుఱ్ఱాడికి మునసబీ ఐంది కాదూ?

అగ్ని — మనవెధవాయకి చదువొచ్చేదేం కనపడదు కాని పుస్తకాలకిందా జీతంకిందా యిహ నాలుగేళ్ళు యేసరికి మనభూమి కడతేరిపోయింది. ఆపైని చిప్పా దొప్పా పట్టుకు బయల్దేరాలి. నిమ్మళంగా యింటిదగ్గిరుంటే యీపాటికి నాలుగష్టాలు చెప్పేదును. వొద్దంటూంటే యీ వెధ వింగిలీషు చదువులో పెట్టేవు.

వెంకమ్మ — మనవాడికో మునసబీ ఐనా పోలీసు పనైనా ఐతే రుణాలిచ్చి యీ అగ్రహారం భూవులన్నీ కొనేస్తాడు. యీడాదికో నూఱ్ఱూపాయలు ఖర్చుపెట్టడానికింత ముందూ వెనకా చూస్తున్నారు, మీలాగే వాడూ జంధ్యాలు వొడుక్కుంటూ బతకాలని వుందా యేవిఁషి? మీకంత భారవఁలొస్తే మా వాళ్ళు నాకు పసుపు కుంకానికి యిచ్చిన భూవఁమ్మేసి కుఱ్ఱాడికి చదువు చెప్పిస్తాను.

కరట—నీభూ వెందు కర్మాలమ్మా? మనసొమ్ము చడతిని కొవ్వున్నాడు. అతడే పెట్టుకుంటాడు.

అగ్ని—ఐతే నన్ను ఆక్షేపణ చేస్తావమే? యీమారంటే నీఆన్న వున్నాడని వూరుకునేదిలేదు.

[గిరీశం, వెంకటేశం ప్రవేశింతురు]

వెంక—మూబాబ్మా బాబు గచ్చావపాయ్, (వెంకటేశం కాగిలించుకొనును.)

అగ్ని—కెథవాయా యీమూలైనా ప్యాసయినావా? (వెంకటేశం తెల్లబోయి చూచును.)

గిరీ—ప్యాసయినాడండి, ఫస్టుగా ప్యాసయినాడు. నేను చాలా శ్రమపడి చదువు చెప్పినండి.

అగ్ని—యీతుర కెవడోయ్?

గిరీ—టర్క్ డామిట్, టెల్ మాన్;

అగ్ని—మాన్? మానులావుంచానంచావూ? గుబ్బగల గొడతాను.

వెంకటేశం—(వణుకుతూ తల్లివైపు చూసి) అమ్మా యీయన్నె నాకు చదువు చెప్పే మేష్టరు.

కరట—ఇంటికి పెద్దనునిపొస్తే అవృచ్ఛప్రగాటలాడతావేవిటి బావా? ఆయనేదో కుట్టివాడితో యింగిలీషుమాటంటే పుచ్చకాయలదొంగంటే బుజాల్తడువుకున్నట్టు నీమొచ పెట్టుకుంటావేం? (బండివాడు సామాను దించును.)

గిరీ—(కరటకశాస్త్రితో) తమబావగారా అగ్నిహోత్రావధాన్లుగారు? నన్ను తమురు యరక్కి పొమ్మన్నానుగాని డిప్టీకలక్టరుగారింటికి తిరుగు వచ్చేటప్పుడు నేను వారి పిల్లలికి చదువు చెబుతూఉండేవాణ్ణి. డిప్టీకలక్టరుగారు తమర్ని యే మ్మెచ్చుకునే వారనుకుంటారు!

కరట—అవును మీమొఖంచూసిన జ్ఞాపకంఉంది. డిప్టీకలక్టరుగారు మాదొడ్డప్రభువ్.

గిరీ—మీలాంటి చవ్వన్న భాషలూ వచ్చినమనిషి యెక్కడా లేడనీ, సంస్కృతం మంచినీళ్ళప్రవాహంలా తమురు మాట్లాడతారలి, తమలాంటివిద్వాంసుణ్ణి యెక్కడా చూళ్ళేదనీ డిప్టీకలక్టరుగారు కలవిస్తూండేవారు. కవితారసం ఆయన్లా గ్రహించే వారేరీ? నాకవిత్వమంటే ఆయన్ను చెవి కోసుకుంటారు. మహారాజావారి దర్శనం కూడా నాను చేయించారండి.

అగ్ని—(థుంథుమలాడుతూ) ఊకషభీషలు నాకేం పనికిరావు. యితడి వైఖరి చూస్తె యిక్కడే బసవేసేటట్టు బలపడుతూండి. మాఇంట్లో భోజనం యంత మాత్రం వీలుపడదు.

వెంక—ఆయనమాటలు గణించకు బాబూ, ఆయనమో స్తరది. మీదయవల్ల మావాడికో ముక్కట్టీ తే మీ పేలు పురిచిపోం.

గిరీ—అందు కభ్యంతరవేమిటమ్మా! మీవాడు శాస్త్రాల్లో చదువు చెప్పమని యెంతో బతిమాలుకుంటే పోనీ పనికొచ్చే కుట్టివాడుగదా అని వొచ్చానుగాని పట్టంలో మునసబుగారింట భోజనం చేదని వొచ్చానా వాడిచ్చే డబ్బు చేదని వొచ్చానా అమ్మా?

వెంక—యీ కడుపులకోసవని పిల్లణ్ణివొదులుకుని వుండడం, ఇడు బరాయి వూళ్ళో శ్రమదమాలు పడుతూండడం నాబ్రాణాలు యెప్పుడెా అక్కణ్ణే వుంచాయి. డబ్బంటే యెన్నడూ నేనక చూళ్ళేదుగదా. మేం కనడంమట్టుకు కన్నాం. మీరే వాడికి తల్లీతండ్రీని. యెల్లా కడుపులోపెట్టుకు చెబుతారో మీదే భారం.

గిరీ—తమరు యింటిదూరం శెలవియ్యాలమ్మా? నామంచిచెడ్డలు మీకుట్టివాణ్ణిగితే తెలుస్తుంది. మునసబుగారూ, డిప్టీకలక్టరుగారూ యెన్నికచేసిన మనిషిని. నామాట నేచెప్పుకోవాలా, ఇంతెందుకూ, యుకెమూడేళ్ళు నాతరఫీదులో ఉంచితే క్రిమినల్లో వసగా పోలీసుపరీక్ష ప్యాసుచేయిస్తాను.

అగ్ని—మూడేళ్ళా! యీసంవత్సరం పుస్తకాల కెంతవుతుందిరా అబ్బీ!

వెంకటేశం—పదిహేనూపాయలవుతుంది.

అగ్ని—ఒత్తుడిమ్మిడీ ఇవ్వను. వీళ్ళిద్దరూకూడి ఆరూపాయలు పంచుకుతినేట్టు కనపడుచూంది. నేను వేపం తున్నాళ్ళెరెండు పన్నాలూ ఒగాదమ్మిడీ పుస్తకాలఖర్చు లేకుండా చదువుతున్నాను. ఇపుడెా టోపీవ్యవహారంలా కనపడుతుంది.

కరట—(నవ్వుతూ) కోట్లకి విలవైనమాట అన్నావు బావా!

గిరీ—(కరటశాస్త్రితో) డిసీజ్ బాడ్‌మాస్, చూచారండీ, కెంటిల్మేను అనగా పెద్దమనిషిని యెలా అంటున్నారో! నేను యిక యిక్కడ ఉండడం భావ్యం కాదు. కొలవు పుచ్చుకుంటాను.

వెంక—చాల్చాలు బాగానే వుంది! యింటికెరొచ్చినా నాకిదే భయం, ఆయన మాటల కెక్కడికి బాబూ, వెళ్ళిపోకండి.

కరట—అగ్నిహోత్రావధానులూ! కట్టివాడికి రవ్వంత చదువు చెప్పించడానికి ఇంత ముందూవెనకా చూస్తున్నావ్. గొచ్చెమ్మ నమ్మిన పదిహేనువొండల రూపాయ లేంజేశావ్?

గిరీ—ఇల్లింగర్స్! రామిట్!

అగ్ని—ప్రతీ గాడిదెకొడుకూ అమ్మానమ్మా వంచుంచాడు. కూర గాయల్లోయ్ అమ్మడానికీ? ఆరూపాయలు పుచ్చుకోకపోతే మొగుడు చచ్చాడుగదా, దాని గతి యూవైయుండును?

కరట—చచ్చేడంటే వాడిదాతప్పా? మంచంమించి దిగిచెయ్యడానికి సిద్ధంగా వున్న వాడికక్కట్టావ్.

గిరీ—తమరేనా నులక అగ్నిహోత్రావధాన్లుగారు? యీపట్టెని జటలో తమంత వారు లేరని రాజమహేంద్రపరంలో మూవాళ్ళనుకునేవారు.

అగ్ని—మీది రాజమహేంద్రవండీ అనుట చెప్పేరు కారేం? రామావధాన్లుగారు బాగున్నారా?

గిరీ—బాగున్నారండి. ఆయన మామేనమావగారండి.

అగ్ని—అనుట చెప్పాకుకారూ?

గిరీ—మామావద యీదోబోభగట్టావొచ్చినప్పుడల్లా తమర్ని యెన్నికచేస్తూంటారండి.

అగ్ని—నాకూ వారికి చాలా స్నేహం. మాశారా కొంచం నాకు ప్రథమ కోపం. యెవగో తెలియకండా అన్నగూటలు, గణించకండేం.

గిరీ—దానికేవండి. తమవంటి పెద్దలు అనడం మాట్లాడి కుఱ్ఱవాళ్లు పడడం విధాయకవేగదండీ!

కరట—(తనలో) యిన్నాళ్ళకి మా అగ్నిహోత్రుడికి తగినవాడు దొరికేడు.

అగ్ని—చూచారండీ, మీపేరేవిటండీ?

గిరీ—గిరీశం అంటారండి.

అగ్ని—చూశారండి, గిరీశంగారూ! మా కరటకశాస్త్రుల్లు పట్టి ఆనక తవక మనిషి! ముంచీ చెడ్డా యేమీ వాడి మనసు కెక్కదు. ఆల్లుడు చచ్చిపోయినాడంటే అందుకల్ల యెంతలాభం కలిగింది. భూవులకి బావా తెచ్చానా లేదా? నేను యీ మధ్య దాళ్చేయించిన పిటీషనుమీద ఆర్డరు చదివి పెట్టండి (గదిలోకి వెళ్ళి కాకితం తెచ్చి గిరీశం చేతికి యిచ్చును.)

గిరీ—(చూసి) ఎవడో తెలినితక్కువ సుమాస్త్రావాసినట్టుంది. అక్షరపొలికే లేదండి.

అగ్ని—మూవకీలు గడగడ చదివేడండి.

గిరీ—నేనుమాత్రం చదవలేకనా అంతకన్న గళాగ్రాహిగా చదువుతాను. తెక్కల్లిచ్చే పండితుణ్ణి నాకిది పేలపిండికాదు; అయితే దానినవాడితెలివికి సంతోషిస్తున్నాను. ఇది అరటిపండు విప్పినట్టు తర్జుమాచేసి దాళాలుచెయ్యమని శలవా?

అగ్ని—అంతకంటేనా! (తనలో) డబ్బు ఖర్చుచేసుండా వీడిచాత కాగితమ్మీద్ద లన్నీ తర్జుమా చేయించేస్తాను,

గిరీ—యింకా ఇంగ్లీషుకాయితాలు యేవుఁన్నా నామీద పారెయ్యండి తర్జుమాచేసి పెడతాను.

అగ్ని—అట్లాగే.

వెంక—మాఆబ్బాయి మీరు ఒక్కపర్యాయం యింగిలీసు మాట్లాడండి బాబూ.

గిరీశం—ఆలాగేనమ్మా

My dear Venkatesam—
Twinkle! Twinkle! little star,
How I wonder what you are!

వెంక టేశం—There is a white man in the tent.

గిరీశం—The boy stood on the burning deck
Whence all but he had fled.

వెంక టేశం—Upon the same base and on the same side of it the sides of a trapezium are equal to one another.

గిరీశం—Of man's first disobedience and the fruit of that mango tree, sing, Venkatesa, my very good boy.

వెంక టేశం—Nouns ending in for fe change their for fe into ves.

అగ్ని—యీఆడుతూన్నమాటలకి అర్థం యేవిఁటండి.

గిరీశం—యీశిలవుల్లో యేప్రకారం చదవాలో ఆదంతా మాట్లాడుతున్నావుఁడి.

కరట—అబ్బీ! వొక తెనుగుపద్యం చదవరా?

వెంకటేశం—పొగచుట్టకు సతిమోవికి...

కరట—చబాష్!

గిరీశం—డామిట్! డోంట్‌బీడ్ దట్ (మెల్లగా) "నలరమయంతు లిద్దరు" చదువ్.

వెంకటేశం—నలరమయంతు లిద్దరు మనఃప్రభవానల హవ్యమానులై సలిపిరి దీర్ఘవాసర నిశల్.

కరట—అఁంటేఁఅఁంటే, మనఃప్రభవానలవఁంటే యేవిఁట్రా?

వెంకటేశం—(యింటికప్పువేపు చూసి వూరుకుండును.)

గిరీ—పసిపిల్లలకి ఆలాంటికఠినవైన పద్యానికి అర్థం తెలుస్తుందా అండి?

అగ్ని—పద్యాలికి అర్థం చెప్పరూ?

గిరీ—యిప్పటిమట్టుకు చేసేలాగే భట్టీయం వేయిస్తారు. తెల్లవాళ్ళ స్కూళ్ళలో తెలుగుపద్యాలమీద ఖాతరీగ లేదండి. యెంతసేపూ జాగర్ఫీ గిగర్ఫీ, అర్థమెటిక్, అల్జిబ్రా, మేథమేటిక్స్ యివన్నీ హడలేసి చెప్తారండి.

కరటక—(తనలో) తర్ఫీదు మాచక్కగాఉంది, వీణ్ణి పెందరాళే నోవ పెట్టకపోతే మోసంవొస్తుంది.

అగ్ని—అన్నోటి చెప్తారండీ?

గిరీ—మరేమనుకున్నారు? మా స్కూళ్ళల్లో చదువుకునేవాడికి ఒక్క నిమిషమైనా తెరిపుండదు.

అగ్ని—అదుగో చదువంటే అల్లాగే చదువుకోవాలి. గొట్టికాయ లాడకుండా మా వాణ్ణి ఖాయిదా చేస్తే యెంత చదువైనా వొస్తుంది.

గిరీ—నాదగ్గిర గొట్టికాయలు గిట్టికాయలు పనికిరావండి. పుస్తకంచాతపడితే వేళ్ళకి పుస్తకం అంటుకుపోవాలి, అలాగ చదివిస్తానండి.

అగ్ని—అలాగే చేస్తే మావాడికి చదువొచ్చి అన్ని పరీక్షలూ ప్యాసవతాడండి. మా వాడికి డబ్బుఖర్చు లేకుండా పెళ్ళయే సాధనంకూడా తటస్థించిందండి.

వెంకమ్మ—మీ నైజం కొద్దీ ఛీట్రూ ఫాట్రూ మంటారుగాని మీకు మాత్రం అబ్బిమీద ప్రేమ లేదా యేవిఁషి? పట్నంలో గొట్టాలమొచ్చినప్పుడు యెంతో బెంగబెట్టుకుని అబ్బిని శలవర్జీ రాసి వెళ్ళిపోగమ్మన్నారు కారా? చదువూ చెప్పించక పెళ్ళీ చెయ్యక తీరుతుందా యేవిఁషి?

కరట—డబ్బుఖర్చు లేకుండా కొడుక్కి పెళ్ళి చేస్తావుట్రోయి బావా? ఆడపిల్లన్ని అమ్మినట్టే అనుకున్నావా యేవిఁషి? పదిహేనొందలైనా పోస్తేనే గాని అబ్బికి పిల్ల నివ్వరు,

అగ్ని—డబ్బుఖర్చు లేకుండా వెంకడికి యెలా పెళ్ళి చేస్తానో నువ్వే చూతువుగాని. రామచంద్రపురం అగ్రహారంలో లుబ్ధావధాన్లుగార్ని యెరుగుదువా?

కరట—యెరగను.

అగ్ని—ఆయన్ను లక్షాధికారి. పద్ధెనిమిదివందలకి నుబ్బిని అడగొచ్చారు. ఉభయఖర్చులూ పెడతారట. పెళ్ళి మావైభవంగా చేస్తారట, మనం పిల్లని తీసికెళ్ళి వాళ్ళింటే పెళ్ళి చెయ్యడం మనకి తట్టుబడి అట్టే ఉండదు. ఆపద్ధెనిమిదివొందలూ పెట్టి వెంకడికి పెళ్ళిచేస్తాను.

వెంకమ్మ—పెళ్ళికొడుకు క్కెన్నేళ్ళు?

అగ్ని—యెన్నేళ్ళైతేనేమి? నలభైయ్యేయిదు.

గిరీ—లుబ్ధావధాన్లు మా పెత్తల్లికొడుకండి, తమతో సమ్మంధమంటే నాకు సంతోషమే గానండి. ఆయనకి అరవయ్యేళ్ళు దాటాయండి, యీదేవఁయినా సెల్లింగ్ గర్లన్

ఆనగా కన్యాశుల్కం, డామిట్! యంతమాత్రమూ కూడవండి, నేను పూనాలో ఉన్నప్పుడు అందువిషయమై ఒకనాడు నాల్గు గంటలు ఒక్కటిగిని లెక్చరిచ్చానండి, సావకాశంగా కూర్చుంటే కన్యాశుల్కం కూడని పనని తమచేతనే వొప్పిసాను.

కరట—బావా యీసమ్మంధం చేస్తే నీకొంపకి అగ్గిపెట్టిస్తాను.

అగ్ని—వీళ్ళమ్మా శిఖాతరగ, ప్రతీ గాడిసికొడుకూ తిండిపోతుల్లాగ నాయింట జేరి నన్ను నేవాళ్ళే, తాంబోలం యిచ్చేశాను యిహ తన్నుకుచావండి.

వెంకమ్మ—నాతో చెప్పకుండానే?

అగ్ని—ఆడమండల్తో నాకాలోచన? యీసమ్మంధం చెడకపోతే నేను బారిరావుదణ్ణే. (లేచి వెళ్ళును.)

కరట—యేమార్దరం.

వెంకమ్మ—అన్నయ్యా! యీసమ్మంధంచేస్తే నేన్నయ్యోగొయ్యో చూసుకుంటాను పెద్దదాన్ని రోమ్మిమీదకుంపట్లాగ భరిస్తూనేవున్నాం. ఆయనకి యెంత యీడొచ్చినా కష్టసుఖం వొళ్ళు నాటక యీవొర్భాగ్యపుసమ్మంధం కల్పించుకొచ్చారు. నేబతికి బాగుండాలంటే యీసమ్మంధం తప్పించు,

కరట—నిట్టిఆసార్యం తెచ్చిపెట్టావే. వొట్టిమూర్ఖపు గాడిసకొడుకు. యెదురుచెప్పిన కొద్దీ మరింతకొత్తెక్కి—తాడు. యేంచేయగలడుగదుయని నీకు భగువసాచెప్పను? యేమీ పాలుపోకుండా ఉంది.

గిరీ—అమ్మా! మీరు యెందుకలా విచారిస్తారు? అవుధాన్లుగారు సావకాశంగా ఉన్నప్పుడు ఒక్కగంట కూర్చుంటే డబ్బుచ్చుకు మనలివాళ్ళకు పెళ్లిచెయ్యడం బోర్జ న్యవని లెక్చరిచ్చి మనను మళ్ళిస్తాను.

వెంకమ్మ—బాబూ! అతడు మామేన తత్తకొడుకైతే మీకాళ్ళు పట్టుకుంటాను. మీరు వెళ్ళి ఆయన మనస్సు మళ్ళిస్తారూ. నాచర్మం చెప్పులు కుట్టిస్తాను.

గిరీ—అమ్మా! యేం చెప్పను! వాడోశ్వాష్ట్రం. పిల్ల నొరకడవేచాలు వాడికి. యీసమ్మంధం వొదులుకుంటే వాడికి పెళ్ళేకాదు. వాడని వాడొదిలేఘటంకాడు.

కరట—అమ్మి నేనోఉపాయం చెబుతాను యిలారా. (కరటకశాస్త్రి శిష్యుడు వెంకమ్మ నిష్క్రమింతురు.)

గిరీ—మైడియర్ మేక్స్‌యర్! నీతండ్రి అగ్గిరావుడోయి, మాయింట్లో యవళ్ళకి ఆతణ్ణి లొంగదీశే యలోక్వెన్సు లేదు. నాదెబ్బ చూడు యీవాళ్ళేం జేస్తానో,

వీరేశలింగం పంతులుగారు కన్యాశుల్కం విషయవైఁ రాసిన ఉపన్యాసం పైకి తీయ్. మావఁగారికి లెక్చరివ్వడానికి క్కాత్తికతాకి నూరాలి.

వెంకటేశం — మీ లెక్చరుమాట అలావుణ్ణీండిగాని యీకాళ్ళ నాగండం గడిచిందిగదా అని సంతోషిస్తున్నాను, మీరాకపోతే పరీక్ష ఫేలయినందుకు మానాన్న పెయ్య కట్టుతాడుతో చమ్డాలెక్కగొట్టును.

గిరీ — యీలాంటి ప్రమాదాల్తప్పించుకోవడవేఁ ప్రజ్ఞ, యేవైఁనా డిఫికల్టీవొచ్చినప్పుడు ఒకరస్నావేసావఁంటే అది బ్రహ్మభేద్యంగా ఉండాలి. పొలిటీషనంటే మరేవిటనుకున్నావ్? పూజానమస్కారాల్లేక బూజెక్కున్నానుగాని మన కంట్రీయే ఇండిపెండెంట్ అయితే గ్లాడ్‌స్టన్‌లాగ దివాన్గిరీ చలాయిస్తును. యేమివాయ్! మీ తండ్రి వైఖరి చూస్తే పుస్తకాలకి సొమ్మిచ్చేటట్టు కనపడదు. చుట్టలు పట్నంనించి అరకట్ట తెచ్చాంగదా, యేమిసాధనం?

వెంకటేశం — నాన్నివ్వకపోతే అమ్మనడిగి డబ్బు తెస్తాను.

గిరీ — నీబుద్ధి యెలా వికసిస్తూందో చూశావా? యిలా తర్ఫీదవుతుంటే నువ్వుకూడా పెద్ద పొలిటీషను వవుతావు.

[బుచ్చమ్మ ప్రవేశించును.]

బుచ్చమ్మ — తమ్ముడూ అమ్మ కాళ్ళుకడుక్కోమంటూందిరా.

గిరీశం — (తనలో) హా బ్యూటిఫుల్! క్వైటనెక్స్‌పెక్టెడ్!

బుచ్చమ్మ — అయ్యా మీరు చద్దిపణ్ణాం తించారా?

గిరీ — నాట్‌ది స్లైటెస్టబ్జెక్షన్, అనగా యంతమాత్రం అభ్యంతరంలేదు. వడ్డించండిదుగో వస్తున్నాను. తోవలో యేటిదగ్గిర సంధ్యావందనం అదీ చేసుకున్నాను.

(బుచ్చమ్మ వెళ్ళును.)

గిరీ — వాట్ యీమె నీ సిష్టరా? తలచెడ్డట్టు కనబడుతున్నదే?

వెంక — మా అక్క, జుత్తుకి చవుఁరాసుకోదు.

గిరీ — తలచెడ్డం అంటే, విడో అన్నమాట. పువ్వుఁరు గిర్ఫుఁరు జాం సయ్. గాని యిన్నాళ్ళయ్ నీకు విడో మారేజి విషయవైఁ లెక్చర్లిస్తూ ఉంటే యీకథ యెప్పుడూ చెప్పేవుకావు? మీయింట్లోనే ఓ అన్ఫార్చ్యునేట్ బ్యూటిఫుల్ యంగ్ విడో ఉండటోయ్! యేమి దురవస్థ! మైహార్ట్ మెల్ట్స్. నేనే తండ్రినైతే యీపిల్లకి విడోమారియేజ్జేసి శాశ్వతవైఁనకీర్తి సంపాదిస్తును. (తనలో) యేమి చక్కదనం, యీసొంపుయెక్కడాచూళ్ళేదే! పల్లెటూరు పూసుపోదనుకున్నాను గాని పెద్ద కాంపేనుకి అవకాశం యిక్కడకూడా దొరకడం నాఅదృష్టం.

వెంక — మా నాన్న నాకు కూడా పెళ్ళి చేస్తాడు.

గిరీ — యీ వేళ్లో పెద్దపెళ్లి నీకు తలవెంట్రుకంత వాసి తప్పిపోయింది, యీ శలవులాఖర్లోగా తాళ్ళాధ్యాయం కంఠతా తిప్పించుకుంటే నువ్ పూరా ప్రయోజకుడువే. యిహ నిజమైన పెళ్ళా? యింత చదువూ చదువుకుని నీతండ్రి కుదిర్చిన యేమీ యెరగని చిన్నపిల్లకా పుస్తె కడతావ్? మాంచియెత్తుగా బుఱ్ఱగా వున్న యంగ్విడోని నువ్ పెళ్ళాడకపోతే ఐషుస్వ మమేద్దాఫ్యా!

౨-వ స్థలము : దేవాలయము.

[పువ్వులతోటలో మండపంమీాద కూచుని, శిష్యుడు ప్రవేశించును.]

శిష్యుడు — అర్నెల్లకోమాటు పొస్తకం పట్టుకుంటే కొత్తశ్లోకాలు పాతశ్లోకాలు ఒక్కలాక్కనపడతాయి. యిప్పుడు కొత్తశ్లోకం కనుక్కోవాలంటే నాశక్యవాఁ? సిద్ధాంతి నైనా ప్రశ్నడిగి కనుక్కోవాలి. లేకుంటే చటుక్కున పుస్తకం విప్పి యేశ్లోకం కనపడితే ఆశ్లోకం చదువుతాను.

"మృగాః ప్రియాళే ద్రుమమంజరీణాం"

యిసేనో చదివినజ్ఞాపకం లీలగావుంది. లేళ్ళు పరుగెత్తాయని కాదు. యేవి గొప్పమాట చెప్పేడోయ్ కవి! లేళ్ళు పరిగెత్తితే యెవడిక్కావాలి? పరిగెత్తకపోతే యెవడిక్కావాలి? కుక్కలు పరుగెత్తుతున్నాయ్ కావా, నక్కలు పరిగెత్తుతున్నాయ్ కావా? పిల్లలు పరిగెత్తుతున్నాయి కావా? పనికొచ్చే ముక్క ఒకటి యీపుస్తకంలో లేదు. నాలుగంకెలు చేరిజా వేయడం వొడ్డీ వాశీ కట్టడం కాళిదాసుకేం తెలుసును? తెల్లవాడిదా మహిమ! యేపట్నం యెక్కడుందో, యేకొండ లెక్కడున్నాయో అడగవయ్యా గిరీశంగార్ని; నిలుచున్నపాట్ను చెబుతాడు.

"ప్రియాముఖం కింపురుషశ్చుచుంబ"

ముద్దెట్టుకున్నాడటోయి ముండాకొడుకు. ముక్కెట్టుకున్నాడు కాడూ?

[కరటకశాస్త్రి శిష్యుడికి కనబడకుండా వెనకనుంచి ప్రవేశించును.]

'వర్ణప్రకర్షే సతి కర్ణికారం
ధునోతినిర్గంధతయాస్మ చేతః॥'

యిదికూడా చదివినట్టే వుందోయి, ఆపువ్వేదో కవి కిష్టం లేపట యిష్టం లేకపోతే వూలిగిపోయిందని కాబోలు? నా గురువుగారికి దొండకాయకూర యిష్టంలేదు, గురువుగారి పెళ్లాం పెరట్లో దొండపాదుందని రోజూ ఆకూరే వొండుతుంది.

బతికున్న వాళ్ళ యిష్టమే యిలా యేడుస్తూంటే చచ్చిపోయిష్టాయిష్టాలూ యేంపని? యీచదు విక్కడితో చాలించి గిరీశంగారిద్గిర నాలుగింగిలీషు ముక్కలు నేర్చుకుంటాను. వెంకడికి యింగిలీషొచ్చునని యేం గట్టిగా ఉంది?

కరట—యేవిట్రా ఆబ్బీ అంటూన్నావు?

శిష్య—యేదో నాస్వాంతభూషణ.

కరట—గురువునిగదా, ఆదేకో నాకు కొంచం చెబుగూ.

శిష్య—చెప్పడానికేవుంది౦డీ? నాటకంలో నాచేత వేషం కట్టించి పెద్ద చాంతాళ్లాంటి హిందూస్తానీ ముక్కలూ, సంస్కృతం ముక్కలూ, అర్థం తెలియకుండా భట్టీయం వేయించడానికి మీకు ఓపికుందిగాని నాకు నాలోజులి శ్లోకం చెప్పడానికి శ్రద్ధలేదుగదా? పట్నంవొదిలి ఆర్నెల్లకోమాటు అగ్రహారాలంట వొచ్చినప్పుడు మరేం పూసుపోక 'పుస్తకం తియ్యండో' సంస్కృతం యేం వచ్చేను?

కరట—యిటుపైనొచ్చాడు యేలా చెబుతానో; రోజుకి నాలుగే శ్లోకాలు చెబుతాను. కొత్తశ్లోకం చదువు.

శిష్య—"అస్త్యుత్తరస్యాం దిశిదేవతాత్మా హిమాలయో నామనగాధిరాజః॥

కరట—మొదటికొచ్చావేం?

శిష్య—మొదలూకొనా వొక్కలాగే కనపడుతూంది.

కరట—(నవ్వి) పోనియ్, మొదణ్ణించే చదువుచాం.

శిష్య—చదివినా యేం లాభంవుంది.

కరట—ఎవరు చెప్పేను?

శిష్య—గిరీశంగారు.

కరట—యేం చెప్పేడు?

శిష్య—హిమాలయం రెండు సముద్రాలకీ దాసి, రూళ్ళకట్టలాగ లేదట. మాపులో చూపించాడు.

కరట—హిమాలయం శిగగోశిరిగాని, ఆపుస్తకం మూసి నామాట విను.

శిష్య—చిత్తం (పుస్తకం మూయును.)

కరట—చదువన్న దెందుకు. పొట్ట పోషించుకోడానిగ్గదా?

శిష్య—అవును.

కరట—యీరోజుల్లో నీసంస్కృత చదువెవడి క్కావాలి?

శిష్య—దరిద్రులి క్కావాలి.

కరట—బాగా చెప్పేవు. నీకు యింగ్లీషు చదువుకోవాల్నుందా?

శిష్య—చెప్పించే దాతేడీ?

కరట—నేను చెప్పిస్తానా.

శిష్య—నిజంగానా?

కరట—నిజంగానా, కాని ఒక మతలబుంది.

శిష్య—యేమిటండి?

కరట—నాకు కష్టసాధ్యమైన మంచకార్యం తటస్థించినది. అది నిర్వహించి నువ్వు చేసుకురావాలి.

శిష్య—నాపల్ల నయ్యే కార్యాలు కూడా వున్నాయా?

కరట—యీకార్యం నీవల్లే కావాలి. మరెవడివల్లా కాదు. అదేమిటంటే ఓపది రోజులు నీవు ఆడపిల్లవైపోవాలి.

శిష్య—గణితం పట్టంలో వుండిపోయింది.

కరట—అట్టే గణితం అవసరంలేదు. నీకు తలమువ్వి కోకడితే చచ్చండోళ్ళకన్నెపిల్ల లావుంటావు. నిన్ను తీసుకెళ్లి లుబ్ధావధానికి పెళ్లిచేస్తాను. నాలుగు పూటలు వాళ్ళింట నిపుణతగా మెసిలి, వేషంవిప్పేసి పారిపోయిరా. నిజమైన పెళ్ళిగుహూర్తం చాలా వ్యవధుంది.

శిష్య—యిదెంతపని.

కరట—ఆలాఅనుకోను, ఆది చేస్తేపట్టాయనా, అనుమానపడతారు. పట్టుబడ్డావంటే పీక తెగిపోతుంది.

శిష్య—మీకాభయమొద్దు.

కరట—నువ్వు సెల్గుకొస్తే, మాపిల్లన్నీకిచ్చి యిల్లరికం వుంచుకుంటాను.

శిష్య—ఆలా ప్రమాణం చెయ్యండి.

కరట—ఇదుగో యీపుస్తకం పట్టుకు ప్రమాణం చేస్తాను.

శిష్య—యీపుస్తకంమీద నాకు నమ్మకం పోయింది. మరోగట్టిప్రమాణం చెయ్యండి, గిరీశంగారిని ఆడిగి ఒక యింగిలీషుపుస్తకం పట్టుకు రానా?

కరట—తప్పితే భూమితోడా.

శిష్య—మీరు యెగేస్తే భూవేదం జేస్తుంది? మీమాటే చాలును కానీండి.

3-వ స్థలము : అగ్నిహోత్రావుధాన్లు యింటియెదట వీధి

[గిరీశం, వెంకటేశం ప్రవేశింతురు.]

వెంక—శాస్త్రి కన్యాశుల్కం మీద లెక్కరిచ్చారా?

గిరీశం—లెక్కచేవిటోయ్ గణు తెగిరిపోయింది. మీతండ్రిది మైరావణ చరిత్రోయ్. మీఅంకుల్ నటకశాస్త్రి స్కాండల్లా క్కనపడుతున్నాడు.

వెంక—యేం జరిగిందేం జరిగిందేవిటి?

గిరీశం—వినం. రాత్రి భోజనాలవేళ లెక్చరు ఆరంభించమని రోజల్లా బుర్రడీలు పెట్టా డోయి మీమావ సబ్జక్టు నేను కొంచం యెత్తగానే తను కూడా గట్టిగా సపోర్టు జేస్తానని ప్రామిస్‌కూడా చేశాడు. నీతండ్రివైఖరి చూస్తేమాత్రం కొంచం ధైర్యం వెనకాడినా లిక్కొనకొచ్చినమాట మళ్ళీ మణిగిపోతూందేది. పెరుగుఅన్నంకలుపు కునేవేళ యిక మైమ్మించి పోతూందని లెగించి లెక్చరు ఆరంభించాను. ఇంట్ర డక్షన్ రెండు సెంటెన్సులు యింకా చెప్పనేకాదు. నాలుగు యింగ్లీషు మాటలు దొల్లాయోయ్. దాంతో నీతండ్రి కళ్ళెర్రజేసి "యీవెధవ యింగ్లీషు చదువునించి బ్రాహ్మణ్యం చెడిపోతూంది; దేవభాషలాగ భోజనాలదగ్గిర కూడా ఆమాటలే కూస్తారు; సంధ్యావందనం, శ్రీసూక్త పురుషసూక్తాలూ తగలబడిపోయినాయి సరే గదా" అని గట్టిగా కేకవేసి చెప్పేసరికి నేను కొంచం పస్తాయించి చెప్పేసరికి "థ్రోయింగ్ పెర్ల్స్ బిఫోర్ స్వైన్" అనుకొని కరటకశాస్త్రులువేపు చూసేసరికి యేంచేస్తున్నాడనుకున్నావ్? రాస్కెల్ పులకలేదు పలుకలేదుసరిగదా మొహం పక్కకి తిప్పి కడుప్పగిలేట్టు నవ్వుతున్నాడు. యిక లెక్చరు చెల్లింది కాదు. ఛీ యింత యిన్సల్టు జరిగింతరవాత క్షణం బయటుకోడి వెళ్ళిపోదా వనుకున్నాను.

వెంక—అయ్యో వెళ్ళిపోతారా యేవిటి?

గిరీశం—నాటింది లీప్టు. కొసాకి వినం, నీతండ్రిని పోక్లట్లో వేశాను.

వెంక—నాతండ్రికి లెక్చరిచ్చి పెళ్ళి తప్పిస్తావనన్నారే?

గిరీ—పెళ్ళి ఆపడావికి బ్రహ్మశక్యంకాదు. డిమాస్థనీసు, నుకేంద్రనాథ్ బొనర్జి వచ్చి చెప్పినా నీతండ్రి యాపెళ్ళి మానడు. లెక్చర్లు యిలాంటేపూ సిటీల్లోనే గాని పల్లిటూళ్ళలో యంతమాత్రం పనికిరావు. పూనాలాంటి సిటీలో లెక్చర్ యిచ్చా వనంటే మెంథాజండు పీపిల్ విండానికి వొస్తారు. మునలొన్లోనే పెద్దమాటింగులు చెయ్యాలంటే డప్పులు బజాయించి, నోటీసులుకట్టి, బజార్లుకాసి తోవంట పోయే వాళ్ళని యీడ్చుకు వొచ్చినా యాభైమంది కారు. పల్లిటూరు పీపిల్ లెక్చర్లకి అన్‌ఫిట్. మొన్న మనం వొచ్చినబండీవానికి నాషనల్ కాంగ్రెస్ విషయవైరె రెండు ఘంటలు లెక్చరు యిచ్చేసరికి ఆగాడిదకొడుకు, వాళ్ళవూరు హెడ్ కాని స్టేటిల్ని కాంగ్రెసువాళ్ళు యెప్పుడు బద్దలీచేస్తారని అడిగాడు! విలేజస్‌లో లెక్చర్లు యంతమాత్రం కార్యంలేదు. నీతండ్రిదగ్గిరమాత్రం లెక్చరన్నమాటకూడా అనకూడదు

వెంక—అయితే నాన్నని యెలాగ జేబులో వేశారేమిటి?

గిరీ—అది పోలిటిక్సు దెబ్బోయ్! ఆతరవాత కథ వినం. నామీద కేకలేసిన తరవాత కోపవేణక్క—, ధుమధుమలాడుఘంటూ, పెరుగూ అన్నం కుమ్మడం ఆరంభిం

చాడు. ఇంతలో మీఅప్పవొచ్చి గుమ్మందగ్గిర నిలబడి కోకిలకంఠంతో "నాన్నా తమ్ముడికి పెళ్లి చెయ్యాలంటే నాసొమ్ముపెట్టి పెళ్లి చెయ్యండిగాని వానికొంప ముంచి లుబ్ధావధాన్లుకి యివ్వొద్దని" చెప్పినది దాంతో నీతండ్రికి వెఱ్ఱికోపం వొచ్చి వుత్తరాపోశనం పట్టకుండానే ఆపెరుగూ అన్నంలో విస్తరి తీసికెళ్లి దాన్నెత్తినిరుద్దేశాడు! తరటకశాస్త్రుల్లు అడ్డుపడబోతే చెంబుతో నీళ్ళు వాడినెత్తిం దిమ్మరించాడు. కరటకశాస్త్రుల్లుకి కోపం వొచ్చి శిష్యుణ్ణి తీసుకు వాళ్ళ వూరెళ్ళి పోయినారు.

వెంక—దీనిపేరేనా యేవిఁటి మా నాన్నని జేబులో వేసుకోవడం?

గిరీ—పేషన్స్! కొసాకి విను. స్కౌండ్రల్ కరటకశాస్త్రుల్లు వెళ్ళిపోయినాడనిసంతోషించానుగాని, నీ సిస్టర్ ఫేట్ విషయవైఁ మహావిచారమైఁంది. నేనే దాని హజ్బెండ్నైవుంటే, నిలబడ్డపాటున నీతండ్రిని రివాల్వర్తో షూట్ చేశి వుందును. మీఅమ్మ యేడుస్తూ ఒకమూల కూచుంది. అప్పుణ్ణేవెళ్ళి, నీళ్ళపొయిలో నిప్పేసి నీళ్ళుతోడి నీసిస్టర్ని స్నానం చెయ్యమన్నాను. సిగర్స్ కాల్చుకుందాఁవని అరుగు మీద బిచాణా వేసేసరికి నీతండ్రికి పశ్చాత్తాపం వొచ్చి, తానూ ఆఅరుగుమీదే బిచాణావేసి, ఒక్కసిగరయినా కాల్చనియ్యకుండా రాత్రల్లా కబుర్లలోపెట్టి చంపేశాఁయ్. మొత్తానికి కత్తు కలిపేశాను.

వెంక—యెలాక్కలిపేరేవిఁటి?

గిరీ—ఒక పొలిటికల్ మహాస్త్రం ప్రయోగించి కలిపేశాను.

వెంక—యేవిఁటండా అస్త్రం?

గిరీ—ఒకడు చెప్పిందల్లా మహాబాగుందంటవేఁ. సమ్మోహనాస్త్రవఁంటే అదేకదా?

వెంక—లెక్చరిచ్చి మాతండ్రిని వొప్పించడానికి బదులుగా ఆయన చెప్పిందానికి మీరే ఒప్పుకున్నారూ?

గిరీ—కుంచెం నిలువుగా కొలవడానికి వీల్లేనప్పుడు, తిరిగేశైనా కొలిస్తే నాలుగ్గింజలు నిలుస్తాయి. బాగాఆలోచిస్తే యిన్ఫెంటు మారియేజి కూడుననే తోస్తూంది.

వెంక—యిన్నాళ్ళూ కూడదని చెప్పేవారే నాతోటి?

గిరీ—ఒపినియన్సు అప్పుడప్పుడు ఛేంజి చేస్తూంటేనే గాని పొలిటిషను కానేరడు. నాకు తోచిన కొత్తఆర్గ్యుమెంటు విన్నావా? యిన్ఫెంటు మారేజీలు అయితేనే గాని యంగ్ విడోస్ వుండరు. యంగ్ విడోస్ ఉంటేనే గాని, విడోమారియేజ్ రిఫారమ్కి అవకాశంఉండదుగదా? సివిలిజేషన్కల్లా నిగ్గువిడోమారియేజ్ అయి

నప్పుడు, యిన్నెంటు మారేజీల్లోకి పోతే, సివిలిజేషన్ హోల్టవుతుంది? మరి ముందు అడుగు పెట్టలేదు. గనక తప్పకుండా యిన్నెంట్ మారేజి చెయ్యవలసిందే. ఇది వొహా కొత్త డిస్కవరీ; నంబర్‌టూ, చిన్నపిల్లల్ని చుసలాళ్ళకిచ్చి పెళ్ళిచెయ్యడం కూడా మంచిదే అని నేను వాదిస్తాను.

వెంక—నుబ్బిని లుబ్ధావధానుల్లకి యివ్వడం మంచిదంటారా యేవిటీ? అమ్మ ఆసమ్మం ధం జేస్తే నూతిలో పడతానంటూందే?

గిరీ—ఫెమినిస్ట్ ఫూల్సన్నాడు. "పడుపడు అన్నసవితే గాని పడ్డనాసవితి లేదంది" వెవరోను. నూతులోపడడం, గీతులో పడడం సామ్యమన్నా, ఓ రెండు తులాల సరుకోటి మీనాన్న జేయించి యిచ్చాడంటే మీఅమ్మ అమాంతం మారేస్తుంది. గాని నాఆర్యమెంటు వినుము.

వెంక—యేవిటండి.

గిరీ—పెళ్ళనే వస్తువ శుభవాంఛ? అశుభవాంఛ? మంచిదా? చెడ్డదా? చెప్పు?

వెంక—మంచిదే.

గిరీ—వెరిగుడ్. పెళ్ళనేది మంచి పదార్థమైతే 'అధికస్య అధికం ఫలం' అన్నాడు గనుక చిన్నపిల్లని ఒక ముసలాడికి పెళ్ళిజేసి, వాడు చస్తే మరొకడికి, మరోడు చస్తే మరోడికి, యిలాగ పెళ్ళిమీద పెళ్ళి, పెళ్ళిమీద పెళ్ళియయి, వీడిదగ్గరో వెయ్యి. వాడిదగ్గిరో వెయ్యి, మరోడిదగ్గిర మరో వెయ్యి, రొట్టిమీద నెయ్యి, నేతిమీద రొట్టెలాగ యోగక్షేమవృద్ధిగా కన్యాశుల్కం లాగి, తుదకి నాలాంటి బుద్ధిపరంతుణ్ణి చూసి పెళ్ళాడితే చెప్పావ్ ఐజా? ఇహ సౌఖ్యం పూర్తిగా లభిస్తుంది. ఇహ సౌఖ్యంవుంటే పరసౌఖ్యం కూడా సాధించావేడ అన్నచూట యులాగో తెలిసిందా? ఈజ్ మెంటు హాక్కు యట్టాబ్లిష్ అవుతుంది.

వెంక—కన్యాశుల్కం కూడా మంచివంటున్నావేవిటి?

గిరీ—మరేవిటనుకున్నావ్? నెవ్వర్డూబ్టెనాస్సన్నాడు చేస్తే శుద్ధక్షవరవేగాని తిరపతి మంగడిలాగ క్షవరం చెయ్యకూడదు. యీఅస్త్రంతోటే మీతండ్రి కళ్యం అయినాడు. యింగ్లీషువాడు 'థింక్' అన్నాడోయి ఆలోచిస్తేగాని నిజం బోధపడదు. బాగా ఆలోచించగా, కన్యాశుల్కంలేని మేరేజీ యీభూప్రపంచంలో లేదు విన్నావా?

వెంక—యెలాగండి?

గిరీ—ఆలా అడగవోయి, యేం? డబ్బుచ్చుకుంటేనే కన్యాశుల్కమయిందేం? ఇన్ని తులాలు బంగారం పెట్టాలి, యింత వెండి పెట్టాలి, ఇని రూపాయిలకి బదులుగా వెండిబంగారాలకింద ధనంలాగితే, కన్యాశుల్కం అయింది కాదేం? యీ పెద్దపెద్ద పంతుళ్ళవారంతా యిలా వేస్తూన్నవారేనా?

వెంక—అవును.

గిరీ—యింక దొర్లరాదోనో! వాళ్ళతస్సాగొయ్యా. యిల్లుగుల్ల చేస్తాడోయి; అవి గుడ్డలు కావు, అవి శెంట్లు కావు, అవి ఆయుల్ను కావు, మేరియేజి సెటిలుమెంటని బోలెడు ఆస్తికూడా లాగుతారు, ఈఆర్ర్యుమెంటు నేను చెప్పేసరికి నీతండ్రి బ్రహ్మానందభరితుడైనాడు. లుబ్ధావధాన్లు పెళ్లికి అన్నిటికన్న పెద్దసబబాకటి నీకు చెప్తాను విను.

వెంక—యేమిటండి?

గిరీ—లుబ్ధావధాన్లు ముసలాడూ, బంగారప్పిచికానున్నూ. రెండేళ్ళకో మూడేళ్ళకో అమాంతంగా బాల్చీ తన్నేస్తాడు. అనగా "కిక్స్ ది బకెట్" దాంతో నీచెల్లెలు రిచ్చి విడో అవుతుంది. నువ్వూ పెద్దవాడివైవతరవాత దానికి విడో మారియేజి చేసి కాళ్యాతవైన కీర్తి అతిసులభంగా సంపాదించవచ్చును. యేమంటావ్?

వెంక—అవును.

గిరీ—మరో గొప్పమాట. యీసంబంధంఅయితే నీకూనాకూ సంబంధం కలుస్తుందోయి.

వెంక—అది నాకిష్టమే.

గిరీ—రాత్రి నీతండ్రి, నీకు హైకోర్టుకాల్తీదాకా చదువు చెప్పిస్తానన్నాడు. బ్రహ్మ తోపయోగం పుస్తకాలమాట కదిపొనుగాని, పెళ్ళినుంచి వచ్చింతర్వాత యిస్తానన్నాడు. యీలోగా చుట్టముక్క ల్లేకపోతే గుడ్లొక్కిస్తాయి. సిగర్సుకోసం కాపర్సేవయినా సంపాదించావా లేదా?

వెంక—లేదు. యీవుదయవడల్లా ఆమ్మ ధుమధుమలాడుతూనేఉంది. మానాన్న పొడుం కోసం కొట్లో నిలవచేసిన పొగాకులోని వోకట్ట వోణీలో దాచి తీసుకొచ్చాను.

గిరీ—దటీజ్వోట్టికిక్స్! మరి యింతసేపూ చెప్పేవుకాఖేం? చుట్టల్చుట్టుకుని యీ కోవిల గోపురంలో కూచుని కాల్చుకుందాం రా?

వెంక—కోవిల్లో చుట్టకాల్చవొచ్చునా?

గిరీ—కాలిస్తే కోవిల్లోనే కాల్చాలోయి. దీనిపొగ ముందర సాంబ్రాణీ, గుగ్గిలం యేమూల? యేదీకట్టయిలా తే (కట్ట అందుకొని వాసన చూసి) ఆహా! యేవిడ పొగాకోయి! నిజంగా కంట్రీలైఫులో చాలా చమత్కారం ఉంది. బెస్టు టొబాక్కో, బెస్టు గేదెపెరుగు. మంచిమీ. అంచేత నేనోయ్ పోయట్ను 'కంట్రి లైఫ్ కంట్రీ లైఫ్' అని దేవుల్లాడుతాడు.

వెంక—మీరూ పోయాచ్చేగదా?

గిరీ—అందు కభ్యంతరవేమిటి? నాకూ కంట్రీ లైఫు యిష్టవేగాని సీవలోలాగ బ్యూటిఫుల్ షెపర్డెస్లూ, లవ్ మేకింగూ వుండవోయ్. గ్రాస్‌గగల్సు తగు మాత్రంగా వుంటారుగాని, మూడ్స్టోన్స్మెల్ ! ఆహోహాటిన్నీ నున దేశంలో మెయిడన్సు వుండరోయి, యెంతసేపూ లవ్మేకింగ్ విడోజ్కి చెయ్యాలిగాని, మరి సాధనాం తరం లేదు.

వెంక—మీరు విడోమీద చేసిన పోయిట్రీ రాసియిస్తానని యిచ్చారుకారుగదా ?

గిరీ—ఇడగ్గానేయిస్తే వస్తువిలువ తగ్గిపోతుంది. ఆహోహాటిన్నీ, మజ్జెండేళ్ళుపోతేనే గాని దాని రసం నీకు బాగా బోధపడదు. అయినా స్పెషల్ కేసుగా నీకు ఉప దేశం చేస్తాను నోటుబుక్కు తీసి రాయి.

(గిరీశం చుట్టకాలుస్తూ, మధ్యమధ్య చుట్టచేత పట్టి ఒకొక్కక్క-
ముక్క చెప్పగా వెంకటేశం వ్రాసెను.)

THE WIDOW.

She leaves her bed at A. M four,
And sweeps the dust from off the floor,
And heaps it all behind the door,
The Widow!

Of wond'rous size she makes the cake,
And takes much pains to boil and bake,
And eats it all without mistake,
The Widow!

Through fasts and feats she keeps her health,
And pie on pie, she stores by stealth,
Till all the town talk of her wealth,
The Widow!

And now and then she takes a mate,
And lets the hair grow on her pate,
And cares a hang what people prate,
The Widow!

I love the widow—however she be,
Married again—or single free,

Bathing and praying,
Or frisking and playing,
A model of saintliness,
Or model of comeliness,
What were the earth,
But for her birth?

The Widow!

యిది నేను రిహార్సల్లో ఆచ్చువేసేటప్పటికి కొన్నిసక్ చూసి గుండె కొట్టు కున్నాడు. చుట్టతాగడం సమాప్తంచేసి యింటికి పోదాం రా చాలానేపైంది.

(నాలుగడుగులు యిద్దరూ నడిచేసరికి అగ్నిహోత్రావుధాన్లు కలియును)

అగ్ని—ఏవండీ హాస్యమాన్లుగారూ! మీ పేరేవిటండీ!

గిరీ—గిరీశం ఆంటారండి.

అగ్ని—అదుగో, గిరీశంగారూ రాత్రి మవవడనుకున్నప్రకారం మన దావాలు గెలుస్తా యనే మీ అభిప్రాయవాఁ?

గిరీ—గెలవకపోతే నేను చెప్పి కడపాయించుక వెళ్ళిపోతాను. మీ పూహాపోహలు సామాన్యమైనవా? అందులో "యుక్తో ధర్మస్తతో జయః" అన్నట్టున్యాయం మీ పక్షం వుంది బారిస్టరుగారి కేసు విషయమై జబ్బల్పూర్ హైకోర్టు తీర్పొహటి మనకి మహాబలంగా వుంది, మా పెత్తండ్రిగారు యిలాంటికేసే ఒహటి యీమధ్య గెలిచారండి.

అగ్ని—దీనికల్లా ఆసాధ్యం యీకేసు కాకినాడలో తేవలసొచ్చింది. మా కరటకశాస్త్రుల్లుని పంపిస్తే యెవడో చవటపక్షీల్ని కుదిర్చాడు. వాడెప్పుడూ డబ్బు తెమ్మని రాయడమేగాని కేసుభోగట్టా యేవీ రాయడు. గడియగడియకీ వెళ్ళదావంటే దూరాభారం గదా?

గిరీ—మీకలవాటే స్టీమరుమీద వేను వెళ్ళి ఆవ్యవహారవంతా చక్కబెట్టుకు వస్తానుం మా పెత్తండ్రిగారు కాకినాడకల్లా తెలివైన ప్లీడరు, ఆయన పట్టిన కేసు యెన్నడూ పోయిందన్నమాట లేదండి.

అగ్ని—మీరు వెళ్ళితే నేను వెళ్లినట్టే, యంతిఫీజయినా మీ పెత్తండ్రిగారికి వకాల్తీ యిద్దాం, యూవరంటారు?

గిరీ—మీఫీజిగర ఫీజాపుచ్చుకోవడంకూడానండి? ఖర్చులుమట్టుకు మీరు పెట్టుకుంటే ఫీజక్కరలేకుండానే పనిచేయిస్తానండి.

అగ్ని—మీరలా అంటారన్నేనెరుగుదును గాని గెలిచిం తరువాత మనకి తోచిన బహుకుతీ యిద్దాం.

గిరీ—యిచ్చినాసరే యివ్వకపోయినా సరేలెండి.

[బుచ్చమ్మ ప్రవేశించును.]

బుచ్చమ్మ—నాన్నా అమ్మ స్నానానికి లెమ్మంచూండి.

అగ్ని—అలాగే. (బుచ్చమ్మ వెళ్ళిపోతూండగా గిరీశం కేగంట చూచును.)

భోజనం చేసినతరవాత కాయితాలు మీచేతికిస్తాను. ఆవన్నీ సావకాశంగా చూడండి, మా యింటితూరు ప్పాడుగు రావాఁవుధాన్లుమీద మండడిగోడవిషయమై మనం తెచ్చిసదావా లంచం పుచ్చుకుని మునసబు అన్యాయంగా కొట్టేశాడు. జడ్జీ కోర్టులో అప్పీలుచేశాం; మావకీలు ఆవతలపార్టీవగిర కతికి మన కేసు ధ్వంసం చేశాడు. మీవంటివారు నాకు చెయ్యూసరా వుంటే రావాఁవుధాన్లు పిల కూడ దీనేదును; కానిండిగాని తూర్పు మండడిగోడ రావాఁవుధాన్లిచయితే, పడవఁటి మండడిగోడ సుందవాల్నా లేదా? న్యాయం చెప్పండి చూడండీ. దానిమీద యెలాకొంజాయెత్తేడో! క్రిమిల్న సీపించమని భుక్తసలహా చెప్పేడు.

[బుచ్చమ్మ ప్రవేశించును.]

బుచ్చ—నాన్నా! అమ్మ స్నానం చెయ్యమంచూంది.

అగ్ని—వెధవచుండా సాద! పెద్దమనుషుల్తో వ్యవహారం మాట్లాడుతూంటే రామాయణంలో పిడకలవేట్లాటలాగ అగే పిలవడవాఁ?

గిరీ—తప్పకుండా క్రిమినల్కేసు తేవలసిందే, క్రిమినల్ప్రొసిజ్యూర్ కోడు 171 శక్షన్ ప్రకారం తెద్దావాఁ? 172 డో శక్షన్ ప్రకారం తెద్దావాఁ?

అగ్ని—రెండు శక్షన్లూ తేలేవేఁ?

గిరీ—నేరంగలప్రదేశం, ఆక్రమణ—రెండు శక్షన్లూ కూడా ఉపచరిస్తాయి సరేగదా కళ్ళతో చూశానుగనుక యీగోడమీదయినట్టు జల్లీలెగ బొడిచి సాక్ష్యం కూడా పల్గలను, యీగోడ స్పష్టంగా మీదాన్లాగే కనబడుతూంది.

అగ్ని—అందుకు సందేహంవుండండీ, యేయురిచి యెన్నాళ్ళు వూరుకున్నాను. పెరటి గోడకూడా చూతురుగానండి, ఆక్కా బత్తుడిముక్కు నులిపి గెల్చుకున్నాను, కాని యీదావాలక్రింద సిరిపురంభూవిఁ ఆమ్మెయ్యవలసి వొచ్చిందండి, రావాఁవ ధాన్లుకేసుకూడా గెలిస్తే, అవిచారం నాకు లేకపోవును.

(అందరు నిష్క్రమింతురు.)

శ్రీ

కన్యాశుల్కము — తృతీయాంకము



౧-వ స్థలము : రామచంద్రపురం అగ్రహారంలో రామప్పంతులు యింట్లో సావిట్లో గది.

[మధురవాణి ప్రవేశించును.]

మను—యీరామప్పంతులు ఇభ పైకి పటారం, లోపల లొటారంలా కనిపిస్తూండి. భూవులన్నీ తాకట్టుపడి వున్నాయిట; మరి ఋణంకూడా పుట్టడట వాళ్ళకీళ్ళకీ జుట్టు ముడేసి జీవనం జేస్తూన్నాడు, యీవూరు వేగం సవిరించి చెయ్ చిక్కినంత సొమ్ము చిక్కించుకుని పెందరాళే ఎగరోకొమ్మ పట్టుకోవాలి. (పాడును.)

'తెలియుకి మోసపోతివే, తెలియుకి' (పాడుతుండగా రామప్పంతులు ప్రవేశించును)

రామ—యేవిటలో ఆ మోసపోవడం? తరవాత ముక్కావిటి, పాడూ,

మధు—తరవాత ముక్కావుడి, మిమ్మల్ని నమ్మి మోసపోయినాను.

రామ—అదేం అలా అంటూన్నావు? నిన్ను మోసపుచ్చలేదే? నిర్ణయప్రకారం రెండొందలూ సట్టంలో యిచ్చాను. తెలతీతం నెలసు ముందే యిచ్చాను. యిహ మోసవేవుంది?

మధు—యేంచిత్రంగా మట్లాడతారు పంతులుగారూ! నాకు డబ్బే ప్రధానవైనట్టు మీమనసుకి పొడగడుతూంది కాబోలు, నాకు డబ్బు గడ్డిపరక. మీభూవులు ఋణాక్రాంతవైనాయని అప్పట్లో నాకు తెలునుంటే మీదగ్గిర రెండొందలూ పుచ్చుకిందునా? మీరు ఖర్చునెచ్చాలు లగ్గించుకొని సంసారం బాగుచేసుకోక పోతే నేనుమాత్రం వొప్పేబాన్ని కాను. ఫలానా పంతులుగారు ఫలానా సాన్నులచుకుని బాగుపడ్డారంటేనే నాకు ప్రతిష్ఠ. మాయింటిసాంప్రదాయం ఇది పంతులుగారూ! అంతే గానిలోకంలో సాన్లమిచ్చని వూహించకండి.

రామ—భూవులు తనఖాఅన్నమాట శుద్ధఅబద్ధం యవరన్నారో గాని; నేను మహారాజులా వున్నాను.

మధు—నాకంటికి మహారాజులూ కనపడబట్టే యిల్లూ, వాకిలీ వొదిలి మానం ప్రాణం మీపాలుచేసి నమ్మి మీరెంట వొచ్చాను. నన్ను మోసం మాత్రం చెయ్యకండి; మిమ్మల్నే నమ్ముకుని వున్నాను.

రామ—నేను మోసంచేసే మనిషినేనా ?

మధు—అలాగయితే లుబ్ధావధాన్లుగారికి పెళ్ళెందుకు కుదిర్చారు ? నాకు తెలియదను కున్నావా యేమిటి ? అసలులాడికి పెళ్ళెందుకు ? మీకోసమే యీయెత్తంతాను.

రామ—హా ! హా ! యిదా అనుమానం ! కొంచం గెడ్డం నెరుస్తూంది. వున్ను కూడా ముసలాణంటావా యేమిటి ?

మధు—చెట్లకి చావ నలుపు, మనిషికి చావ తెలుపూ. అనగా చీకట్లో నక్షత్రాల్లాగ అక్కడక్కడ తలవెంట్రుక తగిల్తే నే చమక్.

రామ—స్వారస్యం మా చమత్కారంగా తీశావ్ ! మోదీ ముద్దు. (రామప్పంతులు మధురవాణిని ముద్దెట్టుకోబోవును.)

మధు—(చేతులలో అడ్డి ముఖము త్రిప్పుకొని) నేనూ పిల్లా కాదా ? లుబ్ధావధాన్లు పెళ్ళితప్పించే స్తేగాని నేను ముద్దుపెట్టుకోనివ్వను.

రామ—అంతా సిద్ధవ్వెం తరవాత' నాకొక్కణ్ణీ అవడానికి (బలాత్కారంగా ముద్దు పెట్టుకొనును.)

మధు—సత్తు వుందనా మోటతనం ?

రామ—నాసత్తు విప్పడేం జూశావ్. చిన్నతనంలో ధ్వజస్తంభం దండతో కొడితే గణగణమని గంటలన్నీ ఒకగడియ వాగేవి. నాడు జబ్బు చేసిందగ్గిర్నుంచీ డీలా అయిపోయినాను.

మధు—యిదా డీలా ? నాచెయి చూడండీ యలా కందిపోయింనో అన్నా,

రామ—చాప చిరిగినా చదరంతోనే, నీప్రాణునికి యిప్పటిసత్తువే ఉడ్డోలంలా కన పడుతూంది.

మధు—యీపెళ్ళి మాన్పించక పోతే నేను మీతో మాట్లాడను.

రామ—వెట్టికుదిరింది, రోకలితలకి చుట్టమన్నాట్ట ! రెండేళ్ళాయి ఆముసలిగాడిన కొడుకుమీద నాలౌక్యప్రజ్ఞంతా వినియోగపర్చి పెళ్ళి సిద్ధంచేసి యిప్పుడెలా తప్పించడం ?

మధు—యేం లౌక్యం చేశారు ?

రామ—ఆలా ఆడుగు. నాబుద్ధిసత్తువ నూడా నీకు తెలుస్తుంది. లుబ్ధావధాన్లు వరమ బోభి. వాడిగుణం యిలావుండబోతుందని పోల్చాలేమో అన్నట్టు చిన్నతనంలో వాడికి పేరుపెట్టాను. పెళ్ళాడితే వొల్లమాల్ని ధనంవొస్తుందని ఆశ పెట్టించాను.

మధు—యలాచేశారీమహాచిత్రం ? పెళ్ళైతే ధనం ఖర్చౌతుందిగాని, రావడ మెలాగ ?

రామ—లౌక్య మంటే మరేమిం బనుకున్నావు ? అసాధ్యాలు ! సాధ్యం, సాధ్యాలు అసాధ్యం చెయ్యడమేకదూ ? మన సిద్ధాంతిని దువ్వేటప్పటికి వాడేం జేశాడను

కున్నావు? లుబ్ధావుధాన్లు జాతకం యంగా దిగా చూసి, శీఘ్రంలో వివాహా యోగం వుందన్నాడు, అనివాహ్యము పల్లధనయోగంవుందన్నాడు, దాంతో మునలా డికి డబ్బొస్తుందనుకోళ్ళ ముందుకి, డబ్బు ఖర్చొతుం గన్నభయం వెనక్కి లాగడం ఆరంభించింది. ఇంతట్లో పండాగారి రిక్క డికొచ్చారు, ఆయన్ని కూడా తయారు చేశాను. లుబ్ధావుధాన్లు అనుమానం తీర్చుకుందానని ఆయనకి జాతకం చూపించే సరికి పండాగారు యేమన్నారూ? "వివాహాన్నయోగాలు జవిలిగా వున్నాయి, ఆయితే మీరు పెద్దవాళ్ళు, యిప్పుడు మీకు పిల్ల నెవరిస్తారు, పెళ్ళిలా అవుతుంది? ఇలాంటివి జరగడానికి వీల్లేని మహాయోగాలు జాతకాల్లో పట్టినప్పుడు గొప్పమేలుకు బదులుగా గొప్పకీడు సంభవిస్తుంది. అనగా మీకు మార్కోడ ధన నష్టవోడ సంభవిస్తుంది. గ్రహశాంతి చేసి బ్రాహ్మణ భోజనం బాహుళ్యంగా చెయ్యండి, కొండత్త జబ్బొగిబ్బొచేసి ఆడతనో అరిష్టం పోతుంది. మంచిరోజు చూసి నూర్యనమస్కారాలు ఆరంభించండి" అని చెప్పేసరికి అవుధాన్లు గుండె రెండు చెక్కలై వివాహప్రయత్నం అరంభించాడు. ఇదీ కథ.

మధు—యేమి కల్పన!

రామ—ఇంకా వుంది! యిహను కృష్ణారాయపురంలో అగ్నిహోత్రావుధాన్లు కూతురు జాతకవేలా వుందట? చెప్పడానికి అలవిలేదు. అది కాలుపెట్టిన యిల్లు పది యిళ్ళవుతుందట. అది పట్టిందల్లా బంగార మౌతుందట!

మధు—నిజవేనా లేక ఆదీ మీబనాయింపేనా?

రామ—అదినుట్టుకు నా బనాయింపు కాదు, అగ్నిహోత్రావుధాన్లె జాతకం అలా బనాయించాడు, మాబ్రాహ్మల్లో యిది పరిపాటె, పెళ్ళిళ్ళలో చంపించిడి ఒహ జాతికవూడ నిజంవుండదు.

మధు—యేమొ్మాసం!

రామ—లౌక్యం, లౌక్యవదను.

మధు—రెండింటికీ యేవిటో భేదం!

రామ—నమ్మించోట చేస్తేమోసం, నమ్మించోట చేస్తే లౌక్యవూదను.

మధు—తాను చేస్తే లౌక్యం, మరోడు చేస్తె మోసం అనరాదా? అబద్ధానికి అర్థ వేదవిటి?

రాను—యావదన్నావూ? అబద్ధవదనా? ఉద్యోగధర్మం లౌక్యవృత్తి అని, అది వక వృత్తి భగవంతుడు కల్పించాడు. ఆలౌక్యవృత్తి యెటువంటిదీ? నిజాన్ని పోలిన అబద్ధవాడి ద్రవ్యాకర్షణ్ణచేసేది. ఈభర్మనూత్నాలు నీకెలా తెలుస్తాయి.

మధు—నాకెలా తెలుస్తాయి నిజవేగాని, ద్రవ్యాకర్షణ యలాగ యీపెళ్లివల్ల?

రామ—(తనలో) క్రాసెజ్జామిషను చేస్తూందోయి దీం తస్సాగొయ్యా (పైకి) నీకు

మేజువాణి నిర్ణయించుకున్నాను కానూ, నీకు పదిరూపాయల సొమ్ము దొరకడం ప్రవ్యాకర్షణకాదా ?

మధు—యేంచిత్రవైచిత్రమనుష్యులు పంతులుగారూ ! (తనులపాకు చుట్టతో కొట్టి) నేను రాబోతానని రెండేళ్ళకిందట కలగని, యీరాబోయే మేజువాణి బుద్ధిపూర్వకంగా పుంచుకొని యీపెళ్ళి కావడానికి విఘ్నప్రయత్నం జేశారూ? ప్రవ్యాకర్షణ యలాగో నాకు బోధపడ్డది. పెళ్ళికూతుర్ని యిలాకా పేసుకుని, దాంద్వారా ముసలాడి మూటా ముల్లా లాగేస్తారు. యింతసత్యదూర పదార్థమైనా ఆమాత్రం ఊహించుకోగల్ను. లేకపోతే నేయింత బతిమాలుకున్నా యీపెళ్ళి తప్పించక పోవవేవిఁ? మీబుద్ధికి అసాధ్యం వుండంటే నే నమ్ముతానా ?

రామ—ఆమాట్నిజాఁవేఁగాని, అన్నిపనులూ ప్రవ్యాకర్షణకోసమే చాస్తానగుకున్నావాయేవిఁటి ? ఆముసలాణ్ణి కాపాడదామనే, యీపెళ్ళి తలపెట్టాను.

మధు—'చిత్రం చిత్రం మహాచిత్రం' అని కథుంది, అటా వున్నాయి మీచర్యలు.

రామ—ఆకథేదో చెబుదూ, నాక్కథలంటే మాసరదా.

మధు—పొగటిపూట కథలేవిఁటి ? ముందు యీచిత్రకథేవిఁటో శలవియ్యండి.

రామ—ఆది చెప్పేదికాదు చెప్పను.

మధు—చెప్పకపోతే వొప్పను.

రామ—ఒప్పకేంజేస్తావు ?

మధు—యేంజాస్తానా? యీజడతో కొడతాను. శాస్త్రంలో కామకులపు చెప్పిన ఆయుధవిఁది.

రామ—నేం దెబ్బలికి మనిషిని కాను. శాస్త్రం గీస్త్రం వొకపక్కనుంచి మోట సరసం మాను. చెప్పమంటే చెబుతానుగాని ఆలాంటి కబుర్లు నువ్వు వినకూడదు. మరేంలేదు లుబ్ధావుధాన్లు వెధవకూతురు మీనాక్షి ప్రవర్తన మంచిదికాదు. నాల్రోజులకొహమారు అది పీకలమీదికి తెస్తూంటుంది, పోలీసువాళ్ళు బెదరించి పదిడబ్బులసొమ్ము లాగేస్తూంటారు. డబ్బుఖర్చంటే మనలాడికి ప్రాణపోకట. సంసారం కూడా మీనాక్షి దూబర చేస్తుందంటాను. పెళ్ళయితే దాని ఆట కడుతుంది.

మధు—మీనాక్షి ప్రవర్తన బాగుందికాదంటూ మీరే చెప్పాలీ. మీరు కంటపడ్డతర్వాత యే ఆడదాని ప్రవర్తన తిన్నగా ఉంటుంది ?

రామ—ఆదుగో చూశావా ? అలా అంటావనేకదూ, చెప్పనన్నాను.

మధు—యీచిక్కులు నాకేం తెలియవువు. పెళ్ళి మానిపించెయ్యండి.

రామ—యీపెళ్ళిలో నీమేజువాణిపెట్టి పదిరాళ్ళిప్పిస్తాను మాటాడకూరుకో.

మధు—(ముక్కుమీద వేలుంచుకొని) లుబ్ధావుధాన్లుయెదట నేను మేజువాణీ ఆఁ !

రాను—పేరువాడు గాని, సభలో పెద్ద సేవేకనూ?

(హెడ్‌కనిస్టేబ్ చుట్టకాలుస్తూ ప్రవేశించి మర్చీమీద కూర్చొనును.)

హెడ్—రానుప్పంతులూ; యినస్పెక్టరికే టోపీ వేశావటే?

రాము—(హెడ్‌కనిస్టేబు చెవిలో) గారూ గారూ ఆసనయ్యా.

హెడ్—యెప్పుడూ లేది నాచేటి గిరేటీ, చింతగారు?

రాము—ఆడవాళ్ళున్న చోటికి తోసుకురాకడవేరా, అన్నా!

హెడ్—ఆడవాళ్ళంటున్నావు, నువ్వుకూడా అందులోనే జమాయేవిటి? ఆహాహా!

రాము—హాస్యానికి వేళా సాళా ఉండాలి.

హెడ్—నేను హాస్యంకోసం రాలేదు; ఇనస్పెక్టరు పేరుచెప్పి రావినాయుడిదగ్గిర పాతికరూపాయల్లాగావటి, యిలా యెందరిదగ్గిర లాగావో? రామప్పంతుల్ని నిల్చున్నపట్టాన్ని పిలక్టిపట్టి యీడ్చుకురా అని నాతో ఖచిరంగా చెప్పి యినస్పెక్టరు పాలెం వెళ్ళిపోయినాడు.

రాము—చిన్నప్పుడు వొక్కబర్లో చదువుకున్నాం యినస్పెక్టరూ నేనూను. అంచేత అతని పిలక నేనూ, నాపిలక అతనూ లాగినా ఫర్వాలేదు. రావినాయుడిమాట మాత్రం శుద్ధాబద్ధం. మీరు ముందు పదండి. గుఱ్ఱం కట్టించుకుని స్టేషనుదగ్గిర కలుస్తాను.

హెడ్—నేనెలావస్తాను నీతోటి; నాకు వొళ్లమూళ్ల ఖనుంది. ఒక కనిస్టేబుని నీతో పంపిస్తాను.

రాము—(హెడ్ చెవులో) నాయింట్లోమాత్రం నకారప్రయోగం చెయ్యకు. నీపుణ్యం వుంటుంది.

హెడ్—అదా నీభాష! అలాకాక్కానియ్యి. (నిష్క్రమించును.)

రాము—(తనలో) ఆదుగో మళ్ళీ వీకవచనవే కూస్తాడు! (పైకి) యెవ్వడాఅక్కడ.

నౌఖరు—(ప్రవేశించి) పిత్తం బాబు.

రాము—గుఱ్ఱం కట్టుమను.

నౌఖరు—సిత్తం బాబూ, (నిష్క్రమించును.)

రాము—చూశావూ మధురవాణీ నే నిన్నలబడ్డచోట రూపాయలు గలగలాల్తాయి. యీ యినస్పెక్టరుగాడికి యీతాలూకాకి వొచ్చింతరువాత ఆయిదారువేలు యిప్పించాను. వీధితలుపు వేసుకుని, సంగీతసాధకం జేసుకో, విద్యవంటి వస్తువు లేదు. (గుమ్మందాటి నాలుగడుగులు వెళ్లి, తిరిగివచ్చి) అప్పుడే వీణ తీశావూ? యీవూళ్ళో మాచుర్తార్లున్నారు; నాన్నేహితులవరనీ, బంధువులవరనీ పేరుపెట్టుకొస్తారు. రానీకుండా (తలుపుపైనించివేసి) గడియవేసుకో. (నిష్క్రమించును.)

ఎ-వ స్థలము : రామప్పంతులు యింట్లో పడకగది.

[మధురవాణి తివాసీమీద కూరుచుని వీణ వాయించుచుండును. వాయిద్యం ముగించి]

మధు—విచ్యవంటి నస్తువులేదు, నిజమే—ఒక్కటితప్ప—అదేంటి? విత్తం. డబ్బు రానివిద్య దారిద్ర్యహేతువు. యీవూళ్ళో నారదుడు వొచ్చి పాడితే నాలుగు దమ్మిడీ లిప్పరు, గనుక యీవీణ యిటు పెడదాం. హెడ్డు ఆనిస్టీటు సొజ్జచేసి వెళ్ళాడు ఆతడు యిచ్చేది చచ్చేదీలేదుగాని, జట్టీలేవైనావొ నెత్తీకొడ్డుకాస్తాడు.

(వీధితలుపు తట్టబడును)

వొచ్చాడుకాబోలు, (తలుపుదగ్గిరకి వచ్చి) యెవరు మీరు? బంధువులా?

(తలుపవతల కరటకశాస్త్రులు, కన్యవేషంతో శిష్యుడునున్నాడు.)

కరట—ఆపద కడ్డం బడ్డవారే బంధువులు. మేమిప్పుడు బంధువులం కావుగాని మీరు మాకు బంధువులు కాగలరు.

మధు—నేస్తులా?

కరట—(తనలో) యీకంతంవిన్నట్టుంది. (పైకి) నేస్తం కట్టడానికే వొచ్చాం.

మధు—దేంతో కడతారు?

కరట—(తనలో) యీవేశ్య మధురవాణి కాదుగదా? కంఠాన్ని పోలిన కంఠముండకూడదా? (పైకి) నేస్తం కట్టడానికల్లా ఉన్నది నక్కజొకచా టంకం?

మధు—యేంటంటో ఆటంకం?

కరట—బంగారం!

మధు—మాపంతులుగారికి మీరు నేస్తులూ బంధువులూ కూడా కాకపోతే తలుపు తియ్యొచ్చును. (తలుపు తీయును.)

కరట—(తనలో) అరే! మధురవాణే!

మధు—(ముక్కుమీద వేలుంచుకొని) చిత్రం!

కరట—యేవిటి చిత్రం?

మధు—యీవేషం!

కరట—ఊదరనిమిత్తం బహుకృతవేషం; యిది దేవుడు డిచ్చిన వేషవేను.

మధు—నాదగ్గిరేనా మర్మం? యీ పిల్లెవరో?

కరట—నాకొమార్తె.

మధు—నాబంగారమల్లా చెడి పొగటివేషాల్లో దిగిండా? పెట్టి పుట్టారు గదా యేల యీ ఆవస్థ?

కరట.—నీ నవ్వల్లీ దేవుడిచ్చిన స్థితికి లోపం రాలేదు. నిన్ను చూదావఁని వొచ్చాను.

మధు—ఇన్నాళ్ళకైనా యీదీనురాలు మీకు జ్ఞాపకం రావడం అదెంత గాదు?

కరట—నీలాంటి మనిషి మళ్ళీ వుందా? నిన్ను చూడ్డం బ్రహ్మానందం కాదా? నీదగ్గరకి రావడం, చేదనా యిన్నాళ్ళూ రాలేదనుకున్నావు? డిప్టీకలక్టరుగారి కుమారరత్నంగారు నిన్ను చేపట్టాడని తండ్రికి తెలిసినతరవాత, నేను గానీ నీయింటికి వొస్తే పీక ఉత్తరించేస్తాడేమో అనేభయంచేత కొంచెం యెడబెట్టి యితడికి యెప్పుడు బదిలీ అవుతుంది నామధురవాణిని యెప్పుడు చూస్తాను అని దేవుణ్ణి సదా ప్రార్థిస్తూ వుంటిని. నువ్వెక్కడెన్నాళ్ళాయి ఉన్నావు?

మధు—డిప్టీకలక్టరుగారి కుమారరత్నంగారినిఁ తండ్రి, చదువు పేరుపెట్టి చన్నపట్ణం తగిలిన రెండునెల్లదాకా ఆయన నేస్తుడు గిరీశంగారిద్వారా డబ్బు పంపించాడు. ఆతరవాత మొన్నటిదాకా గిరీశంగారు నన్ను ఉంచారుగాని, డబ్బుకి యిటా ముటిగా ఉండేది. నాయింటికి వొచ్చినవాడల్లా తన కొడుక్కి దోస్తీ అయివుంటాడని డిప్టీకలక్టరు అనుమానిస్తాడేమో అని పేరుగలవాడెవడూ నాయింటికి రావడం మానేశాడు. సంజీవరావుగారి అల్లరి కొంచెం మరుపొచ్చిందాకా పైనుందావఁని యీవూరొచ్చాను.

కరట—(ముక్కుమీద వేలుంచుకొని) గిరీశం నిన్నుంచుకున్నాడా? మా మేనల్లుడికి చదువుచెప్పడాని కుదుర్చుకుని మావాళ్ళింట్లో చేరాడు. వాడికి పెందరాళే ఉద్వాసన చెప్పాలి.

మధు—(ముక్కుమీద వేలుంచుకొని) నాదగ్గిరకు వచ్చినవాడల్లా చెడిపోయినాడేఁ? నాదగ్గిరకు మీరు రాకుండా అవరోధం కలిగించని యిప్పుడే డిప్టీకలక్టరుగార్ని తిట్టేరే. ఆయనకంటె మీన్యాయం యేంబాగా ఉంది? నాదగ్గిరకు వచ్చినందుకు మీభార్యాగారు ముందు మిమ్మల్ని మెడబట్టుకొని యింట్లోంచి తరవ్వాఁలిసింది. తనకి రొట్టా. ఒకాడికి మూక్కానా?

కరట—క్రియలలో అంతవరకూ జరక్కపోయినా మాటల్లో ఆమర్యాదా ఆమేషా నాకు జరుగుతూనే ఉన్నది.

మధు—(చిరునవ్వుతో) యీయిల్లాలు మాపంతులు కంటబడితే యీవిడగుట్టు బట్టబయలౌతుంది.

కరట—యిల్లాలనేస్తున్నావేం అప్పుడేను? కన్నెపిల్ల; దీన్ని పెండ్లి చేయడానికే, నీదగ్గిరికి తీసుకొచ్చాను.

మధు—మాపంతులుకేనా పెళ్లి?

కరట—"ఏకానారీ సుందరీవాదరీవా" అన్నాడు. త్రిలోకసుందరి నువ్వు దొరికింతరువాత నీపంతులుగారికి యింకా పెళ్ళెందుకు?

మధు — అయితే మరెవరికి పెళ్ళిచేస్తావేం? నాకాయేంటి? అల్లాగైతే, సైయేం! మొగవేషం వేసుకొని, పెళ్ళిపీటలమీద కూర్చుంటాను. యిలాంటి పెళ్ళాం దొరకడ మెలాగ? జగత్ప్రసిద్ధులైన కరటకశాస్త్రుల్లుగారి అల్లుణ్ణి కావడం యెలాగ? దివ్యసుందరవిగ్రహానని పొగడగానే నాబుగ్గలు పొంగుతాయనుకున్నారు కాబోలు! యీపిల్లదగ్గిర నాబోట్లు పనికిరాని మూడువర వేషాలు. ఆడది మెచ్చిందే అందం! మొగాడికన్నా మనసక. మీకేం తెలుసును. మరి నా పెళ్ళాన్ని నాకిచ్చేసి మీ తోవని మీరు వెళ్ళండి. (శిష్యుడి చెయిపట్టి లాగును.)

శిష్య — చూశావురా నాన్నా యెలా పట్టుకుందో?

మధు — (ఆపుకోలేకుండా నవ్వుతూ) శాబాసు! యిదేనా పెద్దమనిషి తరహా! ఇంగు పొరుగమ్మ లేవంటాగో మొగుడు పిలిస్తే వెళ్ళకుంటేను?

శిష్యుడు — కొడుతుంది కాబోలా నాన్నా, యింటికి వెళ్ళిపోదాం, రా!

మధు — యేం నంగనాచివే? తరవాత పెళ్ళి చేసుకుంటాను. అందాకా ముద్దియ్యి. (ముద్దెట్టుకొనును.)

కరట — నేరనిపిల్లని చెడగొడుతున్నావు.

మధు — నాలాంటివాళ్ళకి నూరుమందికి నేర్పి చెడగొట్టగలడు యెవరికి శిష్యుడు? యీకన్నెపిల్ల నోరు కొంచం చుట్టవాసన కొడుతూంది!

కరట — అంచేతే కాబోలు డబ్బీలో చుట్టలు తరుచు మాయమౌతూంటాయి మధురవాణీ! దేవుణ్ణాకు నిన్ను చూపించాడు. పంతుల్లేనిసమయం కనిపెట్టి వొచ్చాను. మళ్ళీ అతడొచ్చేలోగా నామాటలు నాలుగూ విని మాకువొచ్చినచిక్కు తప్పించు.

మధు — మీకొచ్చిన చిక్కేవిటి? నేను చేయగలిగిన సహాయమేవిటి?

కరట — చిక్కన్నా చిక్కు కాదు. విను యీవూళ్ళో గిరీశం పెత్తల్లికొడుకు లుబ్ధావుధాన్లని ఒకముసలాడున్నాడు; వాడికి మా మేనగోడల్నివ్వడానికి మాబావ నిశ్చయించాడు. యీసంబంధంచేస్తే నాచెల్లెలు నూతులో పడతానని వొట్టేసుకుంది. యేం ఉపాయం చేస్తావో, దాన్ప్రాణం కాపాడాలి.

మధు — యీపిల్లని అంతకి తక్కువసొమ్ముకి అమ్మితే లుబ్ధావుధాన్లు చంకలు గుద్దుకుని చేసుకుంటావో. అతనిదాకా యెందుకు? నేనే కొనుక్కుంటాను.

కరట — చూపితే అందుకుపోయేదానికి నీకు మిక్కిలి చెప్పాలా యేవిటి?

మధు — యిదివరకే నిర్ణయమైన సమ్మంధం యేమిష పెట్టి తప్పించడం?

కరట — నీబుద్ధికసాధ్యం వుందా? డబ్బుకసాధ్యం వుందా?

మధు—బుద్ధికి అంతా అసాధ్యమేగాని, డబ్బుకి యొక్కడా అసాధ్యం లేదు. యీ పెళ్ళిలో మాపంతులుకో పదిరాళ్ళు దొరుకుతా యనుకుంటున్నాడే?

కరట—నాసంబంధం చేసుకుంటే నేను యిరవై రూపాయలు యిస్తాను.

మధు—సరే. గాని నాటకంలో యెంతహాస్యమైనా చెల్లుతుంది. నటనలోకి హాస్యం తెస్తేయేమి మూడుతుందో ఆలోచించారా?

కరట—మధ్య నీకొచ్చిన ఘనాపాటి యేమిటి? నాకొచ్చిన ఘనాపాటి యేమిటి యీకత్తెర మీసం, కత్తెరగెడ్డం కడిగేసుకుని నాతోవని నేను వెడతాను. యీకోక నీదగ్గిర పారేసి మాశిష్యుడు వెళతాడు. ఆతరవాత యిదేమిటమ్మా యీచిత్రమని నువ్వూ నలుగురమ్మలక్కలూతోపాటు ఆశ్చర్యపడుదువుగాని, మీపంతులుతో సిఫార్సు జేసి యీమంత్రం యెలా సాగిస్తావో గట్టిఆలోచన చెయ్యి.

మధు—మాపంతులు పక్కడివల్లా యీపని కానేరదు.

కరట—మరి యింకా యవరికాళ్ళు పట్టుకోవాలో చెప్పవ్?

మధు—మాపంతులుతో మాట్లాడ్డం వినతరవాత అవుధాన్లుకూతురు మానేస్తం మీనాన్నిని తండ్రికి తెలియకుండా చూసి, ఓ రెండు రూపాయలు యిస్తానని చెప్పండి. ఆపైని సిద్ధాంతిని చూసి అతనికి ఆలాగే ఆశపెట్టండి. యీపనికి సిద్ధాంతే కీలకం. నేను తెరవెనకనుంచి సమయోచితంగా రంగుచేస్తాను.

కరట—నీమాటవేరేనే చెప్పాలా? నిన్ను సంతోషపెట్టడం నాకు విధి.

మధు—ఆమాట మీరు పలవివ్వడం నాకు విచారంగా వుంది. వృత్తిచేత వ్యాని గనక చెయ్యవలసినచోట్ల ద్రవ్యాపేక్షణచేస్తానుగాని, మధురవాణికి దయాదాక్షిణ్యాలు సున్న అని తలచారా? మిత్రోడబుట్టుకి ప్రమాదం వొచ్చినప్పుడు నేను డబ్బుకి ఆశిస్తానా? యటుంచి యెటొచ్చినా కాపాడతాను. హెడ్‌కనిస్టీబుకు మాత్రం కొంత నిజం చెప్పడాం అతగాడు యిప్పుడే వస్తాడు, మాట్లాడతాను. మీరు యిక్కడ కూచోండి.

కరట—స్వాధీనుడేనా? కొంప ముంచడుగద?

మధు—గులాం (నిష్క్రమించును.)

కరట—కూచుందాం రా.

శిష్య—నాపేరేవిటండోయి?

కరట—కొంప ముంచుతావు కాబోలు! నుబ్బి! మధురవాణి చూడగానే మతిపోయిందా యేమిటి?

శిష్య—దానినన్నట్టుపడాలని నిదానిస్తున్నాను.

కరట—సున్నాన్నన్నాట జ్ఞాపకం వుంచుకుంటే నుబ్బి అనేపేరు జ్ఞాపకంవుంటుంది.

(రామప్పంతులు గుఱ్ఱం నూరాన్న వెగి నడిచివచ్చి)

రామ—(కరటకశాస్త్రితో మెల్లిగా) లోపలికెవరైనా వెళ్ళారా?

కరట—(గట్టిగా) యవరో యిద్దరు ముగ్గు రొచ్చారు గాని మీయిల్లాలుగా రొచ్చి పైకి పొమ్మని గెంటేశారు.

రామ—మీరెవరు? యెందుకొచ్చారు?

కరట—మాది కృష్ణాతీరం. నాపేరు గుంటూరు శాస్త్రుల్లంటారు. తమదగ్గిర రాచకార్య మండి వొచ్చానండి.

వీధిలోనుంచి జవాను—"యినస్పెక్టరుగారు నే వొచ్చిందాకా మట్టిచెట్లు కింద గుఱ్ఱాన్ని నిలబెట్టుంచుతావన్నారు. రూపాయలు వేగం యిప్పండి"

[మధురవాణి ప్రవేశించును]

రామ—యవరు వొచ్చారుట?

మధు—యవరొస్తారు? మీ నేస్తులట! తగిలాను.

జవాను—రూపాయలండోయి.

రామ—(మధురవాణితో) యేదీ మొన్న నీకిచ్చిన రూపాయలు? సాయింత్రంపుళ్ళీ ఫిరాయిస్తాను. యీవాళైతాను ప్రాణం తింటున్నాడు.

మధు—మీరిచ్చిన రూపాయలు బట్టంతోలేశాను. నేను డబ్బిక్కడ దాచుపుంటే మాతల్లక్కడ కాలక్షేపం చెయ్యడవేంలాగ?

రామ—వొట్టబద్ధాలు!

మధు—(తాళములు గుత్తి మొలలోనుంచి తీసి రామప్పంతులుమొగ విసిరి) చూసుకోండి.

రామ—(బుజం తడువుకుంటూ) దురహంకారం కూడదు! విసిరికొడితే దెబ్బ తగల్దనుకున్నావా యేవిటి?

మధు—దుష్టమాటలనగా తగిలే తప్పా?

జవాను—యేవయ్యోయి, పోయి, రూపాయ లిచ్చావు కావని యినస్పెక్టరుగారితో చెబుదునా?

మధు—(మెడలో నాను తీసి) యిది తాకట్టువుంచి కావలసిన్నసొమ్ము తెచ్చుకోండి.

రామ—(తనలో) ఆహా! యేమి యౌదార్యమైన మనిషి! లేనిపోని అనుమానాలు పడకూడదు.

కరట—పంతులుగారూ యెన్నిరూపాయలు కావాలండి?

రామ—పాతిక.

కరట—నేదాళ్ళిస్తాను (జవానుకు ఇచ్చును.)

రామ — ధనజాతకానికి డబ్బేలా వొస్తూవుంటుంది. యేవిఁటి మీరాచకార్యం?

కరట — ఇది నా పిల్లండి. దీనికి వివాహం చేయించి ఆ సుకృతం తమరు కట్టుకోవాలి.

రామ — వివాహం చేయించడానికి నేను వైదీకిణ్ణి కాను, నాకు మంత్రాలు రావే? (చుట్ట జేబులోంచి తీసి కొనకొరికి) యేవఁంటావు మధురవాణీ? అగ్గిపుల్ల.

మధు — (అగ్గిపుల్ల అందిస్తూ) పంతులునుంచి శిష్యుడివేపూ, శిష్యుడినుంచి పంతులు వేపూ కోపముతో చూచును)

కరట — మంత్రవఁన్నప్పుడు వైదీకపవాడికేం మంత్రవఁండి? ఈరోజుల్లో వైదికమ్మంత్రాల మహిమ పోయిందండి మంత్రవఁంటే నియ్యోగప్రభువుదే మంత్రం?

రామ — మధురం! యేవఁంటావు? యీపిల్ల నన్నే పెళ్ళిచేసుకుందునా?

మధు — (రామప్పంతులువేపూ శిష్యుడివేపూ చురచుర చూసి నిష్క్రమించును.)

రామ — సొగసుకత్తెలకి అలక కూడా అదో శృంగారం సుమండీ, శాస్త్రుల్లుగారూ!

కరట — వైదీకపాళ్ళం మాకా శృంగారాలు యెలా అనుభవవౌఁతాయండి? మాయిళ్ళల్లో శృంగారం వొస్తే చీపురుకట్టలు యెగురుతాయండి. సరసవఁన్నది పుస్తకాల్లో చదవడవేఁగాని మాకు అనుభవవేద్యం కాదండి. శ్రీకృష్ణమూర్తివారు రాధికతో శెలవిస్తున్నారు, ఓరాధికా నీకోపం తీర్చుకోవాలన్నట్టాయనా "ఘటయ భుజబంధనం రచయరద ఖండనం, యేనవాభవతి సుఖజాలం" యేవఁంటున్నాడంటే కవీశ్వరుడు చేతుల్తోటి ఉక్కిరిబిక్కిరిఅయ్యేటట్టుగా కౌగలించుకో, మరిన్ని పెదవులు రక్తాలొచ్చేటట్టు కొరికెయ్యి, అంటున్నాడు.

రామ — (మధురవాణి వెళ్ళినగుమ్మమువేపు చూపి) ఉప్పులేక నే నుప్పుందం. మధురవాణికి మాత్రం యీవెట్టి మొట్టికవిత్వాలు చెప్పకండి. నాలాంటి నృమువర్లు నోట సరసం సహించరు.

కరట — ఆమె మీభార్యా కారండీ? సంసారికన్నా మర్యాదగా వుంది యీవేశ్య! మీది యేవఁదృష్టం.

రామ — యెంపికలో వుందండి. మీరాచకార్యం చెప్పారుకారు.

కరట — లుబ్ధావుధాన్లుగారికీ తమకి చాలా స్నేహవఁని విన్నాను. ఆయన తమమాట అడుగుదాటరట?

రామ — ఆగాడిదకొడుక్కి ఒకరితో స్నేహం యేమిటండీ? వాడిప్రాణానికీ డబ్బుకీ లంకె; డబ్బుకి వాడికి స్నేహంగాని మరియెవరితోనూ స్నేహంలేదు. అయితేవాడికి వ్యవహారజ్ఞానం లేకపోవడంచాత, కోర్టులంటే భయంచాతా, నాసలహా లేక బతకలేడు. వాడేఅన్నమాటేవిఁటి, యీతాలూకాలో సివిలుమేజస్ట్రేట్లు యెక్కడొచ్చినా రామప్పంతులు పప్పులేని పులగం వుండదు.

కరట — ఆమాట వినే తాము నియ్యోగ ప్రభువులు, మంత్రబలంచాత చక్రం అడ్డేస్తారని తమర్ని వెతుక్కొచ్చాను. నా పింతల్లి కొడుకు నియ్యోగి బియ్యేల్ ప్యాసయినాడండి. డిప్టీకలక్టరీ చేస్తున్నాడు. బంధువులకి అతనివల్ల గడ్డిపరకంత సాయం లేదు గదా మీదిమిక్కిలి కూరా నారా యెవళ్ళయినా గృహస్థులు గృహస్థ మర్యాదకి పంపించి, తల్లయినా పెళ్ళాం అయినా అది పుచ్చుకుంటే తిరగగొట్టిందాకా అభోజనం కూచుంటాడు! పెట్టడానికి పుచ్చుకోవడానికి నియ్యోగ ప్రభువులు, తమకి చెల్లింది గాని, మా వాళ్ళ ఉద్యోగాలు మంటిగడ్డ ఉద్యోగాలండి, "ఇయ్యా ఇప్పించంగల అయ్యలకే గాని మీసమున్యాలకేలా రెయ్యాకి లేవా బారెడు" అని కవీశ్వరుడన్నాడు.

రామ — యీ యింగిలీషు చదువులు లావైనకొద్దీ వైదీకులే అన్నమాటేవిటి అడ్డమైన జాతులవాళ్ళ వారికి మా చాకచక్యాలు లబ్బుతాయండీ? ఆ లౌక్యం మాలో స్వతహాగా పుట్టినది మీరు తెచ్చిపెట్టుకున్నది. యెరువుసరుకు యెరువుసరుకే విన్నారా? మీ వాళ్ళు లంచాలు పుచ్చుకోవడం చాతకాక, పతివ్రతలమని వేషం వేస్తారు.

కరట — అదే పత్కైంతే అది అమ్మకు బతికినాం అన్నట్టు మా వాళ్ళకే చాతయితే నాకు యీ అవస్థేవండి? మా వాడు పనివుంది పార్టీలతో చెబితే పదివాళ్ళ సొమ్ము దొరకును. యీ చిక్కులు లేకపోవును.

రామ — యేవిటా చిక్కులు?

కరట — ఋణబాధ చాలా లావుగా వుందండి రేపటి పున్నంలోగా ఒక పస్తావేజు తాలూకు రూపాయిలు చెల్లకపోతే నావాపడిపోతుందండి. యీ పిల్లని నల్లబిల్లిలో వెంకటదీక్షితులుగారికి పదహారు వందలకి అమ్మ నిశ్చయించుకొని తీరా వొచ్చేసరికి యిప్పట్లో రూపాయలివ్వలేం పెళ్ళయిన నెలరోజుల్లో యిస్తావన్నారండి, అందుచేత అది వొదులుకొని లుబ్ధావుధాన్లుగారు వివాహప్రయత్నంలో వున్నారని విని తమదర్శనానికి వొచ్చానండి. ఇదిగాని తాము సమకూరుస్తే పదివరహాల సొమ్ము దాఖలు చేసుకుంటాను.

రామ — నేను నలభైయా భైరూపాయల వ్యవహారాల్లో జోరపడేవాణ్ణి కాను.

కరట — తాము చేసే సదుపాయాన్ని బట్టి యెంతయినా దాఖలు చేసేవాణ్ణేనండి. నా ఋణాలు పదహారు వందలుంటాయండి. అటుపైని యేవొచ్చినా తాము దాఖలు చేసుకోండి.

రామ — "ఐతే, గియ్యే" బేరాలు మాకవసరం లేదు. అగ్నిహోత్రావుధాన్లకి పద్దెనిమిది వొందలిస్తున్నాడుగదా, అందుకు సగానికి తగ్గితేనే గాని అవుధాన్లు ఆసంబంధం మాని మీసంబంధం చేసుకోడు. అందులో మీ ఋణాలు తీరేదేవిటి? నాకిచ్చే

జేవిటి? యేవైతేనేవిఁ? ఆవ్యవహారం యెల్లాగ మించిపోయింది. పదిరోజులకింద టొస్తే ఘాట్టపరుస్తను. ఆసంబంధం భోగట్టా మొదట నేనే తెచ్చాను. నాచేతులోంచి ఆవ్యవహారం పోలిశెట్టి లాగేశాడు. కృత్యాద్యవస్థమీద మధురవాణి మేజువాణికి వాణ్ణొప్పించేసరికి నాతలతలు దిగొచ్చారు. మరి వక ఉపాయం చెబుతాను వినండి, మీకు మయిఁవరు కొమాళ్ళున్నారా?

కరట—చిన్నవాడికి మయినారిటీ దాటి మూడేళ్ళయిందండి.

రామ—అయితే యిహ లేంజేవిటి? ఆకుర్రవాడు మయినరని వాదిద్దాం.

కరట—సాక్ష్యం యెలా వొస్తుందండి?

రామ—ఓహూహూ! మీకు యేమీ తెలియదే! యిలాంటి వ్యవహారాలు నాతల మీద యెన్ని వెంట్రుకలున్నాయో అన్ని మోనేశాం, విన్నారా? ఊర్లాం బసవ రాజుగారిసంభావన్లరేటే సాక్ష్యాలకూడా గెజటార్డర్ చేశాం. కుండనాలు వేసుకున్నవారికి ఓరూపాయి జాస్తి.

కరట—జాతకం వుందిగదా యేంసాధనం?

రామ—కాకితివైతే అగ్గిపుల్లతో ఫైనల్! తాటాకైతే నీళ్ళపొయ్యి! కొత్తజాతకం బనాయించడం అయిదునిమిషాలపని. మూసిద్ధాంతిమట్టుకు నాలుకక్కాలాలు చల్లగా వుండాలి. సాదగ్గిర పాతతాటాకులు అలేఖ్యాలు ఆటకనిండా వున్నాయి. ముప్పై యేళ్ళనాటి కాకితా లున్నాయి. ఒక నూట్టూపాయలు నాకు ఫీజుకింద యిచ్చి ఖర్చులు పెట్టుకోండి. గ్రంథం నడిపిస్తాను.

కరట—దారి ఖర్చుకోసం తెచ్చినరూపాయలు మీకు దాఖలు చేశాను. మరి బుర్ర గొరిగించుకుందావఁటే ఒమ్మిడీ లేదు. కోర్టంట తిరగడాని కయినా చేతిలో ఓడబ్బు సొమ్ముండాలిగదా? యిదొహర్తె టొంపలా నాతో వుంటే యెలాగండి కోర్టంట తిరగడం? తమ లౌక్యానికి అసాధ్య వఁన్నది వుంటుందంటే నే నమ్మ జాలను, యెలాగయినా కుదిర్చి సంబంధం తప్పించి మాసంబంధం కుదిర్చి నాకు యిచ్చేసొమ్ములో పదోవంతు తాము అంగీకరించి మిగిలింది నాకు దయచెయ్యండి. దీన్ని మొగుడింట అప్పజెప్పి ఆపైన యీగ్రంథం యేదోకొస చూసిందాకా తమర్ని అంటగాగి వుంటాను.

రామ—పదోవంతు పనికిరాదు. మూబేరం యెప్పుడూ నగానికి సగం.

కరట—సంగోరు మీకిస్తే మరి నేను రుణాలేం దీర్చుకోను?

రామ—రుణాల్తీర్చుకోవక్కర్లేకుండా గ్రంథం జరిగిస్తాంగదూ? అప్పుడే మీచేతులో రూపాయలు పడడానికి సిద్ధంగా వున్నట్లు మాట్లాడుతారేవిటి? నేను ఎంతశ్రమ పడ్డ పైని పతకం తిరగాలి? అది ఆలోచించారా?

కరట—తామ అలాఆంటే నేనేం సుఖవిచెయ్యండి? రక్తసూంపం ఆమ్ముకుంటూన్న ప్పుడు ఆకాని కూడయినా సంతుప్తిగా దొరకటం న్యాయం గదండి? వ్యవహారాల తొట్రుబాటుచేతనూ పిలకట్టు దిప్పి వుండడంచాతనూ, తొందరపడుతున్నాను గానండి, కొంచం వ్యవధివుంటే రెండువేలకి పైగా ఆమ్ముకుందునండి.

రామ—"అయితేగియితేను" అనుకున్న లాభంలేదని చెప్పానుకానా? ఏదోవొంతుకు యేవంటారు?

కరట—ఈపాపపుసొమ్ముకే తమరు ఆశించాలా అండి?

రామ—పాపపుసొమ్ము మాదగ్గిరకి రాగానే పవిత్రవైపోతుంది. ఒసూర్లికివ్వడంకోసమే గాని నాకొక్కవాలా యేమిటి?

కరట—ఐతే కానియ్యండి.

రామ—ఇక నాప్రయోజకత్వం చూడండి. మధురం! మధురం! కాకితం, కలం, సిరాబుడ్డి తీసుకురా, మామోలు సిరాబుడ్డికాక గుట్లోది పెద్ద సిరాబుడ్డి తే.

మధు—(ఆవతలనుంచి) నాకంటె మధురం కంటబడ్డశరవాత నేనెందుకు.

రామ—ఆడవాళ్ళకి అనుమానం లావండి. వింటున్నారా? అదో ముచ్చట!

కరట—కేవలం ప్రజాన్ని సంపాదించారు!

రామ—వ్రజవేగానండి, పట్టవాసపు ఆలవాటుచాత పదిమందితో గుట్లాడితే గాని, దానికి వూనుబోను.

కరట—ఆమాత్రం స్వేచ్ఛ యివ్వడవేం మంచిదండి; ఆడదాన్నట్టే రొకాయించ కూడదండి?

రామ—రొకాయిస్తే యేంజేస్తుం దేవిటండి?

కరట—యిలాంటిసూనంగలమనిపైతే నూతులో గోతులో పడుతుందండి.

రామ—అలాగనా అండి?

కరట—అందుకు సందేహమేమిటండి? నాజూకైన మనస్సుగలస్త్రీని మల్లెపూవులాగ వాడుకోవాలండి.

రామ—ఆ నాజూకులూ గీజూకులూ మీకేం తెలుసునండి.

కరట—పుస్తకాల్లో చదువుపున్న ముక్కలు. నాయకుడు నిరాకరిస్తే నాయిక వోచ్చిస్నీయేవే. ఉద్యానాల్లో ఉండుకున్నటువంటి లతలతో వూరికి పోనుమంచుం దండి. మహాకవులనాటకాల్లో ఆప్లాగే జరిగినట్లు చూశారండి.

రామ—మరెవళ్ళతో మాట్లాడిన తప్పులేదుగాని, హెడ్‌కనిస్టీబుతోమాత్రం మాట్లాడ వద్దని బుద్ధిచెప్పండి, మీరు తండ్రిలాంటివారుగదా?

కరట—అంతే అదృష్టవాడ అండి! అల్లాంటి పిల్లే వాడు ఉంటే, మూడు నాలుగువేల కన్యాశుల్కం దుక్కాలూ పక్కాలూ లేకుండా కాలక్షేపం చేసివుందును. చిన్నయినా

నాలుగు నెమ్మళ్ళా అమ్మజూపితే రెండు మూడు రేట్లు యిదివరకే చేతులో పడి ఉండునండి, మేనరికం చెయ్యాలని మాతల్లి భీష్మించుక్కూచోబట్టి యీ దురవస్థ మాకొచ్చింది. ఆ వొచ్చాతనే యింట్లో చెప్పకుండా యీపిల్లని వెంటతీసికొచ్చి యీ దేశంలో పెళ్ళికి చూస్తున్నాను.

రామ—నా సహాయం లోపం ఉండబోదు.

కరట—అయితే కార్యమయిందే!

రామ—యేదీ పిల్లా యిలా రా. చెయి చూపించూ.

(శిష్యుడు సిగ్గు నటించి వెనక్కి తగ్గును.)

కరట—చూపించవమ్మా. క్షేమం జేస్తారాయన. (కరటకశాస్త్రులు శిష్యుణ్ణి రామప్పంతులు దగ్గిరికి తోయును. రామప్పంతులు చెయ్యిపట్టుకుని అరిచెయ్యి చూచుచుండును. శిష్యుడు చెయ్యి లాగుకొంటున్నట్లు నటించును. మధురవాణి సిరాబుడ్డీ, కలం, కాకితం పట్టుకుని రామప్పంతులు వెనక నిలుచుండును.)

రామ—ఆహా! యేం ధనరేఖా! సంతానయోగ్యత బాగా ఉంది.

మధు—మీరు చేపట్టింతరవాత, అందుకు లోపం వుంటుందా?

(సిరాబుడ్డిలోని సిరా రామప్పంతులు ముఖంమీదపోసి ఛఋున వెళ్ళిపోవును.)

3-వ స్థలము: కృష్ణరాయపురం అగ్రహారంలో అగ్నిహోత్రావధాన్లుగారి ఇల్లు.

వీధి— గుమ్మం ముందట గిరీశం నిలుచుని సన్నని గొంతుకతో పాడును.

"కాముని పంచశరములబారికి నే,

నేమని సహింతునే, చెలి, యేమని సహింతునే?"

పీడితస్సాగొయ్యా, పీడిబాణాలు పువ్వులటోయి? ఆమాట యెవడు నమ్మతాడు వెర్రికుట్టె రిపడెసా నమ్మాలిగాని? అనుభవవేద్యమైన దీని నిజంయేవిటంటే:— మంచిపదునుబట్టిన లోహం మొనకి, డయమండ్ పాయింట్ వేసి, పాయిజన్‌లో ముంచి కంటికి కనబడకుండా మంత్రించి విసురుతాడు. దీంచాతనే పైకి గాయం కనపడదుగాని పోలీసువాళ్ళ దెబ్బల్లాగ లోపల తహతహ పుట్టిస్తాయి. యీవిడో బ్యూటీ చూస్తే యేమీ తోచకుండా వున్నది. అయితే యిది చెప్పినట్టల్లా వళ్ళమయ్యే మనిషి కాదు. పాతరస్తాలేం పనికిరాకుండా వున్నాయి. నాయక్‌స్పీరియన్సూ, వాత్స్యాయనగారి చేష్టలూ గుడ్డిగవ్వంత పని చెయ్యకుండా వున్నాయి. యింత సింప్లిసిటీ యక్కడా కానలేను. దీనికి లవ్ సిగ్నల్సు రావు రామా! యేమీ తెలియవు. యెంత గొప్పమాటలు ఆడితే యేమున్నా అర్థం చేసుకోలేక ఆ లేడికళ్ళతో

తెల్లబోయి చూస్తుంది. ఆయామ్ డెస్పరేట్లీయిన్ లవ్ విత్ హర్. దీన్ని చూసిన దగ్గిర్నుంచీ టౌన్ లవ్వూ, డాన్సింగ్ గర్లునూ, మీద పరమాసహ్యం పుట్టింది. పోజిటివ్ యబహారెన్స్. నాళ్ళ పెంకెమాటలూ, పెడర్ధాలు దొంగకోపాలూ, డామిట్! అంతా యిన్సిన్సిరిటీయేగదా? ఇన్నాళ్ళు మధురవాణివల్లోపడి యెలాగు యాస్ని అయిపోయినానో, నాకు నామట్టుకే ఆశ్చర్యంగా వుంది! మధురవాణికి యీమనిషికిని కంపారిజన్ ఉన్నదా? అది రంగువేసిన గాజుపూస ఇది ఫ్యూర్ డైమండ్! కాదని యవడైన అభాజనుడు అంటే అమాంతంగా వాడి పీకూడదీస్తాను. దీనిని చెడగొట్టడానికి ప్రయత్నం చెయ్యకూడదు; చేసినా సాగేదికాదుగనక కొత్తదారీ కొంత న్యాయమైన దారితొక్కాలి. యేమిటయ్యా అది? మాయోపాయం చేసి దీన్ని లేవతీసుకుపోయి విడోమారియేజి చేసుకుంటినట్టాయనా కీర్తి సుఖం కూడా దక్కుతాయి. "టూ బర్డ్స్ ఎట్ వన్ షాట్! ఇలాంటి ఆట్టర్లీ యిన్నోసెంట్ విడోని వొప్పించి తీసుకుపోయి పెళ్ళాడితే మజా, ప్రయోజకత్వము గాని, రెండేసి మూడేసి సంతానాలు కలిగి తురకాడితోనో, దూదేకులవాడితోనూ లేచిపోవడానికి సిద్ధంగా ఉన్న దండుముండల్ని విడో మారియేజి చేసుకుంటే హెల్! పూటకూళ్ళమ్మలాంటిముండని పెళ్ళాడ్డం విడో మారియేజి అనిపించుకోదు అది దొంగముండా మారియేజి! ఇదేమిటయ్యా యిది, యీబుచ్చమ్మ సాక్షాత్తూ పరమ పవిత్రమైన విత్ గిల్టు లెటర్స్! అయితే, గియితే, మ. రా. శ్రీ యస్. గిరీశం గారు విడో మారియేజి చేసుకోవడమేనా? "టు మారీ యె విడో, ఆర్ నాట్ టు మారీ, దటీజ్ ది క్వశ్చన్!" షేక్స్పియర్ పడ్డఅవస్థలో పడ్డాం! తొందరపడి తొందరడిపోజీసాహేబు తురకల్లోకలిసిపోయినాడన్నట్టు" నావంటి బుద్ధిమంతుడు యేపనీ చెయ్యకూడదు. దానిలాభనష్టాలు బేరీజువేసి, జమాఖర్చు చేసుకుని మరీ డిసైడ్ చెయ్యాలి. లెటస్. సీ. Imprimis ఒకటో పద్దు డెబిట్ (నష్టం). విడో మారియేజి చేసుకుంటే మావాళ్ళు అక్కర చెయ్యరు. అందుకు క్రెడిట్ (లాభం). వాళ్ళిప్పుడు చేస్తూన్న అక్కరేవుంది? గనక బాలెన్స్ (గాక బాకీ) నిల్ బండి సున్నా! రెండోపద్దు_డెబిట్ (ఖర్చు)_లోకం నన్ను బహిష్కారం చేస్తారు. అందుకు క్రెడిట్ (జమ) లోకంలోకల్లా విలువైన వస్తువను నేను అంకించుకుని పసలేనిఆలోకాన్నే నేను బహిష్కారం వేస్తాను. గనక క్రెడిటు బాలెన్సు (నిలవ) యేమిటయ్యా? నెగెటివ్ యడ్వాంటేజి, హావింగ్ నథింగ్ టు డూవితే పాపర్ వర్ల్డు_పోజిటివ్ యడ్వాంటేజి_పొజెసింగ్ ఆలిట్స్ వెల్త్. మూడో పద్దు_డిబిట్_నష్టం_వీడి వెధవముండ" అంటారు _ నోటామీనీ _ యీపద్దు నిజంగా

డెబిటేనా? ఆడిట్ డిపార్టుమెంటువాణ్ణడిగి సంశయం తీర్చుకోవాలి. అందాకా మ. రా. శ్రీ గిరీశంగారి అభిప్రాయం యేమంటే — విడో అనేది ఏమిటి? ఏ నేమ్! ఓ నేమ? ఆ పేరు మనిషి మొహాన్ని రాసుంటుందా? మనిషిని ముస్తాబు చేసి యెదట నిలబెడితే యిది పునిస్త్రీ, యిది విడో అని చెప్పదగిన పెద్దమనిషి యెవడు? ఒహడూ లేడు. గనక విడో అనే వస్తువ యెక్కడుందయా? వెక్కిరించే వెధవల నోళ్ళలో ఉంది. ఇక క్రెడిట్, (లాభం) — ఏమనగా — విడో పెళ్ళాడిందంటె అశుభం వో గాయిత్త్వం అని ఉపదేశం కన్నెమ్యాడు. ఇక డెబిట్లేని శుద్ధ క్రెడిట్ సంబంధం భావం, "చుక్కలవలె, కర్పూరపుముక్కలవలె నీదు కీర్తి ముల్లోకములన్ క్రిక్కిరిసి పిక్కటిల్లెను", అన్నట్లు గిరీశంగారి కీర్తి మిన్నుముట్టుతుంది. గిరీశంగారి విధవావివాహమహోత్సవం కథ న్యూసుపేపర్లో పెద్దక్షరాల్తో పడుతుంది. క్రెడిట్ నెంబర్ ఫైవ్, విడో మారియేజి యసోసియేషన్ వారు ఒక తృణం యిస్తారు, బుచ్చమ్మకూడా కొంచం డబ్బుంది. డెబిట్ — దావా తెస్తే గాని అప్పంధాన్లు మావఁగారు దాన్లో దమ్మిడీ యివ్వడు.

ప్రాజెండ్ వాన్సన్నీ విచారించగా అవశ్యం విడో మారియేజి చేసుకుని తీరవలసిందే అయితే సాధనవేఁవిఁటి? ఏదైనా యాసెస్ బ్రిడ్జికట్టి వొడ్డు చేరాలి (పైకి ముఖం యెత్తి ఆలోచించి) వెంకమ్మ, మొగుడితో దెబ్బలాడి నూతులో పడ్డప్పుడు నేను సాహసించి వురికి పైకి తీసిందగ్గర్నుంచీ వూరంతా నేను సాక్షాత్తూ సత్యహరిశ్చంద్రుణ్ణిగా భావిస్తున్నారు. అడుగడుక్కీ బుద్ధిదాళ్లేస్తూంటుంది గాని, నేనంతవాణ్ణి కానా ఏవిఁటి? స్నేహంపట్ల పీకిచ్చేస్తారే గిరీశంగారు సాధారణులా? గనుక బుచ్చమ్మని మనం లావు చనువు చేసినా నుతిమించేవరకూ యెవరూ తప్పుబట్టబోరు. రాత్రిళ్ళు అరబ్బీనైట్లు, కాశీమజిలీలు, మదనకామరాజు కథలూ చెబుతూ వుంటే యింతో సర్దాగా పక్కని కూచుని వింటుంది. లవ్ స్టోరీను బుఱ్ఱకెక్కించాను. కొంత గ్రౌండు ప్రిపేరైంది గనక, యిహ విడో మారియేజి మంచిదని బోధపఱుద్దాం. పొరపాటు పాటినట్టయినా, రామపరంచలో, విడో మారియేజికరో! లెట్ మీ బిగిన్ ది కాంపైన్ ఎట్ వన్స్. (తలుపు కన్నములోనుంచి తొంగి చూచి) నడవలో కూర్చుని విస్తళ్ళు కుడుతున్నది. యెంట్రీవోదట కొంచం మ్యూజిక్ కానిద్దాము. (ఎటు పోతున్నావే చెలియా అను జావళి కూను రాగముతో పాడి) బుచ్చమ్మ వదినగారూ తలుపు తీయండి (బుచ్చమ్మ తలుపు తీయును) వదినా... ఏల్!... వెంకటేశం యేమి చేస్తున్నాడు?

బుచ్చమ్మ— పెట్లో గొడ్డి. [illegible]

గిరీశ — ఊరుకుంటే మరి చదువు చెడిపోతుంది. పట్నంలో ఉన్నప్పుడు డెస్కు దగ్గిరనుంచి కదిలితే వొప్పేవాడనుకాను... ఒక్కమాటు పి... పిలుస్తారా పాఠం చెపుతాను.

(బుచ్చమ్మ తమ్ముని తీసుకొని వచ్చుటకు వెళ్ళును)

ఆహా! దీని కప్పాసిగొయ్యా, మొహంయెదటికి వచ్చేటప్పటికి కొంచం ట్రెంబ్లింగ్ పట్టుకుంటుంది వకటి అనవలెనని మరివకటి అనేస్తూయుంటాను. మరెవళ్ళూ లేరు. వంటరిగా దొరికిందిగదా — యిలాంటప్పుడు నామనస్సులో మాట చెప్పిస్తే తీరిపోవునా! ఆకోతివెధవని తీసుకురమ్మని చెప్పాను, కాని పాఠాలలో చిన్న లెక్చరు వేతాము. (వెంకటేశ్వర్లు, బుచ్చమ్మ ప్రవేశింతురు.) యేమివాయి మై డియర్ బ్రదరిన్లా వెంకటేశం పాఠాలు చదవడం స్వచ్ఛంగా మానివేశావు? ఇక్కడ? ఇక్కడమరి మాసంగోజువుంటే వచ్చిందికూడా మరచిపోతావు. ఏది టెక్స్టు బుక్కు పట్టుకురా. (వెంకటేశము పుస్తకము పట్టుకొనివచ్చును). గాడ్స్‌నర్స్ అనే పాఠం తియ్యి. రీడ్ మై గుడ్ బోయ్.

వెంక — (తడుముకుంటూ) దేర్ యిజ్ నాట్ ఏన్ ఆబ్జక్టు ఇన్ క్రియేషన్ వుచ్ డజ్ నాట్ సెర్వ్ సమ్ యూస్‌ఫుల్ పర్‌పజ్.

గిరీశ — అట్టె! అట్టె అక్కడ నిలుపు, క్రియేషన్ అనగా యేమిటి?

వెంక — క్రియేషన్ అనగా - అనగా - ఆవులు,

గిరీశ — నాన్సెన్స్, చదువేస్తే ఉన్నమతికూడ పోవుతున్నది. ఆవులు యెదట ఉన్నాయనా ఆవులంటున్నావు? మళ్ళీ ఆలోచించి చెప్పు.

వెంక — మాటకి అర్థం అడిగారండి?

గిరీశ — క్రియేషన్.

వెంక — అదా! క్రియేషన్ అంటే ప్రపంచం. నేను, యెదట ఆవులు కనబడితే ఈ యీ ఆవు పెరుగు నెలరోజులే కదా తినడమని ఆలోచిస్తున్నాను.

గిరీశ — వన్ థింగ్ ఎట్ ఏ టైమ్ యిప్పుడు పాఠంమాట ఆలోచించు. క్రియేషన్ అనే వక్కమాటపైనే వక్కఘంట లెక్చరు యివ్వవచ్చును. ప్రపంచం యేలాగున్నది? కపిద్ధాకారగ భూగోళా అని మనుధర్మ శాస్త్రంలో చెప్పినాడు. కపిద్ధమంటే యేమిటి?

వెంక — నారింజపండు.

గిరీశ — వెరిగుడ్. అందుకు అమరనిఘంటులో పద్యం నీకు వచ్చునా?

వెంక — రాదు చెప్పండి రాసుకుంటాను.

గిరీశ — యింతలు బదరీ ఫలములు యింతలు మారేడుపళ్ళు యీడుకు జోడై బంతులు తామరమొగ్గలు దంతీకుచ కుంభములబోలు తరుణీ కుచముల్.

యీ ప్రపంచములో ఏమి వస్తువులుంటవి ?

వెంక—ఆవులు.

గిరీశ—డామ్ నాన్సెన్స్, యింతసేపూ ఆవులేనా ? ఏవిటి వుంటవో బాగా ఆలోచించి చెప్పు.

వెంక—గేదెలు.

గిరీశ—దట్ విల్ నాట్ డు, మళ్ళీ ఆలోచించి చెప్పు.

వెంక—అయితే నాకు తెలియదు.

గిరీశ—విడ్డోస్—ఇంత చిన్న ప్రశ్నకు నీవు జవాబు తెలియదు ! ప్రపంచమందుండేవస్తువులన్నిటిలోకీ ముఖ్యమైనవి విధవలు. దానివిషయమై పెద్ద లెక్చరు యివ్వవచ్చును. మనదేశములో ఒక దురాచారము ఉన్నది. మొగవాడికి పెళ్ళాము చచ్చిపోతే తిరిగీ పెళ్ళాడుతాడు. ఆడదానికి మొగుడు చచ్చిపోతే ఎంత యవ్వనములోనున్నా, ఎంత సొగసుగా నున్నా, మరిపకడిని పెళ్ళాడఁజల్లలేదు. ఇది అన్యాయవఁటావా, కాదంటావా ?

వెంక—తప్పకుండా అన్యాయమే.

బుచ్చమ్మ—యేవఁండీ గిరీశంగారూ, విధవలు పెళ్ళాడడం పాపంకాదూ ?

గిరీశ—ఆహా ! మీసత్కాలం చూస్తే నాకు విచారంగా వున్నది. వెధవలు పెండ్లాడవలసినదని పరాశరస్మృతిలో స్పష్టంగా నున్నది. వేదంలో కూడా నున్నది. రాజమహేంద్రవరములో యింతమంది పండితులు సిద్ధాంతం చేసినారు. పూర్వకాలంలో వెధవలు పెండ్లాడేవారు. వెంకటేశం ! సలవరిత్రలో దమయంతి రెండో పెండ్లి చాటించిన పద్యం చదువు.

వెంక—నాకు రాదు.

గిరీశ—ఇంత ముఖ్యమయినవిద్యం మరచిపోవడం యంత తప్పూ ! నోటుబుక్కు తీసి రాసుకో—"దమయంతి రెండోపెళ్ళికి భరనుండే రాజులెల్ల దడదడ వచ్చిరీ"—చూశావా ! లోకంలో ఉండే రాజులుతా వెధవని పెళ్ళాడడానికి వచ్చారట. (బుచ్చమ్మవైపు జూచి) చూశారా ? శాస్త్రాలన్నీ వొప్పుకోవడమే కాకుండా మీదిమిక్కిలి వెధవలు పెళ్ళాడకుండా వుండిపోతే దోషమని కూడా చెప్పుతూ ఉన్నాయి. ఇందువిషయమై శంకరాచార్యులవారు పత్రిక కూడా యిచ్చి యున్నారు.

బుచ్చమ్మ—అయితే మనవాళ్ళంతా వెధవల్ని పెళ్ళిచేసుకోకూడదంటారే ?

గిరీశ—ఆదంతా యింట్లో చాకిరీచేయించుకోవడము కోసరముగాని మరేమీ కాదు. ఝాముశాత్రి ఉందనగా లేచి ఝరునాడు రెండుఝాములదాకా యెద్దులాగు పని చేయిస్తారుకదా ? ఒకపూటకంటె యెక్కువ భోజనం చెయ్యనియ్యరుగదా ?

అప్సరసలాగు యెంత సొగసుగానున్నా మంచిగుడ్డ కట్టుకోనివ్వరు. సరుకు పెట్టుకోనివ్వరు, తుమ్మెదవంకల్లా ఉండే జుత్తుకూడా తినివేస్తారుగదా! ఫర్ ఎగైన్ పిల్, మీఅక్కయ్యకు ఆచంద్రబింబమువంటి ముఖముపైని ఒక కుంకుమబొట్టుంటే త్రినేత్రుడికైనా చూడడానికి అలవి వుండునా? ఆహా! యీ అవస్థ చూస్తే నా హృదయం కరిగిపోతున్నది ఆల్ రైట్! ప్రపంచములో యింకా యేమి వస్తువులున్నవి?

వెంక—చేగోడీలు.

గిరీశ—ణామ్ నాన్సెన్స్-ఎంతనేపూ తిండివిషయమయ్యే ఆలోచిస్తావు. బాచిలర్స్, బ్రహ్మచారులు కూడా వున్నారు. వాండ్లు చేయ్యవలసినపని యేమిటి?

వెంక—వేదం చదువుకోవడం; సెయ్యడానికి గడ్డి లేవక్షం.

గిరీశ—నాన్సెన్స్-అది మాతండ్రివద్దగర చదువుకునేవిద్యార్థులమాట. బ్రహ్మచారియొక్క రియల్ డ్యూటీ అంటే, విధింపబడినపని యేమనగా, విధవలను పెండ్లాడడమే ఇంకా క్రియేషనులో యేమున్నది?

వెంక—నాకు తెలియదు.

గిరీశ—రామవరములో పెదవవివాహము చేసుకున్న వాళ్ళకల్లా సెలనక్కింటికి నూఱు రూపాయలు యిచ్చి పోషించడమునకు విడో మారేజి సభ వకటి యున్నది. ఇది వరకు ఆయిదువేలమంది విధవలకు వివాహములుఅయి పునిస్త్రీలు ఆయిపోయినారు. రల్ రైట్ క్రియేషన్ అనే మాట అయినది. ఆసెంటెన్సు అంతకూ అర్థము చెప్పు.

వెంక—మిరొకమాటు చెప్పినతరవాత నేచెబుతాను.

గిరీశ—ఆల్ రైట్! ప్రపంచములో దేవుడు ప్రతివస్తువునూయేదోవొక ఉపయోగము కొరకు చేసియున్నాడు. చేగోడీ యెందుకు చేసినాడు?

వెంక—తినడముకు.

గిరీ—బట్ ఈజ్ రైట్, ఆవుల నెందుకు చేశాడు?

వెంక—పాలు యివ్వడముకు.

గిరీశ—పెర్ ఫెక్ట్లీ రైట్, ఆడవాళ్ళ నెందుకు చేశాడు?

వెంక—వంటచెయ్యడానికి.

గిరీ—నాన్సెన్స్. పెండ్లాడడముకూ. పిల్లలకనడముకునున్నూ, గనక పెండ్లాడకుండ ఉన్న పెదవపిల్లలు దేవునిఆజ్ఞను అతిక్రమించిన పాపములు చేస్తున్నారు.

[అగ్నిహోత్రావధానులు ప్రవేశించును.]

అగ్నిహో—ఏమండీ గిరీశంగారు మాకుర్రవాడికి చదువు చెప్పుతున్నారా?

గిరీశ—ఘంటసేపాయి చెపుతున్నానండి.

అగ్ని—యేదీ నేఁటాఁడా వించాను కొద్దిగా చెప్పండీ.

గిరీశ—మైడియర్ బోయ్, గాడ్ క్రియేషన్. సృష్టి యెవరు చేసినారూ?

వెంక—దేవుడు.

గిరీశ—ఫాదర్ ఈజ్ సెక్స్ట్ టు గాడ్. దేవుని తరువాత ముఖ్యం యెవరూ? నే ఫాదర్

వెంక—తండ్రి.

అగ్నిహో—మొత్తముమీద మీయింగ్లీషు చదువు మంచిదిలాగే కనబడుచూన్నది. భాష భేషంగాని మనుషుల్కాలే వాళ్ళవిన్నీ.

గిరీశ—వెంకటేశం! దేవుడు సృజించిన ప్రపంచములో యేమి వస్తువులున్నవి? నే కోర్ట్స్.

వెంక—వెధవలు

గిరీశ—నాన్సెన్స్, నే కోర్ట్స్.

అగ్నిహో—యిది యేమిటండోయి ప్రపంచంలో వెధవలున్నారంచున్నాడు. ఇంగ్లీషు పుస్తకాల్లో యిటేనా యేమిషి ఉన్నది?

గిరీశ—వెధ్వల్ అన్నది లాటిన్ మాటండి_అమాట కర్థం కచేరీలండి కచేరీలు యెందుకున్నవి?

వెంక—దావాలు తేవడముకు.

గిరీశ—దట్ ఈజ్ రైట్ _ చూచారండీ మీవాడికి కచేరీలభోగట్టాలుకూడా నేర్పుతున్నాను.

అగ్నిహో—ఆయితే మన దావావిషయమై నేనిచ్చిన కాకితాలు సమగ్రం—చూశారా?

గిరీశ—కేను గెలవడముకు యేమీ ఆభ్యంతరములేదు. మీకు తెలియడంకోసం గ్రంథం అంతా తెలుగుచేస్తున్నాను. మామగారూ మీవిషయమై యెంత శ్రమ అయినా పడి అమలాపురం వెళ్ళి అక్కడ కోర్టులో కేను గెలిపించకపోతే నన్ను పేరు పెట్టి పిలువవద్దు.

అగ్నిహో—ఏదో అంతా మిమ్మల్నే నమ్ముకుని ఉన్నాము. ఎంత డబ్బయినా కేసు గెలిస్తే చాలును. పెళ్ళిపనులకి మీ కుమ్మక్కువుంటేనేకాని తూగదు సుమండీ. నామీద కోపంచాత కరటకశాస్త్రులూ వాళ్ళూ వెళ్ళిపోయినారు. వాళ్ళు వొచ్చేట్టు కనబడదు.

గిరీశ—మీరు కూర్చున్నదగ్గిరనుంచి కాలు కదపకుండా ఎరేంజిమెంటు యావత్తూ నేను చేస్తాను కాదూ.

(నిష్క్ర మించుచున్నాను.)

రంగస్థలము : పెరటిలో జామిచెట్టు కొమ్మమీద వెంకటేశము కూచుని జామిపండు కొరుకుచుండును.

[చెట్టుకొమ్మలు ఆవరించియున్న నూతిలో బుచ్చమ్మ నీరు తోడుచుండును.]

బుచ్చమ్మ—తమ్ముడూ. గిరీశంగారు గొప్పవారట్రా ?

వెంక—గొప్పవారంటే అలా యిలాగా అనుకున్నావా యేమిటి? సురేంద్రనాథ్ బానర్జీ అంత గొప్పవారు.

బుచ్చమ్మ—అతగాడెవరు ?

వెంక—అందరికంటే మరీ గొప్పవాడు.

బుచ్చమ్మ—అయితే గిరీశంగారికి ఉద్యోగం కాలేదేమి ?

వెంక—నాన్సెన్స్ ! నువ్వు ఆడదానివి; నీకేం తెలియదు. ఉద్యోగమంటే గొప్పను కుంటున్నావు ఉద్యోగమంటే యేమిటో తెలిసిందా ? సర్వెంట్ అన్నమాట.

బుచ్చమ్మ—అనగా యేమిటి ?

వెంక—సర్వెంటనగానా ! నౌఖర్ అన్నమాట. మన గోదని కానే ఆశిరిగాడు ఒక సర్వెంట్. మన యిల్లు తుడిచే అంకి ఒక సర్వెంట్, వీళ్ళు మననౌఖర్లు. పోలీసూ, మునసబూ, తెల్లవాడి నౌఖర్లు. జీతంలావు రాగానే గొప్పతనుకున్నావాయేనిటి? సురేంద్రనాథ్ బానర్జీ, గిరీశంగారులాంటి గొప్పవాళ్ళు తెల్లవాడిబగర కాదు, దేవుడిబగిరె నా నౌఖరీ చెయ్యమంటె చెయ్యరు. కలక్టరేవంటాడో తెలిసిందా ? పోలీసువెళితే "స్టాండ్!" నిలుచో అంటాడు. గిరీశంగారు వొచ్చారంటె షేక్ హాండ్ చేసి కుర్చీమీద కూచోండి అంటాడు. ఆయనకి హైదరాబాదు నవాబు కొయ్యిరూపాయల పనియిప్పిస్తామంటె నీపనెవడిక్కావాలి పొమ్మన్నాడు.

బుచ్చమ్మ—ఆయనకి పెళ్ళయిందిరా ?

వెంక—లేదు

బుచ్చమ్మ—అమ్ముడూ, వెధవలు పెళ్ళాడ్డం మంచిదంటారుగదా, ఆయనెందుకు పెళ్ళాడారు కారా.

వెంక—నీకు యెంత చెప్పినా తెలియదు (గట్టిగా) ఆయన ఉద్యోగం చెయ్యకపోవడం, పెళ్లిమానుకోవడం లోకం మరామత్తుచెయ్యడానికట; యిప్పుడు తెలిసిందా?

బుచ్చమ్మ—యలా మరమ్మత్తు చేస్తున్నారా ?

వెంక—నావంటి బ్రహ్మచారికిచదువుచెప్పడం. (నిమ్మళంగా) చుట్టసేగ్పడం (గట్టిగా) నాచ్చికొచ్చేక్ అనగా సానివాళ్ళ నంటి దేశంలోంచి పెళ్ళగొట్టడం ఒహటి. నేషనల్ కాంగ్రెస్ — అనగా దివాన్డికి పలాయించడం ఒహటి. ఇప్పుడు తెలిసిందా?

బుచ్చమ్మ—ఊకొట్టాం చెయ్యరాన్నావే? నీవాన్డికి యేం రాజుగారిదగ్గిరా?

వెంక—ఏరాజు గారిదగ్గిరా?—ఆడదానికి నీకెందుకూ యీభోగట్టా అంతాను?

బుచ్చమ్మ—నువు కూడా లోకమరమ్మత్తు చాస్తావుషా?

వెంక—ఓ!

బుచ్చమ్మ—ఐతే విధవముండని పెళ్ళాడతావురా?

వెంక—నాన్న తన్నకుండా ఉంటే తప్పకుండా పెళ్ళాడతాను; గాని బోడిగుండు చేస్తేమాత్రం నాకక్కర్లేదు.

[గిరీశం ప్రవేశించి]

గిరీశం—వదినా యీచెట్టుక్రింద నిలబడితే మీరు వనలక్ష్మిలా ఉన్నారు. (బుచ్చమ్మ వైపు తేరి చూసును.)

బుచ్చమ్మ—విన్నారా? తమ్ముడు విధవని పెళ్ళాడతాష!

గిరీ—నాప్రియశిష్యుడూ, మీకు ప్రియసోదరుడూ అయిన వెంకటేశం విధవా వివాహవేదం చేసుకుంటే మేం యావన్మందివిన్నీ బ్రహ్మరథం పట్టనాఁ?

బుచ్చ—గురువులుగదా మీరు మీరెందుకు చేసుకోరు?

గిరీ—ఆడగవలసినమాట అడిగారు. చెబ్తాను వినండి. మీరడిగినతరవాత చెప్పకపోవడం తప్పని చెబుతున్నానుగాని, యీమాటలు చెప్పవలసినవికావు. వీఁవంటారా? నాగొప్ప నేచెప్పుకోకూడదుగదా? అదోవాటి. అంతకంటె ప్రమాదమైన మాట మఱోటుంది. చూశారా వొదినా!— మొదట్నించీ విధవా వివాహం కూడదు కూడదు అని తప్పుతిభ్రిప్రాయంలో పడిపోయియున్న ఆత్తగారూ, మావఁగారూ లాంటి పెద్దవాళ్ళకి యెన్ని శాస్త్రాలూ సవబులో మనం చెప్పినా, వాళ్ళకి నెత్తి కెక్కవు. ఇలాంటిమాటలు వాళ్ళతో మనం చెప్పినట్టాయనా కట్టుబ్చుకుంటారు. మావఁగారు వేదంమట్టుకే చదువుకున్నారుగాని నేను శాస్త్రాలు అన్నీ చదువుకున్నాను. ఆబ్బో, నేను మనశాస్త్రాల్లో వుద్దండుణ్ణి. శాస్త్రకారుడు యేవఁన్నాడూ? "బాలాచపి సుభాషితం" అన్నాడు, అనగా మంచిమాట చంటిపిల్లడు చెప్పినా దిని ఆప్రకారం చెయ్యండయ్యా అన్నాడు అయితే మన పెద్దవాళ్ళు శాస్త్రంలో చెప్పినప్రకారం నడుస్తారూ? యంతమాత్రం నడవరు. మనము శాస్త్రమూ, సవబులూ చూపిస్తే యావఁంటారు? యీగుంటవెధవలుచెప్పడం మనం

పిండవూనా అని పుచ్చుకుంటారు. నామాటకేం చెప్పకుంటే, నాదెయినుంటాంటి శరీరం కొడితే కళ్ళు తిరిగిపోవాలి గాని చెక్కు చెదరదు. నాప్రియురాలికొక్కదానికే తెలిసేనా? మీ అంతటి మెత్తని సున్నితమైన శరీరాలు పువ్వుల చాయ రంగులు వడలిపోతాయి గనక యీమాటలు ఎన్నో మనం అనుకోవలసినదే గాని వందోళ్ళతో ప్రాణం పోయినా అనవలసినది కావు యేమంటారు?

బుచ్చ—అవును.

గిరీ—అవునంటే చాలదు. యెవరితోనూ యీమాటలు నామనసులో మాటలు నాలుగూ యెవ్వరితో చెప్పు

బుచ్చ—యెవరితోనూ చెప్పను.

గిరీ—వొట్టేసుకోవాలి.

బుచ్చ—యేమావని వొట్టేసుకోేది?

గిరీ—యేమావనా? మీరు యెవరితోనైనా చెబితే బుఱ్ఱ పగిలిపోవాలని వొట్టేసుకోండి.

బుచ్చ—అహాఁ అలా వొట్టేసుకోను! మీబుఱ్ఱ చల్లగా ఉండాలి. చెబితే నాబుఱ్ఱ పగిలిపోవాలని వొట్టేసుకుంటున్నాను.

గిరీ—అందుకు నేవొప్పుకోనా యేమిటి? నాబుఱ్ఱ పగిలింతరవాత మీబుఱ్ఱజోలికి యెవడైనా రావాలిగాని, మీప్రాణానికి నాప్రాణం అడ్డు వెయ్యనా?

బుచ్చ—మాఅమ్మని బతికించారు కారా? మీరు అలాంటివారే.

గిరీ—ఆమాట మీరే అన్నారు గనుక, వినండి—చెప్తాను. నేను పెళ్ళాడి పెళ్ళాం బిడ్డలు నాకుంటే, వాళ్ళని తలచుకున్న తరవాత ప్రాణానికి తెగించి మీ అమ్మని తియ్యడానికి నాతులోకి గెంతగలిగివుందునా? ఈజన్మమంతా లోకోపకారం కింద వినియోగపర్చుకుందామని నిశ్చయించుకుని యిదివరదాకా ఏకాకినైవుంటిని. సత్యమే మీలాంటి నామేలుకోరినవాళ్ళు "పెళ్ళిచేసికో" అంటే ఆమాటతో సేయడం కష్టమే; గాని ఒకమాటకిమాత్రం జవాబు న్యాయంగా చెప్పండి, ఒక్కళ్ళకి ఉపకారం చెయ్యడం గొప్పా? అందరికీ ఉపకారం చెయ్యడం గొప్పా?

బుచ్చ—అందరికి చెయ్యడమే గొప్పనుకుంటాను.

గిరీ—సరే! ఆమాటమీద నిలవండి, పెళ్ళాడి, ఆలూబిడ్డలికి, మూచ్చకాయ ముగ్గురికి ఉపకారం చెయ్యడంకంటే లోకోపకారం కింద యీప్రాణం వినియోగపర్చడం పుణ్యంకాదా? చచ్చేకాలానికి స్వర్గం యెదురుగుండా కొస్తూందే?

బుచ్చ—లోకానికి యేం ఉపకారం చూస్తారు?

గిరీ—అలాఅడగండి సోషల్ రిఫారమ్, సోషల్ రిఫారమ్ అంటే సంఘసంస్కారం.

అసలు యింగ్లీషుమాట యంత అర్థవౌతుందో, మీకు దానితర్జుమా కూడా అంతే అర్థం అవుతుంది. విప్పి చెప్పాలంటే ఒక సిమిలీ, అనగా ఉపమానం చెప్పి మీకు బోధపరుస్తాను. లోకం తప్పుతోవలో వెళుతూంటే ఆతోవలోంచి మళ్ళించి మంచితోవలో పెట్టడమనేది సోషల్ రిఫారమ్.

బుచ్చ—ఏమిటా తప్పుతోవ?

గిరీ—జారూ బురదా గట్టూ గలిసెలూ వున్నతోవ యలా వుంటుందో యిప్పుడు మనవాళ్ళ ఆచారాలు అలావున్నాయి; ఆతోవలోంచి బండీతప్పించి మంచి దిమ్మిసా కొట్టిన హైరోడ్డులోకి మళ్ళించాలి. ఆబండికి రెండు చక్రాలు. ఒకటి విధవా వివాహం, రెండు నాచికొశ్చెన్, అనగా సానివాళ్ళని హతవార్చడమున్నూ ఈ రెండే రాజమార్గాలు.

బుచ్చ—మనవాళ్ళ దురాచారా లేవిటో నాకు బోధపడలేదు.

గిరీ—ఐతే చెబుతాను వినండి. ముసలాళ్ళకి చిన్నపిల్లల్నిచ్చి పెళ్ళిచెయ్యడం ఒకటి. డబ్బుకి పిల్లల్ని అమ్ముకోవడం ఒకటి. అవునంటారా కాదంటారా?

బుచ్చ—అవును.

గిరీ—ఆముసలాళ్ళు చస్తే కష్టం సుఖం యరగని పసిపిల్లలు వెధవలు అవుతారు. ఉప్పూ పులుసూ తినడంచాత యేమీయెరగని పసిపిల్లలు పూర్ణయవ్వనం వచ్చిన తరవాత మనసుపట్టలేకపోతే వాళ్ళదా తప్పు? "వెధవవివాహం కూడదూ, విధవ వివాహం కూడదూ" అని ఓర్వలేని మాటలు చెబుతూ, డబ్బు కాసించి, ముసలి పెళ్ళిళ్ళు చేసే మూర్ఖుల్లాతప్పు? వూరుకుంటారేం?

బుచ్చ—నాకు తెలియదు.

గిరీ—అప్పీను మరి మీరేవనగల్రు? తల్లినీ, తండ్రినీ యేవనుకున్నా మనసులో అనుకొని జీర్ణించుకోవాలిగాని, మీలాంటిమంచివాళ్ళు పైకంటారా? నాలాంటివాణ్ణి యేవండీ మావగారూ, పిల్లల్ని రూపవంతుడూ, యవ్వనవంతుడూ, బుద్ధిమంతుడూ అయిన్న కుర్రవాడికి యిమ్మని శాస్త్రంలో వుందిగదా, శాస్త్రానికి విరుద్ధంగా యెందుచాత డబ్బు కక్కుర్తిపడి ముసలాళ్ళకి గట్టబెడుతున్నారయ్యా? శాస్త్రంలో "వెధవలికి పెళ్ళిచెయ్యవలసినది. చెయ్యవలసినదే" అని శాసించి చెప్పి వుండగా యెందుకు చెయ్యరయ్యా అని అడిగితేనట్టాయన అర్ధచంద్రప్రయోగం చేసి అవతలికి గెంటుతారు; అంచాత "శాంతం భోషాణపెట్టె" అనుకుని నోరు మూసుకుని వూరుకున్నాను. యిహ నాచికొశ్చెన్ మాట వినండి. సానివాళ్ళని హతవార్చడం మంచిదంటారా కాదంటారా

బుచ్చ—వాళ్ళని చంపేస్తారా యేవిటి?

గిరీ—చంపక్కర్లేదు, పొమ్మనక్కర్లేదు, పొగబెడితేం చాలునన్నట్లు సానివాళ్ళని

పెళ్ళిళ్ళకి పిలవకపోవడం, వాళ్ళిళ్ళకి వెళ్ళకపోవడం, వాళ్ళని ఉంచుకోకపోవడం వాళ్ళపై చెప్పిన పనులుచేసేవాళ్ళని కనబడ్డచోట్లల్లా తిట్టడం యిలా నావంటి బుద్ధిమంతులంతా ఒహటై కొంతకాలం చేసేసరికి, కలికంలోకైనా మరి సాందివుండదు. లేకుంటే చూడండి మన వెంకటేశం పెళ్ళికి తప్పకుండా సానిమేళం తెస్తారు. నే యెరుగకదూను. కూడదన్న పనల్లా మావగారు చాస్తారు. కూడివపని మానివేస్తారు; సానిమేళం తేవడమనేది డబ్బిచ్చి తద్దినం కొనుక్కోనడమన్న మాటకాదా? పెళ్ళినాటికి ప్రియశిష్యుడికి కొంచం యీడొస్తుందిగదా ఆసాని ముండలు యెట్టగా బుట్టగా వుండడం చూసి, పెళ్ళాంమీద అసహ్యం పుట్టి యీ పసిపిల్ల యెదగడవెప్పుడు, వాపరానికి రావడవెప్పుడు, యీ సానివాళ్ళు మామ జాగా ఉన్నాగని వాళ్ళని వెంకటేశం వుంచుకోడు కొంప మునిగిపోతుందిగాని తరవాయి వుండిపోతుందా యేవంటారు?

బుచ్చ—ఆవును నిజవే.

గిరీ—గనక లోకం బాగుపడేటందుకుగాను వెంగపలికి పెళ్ళి చెయ్యడానికి సానివాళ్ళని సాగనంపడానికి వీరకంకణం కట్టాను. మరేచ్చి మీశ్రీమత్పెళ్ళాంటివాళ్ళకి అనేకులికి విద్యాబుద్ధులు చెప్పుతున్నాను. గజీతగాళ్ళని జోటచేత నూతుల్లో గోతుల్లో పడ్డవాళ్ళని పైకి తీస్తాను. ఇంకా నేషనల్ కాంగ్రెస్ ఒకటుంటిగాని అందులో నేచేసే పని చాంతాడంత వ్యాఖ్యానం చేస్తేగాని మీకు బోధపడదు. పరిపరి విధాల లోకోపకారం చేస్తున్నాను.

బుచ్చ—యీపనులన్నీ పెళ్ళి చేసుకుంటేమాత్రం చెయ్యకూడదా?

గిరీ—యెలా చేయడం? లోకవంటే గంజిగుంట అనుకున్నారా? యేషియా, యూరోప్, ఆఫ్రికా, అమెరికా, ఆస్ట్రేలియా అని ఐదు ఖండాలు, అందులో అమెరికాలో మనుష్యులు బుట్టకిందికి కాళ్ళు పైట్టి నడుస్తారు. ఇక్కడ పగలు గదా యిప్పుడు? అక్కడ రాత్రి. నార్తుపోల్ అని మగోదేశం ఉంది. అక్కడ ఆర్నెల్లు పొగలే, అప్పుడు మరి రాత్రుండదు. ఆర్నెల్లు రాత్రే; అప్పుడు మరి పొగలుండదు. అక్కడేవిటనుకున్నారు. సముద్రం అంతా మంచు కెరడైపోతే లేళ్ళని బళ్ళకికట్టి సవారీఐ, వాయువేగమనోవేగంగా వెళ్తారు. ఇన్ని దేశాలకీ వెళ్లి అక్కడివాళ్ళకల్లా ఉపకారంచేస్తేగదా లోకోపకారం అవుతుంది. పెళ్ళాం బిడ్డలూ ఉంటే వాళ్ళను వొదిలి యలా పోవడం అయితే పెళ్ళాడమని మీరు చెప్పినమాటకూడా నుతలామా కొట్టిపారేయకూడదు. లోకానికోసం బతకడం ఉత్తమం. అయితే లోకం అంతా యెంత విలవో అంతకన్న యెక్కువ విలవైన రత్నంలాంటి ఆడమనిషి దొరికితే తప్పకుండా పెళ్ళాడవలసిందే. ఈవూరొచ్చే వరకూ నాకలాంటి దివ్యసుందరవిగ్రహం కనపళ్ళేదు. మొహవెచ్చటచెప్పకూడదు. అలాంటి మనిషి యీవూళ్ళో కనపడ్డది; ఆందశానిపండుకు ఆశించడవెందుకని

మనస్సు మళ్ళించుకోడానికి విశ్వప్రయత్నం చేస్తున్నానుగాని మనస్సు లొంగకుండా వుంది. భగవంతుడేం జేస్తాడో! మనసులో యావత్తంటున్నానంటే "ఓ వెఱ్ఱిమనసా! నువ్వు వయిచిన చిన్నది ఆణిముత్యమేగాని యిన్నాళ్ళూ పెళ్ళి మానేసి యిప్పుడు "పెళ్ళాడరా పెళ్ళాడదాం" అని యెంతసుకు సందడిపడతావు? 'సంసార సాగరం దుఃఖం, తస్మాజ్జాగ్రతజాగ్రత' అన్నాడు. సంసారం పడిపోతే మళ్ళీ నీకు లోకోపకారం చేయడానికి సావకాశం ఉంటుందా?" అని మనస్సుకి బోధపరుస్తున్నాను. పెళ్ళాడితే లోకోపకారానికి అవకాశం యెంతమాత్రం ఉండదు. చూశారా వదినా! మాటవరసకి మనం పెళ్ళాడతాం అనుకుందాం. సంసారం గడుపుకోవడానికి డబ్బు సంపాదించుకోవాలా? ఇదివరకల్లా అంటే బ్రహ్మచర్యం ఆచరిస్తున్నాను. గనుక 'సక్రితా భోజనం మక్తా నిద్రా' సరిపోయింది. మాటవరసకి మిమ్మల్ని పెళ్ళాడినతరవాత అలా సరిపోదే! మనంగాని సూవంగాని మూర్ఖానికి లక్ష్యపెట్టక యెవరితోనూ చెప్పకుండా రామవరంపెళ్ళిపోయి అక్కడ శాస్త్రోక్తంగా పెళ్ళాడావంటే, ప్రస్తుతంపుట్టుకువిడో మారియేజి సభవారు సెలకి నూరురూపాయిలు యిస్తారు ఓనాలుగైదు మాసాలు తిరిగి కాలక్షేపంచేసి హైదరాబాదులోగాని, బళ్ళారిలోగాని, ఓ వెయ్యి రూపాయలఉద్యోగం సులభంగా సంపాదించుకుంటాను హైదరాబాదు నవాబు సెలలోజులకిందట పెద్ద ఉద్యోగవిడస్తావన్నాడు. 'నేను ఒకడిచ్చిన సొమ్ముకి చేస్తానా?' అని బిట్టుపీకి తోసిపుచ్చేశాను. మీరు వివాహం చేసుకోమని సలహాయిస్తారని అప్పుడే యెరిగి ఉంటే ఆఉద్యోగం మించిపోనియ్యకపోదును.

బుచ్చ—మీరు ఉద్యోగం చెయ్యరన్నాడే, తమ్ముడు?

గిరీ—అవును బ్రహ్మకుమారిగావుండి లోకోపకారం చేస్తూఉన్నంతకాలం పెళ్ళిచేసుకోనని శపథంపట్టాను. కాని యిప్పుడు నాఆధ్యాత్మంవల్ల లోకం అంతటికన్నా విలువైన వజ్రంలాంటి భార్యాదొరికితే పెళ్ళాడకతీరుతుందా? లోకంయొక్క విలువ వెండి అనుకోండి. లోకం వెండైతే మీలాంటి సువర్ణచ్ఛాయగల కుందనపుబొమ్మ, పబ్బుండో వన్నె బంగారం అవునంటారా కాదంటారా? బంగారం విలువ యెక్కువా వెండి విలువ యెక్కువా? చెప్పండి.

బుచ్చ—బంగారవే యెక్కువ.

గిరీ—సరే, మీలాంటి బంగారంబొమ్మ లభించినప్పుడు లోకం గీకం ఆవతలబెట్టి పెళ్ళాడకతీరదుగదా; మాటవరసకి మనం పెళ్ళాడతాం అనుకోండి. పెళ్ళాడింతరవాత సంసారం సుఖంగా జరుపుకోవాలంటే లావుగా డబ్బుండాలిగదా? ఉద్యోగం చేస్తేగాని డబ్బు లావుగా రాదే?

బుచ్చ—అవును.

గిరీ—ఆట్టే డబ్బెందుకని అడుగుతారు ఒకవేళ, చెబుతాను వినండి సంసారానికి యిల్లన్నది ఒకటుండాలిగదా? యేవఁటారు?

బుచ్చ—అవును.

గిరీ—నాకు మేడలుంటేగాని కుదురదు యిలాంటి చిన్నయిళ్ళలో నాకు ఉక్కిరి బిక్కిరిగా ఉంటుంది. ఆ మేడమట్టూ తోట ఉండాలి. మామిడిచెట్లూ, అరటి చెట్లూ, జామిచెట్లూ, చెప్పలేనన్ని వృక్షాలూ వేస్తాం. మన వెంకటేశం కోతిలాగ పళ్ళు తింటూ యెప్పుడూ ఆచెట్లమీదే ఉంటాడు.

వెంక—ఆచెట్లపళ్ళన్నీ నేనే కోస్తాను.

గిరీ—అంతవాడివి కావనా? మనం అలాగ యిల్లూ, వాకిలీ, తోటా, దొడ్డీ, యార్చర చూసేటప్పటికి మనకి చిన్నపిల్లలు పుడతారు. వాళ్ళని సంరక్షణ చెయ్యాలా? వాళ్ళు నేను కుర్చీమీద కూచుని రానుపంటూంటే వొచ్చి చెయ్యిబట్టుకు లాగి నాన్నా యిది కావాలి అది కావాలంటారు. మీరు బీరభువ్వల్లాగ వొంటినిండా సరుకులు పెట్టుకుని, చక్కగా పసుపూ కుంకుమా పెట్టుకుని, మహాలక్ష్మిలాగ యింట్లో పెత్తనం చేస్తూఉంటే ఒకపిల్ల యిటువేపువొచ్చి మెడ కాగలించుకునీ, ఒకపిల్ల ఆటువేపువొచ్చి మెడకాగలించుకుని "అమ్మా యిది కావాలి, అమ్మా అది కావా" లని అడుగుతారు. వాళ్ళకి సరుకూ సప్పరా చేయించాలి. జరీదుస్తులు కుట్టించాలి గిరీశం గారిపిల్లల్ని తీసుకురా అని ఒకప్పుడు నవాబుగారి కలవొతుంది, మనపిల్లల్ని వెంకటేశంలాగ కాయగావంచా, తెల్ల చొక్కాయితో పంపించడానికి వల్లకాదుగదా? వాళ్ళకి చిన్న బళ్ళూ గిళ్ళూ కొనాలి. వాళ్ళకి చదువూ సంధ్యా? చెప్పించి ప్రయోజకుల్ని చెయ్యాలి? ఇదంతా సంసారశాస్త్రయం కాదా? ఇందులో పడిపోతే మరి లోకోపకారం చేయడానికి అవకాశం వుండంటుందా? చెప్పడం మరిచిపోయాను. అప్పుడు మన వెంకటేశం మనదగ్గిరే వుండి చదువుకుంటాడు.

బుచ్చ—ఆలా అయితే మరి నాన్నకి ఖర్చుండదు. నాన్నా అమ్మ వాడిచదువుకోసం దెబ్బలాడ్రు.

గిరీ—నే వొద్దన్నానా?

వెంక—నాకో చిన్న గుఱ్ఱబ్బండి కొనాలి.

గిరీ—వేరే నీకు బండీయెందుకు? మాపిల్లలబండిలో నువ్వుకూడా వెళ్ళుగువు గాని వాళ్ళు ఆల్లరిచెయ్యకుండానూ, కిందపడిపోకుండాను చూస్తూవుందువుగాని.

వెంక—అక్కయ్యని పెళ్ళాడేస్తారాయేవిటి?

గిరీ—నూటవరసకి అని అంటూంటే, మతిపోయినట్లు మాట్లాడతావేవిటి?

బుచ్చ—అంతేకదు?

గిరీ—అంతేగదంటే అంతకంటె ఆదృష్టం నాకు పట్టడం యెలాగ? ఆమాట మీరు అన్నా, నేను అన్నా, మీవాళ్ళు నన్ను తన్ని తగిలేస్తారు. వెంకటేశంగానీ అన్నట్లాకూడా, పెళ్ళికట్టుకొడు వుణ్ణో వుంది.

వెంక—ఓయి వాయనో! వీపు తడువుకొనును.) భళాచవ! నే ఆవూసెత్తను.

బుచ్చ—మానేస్తం రాంభొట్లుగారిఅచ్చమ్మ, మీరు వొప్పుకుంటె మిమ్మల్ని పెళ్ళాడతానంది.

గిరీ—పెళ్ళాడడమే వొస్తే, ఆచ్చమ్మనీ పిచ్చమ్మనీ పెళ్ళాడతాను. ఎప్పటికైనా 'పిళ్ళతో నాకు పనేవంటి? నాబతుకు సుఖవేదో నేను చూసుకుంటాను.' ఆది మీలాంటి దివ్యసుందరవిగ్రహమూ, గుణవంతురాలూ, నామీద కనికరించి "గిరీశంగారూ నన్ను పెళ్ళాడండి" అంటే పెళ్ళాడతానుగాని అచ్చమ్మల్నీ, పిచ్చమ్మల్నీ మెడకికట్టుకుని ఈ త్రేమబ్రహ్మచర్యం, లోకోపకారం, మానుకుంటానుకుంటానన్నా రా యేవిటి?

వెంక—మంచిపండు పడిపోయింది అందుకోండి.

గిరీ—(సండు తీసి) ఆహా! యేమిచాయ! వొదినా మీవొంటి చాయని వుంది యీ పండు యిందండి.

బుచ్చ—బిందెలో పడెయ్యండి. తమ్ముడూ దిగొచ్చి బిందెయెత్తు.

గిరీ—వాడక్కళ్లేదు. నేనెత్తుతాన్లెండి (యెత్తి) ఆహా! యేమి వయ్యారం!

(బుచ్చమ్మ నిష్క్రమించును.)

శిష్యా! రెండు పళ్ళు రాల్చు.

వెంక—నాన్నొస్తున్నాడంటోయి దొడ్డితోవ్వేపు. యేవిటి సాధనం?

గిరీ—ఆకులు దట్టంగా ఉన్నవేపు దాగో. నేను యాతాం తోడ్డం ఆరంభిస్తాను.

[అగ్నిహోత్రావధానులు ప్రవేశించి]

అగ్ని—గిరీశంగారూ నీరుతోడుతున్నారండీ? ఆసిరిగాడు తోడుతాడే, యింగిలీషు చదువుకున్నవాళ్ళు, మీకెందుకాశ్రమ?

గిరీ—పనివంటి వస్తువ లోకంలో లేదండి ఊరికే కూచుంటే నాకు వూనుపోదు. మొక్కలకా మంచిది. నాకా కసరత్తూ, గవునరు తోట్లో గొప్పు తవ్వుతాడు. సీవరాణీవారు బీదలూ సాదలకీ యిస్వడానికి బట్టలు కుడతారు. ఇంగిలీషువాడు సోమరితనం వొప్పడండి. వాళ్ళలో పెద్దకవీశ్వరుడు షేక్స్పియర్ యేవన్నాడో విన్నారా, "డిగ్నిటీ ఆఫ్ లేబర్" అన్నాడు— అనగా కలక్టరు గొప్పవాడు కాడు, జడ్జీ గొప్పవాడుకాడు; కాయక్లేశపడి కష్టపడేమనిషే గొప్పవాడన్నాడు.

అంచాతనే యీగొప్ప దొర్లంతా మెప్పు పొందాలంటే తోటనూలీపని చేస్తారు. చెట్లూ చావఁలూ యెక్కడం వొహటే వాళ్ళలో గొప్పవిద్య లాభంలేనిపని యేదీ దొర చెయ్యడండి మావఁగారూ దొరగారు పూర్నించి పూరికి వెళ్ళతూండగా దాహవేఁస్తుంది. చెట్లని పళ్ళుంటాయి. నడితోవలో చెట్టెక్కడంనేర్చుకోకపోతే దాహంతో చావలిసిందేగదా? యేజన్సీ కమాన్ చేస్తూవుంటే పెద్దపులి వొస్తుంది దనుకొండి. దొరకి చెట్టెక్కడం చాతయితే చలాల్న చెట్టెక్కి ప్రాణంకాపాడుకుంటాడు. అంచేత చదువుతోపాటు చెట్లెక్కడం కూడా నేరుస్తారు.

అగ్ని—దొర్లతరిఫీదంతా అవో చిత్రం వెంకడు రానుకుంచున్నాడా, చదువుసంధ్యలున్నాడా ఆండి?

గిరీ—యింతనేపూ చదువుచెప్పి "చెట్లూ, చావఁలూ యెక్కి ఆడుకో" అని తోలేశాను.

అగ్ని—మీకేం మతిపోయిందా ఏమిటండీ? కాలూచెయ్యీ విరుచుకుంటే?

గిరీ—రేపు మనవాడికి గుణుపురం తాసిల్దారీ అయి ఆడిటులో కమాను వెళ్ళతుండగా! పెద్దపులొస్తే చెట్టెక్కలేక, కాళ్ళు వొణికి చతికిలబడాలని మీ అభిప్రాయవాఁ యేవిఁటి?

అగ్ని—మనవాడికి తాసిల్దారీ అవుతుందండి.

గిరీ—యెందుకూకూడదు గుఱ్ఱాలెక్కడం మనవాడు నేర్చుకోకపోతే, "నాయనా! నువ్వు కమీన్లకి పనికిరావు. డబుకుబగ్గిర ఖాయని గుఱ్ఱాస్తాపని చేసుకో. తాసిల్దారీ గీసిల్దారీ తలపెట్టకు" అని దొర్లంటారు.

అగ్ని—ఆపైతే చిన్న చెట్టెక్కించండిగాని పెద్దచెట్లప్పుడే యక్కనివ్వకండి.

గిరీ—ఆంచాతనే జామచెట్టు యక్కమన్నాను, చూళారా?

అగ్ని—ఓరి కోతివెధవా!

గిరీ—ఆదుగో తిడుతున్నారూ? దొర్లచదువు చదువుకుంటే దొర్ల తరిఫీదు యివ్వక తప్పదు. మారిలా తిడితే భయపడి కిందపడతాడు; యిలాంటి పనులు మీకిష్టం లేకపో, యింగిలీషునగుణ్ణు మానిపించి వేపం చెప్పండి.

అగ్ని—మరిచిపోయాఁ తిట్టాను. యీ యింగిలీషువాళ్ళ సంగతంతా అవో పెట్టిమొత్తి.

గిరీ—మీవంటి ప్రొజ్ఞులు అలా అండం నాకు ఆశ్చర్యంగా వుంది. వాళ్ళ నడవడిక మంచిదవడంచాతనే దేవుఁడు యింత రాజైశ్వర్యం వాళ్ళ కిచ్చాడు. మన శాస్త్రాల్లో మాటలు మనం మనగ మరిచేపోయినావుఁ. ఆమాటతే తెల్లవాళ్ళుదొంగతనంగా పట్టుకుపోయి, శాస్త్రం చెప్పినట్టల్లా ఆచరించి మనరాజ్యం లాగుకున్నారు. మీరు యెరిగినవారు గదా చెప్పండి. గురువులుదిద్దగ శిష్యులు యేంచేశేవారు?

అడవికి వెళ్ళి చెట్లెక్కి సమిధలు తెచ్చేవారు. రండికీ మొండికీ ఓర్చేవారు ఇప్పుడు మీరింత ప్రాజ్ఞులైన మీరేవంటున్నారూ? మావాడు యిల్లు కదిలి వెళ్ళితే కందిపోతాడు. మావాడు జామిచెట్టెక్కితే కాళ్ళు విరుచుకుంటాడు అని భయ పడుతున్నారు. మీశిష్యులు బ్రహ్మాండమైన మఱ్ఱిచెట్టుకొనకెక్కి ఆకులు కోసి తెస్తున్నారు కారా? మన పుస్తకాల్లో మర్మం కనుక్కొని దొర్లు బాగుపడు తున్నారు. మనపుస్తకాలు బూజెక్కించి మనం చెడుతున్నాం.

అగ్ని—మీకు చాలా తెలుసును ఈ తెల్లవాళ్ళు చేసే విద్యలన్నీ మన గ్రంథాల్లోంచి యెత్తుకెళ్ళినవే, యీ రెయిల్వే గియిల్వే యాపత్తు మన దేశంలో ఉన్నాయట. మీది మాపరిశీలనైనబుద్ధి మనకేదు. గెలవడానికి మీరు రావలసిన సవబులు మాబాగు న్నాయి.

గిరీ—యింకా బాగుందును. రికార్డు పూర్తిగా లేదు. కొన్ని కాగితాలు మీరే పారేశారో, మీవకీలు వుంచేసుకున్నాడో నాకు బోధపడకుండా వుంది.

అగ్ని—నేను పారెయ్యలేదండీ. నాకు యింగిలీషు తెలియకపోవడం చాలా చిక్కొచ్చింది.

గిరీ—మీకే యింగ్లీషువొస్తె భాష్యం అయ్యంగార్లా అయిపోరా? యీమడి తడిపేసి వున్న కాగితాలు యీపత్తూకు జాబితా రాస్తాను, తమరు వెళ్ళండి.

అగ్ని—మీరు సంసారం పనిపాట్లు యేం శ్రద్ధగా చేసుకుంటారు! మావాడికి మీలా ప్రయోజకత్వం అబ్బితే నాకొహండి అవసరం ఉండదు. దిగేటప్పుడు నిమ్మళంగా సాయంచేసి మరీ దింపండేం? కిందెంచి మేలెంచమన్నాడు. (నిష్క్రమించును)

వెంక—(నిమ్మళంగా) నాన్న యింట్లో కెళ్ళిపోయినాడు.

గిరీ—నిమ్మళంగా దిగు.

వెంక—(వురికి బతికించారు. వెళ్ళిపోబోవును.)

గిరీ—ఆగు ఆగు ఆవొళ్ళో పళ్ళిలా పట్టా.

వెంక—దొబ్బుతారా యేవిఁటి అన్నీని? అన్యాయం!

గిరీ—"అన్యాయం పాపనాశనం" అన్నాడు. ఒక్క అన్యాయంతో పాపాలన్నీ పోతాయి. అన్నిపళ్ళూ నువ్వుమాత్రం తింటావా యేమిటి? తింటే స్టమకేక్. కడుపునొప్పొస్తుంది; కడుపునొప్పొస్తే మీఅమ్మనోరు పగల్దీసి సోలడు ఆవదం వసగుండా గొంతుకలో పోస్తుంది.

వెంక—నేనావదం తాగను.

గిరీ—అలా అయితే పళ్ళట్టే తినకు. (యీ తాంవొదిలి వెంకటేశం వొళ్ళోని కాయలు యెంచుచుండును.)

వెంక—(యేడుపుమొహంతో) పెద్దపళ్ళన్నీ దొబ్బుతారా యేవిఁటి?

గిరీ—పెద్దవాళ్ళకి పెద్దపద్యాలు, చిన్నవాళ్ళకి చిన్నపద్యాలు. యింతసేపూ చెప్పేక—చిలకలా కొరికావు చాల్దా? నాల్గు పెద్దపద్యాలు తీసుకొని వెంకటేశం పిప్పరమెంటు తట్టి మెమీయర్ బ్రతికిలా! యిూ నీయిష్టం వొచ్చినట్టు చెప్పా చేవలూ యెక్కా. ఇంగిలీషువాడు శేక్స్పియర్ చెయ్యలేకున్నాడు. జాబు చెప్పేక్కా—నప్పుడు మాత్రం పండూ, పగులు కాయా కొస్తుళ్ళం బాగా స్టడీ చేసి, పద్యాలు రాయిస్తే. ఉందులో నాలుగు నుసు పట్టుకింద నాకియ్యి. లేకుంటే కడుపుబ్బుతుంది. నువ్వొకమాటు చెప్పేక్కాం తరవాత, వశేసి చూసినా మరిపించుకుంటాను. "యేమిటమ్మా కనుగాయాలు" అన్నాడు. రనెవే!—(వెంకటేశం చాటుకోసం వెళ్ళిపోవును.)

పాంచిక పారేటప్టే కనపడుతూంది ఆహా! యేమి సొగసు!

కం॥ నడిమా పొక్కిలి, జాంబూనదమా – నడవా మైచాయ, కోకనదమా పదమా, జడనడుము వియత్ – పడిమా, నూగారుగూఢ పదమా చెలికన్॥

(నిష్క్రమించును.)

కోపల్లి వేంకట రమణారావుగారిచే రచింపబడిన స్టేజినాటకములు.

పెట్టిమారిమగడు

సాంఘికనాటకరచన యొకరిసొమ్మైగా గల్లవారికి లెషమేయని తెలుపుటకోయన మెల్లమెల్లన కోపెల్లవారొకయిల్లాలి సూత్రధారిగాకొని ప్రప్రథమంగా యీనాటకాన్ని రచించారు. విద్యావంతుడైన పురుషుడు తనపు విధినిర్మితంగా విద్యావిహీనయైనభార్య దాపురిస్తే యామెను తనచేతిలో కీలుబొమ్మగా ఆడించడం – భార్యాభర్తలు సమాన విద్యాబుద్ధులు కలవారై నేటి శాసనసభాసభ్యులవలె ఒకమారేకత్వము – మరొకమారు భిన్నత్వముతో తమబుద్ధివిశేషముల వెల్లడించు వాదప్రతివాదములను సలుపుచు చటు విడుపులతో ముప్పొద్దుల గుట్టుగా నుండటం. భార్య విద్యావతి, ధనవతి, స్వేచ్ఛావతియై, భర్త యల్పవిద్యావంతుడు, నిరుపేద, పరతంత్రతచే పొట్టపోసుకొనువాడైతే, భార్యకు దాసోహమనడం–ఈ త్రైవిధ్యదాంపత్యాదులను బహిరంగపరచి, వారితప్పులను వెల్లడించి, చప్పచప్పగా చీవాట్లు తగిలించి, మంచిత్రోవను దెచ్చిన విద్యావంతుడై ఏఉద్యోగమూ–సద్యోగమూ సంపాదింపలేక, జననీజనకులచే, సోదరీసోదరులచే విశేషావమానమునకు గురియై, కాలెట్టినచోటల్లా నోటివట్టందెమ్మకొని, పట్టిసుబ్బారాయుడు జీవితమీనాటకంలో సృష్టింపబడి–ఇల్లరికపు టల్లుళ్ళయిబ్బందులు, నవనాగరిక యువతీమణుల గగనకుసుమభావాలు, ఆలిమగల స్వతంత్ర పరతంత్ర జీవనాలు. ఇంటినౌకర్ల టెంకణాలు, వంటబ్రాహ్మణులనర్తనవైరుధ్యాలు, దాసీలవలపుముచ్చట్లు, స్నేహితుల విధ్యుక్తధర్మాలు, రసవంతఘట్టాలలో అమర్చబడి తీర్చి కూర్చబడింది. ఈవైరుధ్యాలు లేకుండా వుండాలంటే పెట్టిమారిమగణ్ణి యింటబెట్టుకో. వెల రు 1—0—0

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.

శ్రీ

కన్యాశుల్కము — చతుర్థాంకము

౧-వ స్థలము: రామప్పంతులు యింటిసావిడి.

(రామప్పంతులు కుర్చీమీద కూర్చునివుండగా మధురవాణి నిలబడి తమలపాకులు చుట్టి యిచ్చుచుండును.)

రామ — నేనే చిన్నతనంలో యింగిలీషు చదివివుంటే జడ్జీలయెదట ఫెళ్ళ ఫెళ్ళలాడించుదును. నాకు వాక్‌స్థానమందు బృహస్పతి వున్నాడు. అందుచేతనే యింగిలీషు రాకపోయినా నాప్రభ యిలా వెలుగుతూంది.

మధు — మాటలు నేర్చిన శునకాన్ని వేటకి పంపితే ఉసుకోమంటె ఉసుకోమందిట.

రామ — నేనా శునకాన్ని ?

మధు — హాస్యానికన్న మాటల్లా నిజమనుకుంటారేవిఁ ?

రామ — హాస్యానికా అన్నావు ?

మధు — మరి మీతో హాస్యవాఁడకపోతే, వూరందరితోటీ హాస్యవాఁడమన్నారా యేవిఁటి ?

రామ — అందరితో హాస్యవాఁడితే యెరగవా ?

మధు — అందుచేతనే కుక్కన్నా, పందన్నా, మిమ్మల్నే అనాలిగాని, మరొకర్ని అనకూడదే! మిమ్మల్ని యేవఁనడానికైనా నాకు హక్కు వుంది. యిక మీమాటకారితనం నాతో చెప్పేదేమిటి ? మీమాటలకు భ్రమసేకదా మీమాయలలో పడ్డాను?

రామ — నాకు యింగిలీషే వొస్తే, దొరసాన్లు నావెనకాతల పరిగెత్తరా ?

మధు — మీఅందానికి మేము తెనుగువాళ్ళము చాలమో! యింగిలీషంటె జ్ఞాపకవొచ్చింది. గిరీశంగారు మాట్లాడితే దొరలు మాట్లాడినట్టు వుంటుందిట.

రామ — అటా, యిటా. నీకేం తెలుసును. వాడు వొట్టిబోట్లేరు ముక్కలు పేల్తాడు. ఆమాటలు గాని కోర్టులో పేల్తే చెప్పుచ్చుక కొడతారు.

మధు — అదేమో మీకే తెలియాలి ! గాని, గిరీశంగారు లుబ్ధావధాన్లుగారికి తమ్ములటా? చెప్పేరుకారు !

రామ — నీమనసు వాడిమీదికి వెళుతూందేం? ఐతే నీకెందుకు, కాకపోతే నీకెందుకు?

మధు — మతిలేనిమాటా, సుతిలేనిపాట . అని.

రామ — నాకేం మతిలేదంటావు ?

మధు — వినాక [illegible]

రామ—యెంచేత ?

మధు—నునటున్ను వ్రాయడంచేత.

రామ—యేవరని తోస్తుంది ?

మధు—విచారం వ్రాసివుంది.

రామ—యెందుకు విచారం ?

మధు—గిరీశంగారు లుబ్ధావధాన్లు గారి తమ్ముడ్ని తీసుకొని వెళ్ళితే పెళ్ళికి వొస్తారు. పెళ్ళికి వొస్తే, యేదైనా చిలిపిజట్టీపెట్టి మీమీద చెయిచేసుకుంటారేమో అని విచారం.

రామ—అవును. బాగా జ్ఞాపకంచేశావుగాని డబ్బు ఖర్చైపోతుందని అవుధాన్లు బంధువుల నెవళ్ళనీ పిలువడు

మధు—గిరీశంగారు పిలవకపోయినా వస్తారు.

రామ—నువ్వుగానీ రమ్మన్నావా యేమిటి ?

మధు—మీకంటే నీతిలేదుగాని నాకు లేదా ?

రామ—మరి వాడొస్తాడని నీకెలా తెలిసింది ?

మధు—పెళ్ళికూతురు అన్నకి చదువు చెప్పడానికి కుదురుకుని, వాళ్ళింట పెళ్ళిసమ్మతి అంతా ఆయనే చేస్తున్నారట అంచేత రాకతీరదని తలుస్తాను.

రామ—వాడొస్తే యేమి సాధనం ?

మధు—నన్నా అడుగుతారు ?

రామ—పెళ్ళే తప్పిపోతే ?

మధు—యెలా తప్పుతుంది ?

రామ—తప్పిపోడానికి ఒక తంత్రం పన్నాను.

మధు—అయితే, మధురంమాట చెల్లించారే ?

రామ—చెల్లింపక రావడప్పు యేచెరువునీళ్ళు తాగుతాడు ?

మధు—యేదీ నుద్దు (నుద్దుపెట్టుకొనును.)

రామ—గాని మధురం, కీడించి మేలిద్దాం. ఒకవేళ డబ్బు బే జోటు అయిపోయి వాడు రావడవే తటస్థిస్తే యేవిటి సాధనం ?

మధు—ఆడదాన్ని నన్నా అడుగుతావు ?

రామ—ఆడదాని బుద్ధిసూక్ష్మం. కోర్టువ్యవహారం అంటే చెప్పు. యెత్తుకి యెత్తు యింద్రజాలంలా యెత్తుతాను. చేయినుట్టు సరసవంటేమాత్రం నాకు కరచరణాలు ఆడవు.

మధు—పెళ్ళి నాలుగునెలాలూ, తలుపేసుకుని యింట్లో కూచోండి.

రామ—ఆడదాని బుద్ధి సూక్ష్మమని చెప్పేనుకాదూ ? మామంచి ఆలోచన చెప్పేవు.

మధు—గాని, నాకొక భయం కలుగుతూంది. నిశిరాత్రివేళ పైగొళ్ళెం బిగించి కొంపకి అగ్గి పెడతాడేమో ?

రామ—చచ్చానే! వాడు కొంపలు ముట్టించే కారివి జౌను మరి యేమిటిగతి?

మధు—గతిచూపిస్తే యేమిటి మెప్పు?

రామ—"నువ్వు సాక్షాత్తూ నన్ను గాపాడిన పరదేవతవి" అంటాను.

మధు—(ముక్కుమీద వేలుంచి) అలాంటిమాట అనకూడదు. తప్పు.

రామ—మంచి సలహాఅంటూ చెప్పావంటే, నాలుగు కాసులిస్తాను.

మధు—డబ్బడగలేదే? మెప్పడిగాను. నేను నాప్రాణంతో సమానులైన మిమ్మల్ని కాపాడుకోవడం యెవరికో ఉపకారం?

రామ—మెచ్చి యిస్తానన్నా తప్పేనా?

మధు—తప్పుకాదో వేశ్యకాంగానే దయాదాక్షిణ్యాలు వుండవో?

రామ—తప్పొచ్చింది లెంపలు వాయించుకుంటాను చెప్పు.

మధు—పెళ్ళివంటలకి పూటకూళ్ళమ్మని కుదర్చండి.

రామ—సబాష్! యేమి విలవైన సలహా చెప్పావు. (యేదీ చిన్నముద్దు పెట్టుకోబోయి ఆగి) గాని గిరీశంగాడు నన్నాబాస్ని కలియగట్టి తంతాడేమో?

మధు—ఆభయం మీకక్కరలేదు. పూటకూళ్ళమ్మ కనపడ్డంటే, గిరీశంగారు పుంజాలు తెంపుకు పరుగెత్తుతారు. ఆమె నోరు మహాచెడ్డది.

రామ—అవును నోరేకాదు, చెయ్యికూడా చెడ్డదే. నాం దెబ్బ నీకేం తెలుసును. గాని, మాంచోడ్డసలహా చెప్పావు. యేదీ ముద్దు. (ముద్దు పెట్టుకొనును.)

(ముద్దు పెట్టుకుంటుండగా, లుబ్ధావధాన్లు ఒక వుత్తరము చేతబట్టుకుని ప్రవేశించును)

లుబ్ధా—యేమిటీ ఆభావ చేష్టలూ!

రామ—(గతుక్కుమని తిరిగిచూసి) మామా! పడుచువాళ్ళం గదా? అయినా, నా మధురవాణిని నేను నడివీధిలో ముద్దెట్టుకుంటే నన్నుఅనేవాడెవడు?

మధు—నడికప్పుమీద యెక్కి ముద్దు పెట్టుకోరాదా? పెంకితనానికి హద్దుండాలి, బావగారికి దండాలు, దయచెయ్యండి (కుర్చీ తెచ్చి వేయును.)

రామ—నాకు మావగారైతే, నీకు బావగా రెలాగవిటి?

మధు—మాకులానికి అంతా బావలే. తమకు యలా మామలైనారో? (లుబ్ధావధాన్లుతో) కూచోరేం? యేమిహేతువోగాని బావగారు కోపంగా కనపడుతున్నారు. రేపు పెళ్ళయినతరవాత అక్కగారిని, వీధితలుపుగడియవేసి మారీ ముద్దెట్టుకుంటారేమో చూస్తానుగదా? అయినా మీఅల్లుడుగారికి చిన్నతనం యింకా వొదిలింది కాదు.

రామ—పైలా పచ్చీసీలో, చిన్నతనంకాక పెద్దతనం యలా వొస్తుంది? యేం మామా! కోపమా?

లుబ్ధా—నాకు పెళ్ళీవొద్దు. పెటాకులు వొద్దు.

రామ—(మధురవాణి చెవిలో) చూశావా మధురం సాయంత్రం అప్పుడే పారింది. (పైకి లుబ్ధావధాన్లుతో) అదేం అలా అంటున్నారు? నిశ్చయం అయిననంతరవాత గునిసి యేం లాభం?

లుబ్ధా—నీసోమ్మేం పోయింది? గునియడం గినియడంకాదు. నాకీపెళ్లి అక్కరేదు.

మధు—(రామప్పంతులు చెవిలో) యేమిటా వృత్తాంతం?

రామ—(మధురవాణిచెవిలో) అగ్నిహోత్రావధాన్లుపేరుపెట్టి నేనే బనాయించాను.

మధు—(రామప్పంతులు చెవిలో) యేవరని?

రామ—(మధురవాణిచెవిలో) నువ్వు నుసలివాడివి గనుక నీసంబంధం మాను వొద్దని.

మధు—చిత్రం చెప్పేస్తాను.

రామ—(మధురవాణి చెవిలో) నీకు మతి పోయిందా యేమిటి? పెళ్ళి తప్పించమని నువ్వే నాప్రాణాలు కొరికితే, యీయెత్తుయెత్తాను. నోరు మూసుకో.

మధు—(లుబ్ధావధాన్లు చెవిలో) యీ సంబంధం మీకు కట్టిపెట్టాలని పంతులు చూస్తున్నారు. వొప్పుకోకండి.

రామ—(మధురవాణితో) యేమీ చేహద్దీ! (లుబ్ధావధాన్లుతో) స్త్రీబుద్ధిః ప్రళయాంతకః అన్నాడు. దానిమాటలు నమ్మకండి. యంతమనిషి లేదు.

లుబ్ధా—(చేతిలోని వృత్తరమును ఆడిస్తూ) యీకుట్రంతా నీదే.

రామ—(తీక్షణంగా మధురవాణివైపు చూసి, లుబ్ధావధాన్లుతో) కోపం కోపంలా ఉండాలిగాని, యేకవచనప్రయోగం కూడదు.

లుబ్ధా—యిచ్చంతా మీకల్పనే. నాకొంపముంచడానికి తలపెట్టారు. చదవండి.

రామ—(ఉత్తరం అందుకోక కుర్చీ వెనక్కి తీసుకుని) ఆవృత్తరం సంగతి నాకేం తెలుసును?

లుబ్ధా—చేసినవాడివి నీకు తెలియకపోతే, యెవరికి తెలుస్తుంది?

రామ—అదుగో మళ్ళీ యేకవచన ప్రయోగం! మెత్తగా మాటాడుతున్నావని కాబోలు ఆనాడీచేస్తున్నారు? ఉత్తరంగిత్తరం నేను కల్పించావని, మళ్ళీఅన్నా దంటే కథ చాలా దూరం వెళుతుంది. ఆసంగతిమట్టుకు కాని వుండండి. రామప్పంతులు తడాఖా అంటే యేవరనుకున్నారో?

లుబ్ధా—నువ్వు—

రామ—అదుగో మళ్ళీ.

లుబ్ధా—మీకల్పనైతేనేం, మరొహరి కల్పనైతేనేం, బుద్ధిపారపాటు నాది. మధ్య నీ వెధవలతో నాకేం పని. వెంటనే బయల్దేరిపోయి, ఆ అగ్నిహోత్రావధాన్లును ఆడుగుతాను.

రామ—మాటలు జోరుగా వొస్తున్నాయి. జాగ్రత (లుబ్ధావధాన్లువెళ్ళును) నన్నేనా వెధవలు అంటున్నాడు.

మధు—నన్నుకూడా కలుపుకోవాలని ఉందా యేవిటండి?

రామ—నన్నుమట్టుకు వెధవని కింగ కట్టావూ?

మధు—నేవుండగా వెధవలు మీరెలా ఆవుతారు?

రామ—నన్ను సప్తవెధవనిచేశావు మరి యింకా తరవాయి యేంవుంచావు?

మధు—అదేవిటి మాట?

రామ—ఆఉత్తరం నేను బనాయించానని, ఆవెధవతో యెందుకు చెప్పేవు?

మధు—మీతోడు నేను చెప్పలేదే?

రామ—మరి నేను బనాయించేనని వాడికెలా తెలిసింది?

మధు—యెందుకీ ఆందోళన?

రామ—మరి, ఆవెధవ, ఆవుత్తరం తీసికెళ్ళి అగ్నిహోత్రావధాన్లుకి చూపిస్తే నామీద వాడు వెంటనే పోర్జరీకేసు బనాయిస్తాడే? పీక తెగిపోతుంది? యేవిటిసాధనం?

మధు—యంత్రం యెదురు తిరిగిందోయ్? ఏతే చక్రం అడ్డువేస్తాను. (మధురవాణి తొందరగా వీధిలోనికి వెళ్ళును.)

రామ—యిదెక్కడికి పారిపోతూంది? యిదే చెప్పేశింది. దొంగసని చేసినప్పుడు రెండోవారితో చెప్పకూడదు. వెధవని చెవులు నులుపుకుంటాను. పరిగెత్తి వెళ్ళి చేతులో కాగితం నులుపుకొత్తునా?—గాడిదకొడుకు కరిస్తే? సోయి మీనాక్షి కాళ్ళు పట్టుకుంటాను.

[మధురవాణి వకచేతితో లుబ్ధావధాన్లు చెయ్యిపట్టుకుని ప్రవేశించును]

మధు—(రామప్పంతులుతో) చాలు, చాలు మీప్రయోజకత్వం. బావగారికి అన్నా, తమ్ముడా, కొడుకా, కొమ్మా? మిమ్మల్ని ఆప్తులని నమ్ముకుని, సలహాకి వస్తే ఆలోచనాపాలోచనాచెప్పక ఏకవచనం, బహువచనం, అని కాష్టవాదంపెట్టేరు, బావా! కుర్చీమీద కూర్చోండి (కుర్చీమీద కూచోబెట్టి) (రామప్పంతులుతో) యీఉత్తరం యేవిటో నింపాదిగా చదివి చూచుకోండి. (ఉత్తరం రామప్పంతులు చేతికి యిచ్చును.)

రామ—(ఉత్తరం అందుకుని తనలో) బతికానా దేవుడా (చూచుకుని) అరే నా వుత్తరవే కాదే యిది. నానీడ చూచి నేనే బెదిరాను. (వైకి) మావాడా? వొస్తూనే తిట్లతో ఆరంభిస్తే యెంతటివాడికైనా కొంచం కోపం వొస్తుంది కామ్మ

దగానూ, మర్యాదగానూ, నన్నొచ్చి యేంసహాయం చెయ్యమంటే అది చేయనూ?

లుబ్ధా—నువ్వైతే యీపటాటోపం వొద్దని రాసుండి. అతగాడికి పటాటోపం కావలిస్తే ఆఖర్చంతా అతగాడే పెట్టుకోవాలి.

మధు—(లుబ్ధావధాన్లు జుత్తుచుడి విప్పి దులిపి) యేంధూళి! సంరక్షణచేసేవాళ్ళులేక పోబట్టిగదా? గూటిలోనుంచి వాసననూసి నువ్వెనా తెచ్చి రాలదువ్వుచుండును.)

రామ—(ఉత్తరం విప్పి కొసచూసి చదువును.) "నేవకుడు తమ్ముడు గిరీశం"—వీడా.

మధు—పైకి చదవండి.

రామ—నీగిరీశం, అనగానే పైకి చదవాలేం?

మధు—అయితే, మీరే చదువుకు ఆనందించండి

లుబ్ధా—'నీగిరీశం' అన్నారేం?

రామ—ఆది వేరే కథ.

లుబ్ధా—పైకి చదవండి.

రామ—(చదువును.)

"నేవకుడు, తను అత్యంతప్రియసోదరుడు గిరీశం అనేక నమస్కారములు చేసి చాయంగలవిన్నపములు, తా॥ యీనాటికి వృద్ధాప్యంలోనయినా మీరు తిరిగి వివాహం చేసుకుని ఒకయింటివారు కావడమునకు నిశ్చయించితి రన్నమాట విని యమందానందకందళిత హృదయారవిందుడనైతిని."

లుబ్ధా—వెధవ, వృద్ధాప్యవంటాడూ? నిన్నగాక మొన్న నేగదా యీభై దాటేయి.

మధు—(నువ్వెస మొలనుపెట్టి, లుబ్ధావధాన్లు జుత్తు ముడిపెసి) సంరక్షణలేక యిలావున్నాడుగాని, యెవరు మిమ్మల్ని మునలివాళ్ళనేవారు?

రామ—(చదువును) "మీకు కాబోవు భార్య, నాప్రియశిష్యుండగు వెంకటేశ్వర్లు చెలియలగుటంజేసి నాకు బహుసంతసమైనది. నేను అగ్నిహోత్రావధాన్లు వారియింటనే యుండి పెళ్ళిపనులు చేయించుచున్నాడను, వారు నన్ను పుత్రప్రాయముగా నాదరించుచున్నారు. బహుదొడ్డవారేగాని చుంద్రునకు కళంకమున్నటులు వారికి కించిత్తు ద్రవ్యాశా, కించిత్తు ప్రథమకోపమూ గలవు."

వ్యాకరణం వెలిగిస్తున్నాడయ్యా గుంటడూ!

"పరా—ఆకోపం వొచ్చినప్పుడు మాత్రం యెదట పడకుండా దాగుంటే యెముకలు విరగవు. ప్రాణం బచాయిస్తుంది; మరేమీ ఫర్వా వుండదు—ద్రవ్యాశ అనగా అది వారికి గాని, మీకు గాని ఉపచరించేదికాదు. మీవూరివారెవరోగాని వక తుంటరి, మీరు విశేషధనవంతులనియు, పెళ్ళిదేవదుందుభులు మ్రోయునటుల చేతురనియు, వర్తమానము చేయుటను, యేబది బండ్లమీద యీవూరివారి నందరిని

కర్లించుకు రాసైయున్నారు. ఇంతియకాక, దివాంజీ సాహెబునారి నడిగి, ఒక పుంజరంబునూ నాడు లొట్టియలునూ, యేనుగుఅంబులు గూడ తేసైయున్నారు. బంగారపుటడ్డలపల్లకి గూడ దెచ్చెదరు.

"—దానిమీగి సవారీ ఐ, ఆలంకో లత్తులతో వూగేగి, మీరు వెళ్ళి చేసుకోవడం నాకు కన్నులపండువేగాని, యింతా వృథాప్యయంగదా అని నాబోటి ఆప్తులు విచారస్తున్నారు. యెద్దుప్రపంచు బాకికి రుచి. రామప్పంతులు సొమ్మేంపోయింది?"

వెధవ! నావూసెందుకోయి వీడికి?

'యిందులో ఒకపరమరహస్యం. అది రెండ్రియనిన. యీ రామప్పంతులు చిక్కులకు,

"జాకాల్: తెలివికి, బిగ్ యాస్."

యిదేవిటోయి, యీ బొట్లేరు యింగిలీషు!

'అనగా'

వ్యాఖ్యానం కూడా వెలిగిస్తున్నాడయ్య!

"జాకాల్, ఆసేది, గుంటనక్క"

పింజారీ వెధవ!

"బిగ్ యాస్, అనగా, పెద్ద—"

వీడి సిగాదరగా? యేం వీడిపోయీకాలం! వీడిమీద తక్షణం డామేజి దావా పడేస్తాను.

(మధురవాణికి నవ్వొచ్చి ఆపుకోజాలక, బిరగబడి నవ్వును)

యెందుకలా నవ్వుతావు? నీమొగుడు నన్ను తిడుతున్నాడనా ఆనందం?

మధు—(నవ్వుచేత మాట తెమలక, కొంతసేపటికి) కాదు—కాదు—మీతోడు—లాంటి—

రామ—నాతోడేవిటి! నేను చస్తే నీకు ఆనందమే!

మధు—(ముక్కుమీద వేలువుంచి, రామప్పంతులుదగ్గరకు వెళ్ళి, శిరస్సు క్రిందికి వంచుకొని, ముద్దెట్టుకొనును) యేమి దుష్టుడవూ?

రామ—మరెందుకు నవ్వుతావ్?

మధు—లాటి—లాటి—లాటి—

రామ—యేవిటా "లాటి?"

మధు—లాటి—పిట—

రామ—అవును, లాటిపిట, అయితే?

మధు—(సమాళించుకొని) యెందుకో?

రామ—యెందుకో నాకేం తెలుసును?

లుబ్ధా—ఉత్తరంవల్ల మీరే తెమ్మన్నట్లు అగుపడుచూండే?

రామ—నేనా? నేనా? నాకెందుకూ లొటిపిట?

మధు—(ఉప్పెనగా తిరిగి నవ్వుతూ) యెక్కడానికి.

రామ—నేనా యెక్కడం?

మధు—యెందుకు కూడదూ? నీరొక లొటి—పిట—బావగారొక లొటిపిట—పో—పో—బోలిశెట్టి—పెళ్ళిసప్లయిదారుడుగనక, అతడొలొటిపిట—యెక్కి పొలాలంట—వూరేగండి—వెన్ను కుప్పెక్కి—ఆ వైభవం—కళ్ళారా—చూస్తాం—మిక్కిలిగా నవ్వును. నవ్వు సమిళించుకుని) బావగారూ, క్షమించండి. ఆదుష్టవ్రాతకి నవ్వేను—మరేంగాదు.

రామ—గుప్పంటే దుష్టా! గాడిద!

లుబ్ధా—మీరొహ, పెద్దగాడిదని కూడా తెమ్మన్నారని కాబోలు రాశాడండీ.

రామ—లేదు, లేదు, గాడిదెమీట వుత్తరంలో యెక్కడా లేదు.

లుబ్ధా—వుంది నేను చదివానండీ గాడిద యెందుకు తెమ్మన్నావయ్యా నానెత్తి మీదికీ?

రామ—నీకు మతిపోతూందా యేమిటి? గాడిదమాట లేవంటూంటే నే? (మధురవాణి తిరిగీ నవ్వుచుండును) నీకూడా మతిపోయిందీ? ఎందుకానవ్వు? పన్నుచూశా? ఆవుభాన్లను చూశా?

మధు—యెందుకు ఆఆనుమానం?—సామెత—వుంది.

రామ—యేమిటా సామెత గీమితాను?

మధు—గాడిద అంటిట—పాటకి నేను—అందానికి మాఅప్పా—అంటిట—

రామ—అంటే?

మధు—పెళ్ళికి గాడిద—లొటిపిటామాట—యిన్నాళ్ళకి—మళ్ళీ విన్నానుగదా అని.

రామ—వింటే?

మధు—నవ్వొచ్చింది. మీరు కూడా నవ్వరాదూ? యెందుకీ దెబ్బలాట?

రామ—వీడిమీద డామేజి దావా వెంటనే పడేస్తాను.

మధు—(లుబ్ధావధాన్లుతో) బావా, యెందుకు మాపంతులు గారిమీద అన్యాయంగా అనుమానం పడతారు? ఆయన నిజంగా మిమ్మల్ని అన్నగారిలా భావించుకుంటున్నారు గిరీశంగారు పంతులుమీద ప్రయోగడానికి కారణాంతరం ఉన్నది. మీతో చెప్పవలసిన సంగతికాదు గాని, మీఉభయులకూ స్నేహం చెడడానికి సిద్ధంగా ఉన్నప్పుడు చెప్పకతీరదు. మిగిరీశంగారు నాకు కొన్నాళ్ళు యింగ్లీషు చెప్పేవారు, కొద్దిరోజులు నన్ను ఉంచుకున్నారు. మాపంతులుగారు ఆయనదగ్గిరనుంచి

నన్ను తీసుకువెళ్ళిపోయి వచ్చినాడనే దుఃఖంచేత లేనిపోనిమాటలు కల్పించి "నక్కాగిక్కా" అని వ్రాశారుగాని, ఆబొల్లిమాటలు నమ్మకండి.

రామ—"నక్కా గిక్కా" వొట్టిదే పోతుందనుకున్నా వాయేమిటి? డామేజిదావా పడ్డతరవాతి దానిసంగతి తెలుస్తుంది.

మధు—బావా, మరొకమాట ఆలోచించండీ. పంతులుకేం లాభం యేమిగులూ, లొటిపిటలూ—(నవ్వును)

రామ—మనిషివికావాయేమి? గాడిదెమాట దేవుంబూంచేసే?

మధు—పోనియ్యండి. మీకెందుకు కోపం; గాడిదలు లేకపోతే కడుపెవ్వే ఆయెను. యివన్నీ మీయింటికిమాత్రం పడి తిండిపెట్టే బాపంతులుగారికి యేం లాభం? చెప్పండీ. ఒకవేళ రాతలుజేరి జరుగుతుంది గనక పోలిశెట్టికి లాభించవచ్చుమ.

లుబ్ధా—బాగా చెప్పావు—పోలిశెట్టి చేసిన పనే!

రామ—చవగ్గా చేస్తాడని ఖర్చువెచ్చం కోవటాడిమీద పెట్టావు. అనుభవించు.

మధు—ఇప్పుడు మించిపోయినదేమి? పెళ్ళికూతుర్ని పంపిస్తే పది రూపాయలు ఖర్చుతో యిక్కడ మడిపెట్టేస్తాం. మీరెవరూ రాపద్దని, మీమావగారిపేర ఉత్తరం వ్రాయండి.

లుబ్ధా—మా ప్రశస్తమైన ఆలోచన చెప్పావు. మావగారూ మధురం మా బుద్ధిమంతురాలు.

రామ—ఆదుగో! "మధురం గిధురం" అని మీరు అనకూడదు. "సుధురవాణి" అనాలి.

లుబ్ధా—పోరపాటు—గానితీరామోసినాళ్ళు పెళ్ళికూతుర్ని ఒక్కర్తెనీ పంపించేస్తే?

మధు—మరేం మీతీపు దిగదీసిందీ? పెళ్ళిచేసుకొండి.

లుబ్ధా—నాప్రాణంపోతే యీసంబంధం చేసుకోను. అవుత్తరం కొసకూ చదివితే అభావచేష్టలు మీకే బోధపడతాయి.

మధు—చదవడం మానేసి యేమిటి ఆలోచిస్తున్నారు?

రామ—గిరీశంగాడిమీద పరువునష్టానికి డామేజి దావా తేకమాన్ను—వాడిమొహం లాగే ఉంది వుత్తరం చదివేదేవిటి.

లుబ్ధా—మావెర్శన్ నాపరువుమాత్రం యేమైనా వుంచాడనా? అయిన తరవాయి చదవండీ.

రామ—(చదువును) తొజాకిలం, చిన్నది. బహుళత్రుణంగా వుంటుందిగాని కొంచం పెయ్యి నాకుమాత్రం కిడ్డు. అద్దానిని మనవారు వైధవ్యహేతువ అండ్రు. యిది గట్టి సూచ—సూపర్—స్టి—షన్—అనగా, తెలివితక్కువ నమ్మకం.

మనవంటి ప్రాజ్ఞులు లెక్కించవలసినది కాదు. ప్రభా—దీనికి వక చిన్న బైరాగీ చిటికే వున్నది. చిమ్మిటతో పెయ్యనాకుడు వెండుక లూడబీకి, ఒక పౌ—, పౌడర్—అనగా గుండ కద్దు; ఆగుండ ప్రామినచో మరల పెయ్యనాకుడు పుట్ట నేరదు. ఈలోగా చైవాత్తూ వైధవ్యంబే ప్రాపించినచో, పదేపదే క్షౌరంబౌను. గావున పెయ్యనాకుడు బాధించ నేరడు. రెండవ సెంబరు ప్రభా—ఒకవేళ వైధవ్యం తటస్థించినా మావడె నెగారు జుత్తు పెంచుట నేయొడల, మీరేం చెయ్యగలరు; నేనేం జెయ్యగలను?

మధు—చాల్చాలు; యీపాటికి చాలించండి. గిరీశంగారు యేం తుంటరి?

రామ—యిప్పుడైనా వాడినైజం నీకు బోధపడ్డదా? (చదువును) మూడవ ప్రభా—యీగోజుల్లో స్త్రీపునర్వివాహం గడబిడలావుగ నున్నది. తమకు విశేషమే మీరు స్వర్గంబునకుం బోయి ఇంద్రభోగము లనుభవించుచుండ నామెకు పునర్వివాహము చేసికొన బుద్ధి పొడమవచ్చును. అదిమాత్రం నేను ఆపజాలనని స్పష్టముగా తెలియు పడి. వీలననినచో? వద్దని మందలించుటకు ఎటుల పడితినో, "మీయన్న స్వర్గంబున రంభతో పరమానందంబు గొందుచు నున్నాడుకదా. నాగతేవి" యని యడిగినచో నేమి యుత్తరమియ్యవాడ?

మధు—మరి చాలించండి.

రామ—నీయిష్టం వొచ్చినప్పుడు చదివి, నీయిష్టం వొచ్చినప్పుడు మానేస్తానను కున్నావా? (చదువును)

నాల్గవప్రభా—కొదువ కొన్ని హాంశములూ బహుబాగా ఉన్నవి. తప్పకుండా యీ సంబంధం మీరు చెనుకోవలసిందే. మీఅత్తగారు సాక్షాత్తూ ఆరుంధతివంటివారు. మనలో మనమాట, ఆమెకు యీసంబంధం యెంతమాత్రమూ యిష్టములేదు. పుస్తె కట్టేసమయమందు, మీ యింటినూతులో పడి ప్రాణత్యాగం చేసుకుంటానని, యిరుగుపొరుగమ్మలతో అనటున్నారు. గాని ఫర్వాలేదు. ఆనాలుగు గడియలూ, కాళ్ళూ, చేతులూ, కట్టేద్దాం. మూడుముళ్ళూ పడ్డతర్వాత నూతులో పడితే పడ నియ్యండి. మనసొమ్మేం బోయింది. పోలీసువాళ్ళ చిక్కులేకుండా మాత్రం వాళ్ళ కేమైనా పారేసి వాళ్ళని కట్టుకోవలసివస్తుంది. యీసంగతులు యావత్తూ మీ మేలుకోరి ప్రాసితిని. యిక్కడ వారికి తెలియదు. నరిచిపోయినాను. పిల్ల జాతకం అత్యుత్కృష్టంగా ఉందట. ఆబనాయింపు కూడా రామ—"

మధు—రామ?

రామ—అది ఆడవాళ్ళు వినవలసిన మాటకాదు.

లుబ్ధా—అది కూడా మీరే బనాయించారంటా డేవిఁటుండీ?

రామ—వాడి నోటికి నుచ్చీ బద్ధంవుంచీ! ఆమేజీ కుడితేగాని కట్టదు.

లు—కొంచం అయినా నిజం ఉండకపోతుందా, అని నాభయం. అత్తవారికి ఇష్టం లేదని పోలిశెట్టి కూడా చెప్పాడు. యీసంబంధానికి వేయివేల ఉణ్ణాలు; నాకొద్దు బాబూ.

మధు—బాగా అన్నారు. మీసంబంధం మాకు యెంతమాత్రం వొద్దని, మీమావగారి చేర వ్రాయండి. కాకితం కలం తేనా?

లు—మావాడ! మరి ముందూ వెనకా ఆలోచించక వెంటనే ఉత్తరం రాసిపెట్టండీ. (నిలబడి మధురవాణి చెవిలో రహస్యము మాట్లాడును; మధురవాణి లుబ్ధావధాన్లు చెవిలో మాట్లాడును)

రామ—మొహంమీద మొహంపెట్టి, యేవిటాగుసగుసలు!

పైనుంచి పోస్తుజవాను—"లుబ్ధావధాన్లుగారు కున్నారండి. వుత్తరం వొచ్చింది."

(మధురవాణి పైకివెళ్ళి వుత్తరము తెచ్చి లుబ్ధావధాన్లు చేతికి యిచ్చును. లుబ్ధావధాన్లు రామప్పంతులు చేతికి యిచ్చును.)

లు—నులోచనాలు తేలేదు. మీరే చదవండి.

రామ—(తనలో చదువుతూ) మరేవీ! చిక్కే వొచ్చిపోయింది. మీమావగారి దగ్గిర్నించి.

లు—యేవఁని! యేమనుకులూ, లొట్టిపిటలూ తేనంటాడా యేవిటండి!

రామ—మీసంబంధవే ఆక్కర్లేదట.

లు—యేవిటి? యెంచేతనో! వాడికా అక్కర్లేదు! నాకా అక్కర్లేదు. తన పరువుకి నేం తగ్గాను కానో!

మధు—నిమిషంకిందట పెళ్ళివొద్దన్నారే! ఇప్పుడు పెళ్ళి తప్పిపోయిందనికోపవాడ!

లు—యింకా యేం కూస్తాడో చెప్పండీ.

రామ—మీరు పిసిరిగొట్టని యెవరో చెప్పారట.

లు—నేనా పిసిరిగొట్టుని? ఒక్కపూటున పద్దెనిమిది వొందలు యేపిసిరిగొట్టు పోస్తాడు? యింతసొమ్ము యెన్నడైనా, ఒక్కసారి ఆగ్నిహోత్రావధాన్లు కళ్ళతో చూశాడూ? సంసారం పొత్తుగా చేసుకుంటే పిసిరిగొట్టా? వాడిసొమ్ము వాడిసెత్తిని కొట్టినతరవాత, నేనెలాంటివాణ్ణి అయితే వాడికేం కావాలి?

మధు—యెలాంటివాళ్ళని? బంగారంలా వున్నారు?

రామ—మీరు మునలివాళ్ళనీ, మీపు తయ్యరోగం వుందనీకూడా యెవరో చెప్పేరట.

లు—నేను మునలివాణ్ణా వీడి సిగ తరగా! యూభైయేళ్ళకే మునలిటండీ? కొంచం దగ్గు వుండడమే కాగట్టండి (దగ్గును) నిలివెడు ధనం పోసి పిల్లని కొనుక్కున్నతరవాత, మరి దానిఖర్మా, నాఖర్మా వాడి కెంగుకయ్యా? డబ్బుచ్చుకున్నతరవాత చచ్చినళవానికైనా కట్టకతీరదు. మాట్లాడేం?

రామ—అవును; నిజమే. మీరు ముసలివాళ్ళైతేమాత్రం?

లు—అదుగో 'ఐతేమాత్రం' అంటారేవిటి? నువ్వే పెట్టేవు కాబోలు యీ పెంటం తాను.

రామ—అన్ని పెంటలు పెట్టడానికి మీతమ్ముడు గిరీశం అక్కడే ఉన్నాడుకదా?

లు—వీడు, అక్కడెలా పోగయినాడచెప్మా నాకు శనిలాగ?

మధు—ఏమి! యీ మొగవారిచిత్రం! యింతసేపూ పెళ్ళివొద్దని వగిస్తిరి; యిప్పుడు పెళ్ళి తేలిపోయిందని వగుస్తున్నారు. నిజంగా మీకు పెళ్ళాడాలని వుందండీ?

లు—వుంటే వుంది, లేకపోతే లేదు గాని యీ దుర్భాషలు నేను పడి వూరుకుంటానా?

మధు—మరేం జేస్తారు?

రామ—యేంజేస్తారా? నామేజీకి దావా తెస్తారు.

లు—దావా వొద్దు, నీపుణ్యం వుంటుంది. వూరుకో బాబూ.

రామ—కాకపోతే యింతకన్న చవకైనదీ, సాంప్రదాయమైనదీ, సంబంధం కుదిర్చి, చేసుకున్నావంటే అగ్నిహోత్రావధాన్లుని చెప్పుచ్చుకు కొట్టినట్టు ఉంటుంది.

లు—చవగ్గా కుదరడమెలాగ?

మధు—నామాట విని పెళ్ళి మానేసి వూరుకోండి.

లు—యేం? ముసలివాణ్ణని నీకూ తోచిందా? యేవిటి?

మధు—మీకేం ముసలివాళ్ళు? యెవరా అన్నవారు?

లు—నీకున్న బుద్ధి ఆఅగ్నిహోత్రావధాన్లుకి వుంటే బాగుండును.

మధు—ఓపన్ను కదిలిందా? కన్నుకు దృష్టితగ్గిందా? చూడండి మీదండలు కమ్మెచ్చులు తీసినట్టు యెలా ఉన్నాయో?

రామ—(తనదండలు చూసుకొని) మావ పెరట్లో గొప్పు తవ్వడం నుంచి దండలు మోటుగా వున్నాయి; గాని నాదండలు సన్నవైనా ఉక్కుఖడ్డీలు.

మధు—(తన చీరకొంగుతో లుబ్ధావధాన్లుఛాతీ కొలిచి) యేంఛాతీ!

రామ—యేమిటీ వాళకం?

మధు—ఉత్తరం మీలో మీరు చదువుకుంటారేం? పైకి చదవండి.

రామ—నువ్వు నన్ను ఆజ్ఞాపించే పాటిదానవా? మేం చదువుకుంటాం. ఇవి ఆడవాళ్ళు వినవలసిన మాటలు కావు. నువ్వు అవతలకి వెళ్ళు.

మధు—నేను కదలను.

రామ—అమాంతంగా యెత్తుకెళ్ళి వెనకింట్లో కుదేస్తాను.

మధు—(కుర్చీ వెనకను నిలబడి లుబ్ధావధాన్లు దండలు చేతులతో గట్టిగా పట్టుకుని) మార్కండేయులు శివుణ్ణి చుట్టుకున్నట్లు, బావగార్ని చుట్టుకుంటాను. యెలా లాక్కువెళతారో చూస్తాను.

లు—(తనలో) యేమి మృదువూ చేతులు! తల, తలవగ్గిరచేరిస్తే. యేమి ఘుమఘుమా (వైకి) "బాలాపి సుభాషితం" అన్నాడు మావగారూ. మధురవాణ్ణి వున్నియ్యండి. మంచి బుద్ధిమంతురాలు. నిజం కనిపెడుతుంది.

రామ—అయితే మరి ఏను (చదువును) మీకొమార్తె ప్రవర్తన బాగాఉండకపోవడం చేత చిన్నమ్మని వెలేశారని లోకంలో వార్త గట్టిగా ఉన్నది.

లు—(కొంతతడ వూరుకుని) నువ్వే నాకొంప లీశావు.

మధు—పంతులేనా?

లు—పిశార్ని అనమన్నా పనేవుంది?

మధు—(కొంతతిడవు వూరుకొని) నేను మాయింటికి వెళ్ళిపోవస్తాను. రండి. వెళ్ళిగిళ్ళీ మానెయ్యండి. మీకు వెళ్ళాలంకన్న యెక్కువగా సంరక్షణ చేస్తాను.

లు—(ఆనందం శరపరుస్తూ బీదగుణ్ణి) నేను డబ్బివ్వనే? నీలాంటి విలవైన వస్తువును పంతులుగారే భరించాలి.

మధు—నాకు డబ్బక్కర్లేదు, తిండి పెడతారా?

లు—ఆహా! అందుకా లోపవాడ!

మధు—ఏమి పడండి మరి యీ పంతులుగారి మాట మాటలు వినక వెళ్లి మానేసి, సుఖంగా యింట్లో కూచుందురుగాని.

రామ—(సుధురవాణివైపు తీక్షణముగా చూసి) నువ్వు భోజనం చెయ్యలేదన్నమాట జ్ఞాపకం వుందా? వెళ్ళు.

మధు—మిమ్మల్ని చూస్తేనే కడుపు నిండుతుంది. (చటుక్కని యింటిలోనికి పోవును.)

లు—యీమధురవాణి, కిన్నారా! మావాడ! వేశ్యయినా! చాలా తెలిసినమనిషి. మనసంపార్లకి దానికి ఉన్న బుద్ధి వుంటేబతికిపోదుం.

రామ—అవును. బుద్ధిమంతురాలే, గాని వొళ్ళెరగని కోపం యేవైనా వెట్టి అనుమానం పుట్టితే తనూపై వానకు. ముఖాన మావాడ, మీలాంటి శిష్యులు శరీరం తాకకూడదు. అది చిన్నతనంచేత మొఖంమీద మొఖంపెడితే. "పిల్లా యడంగా నిలవడి నూట్లాడు" అని చప్పాలి ఒక్కటే వొచ్చింది దీనికి దుర్గుణం పరాయివాళ్ళతో మాట్లాడితేగాని దానికి తోచదు. పట్టవాసంలో వుండడంనించి ఆ దురల వాటు అబ్బింది.

లు—చిన్నతనంగదా! మధురవాణి నాపిల్లలాంటిది. ముట్టుగుంటే అదో తప్పుగా భావించకండి.

రామ—నీసొమ్మేంబోయింది! అదికాదు. చూశారా చూవాడ వుంచుసన్న ముండా కొడుకు ఆదటమగో మొఖాణి పట్టుకుని "వీడి దండలు కమ్మెచ్చులు తీసినట్టున్నాయి. వీడిచాతీ భారీగా ఉంది"—అని ఆని చెవిలో నోరుపెట్టి గుసగుస లాడుతూంటే అగ్గెత్తుకొస్తుందా రాదా?

లు—పొరపాటు. లెంపలు వాయించుకుంటాను. క్షమించండి.

రామ—మీ లెంపలు వాయించుకుంటే కార్యంలేదు. దానిలెంపలు వాయించాలి. మీమీన చాలకి కొంచం యిష్టం వున్నట్టుంది. గట్టిగా బుద్ధిచెప్పండి.

లు—నామీద యిష్టంవేరేటి మావాడ! యక్కడైనా వద్దా?

రామ—మీయింటికి వెళ్ళిపోయొస్తానంటూంది? మరి తీసికెళ్ళు.

(పై మాటలాడుచుండగా మధురవాణి పట్టుచీర కట్టుకుని ప్రవేశించి)

మధు—ఆలాగే తీసికెళ్తారు. మీకు భారవైతేను. ఆమహానుభావుడికి చాకిరీ చేస్తే పరంపరా ఉంటుంది.

లు—నువ్వుగారు హాస్యానికంటున్నారుగాని, నన్నొదిలిపెట్టారా? నేతగను, తగను.

రామ—ఆలాగడ్డి పెట్టండి!

మధు—ఆయన హాస్యానికి అంటున్నాను, నేను నిజానికే అంటున్నాను. గడ్డి గాడిదలు తింటాయి; మనుష్యులు తినరు.

రామ—అదుగో మళ్ళీ గాడిదిలంటుంది! (మధురవాణి నవ్వుబోచాటుకు ముఖం తిప్పికొని, లోనుమ్మకు దాటి, విరగబడి నవ్వును.)

లు—మధురవాణికి మీదగ్గిర భయం భక్తీ కూడా కద్దు.

రామ—ఉంది. కోపవొస్తే గడ్డిపరకం అఖాతరీ చెయ్యదు. పరాయిమనిషి ఉన్నాడని అయినా కానదు.

లు—పెళ్ళిప్రయత్నం యిక మానుకోవడవే ఉత్తమం అని తోస్తుంది. యేవిటీ తమ శలవు?

రామ—నాశలవేం యేడిసింది! పెళ్ళిచేసుకోవొద్దని మధురవాణి శలవైంది కాని బుద్ధికి ఆనుదించి అలా నడుచుకుంటున్నారు. స్త్రీబుద్ధిః ప్రళయాంతకః అని చెప్పనే చెప్పాను.

లు—మీరు అప్పులనేగదా మీసలహాకి వొచ్చాను. మధురవాణి చెప్పిందనా పెళ్ళి వద్దంటున్నాను. తప్పిన పెళ్ళి తప్పిపోయింది ఖర్చులు కూడొచ్చాయి గదా అని సంతోషిస్తున్నాను.

రామ—రెడ్డొచ్చాడు మొదలాడన్నాడబ. సాధకబాధకాలు యెన్ని పర్యాయములు చెప్పినా అవి అన్నీ పూర్వపక్షంవి, నుక్తాయింపు మళ్ళీ డబ్బు ఖర్చుమీదికే వొస్తూవుంటుంది. పెళ్ళిచేసుకోనంటే కడుపుపుట్టే మీయిల్లు పదియిళ్ళౌతుంది. పెళ్ళి చేసుకోక గుటుక్కుమంటే ఈకష్టపడి ఆర్జించిన డబ్బంతా యువడి పాలు కాను?

లు—అదుగో యేమో యెక్కువధనం ఉన్నట్టు తెలిస్తారు నాకేవుంది?

రామ—ఉన్నంతటుంచి పరానికి యిన్నినీళ్ళు ముంచుకు వొదిలేవాడుండాలా?

లు—అలా అయితే, తమరెందుకు పెళ్ళిచేసుకున్నారు కారూ?

రామ—నేను పిత్రార్జితం అంతా కరరావుడు మట్టేశాను. యిక పరానికా శాక్తేయుణ్ణి. యోగసాధనలు చేస్తాను. నాకు మరి కర్మతో పనిలేదు. లోకంకోసం తద్దినాలు పెడుతున్నాను. అయితే సానిదాన్ని యెందుకు వుంచుకున్నావయ్యా! అని అడగగలరు.

"కామి గాక మోక్షకామి కాడు" అన్నాడు. యిక మీసంగతో? మీరు నిద్రపోతూండగా చూసి యెప్పుడో ఒకనాడు మీనాక్షి ఆపాతు యెక్కడీసి రంకుమొగుణ్ణి తీసుకుపారిపోతుంది. ఆపైని పరిగ్రదేవత మిమ్మల్ని పెళ్ళాడుతుంది.

లు—అయితే యేం జేయమంటారు?

రామ—మీరు పునఃప్రయత్నం చేసి పెళ్ళాడండి. పెళ్ళాంభయం చేత మీనాక్షి ఆటకట్టుడుతుంది. మీనాక్షి భయం చేత మీ పెళ్ళాం కట్టుగా ఉంటుంది. అవునంటారా? కాదంటారా?

లు—నిజమైనమాటే.

రామ—నిజమైతే నేం? మీకు వహుపరాకు సాగనబాధకాలు అడుగడుక్కీ జ్ఞాపకం చేస్తూండాలి. మీకు జాతకరీత్యా, వివాహం జరక్కపోతే, మారకం ఉందన్నమాట పరాకు పడ్డారా?

లు—పరాకులేదు, గాని యిన్నాళ్ళాయి కొట్టుకుంటూంటే, యీనాటికి పద్దెనిమిది వొందలకి, వక సంబంధం కుదిరి, తీరా క్రియాకాలానికి తేలిపోయిందిగదా? యిప్పుడు చవగ్గా మనకి సంబంధం కుదురుతుందా? కుదరదు. కుదరదు.

రామ—నిన్న వొచ్చాడయ్యా, గుంటూరునించి వక బ్రాహ్మడూ; వున్నాడో వెళ్ళిపోయినాడో?

లు—సంబంధానికా?

రామ—అవును. యెంతబుద్ధితక్కువపని చేశానూ! నా కొరికని యెక్కడైనా సంబంధం వుందా అని ఆతకాడు అడిగితే లేదని చెప్పేను. యీ సంబంధం తప్పిపోతుందని నే నేం కలగన్నానా యేమిటి? ఆతడు జటాంత స్వాధ్యాయిన్నీ ఉంచి సాంప్రదాయమైన కుటుంబీకుడున్నూ. ఆసంబంధం చేస్తే అగ్నిహోత్రావధాన్లుని చెప్పుచ్చుకు కొట్టినట్టౌను.

లు—బేరం యేం చెప్పేడు?

రామ—బేరం మహాచవకయ్యా. అదే విచారిస్తున్నాను. అతగాడు గుంటూరునుంచి వస్తున్నాడు. అక్కడిరాళ్ళకి, మనదేశపు కొంపలమ్ముకునే బేరాలతాపీ యింకా తెలియలేదు. అందుచేత నందపిల్లలో పన్నెండువందలకి సంబంధం కుదుర్చుకున్నాడు.

వ్యవధిగాగాని పెళ్ళికొడుకువారు రూపాయలు యివ్వలేమన్నారట. ఆబ్రాహ్మడికి ఋణాలున్నాయి. వాయిదానాటికి రూపాయలు చెల్లకపోతే దావా పడిపోతుందని యొక్కడయినా పిల్లని అంటగట్టడానికి వ్యాపకం చేస్తున్నాడు. ఒకటి రెండు స్థలాల్లో వెయ్యేసి రూపాయలకి బేరం వొచ్చిందిట. పన్నెండు వందలకి గాని యివ్వనని చెప్పేడు.

లు—మరొక్కవొంది వేదాం మసం ?

రామ—ఆతగాడు వుంటేనా, నూరువేలుడానికి యాభై వేయడానికినీ ?

లు—కనుక్కుండుకూ మీకు పుణ్యం వుంటుంది. యొక్కడ బసో ?

రామ—దాని సిగగోసినడబ్బు, డబ్బుమాట అల్లావుల్లీండిగాని, ఆపిల్ల యేమి యేపు యేమి ఐశ్వర్యలక్షణాలు ! ధనరేఖ జెట్టిపోతులావుంది. సంతానరేఖలు స్పుటంగా వున్నాయి. పిల్ల దివ్యసుందరవిగ్రహం.

[మధురవాణి ప్రవేశించును]

మధు—గ్రహమేవిటి ?

రామ—గ్రహమేవిటా ? ఆవుధాన్లుగారి గ్రహస్థితి చూస్తున్నాం. జాతకరీత్యా యీ సంవత్సరంలో వివాహం కాకతప్పదు.

మధు—మీమాట నేను నమ్మను ? (ఆవుధాన్లు దగ్గిరకు వెళ్ళి ముఖంయదట ముఖం వుంచి) ఆమాట నిజమా.

లు—అంతా నిజం అంటున్నారు.

మధు—సిద్ధాంతిగారేవన్నారు ?

లు—జాతకం చూసిన సిద్ధాంతుల్లా అమాంతే అంటున్నాడు. ఇదివరకల్లా నాజాతకం మాగట్టి దాఖలా యిస్తూంది. ఒక్కటీ తప్పిపోలేదు.

మధు—అయితే మీప్రారబ్ధం. ఆ పెళ్ళినాకుడు పిల్లనిమాత్రం యీపంతులు మాయమాటలు విని చేసుకోకండి.

రామ—భోంచేస్తూ వొచ్చావు యేం పుట్టి ములిగిపోయిందని ?

మధు—వెండిగిన్నెకోసం వొచ్చాను.

రామ—తీసుకెళ్ళు. (మధురవాణి నిష్క్రమించును)

లు—పెళ్ళిచేసుకోవద్దంటుందేవండీ ?

రామ—నిమ్మళంగా మాట్లాడండి పానిదియొక్కడైనా పెళ్ళిచేసుకోమంటుందయ్యా? నీమీద కన్నేసింది.

లు—నామీద కన్నెయ్యడవేవిటి మావగారూ ! యనరు విన్నా నవ్వుతారు.

రామ—మీరుగాని పెళ్ళిచేసుకోవడంమానేస్తే మీయింట్లోవొచ్చి బయిఠాయిస్తుంది. ఆది ఘంటాపథంగా చెబుతూవుంటే చెవుల్లేవా యేవిటి మీకు ? దానితో మీరె

వయినా వెట్టివెట్టిచాకిరులు చేశారంటే మీకూ నాకూ పడుతుంది గట్టిరంథి. జాగ్రత్తరిగి మసులుకోండి.

లు—నేనా? నేనా? యేవిటి అలా శెలవిస్తున్నారు మూహాఁ! నాపిల్ల ఒకటి అది వొకటినా? ఆ గుంటూరు శాస్త్రుల్లు ఉన్నాడో, వెళ్ళాడో, ఒక్కమాటు కనుక్కోలేరు?

రామ—యదటేంట్లోనే బసచేశాడు కనుక్కుంటాను గాని, మధురవాణి భోజనం యేపాటి అయినదో చూసి మరీ వెళ్ళతాను. (లోపలికి వెళ్ళి వచ్చి మైకి వెళ్ళును)

లు—మధురవాణ్ణి తీసుకుపోతా ననుకుంటున్నాడు యీపంతులు అహా! హా! (పొడుము వీల్చి) మనిషికి మనిషికి తారతమ్యం సాందే కనిపెట్టాలి. పంతుల్లాగ మీసం వుంచుకుని, రంగుచేసుకుంటే, తిరిగే యౌవ్వనం వొస్తుంది. యీచనకసంబంధం కుదిరినట్టాయనా యేమి అదృష్టవంతుణ్ణి.

రామప్పంతులు స్త్రీవేషముతో నున్న శిష్యుణ్ణి రెక్కపట్టుకు తీసుకువచ్చును. అరచెయ్యి చూపించి)

రామ—తూహాఁ! యేం భోదా కొట్టుకొచ్చిందోయి నీకు! యిదిగో ధనరేఖ. చెయ్యి కొనమట్టి రెండోపక్కకి యెగబాకినట్టుకదోయి, యివిగో సంతానరేఖలు. కడతం దగ్గిర చూశావా హారరేఖలు?

లు—ఆట్టే పరిశీలన అక్కర్లేదు చాల్లెండి.

(మైపసంగము జరుగుచుండగా మధురవాణి వెనకపాటున వచ్చి పంతులు నెత్తిమీద చెంబుతో నీళ్ళు దిమ్మరించును.)

రామ—యేమిటీ బేహద్దీ!

మధు—మంగళస్నానాలు (శిష్యుడి గెడ్డం చేతనొక్కి) నీకు సిగ్గులేదే లంజా?

(మధురవాణి నిష్క్రమించును)

రామ—కోపవొద్దంటే మరివొళ్ళెరగదు యిక్కొరకంచో చీపురుగట్టో పట్టుకు వెంట దరువుతుంది. యీపిల్లని తీసుకు పొగిపోదాం రండి.

(శిష్యుడి చెయ్యిపట్టుకుని మైకి నడుచును.)

లు—నడుస్తుంది. రెక్కవొదిలెయ్యండి.

రామ—(రెక్క వొదిలి) ఓహో, కాబోయే యిల్లాలనా?

[ముగ్గురూ నిష్క్రమించి. వీధిలో ప్రవేశింతురు]

లు—యీపిల్లని చేసుకోమని మీఅభిప్రాయవేఁనా?

రామ—నాఅభిప్రాయంతో యేంకార్యం? మీమనస్సమాధానం చూసుకోండి. పిల్ల యేపు గావుందా? రూపురేఖావిలాసాలు బాగున్నాయా? అని చూసుకోండి.

లు—సంసార్లకి సౌందర్యంతో యేంపని?

(సిద్ధాంతి తొందరగా యెదురుగుండా వస్తూ ప్రవేశించి)

సిద్ధాం—(లుబ్ధావధాన్లతో) యవరు మావాడ యీపిల? లుబ్ధావధాన్లుజవాబు చెప్పక, రామప్పంతులువైపు బుట్టితిప్పి సొజ్ఞచేయును.)

రామ—మావాళ్ళే.

సిద్ధా—(నిదానించి) భాగ్యలక్షణాలేంబట్టాయీ యీపిల్లకీ!

రాము—యేవిటండి?

సిద్ధా—విశాలవైన నేత్రాలూ, ఆకర్ణాలూ, ఆవుంగరాలజుత్తూ, విన్నారా! యేదమ్మా చెయ్య (చెయ్యిచూసి) యేఅదృష్టవంతుడు యీపిల్లని పెళ్ళాడాడోగాని—

రామ—యింకా పెళ్ళి కాలేదండి.

సిద్ధా—మీరు పెళ్ళిచేసుకోవాలని వుంటే యింతకన్నా అయినాతనం, ఆయిశ్వర్యం, సిరి, సంపదాగల పిల్ల దొరకదు. యిది సౌభాగ్యరేఖ, యిది ధనరేఖ, పంతులూ బోషాణమ్మెట్టెలు వెంటనే పురమాయించండి. యేది తల్లీ చెయితిప్పూ, సంతానం వకటి, రెండు, మూడు, చెయ్యివొడిలి (లుబ్ధావధాన్లతో) యెదీ మావాడ బొడిపిసరు (బొడుంపీల్చి) బొలిశెట్టి కూతురు ప్రసవం ఆవుతూంది జాతకం రాయాలి. మళ్ళీ దర్శనంచేస్తాను.

రామ—వక్కమాట (సిద్ధాంతితో రహస్యంగా మాట్లాడును. సిద్ధాంతి చంకలో పంచాంగం తీసి, చూచును. మరి నాలుగు మాటలాడి పంచాంగం చంకలో పెట్టుకుని తొందరగా వెళ్ళిపోవును.)

లు—యేవంటాడు?

రామ—నేనే యీపిల్లని పెళ్ళిచేసుకుంటాననుకుంటున్నాడు, రేపటిత్రయోదశినాడు పెళ్ళికి మంచిది అన్నాడు.

లు—ఆకోజు వివాహముహూర్తం లేదే?

రామ—శుభస్య శీఘ్రం అన్నాడు. ద్వితీయానికి అంత ముహూర్తం చూడవలసిన అవసరం లేదు. తిథీ నక్షత్రం బాగుంటే చాలును. యిదిగో మావాడగారు వొస్తున్నారు;

లు—బేరవాడి చూడండి.

[కరటకశాస్త్రులు ప్రవేశించును.]

కరట—గంగాజలం సిరన్నన పోసుకున్నారా యేవిటి పంతులుగారూ? మాపిల్లని యెక్కడికి తీసికెళుతున్నారు?

రామ—(కరటకశాస్త్రితో) మాట.

[ఇద్దరూ రహస్యంగా మాటలాడుదురు]

రామ—(లుబ్ధావధాన్లుతో యెడంగాతీసికెళ్ళి) పధ్నాలుగు వొందలు తెమ్మంటున్నాడు యెత్తో పదమూడు యిస్తావట్నారట.

లు—యిదా మీరు నాకు చేసినసాయం? పోనియ్యండి, ఆపధ్బ్రాండుకైన తగలెట్టండి.

రామ—ఉపకారానికి పోతే నానానిష్ఠూరం? కోరి అడిగితే కొమ్మెక్కారు, యేం జెయ్యను. (కరటకశాస్త్రిలో రహస్యంగామాట్లాడి, తిరిగివచ్చి లుబ్ధావధాన్లుతో) మావాడు కృత్యాద్యవస్థమీద వొప్పించాను. పిల్లదానికి సరుకు పెడితేగాని వల్లలేదని భీష్మించుకుని కూచున్నాడు. యేవంటావు?

లు—అది నావల్లకాదు.

రామ—ఊరుకోవయ్యా, అలాగే అందూ, మధురవాణి తాలుకు కంటె తెచ్చి ఆవేళకి పెట్టి తరవాత తీసుకుపోతాను.

లు—అదేదో మీరే చూసుకోండి.

రామ—నేనే చూసుకుంటాను. ఖర్చువెచ్చాలేవో మనవే చేసుకుని. కొంచంలో డబడబలాడించేదాం. పాతికెట్టిని సప్లయికి పెట్టకండి. పెద్దపాలెంవెళ్ళి లౌక్యాల్ని యెవరు పిలవడం?

లు—నువ్వు నాకెవరున్నారు. మీరే పిలవాలి.

రామ—లౌక్యాల్ని పిలవడానికి వెళ్ళినప్పుడు దుస్తు డాబుగా ఉండాలి. దగలా గీగలా తీయించి యెండవేయిస్తాను.

(నిష్క్రమించుదురు)

3-వ స్థలము: లుబ్ధావధాన్లు యిల్లు.

లు—అవును. మీరు చెప్పిన భాగుంది దివ్యస్థలాల్లో ఏకరాత్రి వివాహాచారం వుంది.

కరట—పెద్దపెద్దఉద్యోగస్థులుకూడా యిప్పటికిరోజులలో, వివాహాలు అలాగే చేస్తున్నారు. కోదండ రామస్వామివారు స్వయంవ్యక్తమూర్తి. హనుమత్ప్రతిష్ఠా అయినప్పుడు, దివ్యస్థలం కాదని యెవడనగలడు?

లు—ఆమాట సత్యమే గాని, యిది దివ్యస్థలంగా ఆలోచించి ఇదివరకు యెవర్నా యిక్కడ, ఏకరాత్రివివాహం చేసివుండలేదు మనంగారూ. మనం చేస్తే యేవంటారో?

కరట—దివ్యస్థలం అయినతరవాత యెవడేవంటే మనకేం పోయింది?

లు—వంతులుతో చెబుదాం.

కరట—యేపిటి మీసత్యకాలం మూవఁగారూ! యీపెళ్ళిలో యేవో వొక వొంటు బెట్టి నాలుగుడబ్బులు ఆర్జించుకుందామని చూస్తూవున్న పంతులూ పోలిశెట్టి, ఏకరాత్రివివాహానికి ఆమోదిస్తారా? ప్రస్తెకట్టించాకా అమాట వాళ్ళతో చెప్పకండి.

లు—పంతులుతో చెప్పకపోతే యేంజట్టీ పెడతాడ్డో?

కరట—యేవిటిభయం! అతగాడు మీకు యజమానా? జట్టీ, గిట్టీ పెడితే, పెణతూడ గొడతాను.

లు—మీరు కాదుగాని, సిద్ధాంతిగారి చేతిలో రెండు రూపాయలు పడేస్తే ఆపూచీ అంతా అయన నెత్తిమీద వేసుకుంటాడు. ఆయనయెడట పంతులు నోరు యెత్తగియదు.

కరట—పావఁటిదానికి విసుగుడుంది. పంతులికుండదా?

(నిష్క్రమింతురు.)

3-వ స్థలము: లుబ్ధావధానులు యింటిపెరడు.

[కరటకశాస్త్రులు, మీనాక్షి ప్రవేశింతురు.]

మీనాక్షి—మీపిల్లని నాకడుపులో పెట్టుకోనా తాతయ్యా!

కరట—కడుపుగదా అమ్మా! ఆంచేత పడేపడే చెబుతున్నాను. దానికి తల్లివైనా నువ్వే తండ్రివైనా నువ్వే. (దుఃఖమును అభినయించును.)

మీనా—విచారించకండి, తాతయ్యా, దానికి యేలోపం రానియ్యను.

కరట—అమ్మా నీకిమ్మని మాఅమ్మచేతికి ఓపులిమొగురు యిచ్చాను. పుచ్చుకో.

మీనా—యిస్తుంది. తొందరేవిటి, తాతయ్యా? నీదగ్గిరవుంచేదా? నాదగ్గిరవుంచుకోనా?

[సిద్ధాంతి ప్రవేశించును.]

సిద్ధాంతి—యెంతసేపూ కూరలు తరగడం. భోజనాలసరంజాం జాగ్రత చెయ్యడం సందడేగాని, లగ్నానికి కావలసిన సరంజాం జాగ్రత చెయ్యడపు తొందరేవీ కానరాదు. నాశిష్యుడు మునిగిపోతులాగ పడున్నాడు.

మీనా—నాలు గ్గడియల పొద్దులగ్గవైతే, యిప్పట్నించీ సరంజాం తొందరేవిటి ఆచ్చన్నమానాం!

సిద్ధాంతి—చదవేస్తే వున్నమతీపోయిందన్నట్ట. నాలుగ్గడియల రాత్రుందనగా శుభముహూర్తం.

మీ—మానాన్న యెప్పుడూ యిదే మచ్చు. యేమాటా నిజం యింట్లో నుండలతో చెప్పకపోతే యెలా యేడుస్తారు? నాన్నా! నాన్నా!

[లుబ్ధావధాన్లు ప్రవేశించును]

లు—యెందుకా గాపుకేకలు ?

మీ—నాలుగ్గుడియల రాత్రుంపనగానట మూర్తం అచ్చన్నమావడ అంటున్నారు.

లు—యిదేవిటండోయి, నాలుగ్గడియల పొద్దు కనుక్కున్నానే ముహూర్తం ?

సి—శుభ్భై మూడు విఘుడియలపొద్దు కనుక్కున్నాను కారో ? మీవెట్టులు చాలించి చప్పున కానియ్యండి ముంగళస్నానాలు ఊళ్ళో బ్రాహ్మలినంవర్నీ పిలిచేశాను.

లు—చంపారే ! చలి !—అయితే రామప్పంతులు కూడా నాలుగ్గుడియల పొద్దుకి రమ్మని పిలుస్తాడేమో ?

సి—శతాంధాన కూపం ప్రవేశంతి. అమ్మా పిల్లకి స్నానం చేయించూ.

మీ—యిదుగో, నిమిషంలో చేయిస్తాను.

సి—ఆడవాళ్ళు సయం. పెళ్ళిపంట్లో సరంజాం చూసుకుంటారు.

లు—పంతులులేకుండా లగ్నం అయితే.

సి—పంతులుకా, మీకాపెళ్ళి ? జంకెందోడు స్నానం కానీయండి.

(నిష్క్రమించును)

ర-వ స్థలము : లుబ్ధావధానులు యింటి అరుగుమీద పసుపు బట్టలు కట్టుకుని లుబ్ధావధాన్లు స్త్రీవేషముతో శిష్యుడు, కొందరు బ్రాహ్మలు కూర్చుని వుందురు.

రామప్పంతులు, తాపామర్కా, కావిళ్ళూ, చాకళ్ళతో ప్రవేశించి అరుగుమీద చతికలబడి.

రామ—అబ్బ ! ఎంతశ్రమపడ్డానండి. (నొళ్ళిర్లతో) తాపామర్కా వూరుకోమను బోయీలూహాళ్ళూ, బాజాలూహాళ్ళూ, వూరు చేరేటప్పటికి కోలాహలంలావు చేస్తారు. కాళ్ళు పీక్కువచ్చాయయ్యా, వెళ్ళన పెద్దిపాలెం యెంతదూరవుందీ ! (తిరిగిచూసి) యిదేవిటీ పనుబ్బట్టలూ, పెళ్ళికూతురుతో కలిసి కూచోడవూనను ? పెళ్ళికొడుకుం చేయించుకున్నావటయ్యా ? ముదిమికి ముచ్చట్లు లావు.

లు—లగ్నానికి మీరు లేకపోయినారుగదా ! అని మహావిచారపడుతున్నాను.

రామ—(ఊలికిపడికి) యేవిటీ ! లగ్గవేవిటి ?

పూజారిగవరయ్య—లగ్నంవేళకి తమరు లేకపోయినారుగదా అని, మేం యాపన్మంది వీడ విచారించాం. తమరు యేదో వ్యవహారాటంకంచేత వేళకి రాజాలరనుకున్నాం. తాము లేకపోవడంచేత సభ సాగునే పోయింది.

"నియోగిలేనిసావిడి - అయ్యయ్యో పట్టిరోత, అది యెట్లన్నన్ - వయ్యారి"—

రామ—అట్టే వేలక. ముహూర్తానికి ముందే పుస్తె యిలా ముడెట్టావయ్యా?

పూజా—సిద్ధాంతిగారు నక్షత్రాలు చూసి ఘడియలుగట్టి సరిగా ముహూర్తంవేళకే పుస్తె కట్టించారండి.

రామ—నాలుగ్ఘడియల పొద్దుకాలేదే?

పూజారి—నాలుగుఘడియల రాత్రుంటనగా ఎందుకండీ, శుభకార్యం?

రామ—సిద్ధాంతి ముహూర్తం తెల్లవారినాలుగుఘడియలకని చెప్పేడే?

పూజారి—పంచాంగం మార్చడానికి యెవడిశక్యం బాబూ? తెల్లవారగట్ల నాలుగు ఘడియలకని, సిద్ధాంతిగారు మనవికేసివుంటారు. తాము పరాగ్గా వినివుందురు.

రామ—పంచాంగానికేం యావెధవపల్లెటూర్లోనో? సిద్ధాంతి ఆడింది ఆటా, పాడింది పాట. యెంతద్రోహం చేశాడయ్యా సిద్ధాంతి!

పూజారి—సిద్ధాంతి యెంతో నొచ్చుకున్నాడు, తెరుగు రాలేదని బాబూ. యేమి ఆటంకంచేత వుండిపోయినారో? అని ఆవుధాన్లుగారు తల్లడిల్లారు. తాపామర్థా విన్నతరవాతగదా, ఆయనకునప్పు స్వస్థపడ్డది.

లు—నిజం—మావఁగారు.

పూజారి—యిక తెరుగురావాలో? అంటే, ఆవందిట్లో నిశ్చేష్టురాలైపుత్తడిబొమ్మలాగ నిలుచుందిగాని బ్రాహ్మణ్యం యావన్మందీ గెడ్డంపట్టుకు యెంత బతిమాలుకున్నా, పాడిందిగాదు.

కొండిభొట్లు—అంతనేపూ పెండ్లుకొడుకుగారితో మాట్లాడుతూ నిల్చుందిగాని యేం? యింతమంది ప్రార్థించినప్పుడు, ఓకూనురాగం తియ్యకూడదో?

మరివక బ్రాహ్మడు—ఓసుకాయా, పంతులుగారు సభలో లేందియలా పాడుతుందిరా?

పూ—పెండ్లుకొడుగారితో యేవిటి మాట్లాడుతూందినుకున్నావు? పంతులుగారు సరుకూ జప్పరా, పెట్టుకువెళ్ళేరు. యేంప్రమాదం వొచ్చిందో! ముహూర్తంవేళకి రాలేదు. రాలేదు. జవాన్లని పంపి వెతికించండి అని బతిమాలుకుంటూనుదిరా.

కొండిభట్లు—యీగవరయ్యగారు గోతాలు కోస్తాడా. పెండ్లూ, అదీ, ఒహరి మీదొహరు విరగపడి నవ్వుతూంటే, పంతులుకోసం పెంగెట్టుకుందని కవిత్వం వున్నాడు.

రామ—వైదికం! వైదికం! మీయేడుపులు మీరు యేడవక, లోకంలో భోగట్టా అంతా మీకెందుకు?

పూ—పూరుకోరా కొండిభొట్లు! పెద్దా పిన్నా అక్కర్లేదూ?

రామ—నీపెద్దతనం యెక్కడ యేడిసింది? నువ్వు ముందురేపెట్టావు.

పూ—నై, న, బు, పె, అని యెందుకన్నాడు బాబూ!

రామ—ఆతడేడీ, ఆలడు ? అతడిక్షేకేవిటీ ?

పూ—యెవరండి ?

రామ—ఆగుంటూరి శాస్త్రుల్లేడయ్యా?

పూ—యేగుంటూరి శాస్త్రుల్లండి ?

లు—అయినా—రేవొచ్చి, అయినా—పూరికెళ్ళారు.

రామ—యేవిటి తెలివితక్కువమాట ! కూతురికిపెళ్ళాతూగడే, పూరికెలావెళ్ళాడు?

లు—పెళ్ళియిపోయింది గదా?

రామ—తెలిపిహీనం ! లగ్నపత్రంకే నేను లేనుండా వెలిగించావుగానీ, పెళ్ళి ఐదు రోజులు తగలడుతుందిగదూ?—

పూ—ఏకరాత్ర వివాహం కదండీ ? అంచేత ప్రధాన హోమం, శేషహోమంతో సమాప్తి అయిపోయింది.

రామ—(నిశ్చేష్టుడై లుబ్ధావధాన్లుతో) ఓరీ, స్వామిద్రోహపు వెధవా!

పూ—నోరు మూసి, బాబ్బాబూ శాంతించండి ! శాంతించండి ! (లుబ్ధావధాన్లుతో) పంతులుగారి కాళ్ళుమోది పడిపదయ్యా (పంతులుతో) తమరు చేయించిన శుభం. అశుభంమాటలు శలవియ్యకండి. సిద్ధాంతిగారూ, వారిమావగారూ. శాస్త్రచర్చ చేసి, లగ్నం పదినిమిషాలుందనగా, ఏకరాత్ర వివాహం స్థిరపర్చారు.

రామ—యేంకుట్ర ! వాడికి రూపాయ లివ్వలేదుగద ?

లు—యెల్లుండి యేవేళ్ళకైనా రూపాయలు చెల్లించకపోతే దావా పడుతుందని, తొందరపడి పట్టుకు వెళ్ళిపోయినారు. మళ్ళీ వారంనాటికి వొస్తావన్నారు.

రామ—నన్ను మధ్యవర్తినిచేసి, నేను లేనిదీవ్యవహారం యెలా పైలుచేశావు ? నేను యడ్వాన్సు వాడికి యిచ్చానో నీకు తెలుసునూ ? అప్పుడే మావగారితో కలిసి పోయి నాకు టోపే అల్లావూ ?

లు—మీరు చేసిననిర్ణయప్రకారవే, రూపాయలు చేతులో పడితేగాని, పుస్తె కట్ట నివ్వనన్నాడు యేంజెయ్యను ?

రామ—పుస్తెకట్టకపోతే నీపుట్టె మునిగిందిగాబోలు ! నేవొచ్చేలోగా యేంజ్ఞప్తిన వొచ్చింది ? వీడేదో పెద్దగా చేసి, నేనొస్తే, పట్టుగుంటానని రూపాయలు చేతులో పడేసుకుని వుడాయించాడు. వాడిపే రేవిటి ?

పూ—ఆయనపేరు—మరేవచ్చి—అవుధాన్లుగారు శలవిస్తారు.

లు—నాకు తెలియదు.

రామ—అయ్యో అభాజనుడా ! యిహ, వాడు, పంచాశీమనిషి అనడానికి సందేహ మేవిటి ?

లు—ఆతగాణ్ణి మీరే తీసుకొచ్చి దొడ్డవాడని చెప్పారు? అంచేతనే ఆతణ్ణి నేను నమ్మాను.

రామ—నువ్వు నమ్మితే యెవడికి కావాలి? నమ్మకపోతే యెవడికి కావాలి? ఆతనికి నేను పెళ్ళిఖర్చులకోసం బదులిచ్చిన నూరు రూపాయలూ, అక్కడపెట్టు.

లు—యెవరికిచ్చారో ఆతణ్ణి అడగండి. నాతో చెప్పకండి.

రాము—సరే నీతో చెప్పను—నీతో యిక మాటేలణ్ణు—మరినీయింట్లో పక్క నిమిషం ఉండను. (లేచి నిలుచుని) అంతా వినండయ్యా! యీ గుంటూరు శాస్త్రుల్లు పచ్చిదొంగ లేపుంటే ఈ తెలివిహీనుడు యిచ్చిన రూపాయలు సంధించుకుని, పేరైనా చెప్పకుండా పరారీ అవుతాడా? నాతాలూకు సొమ్ము కూడా పట్టుకు చపాయించాడు. వీడివైఖరీ చూడగా, రెండో పెళ్లిపిల్లనో, నూర్రప్పిల్లనో యీ తెలివిహీనుడికి అమ్మి, యెగేసినట్టు కనపడుతుంది. గనక, ఒరే! బారిగీ ఒరే! మంగబీ, పెద్దుగారి నగ్గిరకెళ్ళి, యిద్దరు జవాన్లను తీసుకురా. వాడివెంట పోడా యింపిస్తాను.

(పైమాటలు అంటూవుండగా, సిద్ధాంతి ప్రవేశించి రామప్పంతులు మాటలు ముగించి వెళ్ళిపోబోతూవుండగా చొక్కబట్టి నిలబెట్టును.)

సిద్ధాంతి—యెక్కడికి వెళ్ళతారు? కొంచం నిలబడండి.

రామ—యేమిటి నీ నిర్బంధం?

సి—గుంటూరి శాస్త్రుల్లుగారి పేరేవిటో మీకాక్కావాలా?

రామ—యేమిటాపేరు?

సి—పేరి రామశాస్త్రుల్లుగారు ఆయనపేరుతో మీకేం చనువుంది?

రామ—వాడు నాకు బాకీ.

సి—మీకు ఒక దమ్మిడీ బాకీలేదు, ఆనిజం నాకు తెలుసును.

రామ—చెయ్యి నొక్కేస్తున్నావేవిటి?

సి—వైదీకపాళ్ళ చెయ్యి మృదువుగా యలా వుంటుంది? అవధాన్లుగారు యిచ్చిన సొమ్ముస్తాలూకు నిలవ యెంతుందో చెప్పండి.

రామ—నువ్వెవరివి అడగడానికి? అన్న! చెయ్యి నొక్కుతున్నావు! తంతావా యేవిటి?

సి—శుభమల్లే, పెళ్ళికూతుర్ని ముండా అంటే, అంచేయెనగయినా స్మరించకుంటారా?

రామ—ముండకాదు, పునర్భూయే, అంటాను; చెయ్యి వొదిలెయ్యి.

[లుబ్ధావధానులు శిష్యుడికి కొంత యడంగా జరుగును]

సి—కోపం వొచ్చినప్పుడు, లౌక్యం మరచిపోకూడదు. మీరు ప్రభువులూ, మేం ఆశ్రితులం, తమకి లాభించేమాట చెబుతాను. యిలా దయచెయ్యండి.

రామ—మర్యాదగా మాట్లాడితే, నాఅండ మంచివాడు లేడు.

సి—అవధాన్లుగారూ మీరుకూడా యిలారండీ.

[అవధాన్లు, సిద్ధాంతి, రామప్పంతులుతో రహస్యముగా మాట్లాడుదురు]

రామ—(ఉత్సాహముతో) సిద్ధాంతీ యేది పొడిపిసరు. నియోగపాడన్నవాడు, సవ బుకి కట్టుబడతాడు. యవరయా వంటబ్రాహ్మలు! మాయింటికి పలమారాలు వెళ్ళాయా? యేవోయి, కొండిభొట్లూ! మాట, యిలారా.

[కొండిభొట్లు వచ్చును]

కొండి—యేం శలవు?

రామ—మాయింటిదాకా నాతో రా.

కొండి—చిత్తం.

రామ—మాతోట్లో, మంచిపనసకాయ లున్నాయి. రెండు కాయలకి బరాతవిడిస్తాను. తెచ్చుకో మీఅయ్యకి పనసకాయకూరంటే మాయిష్టం.

కొండి—చిత్తం!

రామ—పెళ్ళిలో యేవిటోయి గమ్మత్తు.

కొండి—యేపీడ గమ్మత్తు లేదండి.

రామ—మధురవాణి పాడిందికాదేం?

కొండి—పాడింది—

రామ—ఆఁ!

కొండి—కాపండి.

రామ—ఆలా చెప్పు. అంతసేపూ హెడ్‌కనిస్టీబుతో మాట్లాడుతూంది కాబోలు?

కొండి—లేదండి. ఒక్కమాటాళ్ళేదు.

రామ—మరెందుకన్నావూ, మాట్లాడిందని యించాకానూ? విరగబడి నవ్విందన్నావే?

కొండి—మరీనొచ్చు—లింగన్న గారి కాఁభొట్లు అలాఅనమన్నాడు.

రామ—వాడిపని పట్టిస్తాను. నాతో వెకాస్యాలా! నువ్వుమాత్రం వాడిజట్టుకూడకు. చిన్నప్పట్నుంచీ నిన్ను యెరుగుదును. నువ్వు నిజాయితీమనిషివి.

కొండి—ఆవుఁగండి యెప్పుడూ నేను నిజమే చెబుతాను.

రామ—అవునుగాని, హెడ్డు కనిస్టీబు మాటకు నిజం చెప్పావు కావు. పట్టాభిరామ స్వామిగుడి వరకూ చెప్పు. మధురవాణి యవరెవరితో మాట్లాడింది?

కొండు—మరేవచ్చి—నిజం చెప్పమన్నారా?

రామ—నిజాయితీమనిషివనేగదా నిన్ను అడుగుతున్నాను.

కొండు—అయితే—అందరితోటీ మాటలాడింది.

రామ—అందరితోటి అంటే యవరెవరితోటి?

కొండు—యవరెవరాఅండి? పెళ్ళివారిదిలేసి, అంతా మధురవాణిచుట్టూ మూగాం. భుక్తగారితో మాట్లాడింది మరేవచ్చి.

రామ—యింకా యవరితో మాట్లాడింది?

కొండు—సిద్ధాంతి మంత్రం చెప్పడం మానేసి మధురవాణి చెవులో యేకాంతం మాట్లాడాడు.

రామ—మరింకా యవరితోటి?

కొండు—మరేవచ్చి—హెడ్డుకనిస్టీబుతోటి

రామ—ఓరీ ఛండాలుడా! హెడ్డుతో మాట్లాడలేదన్నావే?

కొండు—అవును మాట్లాళ్ళేదు.

రామ—పుండాకోర్! మాట్లాళ్ళేదు.

కొండు—చచ్చాన్రా దేవుడా!

రామ—అసత్యం అంటే, నాకు వెఱ్ఱికోపం. ప్రమాణపూర్తిగా నిజం చెప్పు. అబద్ధమాడితే తల వేలిపోతుంది. మాట్లాడిందా లేదా?

కొండు—లేదు.

రామ—ప్రమాణపూర్తిగా?

కొండు—ప్రమాణపూర్తిగానే.

రామ—ఇప్పుడు నిజం చెప్పేవు విన్నావా? నీకు చిన్నతనం; ఆడవాళ్ళమీద ఒహరు అనమన్నా, అన్యాయపుమాటలు ఆడకూడదు. తెలిసిందా.

కొండు—మధురవాణి చూదొడ్డమనిషి.

రామ—వూళ్ళో ఆలా అనుకుంటారేం?

కొండు—అంతా అనుకుంటారు,

[రామప్పంతులు యింటియెదుట]

రామ—నేను తలుపుకొడతాను నువ్వో చిన్నగమ్మత్తు చెయ్యి.

కొండు—చిత్తం.

రామ—యీవిచ్చబేడ మొలని పెట్టుకో. మా పెరటిగోడ అవతల, ఒక అరఘడియ నిలబడు. దడీతోవంట కనిస్టేబుగాని, మరెవరుగాని పైకివొచ్చినట్టాయెనా రెక్కపట్టుకొని కేకెయ్యి నే వొస్తాను. లేకుంటే వుడాయించెయి. (కొండుభొట్లు నిష్క్రమించును.) తలుపు తలుపు (తనలో) ఒకంతట తలుపు తియ్యదు. అనుమా

నానిక్కారణం. వీడు నిజంచెప్పేడా? అబద్ధం చెప్పేడా? బేనే పాలెం నించి వొచ్చి కబురు పంపించినతరవాత కాక, తుట్టుమని యెలా పరిగెత్తివెళ్ళిందీ పెళ్ళిలోకి? తెలుపు తలుపు! యెప్పటికీ రాదేం!

(మధురవాణి తలుపు తీయును) యేంజేస్తున్నావు యింతసేపు?

మధు—ఉదయంనుంచి రాత్రిదాకా చేసేపనులన్నీ, వేపటినుంచి వ్రాసి ఉంచుతాను రండి.

(ఉభయులూ నిష్క్రమింతురు)

[కొండుభొట్లు ప్రవేశించి]

కొండు—పంతులుగారూ, పంతులుగారూ,

[రామప్పంతులు, మధురవాణి ప్రవేశింతురు]

రామ—(మధురవాణితో) నువ్వు లోపలికి వెళ్ళు (కొండుభొట్లుతో) యేవిటి?

కొండు—మరేవచ్చి—పట్టుకోలేదు.

రామ—(తీక్షణంగా) యెందుకు పట్టుకున్నావు కావు?

కొండు—చెప్పరానిదాన్ని యెలా పట్టుకోవడం?

మధు—చెప్పరానిదాన్ని యెందుకు పట్టుకోవడం?

కొండు—దిడ్డితోవంట యెవరొచ్చినా పట్టుకుని కేకెయమని బంతులు చెప్పేరు.

మధు—యేవిఁ చిత్రం! యేఁ అప్రతిష్ట! బ్రాహ్మడికి వెఱ్ఱొత్తుతూంది కాబోలు!

రామ—(మధురవాణి వెనకనిలచి చేతితో వెళ్ళిపొమ్మని కొండుభొట్లుకు సౌజ్ఞచేసి) పేలుడుగాయ వైదీకప గుంటడి వెకాశ్యాలు నిజం అనుకుంటావేవిటి?

(లోపలికి వెళ్ళును)

[రామప్పంతులు యింటిలోనికి వెళ్ళగానే మధురవాణి సావిడివెనకతలుపుపై నుంచివేసి, కొండిభొట్లును లోపలికి రమ్మని సౌజ్ఞచేసి ముద్దెట్టుకొనును]

మధు—(నిమ్మళంగా) బాగా కాపాడావు!

కొండి—మధురవాణీ, యిదిగో పంతులిచ్చినబేడ, యిదిగో హెడ్డుగారిచ్చినపావలా. యింద వెండితో—పాడికాయ (యిచ్చును)

మధు—(పుచ్చుకొని) నువ్వు మంచివాడివి. యీవేళనుంచి, నీకూ నాకూ నేస్తం తెలిసిందా? (మరిచకసారి ముద్దుపెట్టుకొని) యిక వెళ్ళు.

(కొండిభొట్లు చెంగున వీధిలోకి యెగిరి వీధినడుమ గెంతులువేయును)

[కాంభొట్లు ప్రవేశించి]

కాంభొ—యెందుకురా యీగెంతులు?

కొండి—ముద్దెట్టుకుందిరా!

కాంభో—వెట్టి వెట్టి వేషాలు వెయ్యకు. యీకోతిమొహాన్నే ?
కొండి—పోన్ని వెట్టిక్కట్టా ! మేం జట్టుకట్టాం !

(నిష్క్రమింతురు)

అగ్నిహోత్రావధాన్లు యింటివెరటిలో గిరీశం పనివాళ్ళచేత పందిరి వేయించుచుండును.

[వెంకటేశము ప్రవేశించును.]

గిరీశం—యేమివాయ్ బావా, యెడంపడ యెట్టుబారింది ?
వెంకటేశం—నాన్న గూబగదలేశాడు.
గిరీ—యేంజేశావు ?
వెంక—సంధ్యవార్చలేదని.
గిరీ—ఏమాత్రం వార్చినట్లు వేషం వెయ్యలేకపోతివా ?
వెంక—చూడ్డనుకున్నాను.
గిరీ—ఆనుకోడాలు పనికిరావోయి, బావా, మనం యేదైనా వేషం వెశావంటే, ఒకడు చూస్తున్నాడనిఅనుకున్నప్పుడూ, ఒకడు చూస్తూవుండలేదనుకున్నప్పుడూ కూడా, ఒక్కమోస్తరుగా వేషం నడిపిస్తే సేఫ్‌సైడ్. చూస్తున్నావు కావా, రోజూ నేను యెంతసేపు బకధ్యానం చేస్తానూ ?
వెంక—యేవఁని ధ్యానం చాస్తారు ?
గిరీ—యేం ధ్యానవాఁ ? యీచాదస్త బ్రాహ్మడు యెంతట్లో దేవతార్చన చాస్తాడు యంతట్లో బిస్తట్లో మెతుకులు పడతాయి అని తడకే ధ్యానం చేస్తాను.
వెంక—మంత్రాలు చదివి దేవుణ్ణి ధ్యానం చెయ్యాలిగాని అన్నంకోసం ధ్యానంచేస్తే పాపంకాదా ?
గిరీ—ఇగ్నొరెన్స్ ! మతసంబంధమైన సంగతులు నీకేమీ తెలియవు యీపెళ్ళి అయిపోయినతరవాత నిన్ను మతంలో తరిఫీదు చెయ్యాలి. అన్నిమతాలూ పరిశీలించి వాటితాలూకు యసెన్స్, నిగ్గుతీసి ఓకొత్తమతం యేర్పర్చారు. అది అమెరికా వెళ్ళి ప్రజ్వలింపచేస్తాను. ఇప్పుడుమట్టుకు నీసంశయం తీరుస్తాను. యేమన్నావ్ ? అన్నాన్నా ధ్యానించడం అని కదూ ? యేవఁందోయి నీ ఉపనిషత్తు ? "అన్నం బ్రహ్మేతి వ్యజానాత్" అన్నవేఁ, బ్రహ్మ అని తెలుసుకోవోయి, వెధవాయా, అంది. తెల్లవాడు యేవఁని ధ్యానంచేస్తాడోయి రోజూనూ ? "ఫాదర్, గివ్, అవర్ అవర్, డెయిలీ, బ్రెడ్ ?" అనగా నన్ను కన్నతండ్రీ రోజూ ఒక రొట్టెముక్క ఇయ్యవోయి, అని"—ఇక, మనవేఁవఁనాలి ? 'తండ్రీ రోజూ కందిపప్పు, ధప్ప

శం ఇయ్యనవయ్యా' అని ధ్యానించాలి. మన శరీరంలో యేమున్నాడూ? "శ్యామ కాళ్ళమే' "చామల అన్నం మామిజాగా వుంటుంది, నాక్కావాలి, ఓదేవుడా! అన్నాడు" ఆచమకంలో యువడికి యిష్టమైన వస్తువులు వాడు కలపవచ్చును— "కందిగుండా చసే యింగువా చమే" దీనినే రిలిజియస్ రిఫార్మ్ అంటారు.

వెంక— గేదెపెరుగూ చమే, చేగోడీ చమే.

గిరీ—చబాష్! ఆడే ఒరిజినాలిటీ. అజీగితేగాని అమ్మ అయినా పెట్టదు. దేవుడు మాతం చుద్దిస్తాడనుకున్నావా యేవిటి? నీకు యెప్పుడు యేమికావలిస్తేఅప్పుడు ఆవస్తువులు సంపుటిచేసి చమకపారాయణ చేస్తాను.

వెంక—అయితే రేపణ్ణుంచి రోజూ చమకపారాయణ చేస్తాను.

గిరీ—మనస్సులో చెయ్యి. పైకి పారాయణ చేశావంటే, నీతండ్రి ఎడ్యుకేషన్ లేక పోవడంచేత రీజన్ తెలియుకా యిదేపాటి చమకం పాడుచేస్తున్నాడని పెణతెక్క గొట్టి తొమ్మిదో అష్టం ఘనం పారాయణ చేస్తాడు.

వెంక—మొన్న బుగితగారి యింట్లోంచి మీరు పొగాకుకట్ట యెత్తుకొచ్చారుగదా. పాపం చేశారని దేవుడు కోప్పడ్డాడా?

గిరీ—చిన్నతనంలో మాపింతండ్రి (నీతండ్రిలాగే అగ్నిహావుడోయి) చెవినులిపినాచేత ఉపనిషత్తులు చదిపించాడు. బాంతస్సా గొయ్యా, పేరు మరిచిపోయినానుగాని, ఒక ఉపనిషత్తులోను, శిష్యుడు ప్రశ్న అడుగుతూ ఉంటే గురువు సమాధానం చెబుతూంటాడు. ఆఉపనిషత్తులో చెప్పిన శిష్యుశ్శాంటి శిష్యుడివి నువ్వు; అలాంటి గురువుని నేను, మన ప్రశ్నోత్తరాలు యవడైనా తాటాకుమీద రాసి పారేశాడంటే, ఒక రెండువొందలేళ్ళు అయినతరవాత 'ట్రూబొకోపనిషత్తు' అవుతుంది, పొగాకుకట్టకు పూపజేయడంటోయి, కాల్చి పారేసేదానికి? అందులో పొడుంచేసే బుద్ధిహీనులచగ్గిర పొగాకు యెత్తుకురావడం భోకోపకారవని నమ్ము.

వెంక—యలాగండి లోకోపకారం?

గిరీ—యిలాగా. యిదిగో, యిలా చుట్ట కాలిస్తే, స్టీము యింజనులాగ, భగ్‌భగ్ మని పొగ ఆకాశానికి పరుగెత్తి మేఘువై వర్షం కురిపిస్తుంది. పొడుంగాని పీలుస్తే ఆఘాటుకి, ఆకాశం ఆర్చుకుపోతుంది. చుక్కంటనూత్రం చిరివర్షం కురిసి యిల్లూ వొళ్ళూకూడా డర్టీ అవుతుంది. గనక పొడుంచేసేమూరులయింట్లో వుండే పొగాకంతా దొంగిలించి చుట్టలుగట్టి తగలెట్టనవసరమే. ఒకవేళ గిరీశంగారూ తమరు దొంగతనం చేశారు, కొద్దినోజులు సరకానికి విజయం చెయ్యండి, అని దేవుడు గానీ, అన్నట్టాయెనా, ఒక చిన్న లెక్చరుకొట్టి గభళాయింపజేస్తాను.

వెంక—యేవరని లెక్చరు కొడతావు?

చతుర్థాంకము

గిరీశం—యేవఁనా? ఓదేవుఁడా! నామనస్సు యిఁడిపెంఁడెంటుగా సృజించావా? లేక డిపెంఁడెంటుగా సృజించావా? యిఁడిపెంఁడెంటుగా అయితే, నాయిష్టవొచ్చినపనల్లా నేను చేశాను నువ్వెవరు, అడఁగఁడానికి? యిలాంటి చిక్కులు పెట్టావంటే హేవెన్‌లోచిన్న సేటనల్ కాంగ్రెసవొకటి లేవదీస్తాను. లేకనన్ను డిపెంఁడెంటుగా చేశావూ? ఆప్లాగయితే నువ్వే నాచేత పాపంచేయించావు గనక నీకే ఆశిక్షు కావలిసింది. టేర్ షోర్ చలో; నరకానికి చలో! అక్కణ్ణించి నువ్వు తిరిగీ వొచ్చేలోగా, ఆరు ఘడియలు స్వర్గంలో నీఅధికారం నాకిస్తివట్టాయనా, కొన్ని సృష్టిలో లోపాలు సవరణ చేస్తానంటాను.

వెంక—యేవిఁటండి లోపాలు?

గిరీ—లోపాలన్న లోపాలా! నీచేత వొప్పిస్తాను. సెండర్ ఫన్ నీమేష్టరులాంటి ఆభాజనుణ్ణి పుట్టించడం లోపం అంటావా?

వెంక—లోపలేఁ

గిరీ—నీసీస్టర్‌లాంటి బ్యూటిఫుల్ యంగ్ గరుని, ఓడోని చెయ్యడం తప్పంటావా, ఒప్పంటావా?

వెంక—తప్పే.

గిరీ—యిలాంటి లోపాలు కోటానుకోట్లు. ఇక రిద్దు సృష్టి యెందుకుంఁడనుకున్నావు? ఫరిన్ స్టెన్స్, యెన్ని సముద్రాలు ఉన్నాయి?

వెంక—యేడు

గిరీ—యేఁవూ, యేడిసినట్టే ఉన్నాయి. పాలసముద్రం వుంటూవ్రండగా మళ్ళీ పెరుగు సముద్రం, నేతిసముద్రం యెందుకుంటాయి? ఇది ప్లినియో నిజమ్, పునరుక్తి - మరో తెలివితక్కువ చూశావా? యెందుకూ పనికిమాలిన ఉప్పుసముద్రం మనకెత్తి కొనకొట్టి, పెరుగు, పాలు, నెయ్యి, చెరుకుపానకం యీసముద్రాలన్నీ యవడికీ అందుకు రాకుండా దూరంగా విసిరేశాడోయి. ఒక సంవత్సరం గాని, నాకు దేవుఁడు దివాన్గిరీయిస్తే, భీమునిపట్టానికి పాలసముద్రం, విశాఖపట్టానికి మంచినీళ్ళ సముద్రం, కళింగపట్టానికి పెరుగుసముద్రం తెస్తాను. యీయాస్టర్ను ఘాట్సు అంతా పొగాకు అరణ్యం చేస్తాను. ఈలెక్చరు నేను కోట్లేసరికి, దేవుఁడు తెలిసిందా? వీడు అసాధ్యుఁడుళ్ళాఉన్నాడు. వెనకటికి "పాతే యముడివా కొత్త యముడివా" అని అడిగిన పెద్దమనిషికంటే ఒక ఆఁ యెక్కువున్నట్టు కనపడతాడు. గనక వీడికోజోడుగుట్లాలబండి ఇచ్చి, స్వర్గంలో ఉన్న యాస్తు మూలులు, బగీ చాలూ చూపించి, యేంకావాలంటే అది యిస్వండని దేవమాతలతో చెబుతాడు నాశిష్యుడు, వెంకటేశాన్ని కూడా తీసుకొస్తేగాని, నాకేం తోచదని నేచెబుతాను. అప్పుడు నిన్ను విమానమ్మీద తీసుకొస్తాడు. మన విద్దరం స్వర్గంలో మజా

పుహాయిద్దాం, యీవేళకి మతంమీద యింతవరకు లెక్చరు చాలును. ఇక వెళ్ళి దేవాలయం తోటలో కోతిపిల్లినికట్టి ఆడుకో. సాయంత్రానికి నీతండ్రి వొచ్చేసరికి మాత్రం దీపంయదట కూచుని పుస్తకం తిరగేస్తూ పులుసటుకులు ధ్యానం చెయ్యి. ఇంగువవేసి బలేసొగసుగా తయారుచేస్తాను! (వెంకటేశం వెళ్ళును.) రావే.

[బుచ్చమ్మ ప్రవేశించి]

బుచ్చమ్మ—యీరుబ్బురోలునిండా తాటాకుముక్కలు పడుతున్నాయి. యివతలికి లాగెసి పెడతారూ.

గిరీ—అదెంతపని?

[గిరీశం రుబ్బురోలు పందిరి అవతలకు లాగును. బుచ్చమ్మ రుబ్బురోలు కడిగి మినపపప్పు రుబ్బును.]

గిరీ—(పాడును.) "భజగోవిందం గోవిందం భజమూఢమతే"

బుచ్చ—యేమీఁలేదు.

గిరీ—మీరు కంటనీరు పెడితే నామనసు కరిగిపోతూంది.

బుచ్చ—మీకేం మహరాజులు-మాకష్టాలు మిమ్మల్ని బాధిస్తాయి.

గిరీ—ఏమి కనికరంలేని మాట అన్నారూ! మీరు అలా దుఃఖంలో మునిగి ఉంటే? యెందుకు నాకీ వెధవబతుకు? మీకోసం యేంచెయ్యమంటే అది చేస్తానే, ప్రాణ మిఁచ్చెయ్యమంటే యిచ్చేస్తానే దాఖలా చూడండి. యిదుగో కత్తిపీట!

బుచ్చ—(కత్తిపీట దగ్గరకు తీసుకొని) చెల్లికి యీసమ్మంధం జెప్పించారు కారుగదా?

గిరీ—అదొక్కటినుట్టుకు నాకు సాధ్యమైంది కాదు.

బుచ్చ—అయితే మీతో నాకేంపనీ? ఇంతసందడిగా పెళ్ళిపనులు చేయిస్తున్నారు. మానాన్నకి తోచకపోతే, మీకైనా తోచకూడదా, యీసమ్మంధం కూడదని? మీకుకూడా దానిమీద యింతకనికరం లేకపోవాలా? లుబ్ధావుధాన్లు మీకు అన్నగారని కాబోలు మీకు సంతోషం.

గిరీ—నాకా సంతోషం? యెంతక్రూరమైన మాటఅన్నారు. ఈసంబంధం ఔతుందని నామనస్సులో ఎంత ఖేదిస్తున్నానో ఆభగవంతుడికి తెలుసును. ఈసంబంధంతప్పించాలని చెడచీవాట్లు పెడుతూ మాఅన్నకేర రెండు టావులు ఉత్తరం రాశాను. చెవిని పెట్టేడు కాడు. నేను యేం చేతును? వాడిని స్మరిస్తేనే పాపంవొస్తుంది. ఊరికే కూర్చుంటే మీతండ్రి యేవఁనుకుంటాడో అని, మీ యింట అరవ చాకిరీ చేస్తూ నీకు యేనాటికైనా కనికరం వొస్తుందేమో అని ఒక్కమునిషీని నూరుమంది చేసేపని చేస్తున్నాను అంతేగాని, యీనమ్మిన నౌఖరుమీద నీమనసు భారంగా ఉంటే, యెవరికీ చెప్పకుండా యీరాత్రి లేచి మాదేశానికి వెళ్ళిపోతాను.

బుచ్చ——వెళ్ళిపోకండి.

గిరీ——నేను మాత్రం పోయే సాహసం యెలాగ? యెన్నో పాట్లు యేమనుకుంటాను? యీ పెళ్ళి తప్పించలేకపోయినానుగదా? నా ప్రాణంకంటె ఇష్టమైన యీ బంగారపుబొమ్మలాంటి బుచ్చమ్మని పునస్త్రీని చెయ్యలేకపోయినానుగదా? అని విరక్తి పుట్టి పోదాం అని తోయించేది. గాలి మూ[illegible] వేసినా, మనస్సు వెనక్కి లాగి యేమి తోచేది? "పైకి పోతానని సందేహపడుతున్నాను నా బుచ్చమ్మ కనపడకపోతే, పోయి బతకడం యెలాగ? దానికి యెంత కంకరం లేకపోయినా, యిక్కడే వుండి, చూస్తైనా సంతోషిద్దాం" అని వుండిపోతూ వొచ్చాను.

బుచ్చ——మీరు చెబితే, బుధ్ధావుధాన్లుగారు పెళ్ళి మానుకుంటారని తమ్ముడు చెప్పేడు?

గిరీ——నే చెప్పినమాట యీ భూప్రపంచములో యెవరూ కొట్టివెయ్యలేరు. అందుచేత, వెంకటేశం అలా అనివుంటాడుగాని, మీ తండ్రి ఒకడు మా అన్న వకడు లోకాతీతులు వాళ్ళ బ్రహ్మ చెబితే వినరు. మా వదినకి వైత్తికోపం. అతగాడు శుద్ధపిసిరిగొట్టు. మా అన్న సుఖపడాలని యీ పెళ్ళి తలపెట్టాడు? నీ మొగుడు నిన్ను పెళ్ళాడి యెంతసుఖపెట్టాడో, మా అన్న నీ చెల్లెల్ని పెళ్ళాడి, అంతే సుఖపెడతాడు. ఆఫ్రికా దేశంలో స్లేవరీ అనివుంది. అనగా మనుష్యుల్ని పట్టి పశువుల్లాగ బజార్లలో అమ్ముతారు. యెవరు కొంటారో వాళ్ళయింట్లో ఆయామనిషి బతికి వున్నన్నాళ్ళూ చాకిరి చెయ్యాలి. అలాగ్గానే మా అన్న, మీ చెల్లెల్ని పెళ్ళి అనే మిష పెట్టి, కొంటున్నాడు. వాడింటి యిది జీతంలేని బాపనక్కలాగ పని పాటూ చేస్తుందని వాడి ఆశ. నేను కూడదని యెంత అడ్డి పెట్టినా విన్నాడు గాదు. యీ కష్టాలన్నీ యిలా వుండగా నాకు మరో భయం వేస్తుంది. చెబితే కోపం తెచ్చుకోవుగద?

బుచ్చ——మీరేం చెప్పినా నాకు కోపంలేదు

గిరీ——ఆమాత్రం ధైర్యమిస్తే, నాకింకా సంశయించేదెందుకు? రామచంద్రపురం అగ్రహారీకులు బహుదుర్మార్గులు. మా అన్న చచ్చిపోయిన తరవాత నీ చెల్లెల్ని తిన్నగా వుండనియ్యరు. అది కూడా నా మీనాక్షి మోస్తరౌతుంది.

బుచ్చ——మీనాక్షి కేంలోపం వొచ్చింది?

గిరీ——యేమని చెప్పను. [illegible] అయినా నీదగ్గర నాకు దాపరికం యేమిటి? దాని మొగుడు పోయిన తరవాత యేటేటా కడుపు, అవుతూవుండడం అయినప్పుడల్లా వొల్లమాలిన అల్లరిన్నీ, ఒకప్పుడు అది ప్రాణభయంకూడా వస్తుంది. ఆవూళ్ళో రామప్పంతులు వో [illegible] ర్మార్గుడని సాగపంతులు వున్నాడు. వాడు ఒక [illegible] న్నాడు. యెంపరినో

సంసారానికి చెడగొట్టేను. వాడన్న వ్యాపారానికి వెళ్లిచిరంజీవి ఆపంతులే మాస్తాడు. మాఅన్న చచ్చిన ఉత్తరక్షణం, నీచెల్లెలికి వొల్లమాలిన ధనం చేతిలోకి వొస్తుంది. స్వాతంత్ర్యం కలుగుతుంది. "యేమి వదినా?" అని అడిగే నాథుండడు. యిహ, చెడిపోవడానికి అభ్యంతరమేమిటి? 'నేను కట్టుగా వున్నాను కానా?' అని నువ్వు అనగలవు. నీ మొగుడి తాలూకు ఆస్తి నీచెయ్యి చిక్కలేదు. మొగుడి యింటికైనా నువ్వు వెళ్ళలేదు.

బుచ్చ—అవును.

గిరీ—తల్లిదండ్రుల దగ్గిర తాటాకు ఖాయిదాగా వున్నావు పరాయివాడు యింట్లో అడుగు పెట్టలేడు. కాని యిలా యెంతకాలం వెళ్ళుతుంది. నిన్ను తల్లిదండ్రులు కలకాలం కాపాడలేరుగదా? వాళ్ళు పోయినతరవాత నీకూ స్వాతంత్ర్యం వొస్తుంది. యేకాలానికి మనసు యలా వుంటుందో అప్పుడు కాలు జారినతరవాత నువ్వు యేమంటూంటావు? "అయ్యో! నాడు గిరీశాన్ని శాస్త్రోక్తంగా పెళ్ళాడి పునిస్త్రీనయిపోతే పిల్లా పాపా కలిగి, అష్టయిశ్వర్యంతో తులతూగుదును గదా? యీ దురవస్థ నాకు రాకపోవును గదా?" అని విచారిస్తావు. అప్పుడు నేనెక్కడ ఉంటానూ? స్వర్గంలో నీకోసం యెదురు చూస్తూవుంటాను. యీ పెళ్ళి అయిపోయిన తరవాత వెంకటేశముా, నేనూ పట్నానికి వెళ్ళిపోతాం. నిన్ను తలచుకుంటూ నిద్రాహారంలూ నేసి కొన్నిరోజులు ఉంటాను. యెంతకాలమని మనిషన్నవాడు, నిద్రాహారం మాని వుండగలడు? నిన్ను తలుచుకుని తలుచుకుని నిద్రపట్టక, రెండు ఝాములరాత్రప్పుడు నాగదిలో యీజీ చెయిరుమీద కూచునివుండగా — యెదుట బల్లమీద మైనపుదీపం, గోడను నిలువుటద్దం వున్నాయి అద్దంలో నాముఖం చూసుకుని, యేమంటానూ? "యీ సొగసైన ముఖం, యీ తామరరేకులవంటి నేత్రాలు, యీ సోగమీసాలు. యివన్నీ వృథాగదా? ఎవరు చూసి ఆనందించును? నాబుచ్చమ్మ నన్ను పెళ్ళాడకపోయినతరవాత నాబతుకు యెందుకు?" అని, నిస్పృహ కలిగి ఛట్టున టేబిలు సొరుగుతీసి, అందులోవున్న జోడుగుళ్ళపిస్తోలు యెక్కబెట్టి గుండె దూసిపోయే టట్లు కాల్చేసుకుంటాను.

బుచ్చ—కొట్టుకోకండి. మీరు అలాఅంటే నాకు యేడుపొస్తుంది.

గిరీ—తక్షణం దేవతలు విమానం పంపించి నన్ను స్వర్గానికి తీసుకు వెళతారు. స్వర్గానికి వెళ్లానని నాకు అక్కడేమాత్రం సుఖంవుంటుం దనుకున్నావా వొదినా? నవ్యాభరణభూషితురాలయి రంభ తప్పుకులా తూలుతూ వొచ్చి.

హో! ప్రియా! సఖా! యింటి పనిపాటల్లో యున్నదమా నిన్ను చూడలేకుండా రమ్మని 'నన్ను చేకొమ్మ' అని రొక్కపెట్టి వాటిస్తుంది. నేనేమంటానూ? "ఛీ! అవతలికి పో—

నేను ఏంచేస్తానన్నావ్! సాంబిడి తోటకి, ఆ ... రాత్రి గా తేలుస్తాను. పిలుస్తున్నబుచ్చి గాని కడిగితేనేగాని యీ చేతికి . క్కలా పోదు, ఋప్పుడు రంభవి? నాబుచ్చమ్మ సొగసుకి నువ్వు వాడికి పనికిరావు నోమైండే, డామ్, సిల్లీ గూస్" అని అంటాను. ఆలాగే మేనకా, ఊర్వశీ, తిలోత్తమా మొదలైన యావన్మంది అప్సరస స్త్రీలని తన్ని తగిలేస్తాను. ... కామధేనువుస్త్రా... కల్పవృక్షాన్నా ... "హా! బుచ్చమ్మా, బుచ్చమ్మా" అని నీ పేరు జపం చేస్తూ అనేక సంవత్సరాలు పద్మాసనం మీద వుండిపోతాను. అంతట కొన్నాళ్ళకి నాపైన ... వచ్చి, నువ్వు నందనవనం లోకి చంద్రోదయంలాగ బయలుదేరి వస్తావు. నేను ప్రియురాలా! యెన్నాళ్ళకి వొచ్చావు! అని ఆనందంగా వెళ్ళి నిన్ను; నిన్ను కౌగిలించుకుంటాను. అప్పుడు నీ మొదటి మొగుడు ముసిలి వెధవ గావంచా ... కట్టుకుని ... ముక్కుతో "బుచ్చమ్మ నా పెళ్ళాం" అని అడ్డుకోబోతాడు. "వెధవాయీ నువ్వు బుచ్చమ్మకి తగవు. నిరూపాలు నువ్వు పట్టుకుపో" అని వొక్క తాపు తన్ని తగిలేస్తాను. మనం యిద్దరం సుఖంగా స్వర్గంలో శాశ్వతంగా వుండిపోతాం.

బుచ్చ—యేడుస్తూన్నదాన్ని నవ్విస్తారు.

గిరీ—నువ్వు నన్ను పెళ్ళాడితే, మనం బతికున్నంతకాలం నవ్వుకుంటూ, ఆనందిస్తూ, కాలం వెళ్ళబుచ్చుతాం. అప్పుడు నిన్ను యిలా పప్పు రుబ్బనిస్తానా? మనకి యెంతమంది నౌఖర్లు ఉంటారు! యెంతమంది చాకర్లు ఉంటారు! తోటలు, దొడ్లు, గుర్రాలు, బళ్ళు! నిన్ను నడవనిస్తానా? పువ్వులాగ నెత్తిమీద పెట్టుకుంటాను. అప్పుడు నీకు కలిగే ఆనందం ఆలోచించుకో.

బుచ్చ—నాజన్మానికి మరి ఆనంద మెక్కడిది?

గిరీ—నేను నీకు దాసుడనై "యిదుగో నన్ను స్వీకరించు. నన్ను పెళ్ళాడి, ఆజన్మం ఆనందం అనుభవించు. నన్ను ఆనందంలో ముంచు" అని బతిమాలుకుంటూంటే, నువ్వు అట్టి సులభసాధ్యమైన సుఖమును కాలున తన్నుకు వెళ్ళిపోయి, నాబతుకు కూడా బుగ్గిని కలిపితే, నేనేమి చెయ్యగలను?

బుచ్చ—మీబతుక్కి లోపమేమిటి? మీరు మహారాజులు.

గిరీ—నువ్వు నన్ను పెళ్ళాడితే నేను మహారాజునే అవుతాను. నీనోటంట వచ్చిన మాట ఆమోఘం—వొట్టినే పోకూడదుగనక నాతో వెళ్ళిపోయిరా.

బుచ్చ—అమ్మ నాయనా! నే మీతో రాను.

గిరీ—సరే. రాకపోతే నేనే గదా ప్రాణత్యాగం చేస్తాను? పీడా నాడా కూడా పోయె.

బుచ్చ—అలాంటి మాటలు అనకండి.

గిరీ—నే నేమాట చెబితే తప్పేమిటి? నే నన్నా తేనే. అమ్మా, నీచెల్లెలి మీదైనా నీకు కనికరం లేదా?

బుచ్చ—అదేం అలా అడుగుతున్నారు?

గిరీ—నిజంగా కనికరం ఉందా?

బుచ్చ—ఉండకుండా ఉంటుందా?

గిరీ—ఉంటే యీ పెళ్ళి తప్పించేసాధనం నీచేతులోనే ఉంది.

బుచ్చ—నా చేతులోనా?

గిరీ—అక్షరాలా,

బుచ్చ—యేమి చిత్రమైనమాటలు చెబుతారు!

గిరీ—యీభూప్రపంచంమీద వుండుచున్న యావన్మంది స్త్రీలలోనూ నిన్నొకర్తెనూ వలచి, నేను నీకు నుశలాయా లొంగిపోబట్టిగదా, నాబతుకు యీ సాస్త్యాలకింద ఐపోయింది.

బుచ్చ—మీతోడు—అలా అనకండి.

గిరీ—పోనియి. ఆమాత్రం భరవసా యిచ్చావు. ఒకమాట నాకు ప్రమాణపూర్తిగా చెప్పు. నీచెల్లెలిపెళ్ళి తప్పించడం, నీచేత అయితే చేస్తావా?

బుచ్చ—చెయ్యనా?

గిరీ—యేమో చేస్తావో చెయ్యవో! చేస్తానని ప్రమాణం చేస్తేనే ఆమాట నేను చెబుతాను.

బుచ్చ—యావఁని ప్రమాణం చెయ్యమన్నారు?

గిరీ—నామీద ప్రమాణం చెయ్యి.

బుచ్చ—మీమీద ప్రమాణమే; చెప్పండి?

గిరీ—అయితే విను. వొంటరిగా చూసి, యీమాటే నీతో రహస్యంగా చెప్పుదామని కాచి, కాచివుండగా యీవేళ మీతండ్రి వూరికి వెళ్ళడం మీతల్లి వాకట వుండడంనుంచి, సమయం చిక్కింది. చెవివొగ్గి విను. నీచెల్లెలి పెళ్ళి తప్పడానికి ఒక్కటే సాధనం వుంది. అది యేమిటంటే, నువ్వు ముందూ వెనకా ఆలోచించక, నాతో లేచివచ్చి నన్ను పెళ్ళిచేసుకోవడమే-లేకుంటే నీచెల్లెలిపెళ్ళి తప్పదు.

బుచ్చ—(ముసిముసి నవ్వుతో) నేను మీతో లేచివస్తే మాచెల్లెలుపెళ్ళి ఆగిపోతుందీ? యేవిఁ చిత్రాలు!

గిరీ—ఆమాట నీచేతనే వొప్పిస్తానుకదూ – విను – పెళ్ళికి పిల్లి వెళ్ళుతూన్నప్పుడు రెండోనాడు రాత్రి బండివాడిచేతులో నాలుగురూపాయలు పెట్టి, నీబండీ తోవ తప్పించి అనకాపిల్లి రోడ్డులో పెట్టిస్తాను. అక్కడనుంచి రామవరందాకా మా స్నేహితులు అంచీబళ్ళు కట్టాయిస్తారు. ఆడుతూ,పాడుతూ మనం వెళ్ళాయించి రామవరంలో మనం పెళ్ళాడేసుకుని సుఖంగా ఉందాం. యిక మీవాళ్ళ సంగతి యేమౌతుందీ? మనం వుడాయించిన మన్నాడు తెల్లవారగట్ల, నీబండి కనపడక,

కలకలలవడి, మీవాళ్ళు కత్తికోస్తూ కొట్టుకుంటారు. నీచెల్లెలిపెళ్ళి ఆగిపోతుంది. మరి రెండు మూడేళ్ళకి గాని పెళ్ళాడావని తెలుస్తుంది. నిన్ను ముసలివాడికి కట్టబెట్టినందువల్ల కలిగిన చిక్కులు చూస్తూ, నీతండ్రి నీచెల్లెలికి పెళ్ళి ముసలిసంబంధం చెయ్యడు. నీతండ్రి ఒకవేళ మూర్ఖించి పెళ్ళి చేస్తానన్నా; మన లేచిపోవడం విన్నతరవాత, నాఅన్న నీచెల్లెల్ని మరి పెళ్ళి చేసుకోడు. యిది సిద్ధాంతం. అవునా కాదా?

బుచ్చ—అవును కాబోలు.

గిరీ—అయితే మరి అందుకు సమ్మతేనా?

బుచ్చ—యెందుకు?

గిరీ—నాతో వెళ్ళిపోయి రావడానికి.

బుచ్చ—అమ్మ నాయనా, నాప్రాణం పోతే నేను మీతో రాను.

గిరీ—రాకపోతే మీచెల్లెలికి యీపెళ్ళి తప్పదూ, నాకు చావూ తప్పదూ.

బుచ్చ—అలా అనకండి.

గిరీ—అనకపోతేమాత్రం, చావు తప్పేదుంది గనకనా? నిన్ను వొదిలి బతకలేను. అది వక చావు. నువ్వు నామీద వొట్టువేసుకుని ఆమాట తప్పిపోతే నన్ను దేవుడే చంపేస్తాడు. అది రెండో చావు. మరి నాకు చావు యెలా తప్పుతుంది?

బుచ్చ—నానుంచి మీరు చచ్చిపోతే, నేనూ చచ్చిపోతాను. చచ్చిపోకండి.

గిరీ—నావశమా? అడుగో నీతమ్ముడు వొస్తున్నాడు. మరి మనం యీ కష్టసుఖాలు మాట్లాడుకోడానికి వీలుచిక్కదు. ఒక్కమాట చెప్పు. బతకమన్నావా? చావమన్నావా?

బుచ్చ—వెయ్యేళ్ళు బతకండి.

గిరీ—అలాగైతే నాతో రావడం ఖాయమేనా?

బుచ్చ—యేంజెయ్యమంటే అది చేస్తాను.

[వెంకటేశం మిడతను బట్టుకు ప్రవేశించును.]

వెంక—యిదిగో నండోయి, గొల్లభావని పట్టుకున్నాను.

గిరీ—చూశావూ, వొదినా! నీతమ్ముడు చిన్నగుంటడయినా, అప్పుడే గొల్లభావల్ని పట్టుగుంటున్నాడు.

బుచ్చ—(ముసిముసి నవ్వు నవ్వుచు) మిడత!

గిరీ—(బుచ్చమ్మతో) యిన్నాళ్ళకి మిడతంభొట్లు చేతులో చిక్కాడు. (వెంకటేశంతో) యిలాగే మిడతల్ని పట్టుకోవడం మంచి ఎడ్యుకేషన్. యిదే నాచురల్ హిష్టరీ, ప్రకృతిశాస్త్రం అంటారు.

వెంక—అక్కయ్యా కొంచెం ఊరుబిండి!

బుచ్చ—అమ్మ చూస్తే తంతుంది.

వెంక—అమ్మ చూడదులే. (ఊరుబిండి చేతులో వేసుకుని నాలుకతో నాకి రెంతును.)

(తెర దించవలెను)

శ్రీ

కన్యాశుల్కము — పంచమాంకము

౧-వ స్థలము : లుబ్ధావధాన్లు పడకగది.

లుబ్ధావధాన్లు మంచమ్మీద పరుండి వుండును. నిద్రలో అరచి కాళ్ళూ, చేతులూ కొట్టుకొని, లేచి కూచుని వణక నారంభించును.

లు—ఆసిరిగా ! ఆసిరిగా ! అమ్మా ! చంపేశాడ్రోయి రామనామ తారకం — రామనామతారకం — రామనామతారకం — రామనామతారకం ॥ యిది రెండో పెళ్ళి మీదే దీనిమొగుడు పిశాచవైనాడు. నాపీక పిసికి చంపేస్తాడు. యేవిటి సాధనం ? రామనామతారకం — రామనామతారకం ॥

(తలుపుఅవతలనుంచి) ఆసిరిగాడు — యేటీబాబూ? యేటిబాబూ? (తలుపుతట్టును)

మీనా—యేవిటి నాన్నా, తలుపుతియ్యి.

లు—(తనలో) కాళ్ళు ఆడవు చేతులు వొణుకుతున్నాయి. తలుపుతీయమను; (ఆసిరిగాడితో) వెధవా నువ్వు లోపలికి రాకు.

ఆసిరి—నాను పిలుస్తాస్సినాను. (నిష్క్రమించును.)

[మీనాక్షి — శిష్యుడు ప్రవేశింతురు]

లు—(మీనాక్షితో) ఆముండని అవతలుండమను.

మీ—నువ్వు మనగదిలోకి వెళ్ళిపో అమ్మా (శిష్యుడు గదిఅవతలికి వెళ్ళును) యేవిటి నాన్నా !

లు—యిహ, నేబతకను.

మీ—యేవొచ్చింది నాన్నా, కడుపునొప్పా, కాలునొప్పా ?

లు—కడుపునొప్పికాదు, కాలునొప్పికాదు. వెధవముండని పెళ్ళాడిన కుంకపీనుగ బతకడం యెలాగ ?

మీ—యేవిటా వోగాయిత్యం మాటలు, నాన్నా మీకు యీలేనిపోని అనుమానం యెవరు పెట్టారు ?

లు—అనుమానవేవిటి ? నిజం, నిజం, నిజం — వూరంతా అదేమాట.

మీ—యీరావడప్పంతుకే యిలాంటి అపవాదులన్నీ వేస్తూవుంటాడు. కనపడ్డవాడితో అల్లా వూసుపెడితే, వూరంతా అనుకోరు ? బంగారంలాంటిపిల్లని యిలాంటి మాటలని బెంబేలు పెట్టకండి. తండ్రి వెళ్ళిపోయినాడని అది రాత్రీ పొగలూ యేడుస్తూంది.

లు—వెధవతండ్రి, బోడితండ్రీను; గాడిదకొడుకు రెండో పెళ్లి ఉండాలని నాపీకకి ముడేసి అమాంతంగా నాకొంప ముంచేశు. ఇహ బతకను. ఇహ బతకను.

మీ—'రెండో పెళ్ళిముండ రెండో పెళ్ళిముండా' అని శుభప్పుళ్లే అనకండి. మీరే యీలా చాటుతూ ఉంటే ఊరంతా అనడం ఆశ్చర్యవాఁ? మాట్లాడక ఊరుకోండి.

లు—ఊరుకోవడవేఁలాగే? మన ఊరా? మనకొంపా? రెండో పెళ్ళిముండ కాకపోతే ఆతండ్రివెధవ, పేరయినా? చెప్పకుండా పారిపోవడవేఁవిఁ?

మీ—సిద్ధాంతితో చెప్పాట్ట పేరు?

లు—వాడిశ్రాద్ధం చెప్పాడు. సిద్ధాంతి గాడియక్కో పేరు చెబుతున్నాడు.

మీ—అతగాడికి మాత్రం కొత్తవాడిపేరు జ్ఞాపకవుంటుందా యేవిఁటి? మనపిల్ల మనయింట్లో ఉన్న తరవాత, అతగాడి పేరుతో మీకేంపని?

లు—ఈ పెళ్ళాంముండ నాయింట్లో ఉంటే నేను చచ్చిపోతాను. మరి బతకను.

మీ—వెఱ్ఱికేకలెయ్యక నోరు మూసుకుని వూరుకోండి. ఇరుగుపొరుగు వారు నవ్వగల్రు. మీనూవఁగారు యెంత పండితుడు, యెంత దొడ్డమనిషి! లేనిపోని అనుమానాలు పెట్టుకోకండి. పసిపిల్ల బెంగెట్టుకోగల్దు.

లు—ఓసి భ్రష్టా! వాడు నీకేవఁయినా యిచ్చాడా యేవిఁటే వాణ్ణి వెనకేసుకు మాట్లాడుతున్నావు? నిన్ను నేను చచ్చిపోవాలని వుందికాబోలు!

మీ—యేవిఁటా మతిపోయిన మాటలు! అతగాడు రేపో నేడో వొచ్చి, యిలాంటి మాట్లన్నందుకు మననోట్లో గడ్డిపెడతాడు.

లు—అతగాడెవడు. వాళ్ల నోట్లో రావఁవాధాయ? మరెక్కడో స్తానువాడు! ఇహ నాకు చావుసిద్ధ

మీ—మీకు చావేం వొచ్చిందని యిప్పుడు? ఒహవేళ రెండో పెళ్లిపిల్ల అయితేమాత్రం గుప్ చుప్ అని వూరుకోవాలిగాని, అల్లరి చేసుకుంటారా? యీరోజుల్లో యెంత మంది రెండో పెళ్ళి చేసుకుని సుఖంగా ఉన్నారు కారు? పిల్ల బుద్ధిమంతురాలు, మీ అదృష్టవఁల్ల దొరికింది మాట్లాడక ఊరుకోండి.

లు—నా అదృష్టం తగలబడ్డట్టే ఉంది. నీకేం పోయేకాలం వొచ్చిందే? నువ్వు కూడా యీకుట్రలో చేరి, నీతండ్రికి కళ్ళుకప్పి వెధవపెళ్ళి చేశావే. అయ్యో వెధవని పెళ్ళి చేసుకున్న తురక వెధవా ఏబుద్ధెక్కడికి పోయిందిరా? నీచదువెక్కడికి పోయిందిరా? నీవేదం తగలబడనూ - ఇహ బతకను!

(మీనాక్షి నవ్వును)

లు—నవ్వుతావేఁవేఁ భ్రష్టాకారముండా? నువ్వూ, నీపినతల్లీ నన్ను చంపేసి రాజమహేంద్రవరం పారిపోయి, వెధవపెళ్ళి చేసుకుంటారు. నాకు తెలుసును. గిరీశం

గాడు అన్నమాట నిజం. వెధవని చెవిపెట్టాను కాను. నాసొమ్మంతా ఘటశ్రాద్ధపు వెనవలపాలవుతుంది. నువ్వు పో, నేను పడుకుంటాను

(పక్కమీద పడుకుంటూ) మళ్ళీ వొస్తాడు గాబోలు దేవుడా!

మీ—యెవరు నాన్నా?

లు—నువ్వు పో, ఏకాదశీ! ఆవెధవ నాపీక పిసికేస్తాడు. ప్రాణం తీసుకుంటాడు.

మీ—మీరలా అంటే నాకు యేడుపొస్తుంది. నేను ప్రాణం నిలవలను. యెవడా పీక పిసికేవాడు?

లు—అయితే యిక్కడ పక్కేసుకు పడుకో.

మీ—పడుకుంటాను. యెవడు మీపీక పిసుకుతాడు?

లు—ఆ ముండ మొదటి మొగుడే. యిందాకా నువ్వు రాకముందు, నాగుండెలమీదెక్కి పీకపిసికేటప్పటికి ప్రాణం పోయిందనుకున్నాను.

మీ—నిజం గానూ!—కలగన్నారు కాబోలు నాన్నా.

లు—కలెక్కడిదే! పీకనూపుడుపోతేనూ!

మీ—మొదటి మొగుణ్ని మీకేం తెలుసును?

లు—చూడే, చెప్పాడే! "వెధవా! నా పెళ్ళాన్ని పెళ్ళాడావు; నిన్ను చంపేస్తా" నన్నాడే.

మీ—యెలా వుంటాడు?

లు—గిరీశంగాడి మోస్తరుగానే.

మీ—కల గాబోలు నాన్నా, అదే తలుచుకుని పడుకుంటే, చిన్నబాబు కల్లోకొచ్చాడు కాబోలు!

లు—నేను చస్తే యెవరికి విచారం?

మీ—ఆపిల్లని వెళ్ళి అడుగుదునా?

లు—వొద్దు, వొద్దు, తొందరపడకు.

మీ—నన్ను తిట్టేస్తున్నారు, దాని చచ్చిన మొగుడు మిమ్మల్ని చంపేస్తాడని భయపడుతున్నారు. యెందుకీ తంబళ్ళ అనుమానం ఓమాటు దాన్ని అడిగేస్తే వున్న నిజం తెలిసిపోతుంది.

లు—నిజం నీతో చెబుతుందీ?

మీ—నాతో నిజం చెబుతుంది. అది వొట్టి వెర్రిపిల్ల నాకు యెంతో వుపకారం చేస్తుంది.

లు—దాన్ని పాడుచేస్తున్నావూ?

మీ—ఇలాంటిమాటలంటేనే నాకు అసహ్యం. మీరు యెక్కడో పడుకున్నారు కాబోలు, అందుచేత దుస్స్వప్నం వొచ్చింది. అంతేగాని రెండోపెళ్ళి, మూడోపెళ్ళి,

పెళ్లి, అని వెఱ్ఱులు వేఁడకండి. పూజారి గవరయ్యని పిలుస్తాను; ఆతఁగాడు యింత మంత్రించి వీభూది యిస్తాడు రానుకు పడుకొండి.

లు—కొంపతీస్తావా యేవిఁటీ? వాడొస్తే, వాడితో యేవఁని చెప్పడం? దాన్నే నిజం అడుగుతూ.

మీ—నేనడగను. నాన్నా నన్ను అడ్డమైన మాటలూ అంటూంటే, నే నెందుకు అడుగుతానూ? నేను దాంతో యికమాట్లే ఆణు.

లు—నాతల్లివికాదూ, అడుగమ్మా.

[మీనాక్షీ పైకి నవెను.]

ఓపన్నం యూకర బెట్టేదా? గాయత్రీ స్మరణచేసేదా?

వేదాలూ, మహామంత్రాలూ, యీదెయ్యాలకి పేలపిండి వొడియాలు, శాబర మంత్రాలు ఉపదేశం అవుదావఁటే, బెడిసి గొడతాయేమో అని భయం యేవిఁ సాధనం? "రామనామతారకం" స్మరణచేస్తాను. "రామనామ తారకం। భక్తి ముక్తిదాయకం। జానకీమనోహరం। సర్వలోకనాయకం। రామనామ తారకం। రామనామతారకం" యీయింట ఇంట్లోఉంటే నే బతకను. "రామనామ తారకం। రామనామతారకం"॥ రుద్రాక్షమాల యేదీ? [మంచము ఆంచున కూచుని పరుపుకింద తడివి, రుద్రాక్షతావళం తీయుచుండగా మీనాక్షీప్రవేశించి.]

మీ—మీమాట నిజవేఁ నాన్నా.

లు—నిజవేఁ.

[మంచముమీదినుంచి కింద కూలబడును.]

మీ—[లేవదీసి] నాన్నా! నాన్నా! పడిపోయినావేవిఁ?

లు—యేవీఁలేదు నిజవేఁ నిజవేఁ!

మీ—నిజవేఁను. ఆ మొగుడు యిప్పుడే దానికూఁడా కనపడి, "నుండా, మళ్ళీ పెళ్ళాడావేఁ? నీకొత్త మొగుణ్ణి పీకపిసికేస్తాను చూడు" అన్నట్ట.

లు—అయ్యో! అయ్యో! రామప్పంతులు యిల్లు వొల్లకాదు కానూ! యెక్కడ కల్పించాడే యీమాయపెళ్ళి నాకోసఁ! వీడి పిండం పిల్లులికి పెట్టా! అయ్యో! అయ్యో! ఆమొగుడు వెధవ యలా వున్నాడందే?

మీ—వాడు రోజూ దానికి కనపడతాట్టనాన్నా. వాడికి మీసాలూ, గిరజాలూ వున్నాయట, చావం చాయెట.

లు—వాడేనే! యేవిఁటే సాధనం? యిహ నేం చక్కఁను.

మీ—పూజారి గవరయ్యకి కబురు పెడతాను.

లు—వొద్దు, వొద్దు, నామాట విను. వాడొచ్చాడంటే యిల్లు తీసేస్తాను.

కన్యాశుల్కము

మీ—తింటేతింటాడు. ప్రాణంకంటేనా యేవిటి?

లు—నాకొద్దంటూంటే వినవుగదా. నువ్వు నామంచందగ్గిర పక్కేసుకుపడుకో; నువ్వు చదువుకునే భాగవతం పుస్తకం పటార్రి; తలకిందపెట్టుకు పడుకుంటాను.

[మీనాక్షి వెళ్ళును.]

యీముండ నాయింట్లోంచి విరగడైపోతేనే గాని, యీపిశాచం వొదిలిపోదు. వేదం చదువుకున్న ముండాకొడుకుని, నామీదే పడ్డతరవాత, వీడు బ్రహ్మరాక్షసిగాని, వొట్టిదెయ్యంకాడు. పోసీ అతడినేప్రార్థనచేస్తాను—"నాపెళ్ళాంమొదటిమొగుడా!" ఆఁ! నాపెళ్ళాం కాదు లెంపలు వాయించుకుంటాను. "యీపిల్లమొగుడా! నువ్వే నిజవైతే మొగుడివి—నేనుకాను దాన్ని ముట్టను—తొక్కను—దాంచేతి చాకిరీఅయినా చేయించను నన్ను రక్షించి, పీడపీసికెయ్యకు; యేం పాపం చెయ్యబట్టో దెయ్యానివైనావు నన్ను చూపావంటే బ్రహ్మహత్య చుట్టుకుంటుంది. మరిజన్మం ఉండదు బాబూ! నాయనా! తండ్రీ! నాజోలికి రాకు నీమావఁగారిపీక నులిచెయ్యి! ఆరావఁప్పంతులుగాడి పీకనులిచెయ్యి, (కేకలు, యేడ్పు వినబడును) ఓరి దేవుఁడా, వళ్ళీ వొచ్చాడు కాబోలు [శిష్యుడు ఏడుస్తూ పరిగెత్తివచ్చి అవధానాన్ను గట్టిగా కౌగిలించుకొనును. మీనాక్షి శిష్యుణ్ణి చీపురుకట్టతో కొట్టబోవును. శిష్యుడు తప్పించుకోగా దెబ్బలు లుబ్ధావధానులకు తగులును.]

మీ—ముండా! నామోహరు ఆక్కడ పడేస్తావా పడెయ్యవా! నాతాళం యేదే లంజా?

లు—నన్ను కొట్టేశావేవిఁటే? [శిష్యుడితో] వొదులు, నన్ను ముట్టుకోకే తల్లీ [మీనాక్షితో] దీని అపవిత్రపువొళ్ళు తగిలితే చచ్చిపోతాను నన్ను వొదిలిపించెయ్యి.

[మీనాక్షి శిష్యుడి రెక్కలుపట్టి లాగి, బుగ్గగిల్లును. శిష్యుడు మీనాక్షి చెయ్యికరిచి పారిపోవును.]

మీ—దానమ్మ కడుపుకాలా, చెయ్యి కరిచేసింది నాన్నా రక్తం బొటబొట కారుతూంది—దీన్ని హతవారుస్తాను.

లు—యంతదారణప్పని చేసిందీ, ముండ! యేఁవమ్మా చెయ్యి [గుడ్డపీలికతో రక్తం తుడిచి, మొహంగడిగావుగదా యక్కడేవిఁటీ?

మీ—ఆతండ్రి వెధవ నాకెమ్మని యీముండచేతికి యిచ్చాడు. దీనినక్కవినయాలు చూసి నాపెట్టాబోడా దానికే వప్పజెప్పి, ఆమోహరుదాన్నే దాచమన్నాను. అనుమానవేసి యిప్పుడు నామోరు తెమ్మంటే, "బట్టల పెట్లో పెట్టాను తాళం పోయింది" అంది. తాళం తేకపోతే రోకలితో బుఱ్ఱచితక బొడుస్తాను.

లు—చెయిజేసుకోకు. నీది పెట్టికోపం చావకొట్టగలవు జాగ్రత్త!

మీ—చస్తే యాడిచిపారేస్తాను. మండ యలా కరిచిందో చూడండీ. ఇంకా రక్తం కారుతూండీ. మనిషి కాటుకి మందు లేదన్నాడు.

లు—కుంకం—పెట్టమ్మా.

మీ—దానిబుట్ట చితక బొడిచి మరీ పెడతాను. [మీనాక్షి వెళ్ళును.]

లు—గుండు గొమ్మల అనుమానం తీరిపోయింది—పేక నులివిడ వాడైన చంపేస్తాడు, కరిచి అదైనా చంపేస్తుంది. వీడిచేతో, దానిచేతో, చావుతప్పదు. ఎంతకబ్బెట్టి కొనుక్కున్నానో యీచావుపెళ్ళి! అయ్యో! దీన్ని పైకి తగిలేస్తే వాడుకూడా విరగడైపోతాడు. అదే సాధనం—యెక్కడికితో లెయ్యనా? బండీమీదఎక్కించి పట్నంతోలేస్తాను.—అక్కడ గానీ తండ్రివెధవ కనపడకపోతే మళ్ళీ దెయ్యాల్ని నెత్తిని పెట్టుకుని పరిత్యక్తుడవుతుందే! బండి అద్దెయిచ్చుకోవడమే మిగుల్తుంది యేమి సాధనం?—యేమి సాధనం?—రామప్పంతుల్ని సలహా అడుగుదునా? ఆఁ! మంచి ఆలోచన తోచింది—రామప్పంతులు నాకు కట్టిపెట్టిన యీమండనిఁ వాడిదగ్గరకే పంపించేస్తాను—సాని దాంతోపాటు దీన్నికూడా వుంచుకుంటాడు కావలిస్తే పది రూపాయలు దక్షణతో కూడా యిచ్చేస్తాను.

[మీనాక్షి ప్రవేశించి]

మీ—యక్కడా కనబడదు నాన్నా గుంట.

లు—నూతులో పళ్ళేదుగద?

మీ—యేమో!

లు—పరిగెత్తి గవరైని పిలవమను, దాన్ని నువ్వు చావగొట్టలేదుగద?

మీ—కనపడితేనా?

లు—యేవిఁటినాయనా, యీకొత్త ఉపద్రవం!

[నిష్క్రమింతురు.]

ఏ-వ స్థలము : రామప్పంతులు యింట్లో కొట్టుగది.

భుక్త, పోలి శెట్టి, సిద్ధాంతి, మధురవాణి వేకాడుచుందురు.
పూజారి గవరియ్య ఆట చూచుచుండును.

పోలిశెట్టి—యేంభట్టాకారి ముక్కలు యేశావయ్యా యెప్పుడూ నువ్వింతేను.

భుక్త—చూసివేశానా యేవిఁటి? నీదరిద్రదేవతని తిట్టు.

పోలి—గవరయ్యా, నీమణుకు నాదగ్గిర యిలా యెట్టకు. లేచిపో, నీపుణ్యమువుఁంటుంది.

గవ—నేను నామధురవాణిదగ్గిర కూచుంటాను.

భు—చూడూ, ముక్క తప్పు పడ్డట్టుంది.

పోలి—ఆఁ ! బాపనయ్య పంచాలని తప్పు పంచుకున్నావు. తప్పు పంచితే బేస్తు మీద కుదేలెట్టిస్తాను.

భు—ముక్కలు బాగా పడలేదన్నావే?

పో—రెండో యేత నాలుగానులడకూడదా?

భు—పోలి కెట్టికి ముక్కలువేస్తూ యిదుగో నాలుగానులేస్తున్నాను జుట్టు.

పో—నీయిష్టపచేత్తో యేస్తే, పాల్లుముక్కలే పడతాయి; మంచిముక్కలడతాయా?

భు—తథాస్తు!

పోలి—ఆలా అనకు. యెంతశెడ్డా బాపనాడి శాపనాకారం మాశెడ్డది. [చూచుకొని] శీ! భష్టాకారిముక్కలు!

సి—ఒకటీ, రెండు.

పో—అదుగో, ఆలా శెప్పితేనే వొప్పను, ఒక్కొకటి శెప్పాలి.

సి—అయితే వకటి.

పో—ఒకటీ,

మధుర వాణి—బక్కటీ.

భు—వకటి.

[సిద్ధాంతి ఆలోచించును.]

పో—యే టాలోసిస్తావు చేతరస! యెత్తవయ్యా.

సి—నీదేంపోయింది! రెండు.

పో—లాంతరేశావు; యేంపెత్తను? రొండు.

మధు—రెండు.

భు—రొండు.

[సిద్ధాంతి ఆలోచించును.]

పో—యే టాలోసిస్తావు? చేతరస: యెత్తి బేస్తు గెలుస్తుకో.

సి—నువు చెప్పావుగనక యెత్తుతాను.

పోలి—ఆఁ! డబ్బక్కడెట్టి మరీయెత్తు. మూడోయెత్తడపుబేస్తు; గాపక వుందా? బేస్తుమీదకుదేలెట్టిఁ బాకీ లెట్టి యెగరడానికా?

సి—(తనముక్కలు యెత్తు ముక్కలమీద వేసి] కోపఁటాడి పిలకనిగుడుతూంది.

పో—తంతావాయేటి?

సి—తన్నడవఁంజే, ఒహాలాగనా?

పో—నాఆట శెడగొట్టేశినావు, బాపనయ్యా!

భు—ముక్కలు పడలేదని యేడుస్తూ, మళ్ళీ యేవిటి, ఆట చెడగొట్టాడని యేడుస్తావు?

పో—యీఆట జేస్తుచేయించకపోతే నాపేరు—

సి—కోపఁటాడా, నోరుమూసుకుంటావా మానుకోవా?

పో—తెల్లాడిబావుటా యెగురుతుండగా, నీజాలు వేటి? ముక్కలియడం యింతే నేవైతే, మరా టేటి?

సి—నువ్వుగాని మళ్ళీ మాట్లాడావంటే, ముక్కలు కలిపేస్తాను.

[పోలిశెట్టి "నేను మాటాడను; నువ్వు ఆడు" అని సైజ్ఞ చేయును. సిద్ధాంతి ఆడును.]

పో—మూడే తురుపులు పడ్డాయి బాపనాడా: "తమాషాదేఖో, లంకశేరాజా,"

సి—ఆటపాఠెయనా?

పోలి—బుద్ధొచ్చింది; బుద్ధొచ్చింది. లెంజలోయించుకుంటాను. మరిమాటాడి తొట్టు!

పూజారి—మామధురవాణిమీద ఆశుకవిత్వం చెబుతాను.

రాణా, డైమను రాణీ? ।
రాణా, యిస్పేటురాణి? రాణికళావ ।
ట్రాణా, ఆఠీనాగిణీ? ।
రాణి యనన్మధురవాణి, రాజులరాణి।

సి—గవరయ్యా! యేంవిలవైన పద్యం చెప్పావోయి! నీమీద నేను పద్యం చెబుతాను—వినుం.

"గవరయ్యా! నీసరి మరి ।
యెవరయ్యా?"

పూజారి—యెవరులేరు, యిచ్చోనయ్యా!

సి—యిదుగో రాజు,

పోలి—యిదుగోపాల్తు.

[మధురవాణి తురుపు రాణి వేయును.]

పోలి—ఆదుగో, ఆదుగో, యీ బాపనాడు కపీశంశెప్పి మధురవాణిదగ్గిర రాణి వుంచని శెప్పేశాడు. గోరం, గోరం, గవరయ్యగానీ మాటాడితే నే ఆటాణు.

పూజారి—పోలిశెట్టినీమీద కవిత్వం చెప్పి చాలా రోజులైంది. [పాడుం పీల్చి.]

"పోలిశెట్టి ముఖము—పోలిరొట్టెపెనుబోలు! పోలిశెట్టిముక్కు— పొడుము డొక్కు॥"

పోలి—వొద్దు! వొద్దు! వొద్దు! నాహాటిను. శాపంపెట్టి పంపేస్తావాయేటీ! ఊరుకుంటే వొట్టాయనా, యిన్నావా? యీ ఆట సిద్ధాంతి బేస్తెట్టి, నేను గెలిస్తే, నేకాండబ్బిస్తాను మరూరుకో.

సి—నీసొమ్ము తగలడ్డా—తురుపు మిగిలిపోయింది; బేస్తు. (ముక్కలు చూపించి పారవేయును.)

పోలి—ఆఁ! మూడో, యెత్తడబ్బేస్తు. గావకాయించుకోండయ్యా, చేతిదొరకు, ముంగిముక్కలెయి, నొవనాడా అంతసేపు కలపడవా? గోరం, గోరం

సి—బులబులాగ్గాకలిపి, బేస్తు నీకిస్తాననుకున్నావా?

పోలి—తోలుసేతో ముక్కలేసినావు! ''నరసింవ్వ, నీదివ్వె నామంతరము శాత! నరసింవ్వనీదివ్వె—''

సి—దివ్వేలేదు, దీపంలేదు ముక్కల్తియ్యి.

పోలి—గవరయ్య ముక్కఁమీద కన్నేసి సిల్లంగెట్టేస్తున్నాడు. నరశింవ్వ నీదివ్వె— (ముక్కలు యెత్తిచూసి) నీ భట్టకారి ముక్కలేశావు.

సి—[పంపకమునుగించి తనముక్కలు తీసి చూచుకొని] మృత్తికాచమే!

పూజారి—పోలిశెట్టికి అంత అల్లకైతే, నేనింటికిపోయి పరుంటాను.

[గవరయ్య నిష్క్రమించును. మధురవాణి వెంటవెళ్ళి తిరిగి వచ్చును.]

పోలి—ఖని విరగడైపోయిందిరా, దేవుఁడా!—ఒట్టిభట్టకారిముక్కలు. ఒహటీ.

మధు—ఒకటి.

భుక్త—ఒహటీ.

సి—ఒహటి.

పోలి—రెండు.

మధు—రెండు.

భుక్త—రెండు.

[సిద్ధాంతి ఆలోచించును.]

పోలి—యెందుకాయెత్తాలోళన? నామాటిను. మూడో బేస్తెట్టకు.

[వీధితలుపు తట్టబడును.]

మధు—పంతులు!

పోలి—యీవాళ రాడని సెప్పితివే?

మధు—రారమ్మన్నాను వొచ్చారు. యేంచేదాం?

సి—ఆట తీసెయ్యండి. [ముక్కలు పడవేయును.]

పోలి—బేస్తెగెయ్యడానికా? నేనొప్పను. మధురోణీ! ఆటాడి మరీ తలుపుతియ్యి.

మధు—ముక్కలు కిందబెట్టి, లేచి [సన్ననిగొంతుకతో] గోడగెంతి పారిపోండి.

పోలి—దొడ్డితోవంట వెళ్ళిపోతాం.

భుక్త—నేను పట్టనే? యేటిసాధనం?

భు—మేం దిడ్డితోవంట పోతాం. నువ్వుఆట కెక్కు.

పో—నన్నెక్కించి మరీ యెళ్ళండి, కాలుజారితే యేటిసాధనం?

సి—నీకొడుకుది, అదృష్టం.

[పెరటిలోకి వెళ్ళును.]

పో—గోరం! గోరం! గోరం! యవడిముక్కలు ఆడిదగ్గిరే! ఆట కలపకండి.

[తలుపు తీసి తట్టబడును.)

పో—నరిశింవ్వ, నీదివ్వె—

[మధురవాణి ఊరుకొమ్మని కోపరసంగా సైజ్ఞ చేయును.]

(సిద్ధాంతి పరికించును.)

సి—దిడ్డితలుపు కప్పతాళం వేసుంది. మన్ని పట్టుగుండావఁనే, పంతులు దిడ్డితలుపు తాళఁవేశాడు.

పోలి—నరిశింవ్వ, నీదివ్వె—

మధు—[పోలిశెట్టి ఉద్దేశించి] చప్! [సిన్నని గొంతుకతో] ఊలక్కుండా యీ గదిలో కూచోండి ఆయనపరున్నతరివాత నచ్చి తలుపుతీసి వొదిలేస్తాను.

(మధురవాణి దీపములు ఆర్పి, పైకివెళ్ళి, గదితలుపువేసి గొళ్ళెముబిగించును.)

[తలుపు తిరిగి తట్టబడును.)

మధు—యేవీఁ గవరయ్య చాదస్తం! అదే తట్టడవాఁ? [వీధి తలుపుదగ్గిరకు వెళ్ళి) యెవ్వరు?

తలుపవతల మనిషి—యింతనేపేం?

మధు—నిద్దరబోతున్నాను.

మనిషి—పేక! పేక! పేక! నిన్నొదిలేస్తాను. నీసంగతి వాకు తెలిసింది.

మధు—మరి, మీ మానాన్ను మీరు పోయి, నిశిరాత్రివేళ నొక్కర్తెనీ నన్ను వొదిలేస్తే యీఆడివిపూళ్లో నాకు భయంకాదా? అంచేత పట్టిగ్గా నలుగుర్నీ పిలిచి పేకాడుతున్నాను. తప్పేవు ఁది? మంచుపడుతూంది లోపలికి రండి. [తలుపు గడియతీసి] రండి. నాఆట మీరాడండి, నేను పరుంటాను.

మనిషి—సొందాన్ని యవడు నమ్మమన్నాడు? నీకిద్దావఁని సంతోషంతో వకసరుకు తెచ్చాను నీచర్య చూసేటప్పటికి నామనస్సు చివుక్కుమనిపోయింది.

మధు—యెంత న్యాయంగా సంచరించినా, మిహృదయంలో కాసింత కనికరంలేదు గదా? యీనాటినుంచి మారు యెక్కడికి కదూను వెళ్ళుతూ ఉంటే, అక్కడ కల్లా నేనుకూడా మీతో వొస్తూవుంటాను.

మనిషి—మెడపైకి ఉంచు (మధురవాణి ఆటులచేయును ఆమనిషి మధురవాణి మెడలో కంటె ఉంచును.]

మధు—భేష్! యింద్రజాలి! పంతులు గొంతుక యెలాపట్టావు? నన్నే మోసపుచ్చి తివే? [రెక్కపట్టుకొని] గదులోకిరా. [గదులోనికి తీసుకువెళ్ళును] యీచిల్లంగి కళ్ళు నీకే దేవుడిచ్చాడు? [ముద్దెట్టుకొనును] వాళ్ళింట యేవేవ చిత్రాలు చేశావో చెప్పు.

శిష్యు—ముద్దెట్టుకోనంటే, చెబుతాను?

మధు—నీకు తగనో?

శిష్యు—ముద్దెట్టుకుంటే యెంగిలౌతుంది.

మధు—నిజం నీకున్నబుద్ధి నీవెడ్డలికి లేదు. నన్ను నిష్కారణంగా భయపెట్టావు అందుకు నీ కేవిటి సిక్ష? బుగ్గకొరికేతునా?

శిష్యు—పాలూ పంచదారా ఉంటే ఇయ్యి.

మధు—తరవాత మేపుతాను, మూడు నీకు దాసరివేషం వేస్తాను. కొత్త అగ్రహారం పోయి నీగురువును చేరుకుందుగాని, [తెర దించవలెను.]

(చీకటిగదిలో పోలిశెట్టి, భుక్తం, సిద్ధాంతి ఉందురు అవతలనుంచి రామప్పంతులు గొంతుకతో, శిష్యుడు "యీగదులో యవణ్ణో దాచావు]",

మధు—రామ! రామ! యవ్వడూ లేడు.

[పోలిశెట్టి నిచ్చెనయెక్కును భుక్తకూడా యెక్కబోవును నాలుగు మెట్లెక్కి యిద్దరూకింద బడుదురు.]

పోలి—నంపేశినావు, బాపనాడా!

భుక్త—నామీద నువ్వుపడి, నేను ఉక్కిరిబిక్కిరి ఔతుంటే, నువ్వు సచ్చానంటూ వేవిటి? లేస్తావా కరిచేదా?

శిష్యు—[రామప్పంతులుగొంతుకతో] ఆదుగో లోపల యెవళ్ళో మాట్లాడుతున్నారు లంజా! అది కోవటాడిగొంతుకలావుతుంది. కప్పతాళంవేసిఊరందరినీ లేవదీసుకొస్తాను

మధు—కప్పతాళవెందుకని? లోపల యెనళ్ళాలేరు దెయ్యాలకొంప—దెయ్యాలు దెబ్బలాడుతున్నాయి.

[మధురవాణి తలుపుతీసిగదిలో ప్రవేశించి అగ్గిపుల్ల వెలిగించును. శిష్యుడు పక్కకి తొలగిపోవును]

మధు—పోలిశెట్టియేమి, పడుకునిలేవడు—మేలుకొలుపులు పాడనా.

భు—గానుప్పంతులేడీ?

మధు—రామప్పంతులూ లేరు. గీమప్పంతులూ లేరు. యింట్లో పనిచేసేవాడు తలుపు కొట్టాడు. బెంగెట్టుకోకండీ.

భుక్త—ఆత గాడి మాటలు వింటేనూ?

మధు—నేనే ఆయన గొంతుకపెట్టి మట్లాడాను. యేమి ధైర్యం! యేమి మగతనం!

పోలీ—నరశింవ్వ, నీదివ్వో" (లేచి) నాముమంతరుగు నేత"—యవడి ముక్కలాడి దగ్గిరున్నాయా?

[అంతా మళ్ళీ ఆటకు కూర్చుంటుగు]

సి—ఆట కలిపేశాను.

పో—గోరం గోరం! నాకు యిసిపేటు ఆను డాడవ వొచ్చిందిగదా, బేస్తులు గెలుసుపోదునే! గోరం! గోరం! మధురోణి వొట్టినే బెంబేరు పెట్టేశింది. ఆటక మించి పడి నడుం విరిగిపోయిందిరా దేవుడా.

భు—నీకింద పడి నేను గలిగిపోయినాను. నీకేం తీపు దిగదీసింది?

పో—కలిపి యెయ్యి - ముక్కలు.

సి—నేను కలపను నావొంతు అయిపోయింది - నువ్వు కలుపు.

పో—యే పైపోయింది?

[రామప్పంతులు విధితలుపులు తట్టును.]

రామ—లక్ష్మీ, లక్ష్మీ, తలుపు.

మధు—యీమాటు పంతులే.

పోలీ—యేటి సాధనం?

మధు—గోడగెంతి వెళ్ళిపోండి.

పోలీ—నేను గెంతలేనే?

మధు—నిన్ను యీగదిలో పెట్టి తాళం వేస్తాను.

పోలీ—దీపం—ఆరిపెయ్యకు. నాకు బయవేస్తుంది.

సి—గాజు పెంకులు గుచ్చుకుంటాయి; గోడదాటడం యెలాగ?

భుక్త—నాకు కాళ్ళు మేహవాతం నొప్పులు. నేను గెంతలేనే?

మధురవాణి (దీపవార్చి) యిలాగే వుండండి.

పోలీ—నరశింవ్వ—

మధు—చప్.

పోలీ—సచ్చాను.

మధురవాణి—(గదిగొళ్ళెంవేసి, విధితలుపు గడియతీసి తలుపు ఓరగాఉంచి) మాయ గుంటని యెక్కడ దాచారు?

రామ—మాయగుంట యేమిటి?

మధు—యేం నంగనాచే? లుబ్ధావధాన్లు మాయపెళ్లాన్ని వాళ్ళయింట్లోంచి లేవదీసు కుపోయి యెక్కడ పెట్టారు? యిదేకదూ, రాత్రెల్లా మీరు చేస్తూవున్న లౌక్య వ్యవహారం?

రామ—నీవుంటె నాకేవీ ఆర్థంకానుండా వుంది. యింట్లోంచి లేవదీసుపు పోవడవేవిటి? నేను దాచడవేవిటి?

మధు—దాస్తేపోయారు. దాచకపోతే మానారు. నాకంటె యేదీ?

రామ—నీకంటా? మరచిపోయినానుమనీ.

మధు—యేమిచిత్రం! నన్ను మరిచారు—నా పస్తుప అని, మరిచారు. మరిచి, ఆగుంట, కిచ్చారు. దాన్ని లేవదీసుకుపోయి యెక్కడో దాని, నిశిరాత్రివేళ పెద్దమనిషిలా యింటికి వొచ్చారు.

రామ—ఆగుంట కనపడదా యేవిటి?

మధు—యేవిట నాటకం? మీకు కనపడకేం? మీరు పెట్టినచోటే వుంది.

రామ—మీనాక్షి తన్ను తగిలేశిందాయేవిటి? కంటెతో తగిలేస్తే భచ్చానే?

మధు—యేవిట నాటకం! చూనండి; బతకండి; ఆకంటె తొండి, గడపలో కాలు పెట్టనివ్వను.

(తలుపు వేయును)

రామ—నాలుగుకోనులు గుట్టపసవారీ అయి, యీదురోమని యిల్లు చేరుకుని, గుమ్మం లో అడుగుపెట్టేసరికి, ఇబ్బుకేని పిడుగుపడ్డది మీనాక్షి ఆగుంటని మన్ననిస్తుం దని, నేను యెన్నడైనా అనుకున్నానా యేవిటి? ఆగుంట పోతే పోయింది, ఊంటేవుంది, నాకంటె పోకుండా వుంటే అదృష్టవంతుణ్ణి. కంటె ఆడగడానికి వెళితే, 'నువ్వే యీ పెళ్ళి కుదిర్చావు' అని కట్టుచ్చుకుంటాడేమో!

(నిష్క్రమించును)

3-వ స్థలము: లుబ్ధావధాన్లు యింటివాకిలి.

[లుబ్ధావధాన్లు పచారుచేస్తూ]

కనపడకపోతే యేవైనట్టు? నూతులోగాని పడిందా? పోలీసువాళ్ళ యిల్లు దోచేస్తారు. నూటలో పడలేదా? పడకపోతే యేవైనట్టు?—రామప్పంతులు యింటికి పోయుంటుంది. అంతేకావాలి—యెంత అందవైన పిల్లా! నాది గాక దురదృష్టం! యెంతట్లో వెన్నెలచీకటైపోయింది! లేపోయెల్లుండో యెదిగొచ్చేపిల్లగదా అని సంబరపడ్డాను—ఒహవేళ అచ్చుడే, పెద్దమనిషైందేమో?—అందుకు సందేహ వేలా? లేకుంటె యింతయేపైపిల్ల పెద్దపడుచు కాకుండా వుంటుందా? యిలాం

టివి యెన్ని పెళ్ళిళ్ళు చేసుకుని యెందరు మొగుళ్ళని కడతేర్చిందో? ఓరి కుంక పీనుగా, నీకళ్ళు యేమైపోయినాయిరా? రజస్వలాముండని చూస్తూ చూస్తూ యెలా పెళ్ళాడావురా? ఇఁక నీకు గతులు లేవు. రాజమహేంద్రవరంలో వెధవ ముండల్ని పెళ్ళాడినవాళ్ళ సామాజికంలో చేరేవురా? అయ్యో! అయ్యో! దీనికిమరి ప్రాయశ్చిత్తం ఎక్కడిది? ఒకవేళ చేయించుకుందామంటే, శంకరాచార్యులు పాదకట్టం పెట్టమంటాడు. బ్రాహ్మలు యిల్లుతినేస్తారు. అంతకంటె పోలీసువాళ్ళు నయం. అల్లరికాకుండా హెడ్డుచేతిలో పాతిక రూపాయిలు పెట్టి రేపు రాత్రి బయలేరి కాశీపోయి, గంగలో మునిగానంటే అన్ని పాపాలూ పోతాయి. కాశీవాసవే చేసుకుంటాను. భగవంతుడు బుద్ధొచ్చేటట్టు చేశాడు. లేకుంటే ముసలివెధవకి పెళ్ళిచేసుకోవడపు పోయీకాలవేఁవిఁ? అన్నివిధాలా యీ రామప్పంతులు నాకొంప తీశాడు.

[రామప్పంతులు ప్రవేశించి]

రామ—యేమిటీ మావాఁ డాఁవఁప్పంతులంటున్నారూ?

లు—యేవీఁ లేదు.

రామ—యింతరాత్రివేళ పచారుచేస్తున్నా రేవిఁ?

లు—యేమీలేదు—నిద్దరపట్టక.

రామ—మావఁగారూ, ఆకంటె యిప్పుడు తెమ్మని మధురవాణి శీఘ్రించుకూచుంది? శ్రమ అని ఆలోచింపక యిప్పించాలి.

లు—కంటేవిఁటి?

రామ—మీభార్యకి పెట్టిన కంటండీ!

లు—నాభార్యకి నేను పెట్టలేదు.

రామ—మీరు పెట్టమంటే యెరువు తెచ్చానుకానా?

లు—నేను పెట్టమన్లేదు.

రామ—అయితే దొబ్బేసారా యేవిఁటి? మీభార్యమెళ్ళో యిప్పుడాకంటె లేదూ?

లు—నాభార్య యెవరు? నాభార్య నాడే చచ్చింది.

రామ—మొన్న మీరు పెళ్ళిచేసుకున్నపిల్ల మీభార్య కాదటయ్యా?

లు—రెండోపెళ్ళిముండ నాకు భార్య యేవిఁటి?

రామ—రెండోపెళ్ళి ముండేవిఁటి?

లు—రెండోపెళ్ళిముండ అని నువ్వే అన్నావు.

రామ—మాటమీద మాటొచ్చి, వొట్టిసే అంటే, అదో దెప్పా?

లు—వొట్టిసే అనలేదు. అట్టే అన్నావు. యిదంతా, అగుంటూరుశాస్త్రుల్లూ నువ్వూ చేసినకుట్ర; నాకు నిజం తెలిసిపోయింది. ఆముండ నీయింటికే వెళ్ళింది. మధుర

వాణిని వుండుపున్నట్టు వాన్నికూడా నువ్వే వుంచుకో. నాజోలికి రాకు నీకు పది వేల నమస్కారాలు.

రామ—నాకంటె నాకియ్యమంటే, యీవెట్టివెట్టిపూట లేదంటయ్యా?

లు—నీమాయగుంటా. నీకంటే నీయింట్లోనే ఉన్నాయి.

రామ—యీవేషాలు నాకు పనికిరావు. నిలవెట్టి నాకంటె పుచ్చునుంటాను.

(తడిసిన భాగవతపుస్తకం పట్టుకుని మీనాక్షి చేతులోకట్టా నెత్తిమీద పనుపు రాసినకుండా, అందుమీద అఖండంతో అసిరిగాడూ, చేతిలో సీసాపట్టుకుని, తడిబట్టలతో పూజారి గవరయ్య ప్రవేశింతురు.)

పూజారి—హ్రాం! హ్రీం! హ్రూం! ఓంకారభైరవీ!

[రామప్పంతులు భయమును కనపర్చును.]

మీనాక్షి—యెక్కడా కనబళ్ళేదు నాన్నా, యీపుస్తకం నూతులో పడేశింది.

[లుబ్ధావధాన్లు భయమును కనపర్చును.]

రామ—కనపడ్డం పోవడం యెవరు?

మీనా—నానవిత్తల్లి—గవరయ్యబాబు నూతులో దిగి అంతటా గాలించాడు. నూతులో మరేవీ కనపడలేదు.

[లుబ్ధావధాన్లు భయం తగ్గును.]

బ్రహ్మరాక్షసిని గవరయబాబు యీసీసాలో బిగించాడు నాన్నా.

(రామప్పంతులు సీసాకి యడంగా నిలబడును.)

రామ—బ్రహ్మరాక్షసీయేవిటి?

లు—వేరే వీబ్రహ్మరాక్షసి భిచ్చి—మీఅమ్మని భయపెట్టింది.

మీనా—నన్ను కాదు-మానాన్న పీకపిసికేసింది.

రామ—గవరయ్యగారూ, పిల్ల యావైనట్టు?

గవర—దానిమొగుడు యెగరేసుకుపోయినాడు.

మీనా—యెక్కడికి యెగరేసుకు పోయినాడు? వాడు యీసీసాలోనే ఉన్నాడన్నారే?

గవ—(కొంచం ఆలోచించి-చిరునవ్వు నవ్వి) అదీ యీసీసాలోనే ఉంది.

మీనా—మనిషి సీసాలోకి యెలా వొచ్చింది?

గవర—అయ్యో సత్యకాలవాడ! అది మనిషా అనుకొన్నావు? అది కామిసీపిశాచం అంచేతనే నేను మీయింటి కొచ్చి నప్పుడల్లా మూరంగా వెళ్ళిపోయేది, యేమి చెప్తా, అనుకునేవాణ్ణి.

మీనా—యిద్దర్నీ ఓసీసాలో పెడితే దెయ్యాప్పిల్లల్ని పెడతారేమో?

గవర—సంతులుగారూ చిత్రగించండీ, రెండుమనుషులబరువుందో లేదో చూడండీ.

రాను—మొద్దూ! నాదగ్గిరకి తేకయ్యా.

గవర—ఆసిరిగా నువ్వు పట్టుకో.

ఆసిరి—నాకు బయవేటి? పైడితల్లి చల్లగుండాలి – (సీసా పట్టుకుని) ఓలమ్మ! ఎంత బలువుందోస్సి!

గవర—సీసా, అఖండం, తులసికోటదగ్గిర దించు.

లు—బొబ్బాబు సీసా నాయింట్లో పెట్టకు. మాయింట్లో పెట్టించండి.

గవర—మాపిల్లలు తేనెసీసా అని బిరడా తీసినట్టాయనా, రెండు దెయ్యాలూ వొచ్చి మళ్ళీ మాయింట్లోనే ఉంటాయి.

లు—ఆయితే సీసా భూస్థాపితం చెయ్యండి.

గవ—భూస్థాపనం మజాకా అనుకున్నారా యేమిటీ? భూస్థాపితం చెయ్యడానికి యెంత తంతుంది! పునశ్చరణ చెయ్యాలి.

లు—నాయిల్లు గుల్ల చెయ్యాలి!

గవ—మీకలా తోస్తే నాకేం పోయిందీ? యీమూత తీసేసి, నామానాన్న నేను వెళ్ళి పోతాను.

లు—మూతెందుకు తీసెయ్యడం. నాకు కలిగినది తృణమో కణమో యిస్తాను. ఆమూత తియ్యకుండా ఆసీసా ఆలాగుంచి వెళ్ళండి.

పూజారి—యేవీ ఆవధాన్లుగారి గడుస్తనం! వేపోగానే పాతిపెట్టడానికా యెత్తు? ఆసీసా తగిన శాంతి చెయ్యందీ భూస్థాపితం చేశారంటే, నేను రౌరవాది నరకాలకి పోనా? యిప్పుడే బిరడా తీసేస్తాను.

లు—తియ్యకు, తియ్యకు. చేపు ఆశాంతేదో తగలేతుగాని.

గవ—అట్లాగైతే యీరాత్రల్లా యీసీసా దగ్గరపెట్టుకు పెరట్లో పడుకుంటాను. మీరు వెళ్ళి నిర్భయంగా పడుకుని నిద్రపోండి.

(నిష్క్రమింతును)

రామ—మావాఁ! ఓమాట.

[రామప్పంతులూ, లుబ్ధావధాన్లూ పక్కకి వెళ్లి మాట్లాడుదురు.]

లు—నాకంటె మాకేవిటటి, మావాఁ?

లు—మీకంటె మీయింట్లోనే ఉంది.

రామ—మీపెళ్ళాం మాయింటికి వెళ్లిందని మీరంటున్నారుగాని, ఆక్కడికి ఆపిల్ల రాలేదు. కంటికి కాలేదు.

లు—అయితే యేవైందో నాకేం తెలుసును?

రా—వొద్దుమండీ—నాకంటె నాకిచ్చెయ్యండి—నేను మాకానివాణ్ణి.

లు—కంటె, గింటె నాకు తెలియదు.

రా—నీకు తెలియకపోతే మరెవరికి తెలుసును? గవరయ్య, నీపెళ్ళాం దెయ్యమైందం టన్నాడుగదా? నువ్వూ నీకూతురూ కలిసి దాన్ని చంపేశారుకాబోలు.

లు—ఓరి! గాడిదకొడుకా (కట్టితో కొట్టబోవును)

రా—నాకంటె అపహరించావుగదా? నీపని పట్టిస్తానుండుండు. (నిష్క్రమించును)

లు—(తనలో) కంటె యావైనట్టు చెప్మా? (పైకి) అమ్మా!

మా—యేం నాన్నా?

లు—కంటె యేంజేసిందే?

మా—యేంజేసిందో? పెట్లో దాచిందేమో? దానివొంటినే ఉందిగాబోలు నాన్నా?

లు—వొంటినుంటే దెయ్యానికి కంటెందుకూ?

మా—యేం? తీపు దిగదీసిందా యేవిటి? పెట్టుగుంటుంది.

లు—నూతులో దిగి గవరయ్య నువ్వుంతా గాలించాడూ?

మా—గడియసేపు గాలించాడు.

లు—నువు చూశావా?

మా—చూశాను.

లు—అది రావడప్పుంతులు యింటికే వెళ్ళిందేమోనే?

మా—గవరయ్యబాబు, సీసాలో బిగించాడుగదా యలా వెళ్తుతుంది?

లు—యేమో నాకేం పాలుపోకుండా ఉంది. రా పరుగెడదాం—మన ప్రారబ్ధం యిలా వుంది. (నిష్క్రమింతురు)

౨-వ స్థలము: రామచంద్రపురం అగ్రహారంలో సారాయి దుకాణం వెనకతోట.

[ఆతోటలో కాళీమందిరం యొదటిమంటపం. మంటపంలో కాళీవిగ్రహానికి యెదురుగుండా ఒక పెద్దపీటమీద మూడుసీసాలతో సారాయి, చుట్టూ గళ్ళాసులు, పీటనిండా పువ్వులదండలు, మంటపంలో వకవైపు పులిచర్మంమీద యోగనిద్రను ఆనుకుని సమాధిలో ఉన్న వొక బైరాగి; యోగినియొక్కతె సారాయి అందరికీ అందిచ్చును. గ్రామమునసబు సోమినాయుడు చిలుం పీల్చుచుండును. సాతాని

మనవాళ్ళయ్య, బంగం వీరేశ, దుకాణదారు రామందాను చెదిరి చెదిరి కూర్చుందురు]

మునసబు—ఆకాశం ముందు పుట్టిందా? బూమి ముందు పుట్టిందా?

మనవాళ్ళమయ్య—నుత్తి ముందా! కారు ముందా?

మునస—పంగనామాలు ముందా పట్టెవొర్దనాలు ముందా? నామాలోడా నామవాలేటి? నీజవాబేటి? ఆకాళానికి మట్టాబూమి? బూమికి కప్పా ఆకాశం? సదువుకున్నోడెవడో సెప్పండొస్సి—

మనవాళ్ళయ్య—ఆకాశంబు సూన్యంబు అనగా యేమీ లేదన్నమాట.

మునస—యేటీలేదా? గుడ్డోళ్ళకి యేటీలేదు. తెల్లోడు యెర్రోడా? పట్టంలో గొట్టా లెట్టి అదే సూస్తాడే ఆకాశంకేసి?

మనవాళ్ళయ్య—శాస్త్రంబులలోని రహస్యంబు మ్లేచ్ఛుల కెట్లు తెలియును?

మునస—అల్లాండం, బెల్లాండం. శక్కరపొంగలితినడవనుకున్నావా, నామాలోడా? తెల్లోడిమహిమ నీకేటి తెలుసును! తెల్లోడి సారాయికి, తెనుగోడి సారాయికి యెంతబేధం వుందో, తెల్లోడికి నీకూ అంతబేధం వుండి.

మనవాళ్ళయ్య—గణితశాస్త్రంబునందాకాశంబనసున్న-నున్నయనసూన్యంబు-యేమీ లేదన్నమాట.

వీరేశ—చాత్రంలో మన్ను,మిన్ను,అని అన్నాడుకాడా? మన్ను లేదా? మన్నుంటే మిన్నుండదా?

మునస—యీరేచ మాపేలయిన పలుకు పలికినాడు.

వీరేశ—"ఆకాశం బొక్కడ్డది!" అంటురుగదా, ఆకాశంలేకపోతేబొక్కడ్డవెలాగ?

మునస—శబాసు యీరేచ! నామాలోడు పలకడేం నోరు కట్టడ్డది.

వీరే—(శంఖం పూరించును)

హెడ్డు—(దుకాణదారునితో) ఏవిటట్టే అల్లరిబాయి?

మునస—యీరేచం గెల్చుకున్నాడుగదా, చుంకం వోగించడా?

దుకాణదారు—గురోజీగారి సహాదికి బంగంవొస్తే శపించిపోతారే?

బైరాగి—(కళ్ళు తెరిచి) శివబ్రహ్మ! శివబ్రహ్మం! శివబ్రహ్మం! శివోహం!

వీరేశ—చూశావు నేస్తం, చినబ్రెమ్మం ఆన్నారు.

బైరాగి—రామబ్రహ్మం! రామబ్రహ్మం! రామోహం!

మున—మొదటిమాటను రెండవమాట రిద్దుచేయును. రామానుజ! రామానుజ!

వీరేశ—చివచివా! చివచివా!

దుకాణదారు—యెందుకు కాట్లాడతారు. నీశివుడూ నిజవే అడుగో ఆసీసాలో యెలుగుతున్నాడు, నీరాముడూ నిజవే. అడుగో ఆసీసాలో యెలుగుతున్నాడు. వినలేదా తత్త్వం?

గాజుకుప్పెలోను గడగుచు దీపంబు
యెట్టులుండు గ్యానమట్టులుండు
తెలిశినట్టివారి ప్రాణంబులందును
యిశ్వదాభిరామ యినరవేమా.

బైరాగి—సత్యం, సత్యం.

దుకాణదారు—గురోజీ! తమకి ఆంతా యిశదవే! ప్రేహము గాజుకుప్పె, ప్రేహం లోఉండేది అన్న సారం. యీఅన్న సారం ప్రేహంలో పడితే గాని పరవాత్మ పెజ్జిలించదు. యేం శలవు?

బైరాగి—యీపరమరహశ్యం నీకు యెలా తెలిసింది తమ్ముడా?

దుకా—తమవంటివారి ప్రయవల్ల గురూ! (నలుగురివైపూచూసి) చూశారా బాయీ నేను యెప్పుడూ యీమాటేగదా చెపుతూఉంటాను? అఖాడాకి వొస్తే గాని పర ప్రెమ్మం పట్టుపడ్డం యేలాగు?

బైరాగి—అవృతేమనేది యేమిటి? సారాయే! నాడు యిదేగదా తాగడానికి దేవానురులు తన్నుకు చచ్చారు?

పీకేళ—చివచివా! చివచివా!

మనవాళ్ళు—రామానుజ - రామానుజ!

మునస—కాట్లాటమాని ఘానం వినండొస్సి, యెట్టిగొల్లాళ్ళు.

హెడ్డు—గురూ! మరివొక రసలింగం చేయించి, శిష్యుడికి దయచెయ్యాలి.

బైరా—అలాగే.

మునస—గురూ! బంగారం నేస్తారుగదా, అదెట్టి హరిద్వారంలో మటం కట్టించక మాలాటోళ్ళని డబ్బెంచుకడుగుతారు?

బైరా—మేం చేశే స్వర్ణం మేవే వాడుకచేస్తే తలపగిలిపోతుంది.

హెడ్—అవి వేశే రహస్యాలు ఊరుకోండి సూవాడ! గురోజీ! హరిద్వారంలో చలి లావు గాబోలు?

బైరాగి—నరులక్కద్దు—మాబోటి సిద్ధులకు చలీ, వేడీ, సుఖం, దుఃఖం యెక్కడివి?

హెడ్—ఆహాడ! అదృష్టవంతే సిద్ధులే అదృష్టం.

మునస—గురు, హరిద్వారంనించి యెప్పుడు బైలాళ్ళోరు?

బైరాగి—రెండురోజులయింది. మొన్న ఉదయం ప్రయాగ, నిన్న ఉదయం జగన్నాధం శేవించాం. ఖేచరీగమనమ్మాద ఆకాశమార్గాన్న పోతూవుండగా మీవూరి అమ్మవారి వనంబగ్గిర గమనం నిలిచిపోయింది. యేమి చెప్మా? అని యోగదృష్టిని

చూచేసరికి అమ్మవారి విగ్రహముకింద ఆరునెలు పుల్లోతున, మహాయంత్రం వొకటి స్థాపితమై కనపడ్డది. అంతట భూమికి దిగి, అమ్మవారిని సేవించుకొని ప్రచ్ఛన్నంగా పోదామంటూంటే యీ ఫస్త్రుడు మిమ్మల్ని పోల్చి నిలేశాడు.

దుకా—చూడగానే, నేను సిద్ధుల్ని పోలుస్తాను గురూ—

మునస—సుత్కోనేవోళ్ళు నా బాగా పోలుస్తావు. మావూరి మ్మోరు జగజ్జననీ! మా చల్లనితల్లి.

బైరాగి—బ్రహ్మోహం! బ్రహ్మోహం!

హెడ్—ఆహా! యోగమహత్యం! స్నానాల్చేసి, ముక్కుబిగించే బ్రాహ్మలికి లేవు గదా యీ సిద్ధులూ?

బైరా—వేషానికీ—జ్ఞానానికీ, దూరం కాదా తమ్ముడా? మా తాతగారు చెప్పలేదా? 'ఆత్మశుద్ధిలేని యాచారి మదియేల?' అని?

హెడ్—వేమన్న—తమతాతా, గురూ?

బైరా—అవును—వారు పరమపదించి ఆరువొందల సంవత్సరాలు కావొచ్చింది.

హెడ్—తమవయస్సెంత, గురూ?

బైరా—ఆది అంతూ లేనిదానికి సంఖ్యేటి తమ్ముడా? పరమాత్మకెన్నేళ్ళో అన్నేళ్ళు

మునస—యేం యిలవైన మాటలంటున్నాం.

[పీరేశ శంఖం పూరించును]

హెడ్—(శంఖం లాక్కొని పక్కను వుంచి) అట్టె పట్టెయ్యకండి భాయి.

దుకా—అట్టే యెక్కడా భాయీ? పగవకవైందాకా తాక్కుంటే తాగడమేటి? వేమన్న చెప్పలేదా?

"తాగి, తాగి; తాగి ధరణిపై బసుదాక
తాగనేని తన్ను తాను తెలియు
తాగలేనివాడె, తాగుబోతరయంగ
యిశ్వదాభిరామ యినరవేమ...

బైరాగి—కాశీలో రెండువందల యాభై సంవత్సరముల క్రిందట అలంగీర్ పాదుషావారి హయాంలో, ఒక శేటు మాబోటి సిద్ధుల నందరిని కూటానికి పిలిచాడు. గంగనడి వీని పడవమీద సీసాలలో సారాయి భరాయించి, బంగారపు గిన్నెతో అందిచ్చాడు. రెండు ఝాముల రాత్రి అయేసరికి సీసాలు ఖాళీ అయిపోయినాయి. అంతా పడిపోయినారు.

హెడ్—యేమి ఆశ్చర్యం!

వైరా—మేమూడ ఒక్క నేపాళపు బ్రాహ్మడూ సుగిలాం. "తే! తే!" అన్నాడు ఆబ్రాహ్మడు "తెస్తావా శపించేదా" అన్నాడు. శెట్టి యెక్కడ తెస్తాడూ? వాడు మాకాళ్ళు పట్టుకునేటప్పటికి పర్వాలేదు నిలవమని చెప్పి, మేము ఒక పుణిక మంత్రించి, గంగ భరాయించినకొద్దీ ఆగంగ సారా అయిపోయింది. ఆబ్రాహ్మడు సుపాత్రపుణికలు తాగి జిట్టున తేన్చాడు. బ్రాహ్మల్లో కూడా మహా తుమ్మలుంటారు. కనుకొక్కటగిలిన జ్ఞానికి గంగానది అంతా సారాయికాదా?

మునస—రామందాసాహడు. గంగ బరాయించడానికి గురువు; ఒకదరావుకి పద్దరావులు సేరుస్తాడు.

[కావల్దారు అచ్చన్న ప్రవేశించును]

దుకా—శభా! వీరు కావల్దార్ అచ్చన్నగారు. మంచి గ్యాని. మునసబుగారికి మేనల్లుడు.

హవ—రామ్! రామ్!

వైరాగి—రామ్! రామ్!

హవ—(యోగితో) పిల్లా హుక్కాలావ్. (హెడ్‌తో) భాయీ గుంటూరు శాస్త్రుల్లుగారి పతాయేమైనా తెలిసిందా?

హెడ్—లేదు భాయి.

దుకా—రావప్పంతు లడుతాడు...పెళ్ళికూతురు రెండో పెళ్లిపిల్ల—దాన్ని అమ్మి డబ్బు చెయ్యి చిక్కించుకుని...

హెడ్—ఆమాటలు మనకెందుకు భాయి?

మునస—పోలీసువాళ్ళకి అక్కర్లేక, బాపనోళ్ళకి అక్కర్లేక యెదవముండని బాప నాము పెళ్లిశేసుసంబోరం అంతా వూకుకోవడమేనా?

హెడ్—డబ్బు యిచ్చినవాడికీ, పెళ్ళి ఆడినవాడికి లేనిచింత మనకేం మావాఁ? కాక యీనాడోజులలో బ్రాహ్మణ్యం యెక్కడుంది. యెక్కడ చూచినా పిల్లల్ని మునలాళ్ళకి అమ్మకోడాలు బండాగరాభలే కదా?

హవ—కలికాలంగదా భాయీ? యెంత పెద్దా బ్రాహ్మలు మనకి భూజ్యులు.

హెడ్—అన్నా, యవరింతవాగు వారు జ్ఞానం, నీతిప్రధానం గాని, జాతిలో యే వుంది? వేమన్న యేవడన్నాడు?

మునస—యేవడన్నాడా నీతికి పోలీసోణ్ణి ఘనానికి సాతానోణ్ణి అడగమన్నాడు.

హెడ్—నా మాట! వెక్కిరించుడిగాని, నేను యెన్ని తాలూకాల్లో నాఖరీ చేశానో [illegible]

పెళ్ళిచేసికోవడమే ఉత్తమం అంటాను. మాగూపరెంటు పిల్లలతో వున్న రెండో పెళ్ళి దొరసాన్ని పెళ్ళాడి సుఖంగా వుండలేదా?

మానస—మావగారి అభిప్రాయం, పెళ్ళితోటూచ్చిన ఆవుమేలు కాదా అని? అందుకనే; ముసలిబాపనోడు యెధవగుంటని పెళ్ళాడితే, మీ నేస్తం కిరణ్‌పోణ్ణి ఆముసలాడి యెధవకూతుర్ని పెళ్లాడమని బోధసెయ్యరాదా?

హవ—మనకేల మావాడ? గవునర్‌మెంటూ, జేవుర్యూ, బ్రాహ్మలూ వారి నేరాలు వారివి. వాటితో మనకి పనిలేదు. మనధర్మ మనకుండాలి. (హెడ్‌తో) భాయీ! తెల్లానల్లా వొకటా?—తెల్లవాడికి క్రీస్తు వొక పద్ధతి పెట్టాడు. ముస్‌ల్‌మాన్‌కి పైగంబరు వొకపద్ధతి పెట్టాడు. నల్లవాడికి రాముడు వొకపద్ధతిపెట్టాడు. భగవంతుడు తెల్లవాడితో యేవన్నాడూ? వెధవని పెళ్ళాడు అన్నాడు. రాముడు తెనుగువాడితో యేవన్నాడూ? వెధవని పెళ్ళిచ్చొద్దన్నాడు. చెప్పన్న జేశాలూ చూశాను భాయీ పరిపరివిధాలు ఆచారాలు, వ్యవహారాలు వున్నాయి గాని నీతి ఒకటే, భగవంతుడొకడూ, అంతేటా వొక్కటే.

మానస—రాముడు యెధవముండల్ని కానిపనులు నేయమన్నాడూ? మన్లో మారు మనువులుండేవి కావా?

హవ—పిల్లా చిలుం భరాయించి, తే.

మానస—నామాలోడు మూలకి తీసికెళ్ళి పిల్లని ముద్దెట్టుకుంటున్నాడు.

యోగి—(చెయ్యివిడిపించుకొని సిగ్గుతో) ఏకాత ఉపదేశం చేస్తున్నాడు.

మానస—యేటో ఆవుప్పుదేశం? ఠనేంట వాయుయే గంగారమ్మనా?

దుకా—యేవిటి భాయీ, అనరాని మాట్లు అంటున్నారు. శ్రీమన యోగిని పరమ భక్తురాలు.

మానస—లెంపలోయించుకుంటాను. పిల్లా! ఆనామాలోడు నెప్పిన ఉప్పుదేశవేటో, నాచెవులో కొంచం నెప్పరాదా?

[యోగిని సారాగళాను హవల్దార్ యెడట వుంచును]

మానస—నామాలోడి వుప్పుదేశంతో పిల్లకి మతోయింది.

బైరాగి—హవల్దారుగారు అమృతం నేవించరా?

హవ—(చిరునవ్వు నవ్వి) తాక్కు సోజరువాడు చెడ్డాడు. తాగి సిపాయివాడు చెడ్డాడు, జ్ఞానికి జ్ఞానవతి, తాగుబోతుకు సారాయి.

మానస—పించను పుచ్చుకుంటివిగదా, యింకా సిపాయీనా నెయ్యాల్నుందా అల్లు

హవ — కుంపిణీ నమ్మక్ తిన్నతరవాత, ప్రాణం వున్నంతకాలం కుంపిణీ బావుటాకి కొలువు చెయ్యాలి. రేపు రుషియాతో యుద్ధం వొస్తే పింఛను ఫిరకా యావత్తూ బుజాన్ని తుపాకీ వెయ్యమా?

మునస — రుస్సానోడివోడ నీట్లో మునిగి నడుస్తాడిగదా, నువ్వు తుపాకుతో యవణ్ణి కొడతావు?

హవ — మొన్న గాక మొన్న యింగిరీజ్ రుషియాదేశానికి దండెత్తిపోయి, రుషియాని తన్ని తిగలలేదా? అప్పుడేవైందో, యిప్పుడూ అదే అవుతుంది. మారాణీ చల్లగా వుండాలి.

దుకా — సీవంరాణి ఆకాళీమాయి అవుతారం కాదా?

హవ — కాళీ, గీళీ జాంతేనై ఆరాముడి అవతారం.

దుకా — గురూ — హవల్దారుగారు ఆ త్తకీర్తనలు మాయింపుగా పాడతారు. (యోగి నీతో) తల్లీ, నాతంబూరా తెచ్చి భాయిగాడికి ఇయ్యి.

మునస — యీతూరి యీరేచ వుప్పదేశం చేస్తున్నాడు.

దుకా — గొప్పవాడన్నప్పుడు ఆస్యాలేటి భాయీ?

మునస — వున్నమాటాడితే ఆసన్లా? నాకెవడూ సెయడేం వుప్పదేశం? యీరేచ వుప్పదేశం గట్టిగా వికసించి, మరిసెయ్యొద్దు—

[యోగిని కష్టంమీద చెయ్యి వొదిలించుకొని తంబురా తెచ్చి యిచ్చును]

దుకా — అవన్నీ గ్యానరిహాస్యాలు బ్రహ్మానందవంటే యేటి? కడుపునిండా సారా; ముక్కునిండా పొగ; పక్కని పడుచుపిల్లా కదా?

మునస — ఘూనం యినండొస్సి—

హవ — పామరం! పామరం! రాముడు పరం కాళీ నెత్తిమీద పెట్టకపోతే కుంపిణీ సిపాయన్నవాడు యిక్కడికి వొచ్చునా?

హెడ్ — భాయి! నీకీర్తన శలవియ్యండి.

[హవల్దారు పాడును]

పింజర్మేరహాకర్ ఛుప్నైహస్నా
క్యారేబుల్బుల్ కహాఁసుల్కినునా ॥క్యారే॥
యెక్కడికి వెళతావు! యేమి చెప్పవు. బోలోపింజర్మే!

[వీరేశ శంఖం మనవాళ్ళయ్య తీసి పూరించును]

హవ — (పాటమాని తంబురా క్రిందబెట్టి) గద్దా!

హెడ్ — (శంఖం లాక్కొని) అగ్గిలో పడేస్తాను. యెందుకు తానిస్తావు భాయి.

దుకా—వొద్దంటే వినడు,

హెడ్—వినకపోతే దుకాణానికి రానియ్యకండి. అల్లరైతే మాకు మాటరాదా?

దుకా—పది కంకాలు దాచేశాను; మళ్ళీ మళ్ళీ తెస్తాడు. యేంజెయ్యను. బేరంగదా భాయీ?

మునస—దిట్టంగా పట్టెయి. తత్తఝ్ఞానంతల కెక్కాలి!

దుకా—(తంబురా తీసిపాడును)

నాగాదిగురా - నాకేంభ్రీ దిగరా
దిగుదిగు నాగన్న - దివ్యసుందర నాగ
ముదముతో రేపల్లె-ముద్దుల నాగ
ఊరికి ఉత్తరాన - ఊషలమఱ్ఱికింద
కోమపుట్టలోని కోడినాగన్నా-

[పాడుచుండగా రామప్పంతులు ప్రవేశించి యెదంగా నిలిచి యోగినికి సౌజ్ఞ చేయును. యోగిని రామప్పంతులితో మాటలాడి వచ్చి హెడ్ చెవిలో రహస్యం చెప్పును]

మునస—పిల్ల, హెడ్డుగారికి వుప్పదేశం సేసేస్తూంది. మునలోణ్ణనా—

యోగిని—(మునసబు చెవిదగ్గిర నోరుపెట్టి చెవి గిల్లును)

మున—పిల్లా! స్వాత్రోజ్ఞులైంది మనిసిబుద్ధాయుడికి యీపాటి వుప్పదేశం తగిలి—

(హెడ్డుకనిస్టీబు రామప్పంతులుదగ్గిరకువెళ్ళి మాడంగా యిద్దరూ మాటలాడుదురు)

హెడ్—కొత్తవారు యెవరూ లేరే! బావాజీగారు వుంటే మీకు భయవేఁవిఁటి?

రామ—కొత్తా, పాతా, ఆలోచించుకోలేదు కొంపమునిగింది మీసాయం కావాలి.

హెడ్—డబ్బేవైనా పేల్తుందా?

రామ—మీచాత్రైతే, పేల్తుంది.

హెడ్—యేమిటొచ్చిందో చెప్పు.

రామ—లుబ్ధావుధాన్లు పెళ్ళాడినగుంట మధురవాణి తాలూకుకంటె తీసుకుని యెక్కడికో పారిపోయింది.

హెడ్—యెందుకు పారిపోయిందో?

రామ—మీనాక్షి చావగొడితే పారిపోయింది. యెక్కడ వెదికినా కనపడలేదు. ముందు మీజవాన్లని తోడాయించండి.

హెడ్—యీరాత్రివేళ మాజవాన్లుమాత్రం పట్టుకోగలరా? పోలీసుజవానంటే పది కళ్ళూ, పదికాళ్ళూ వుంటాయనుకున్నావా యేవిఁటి?

రామ—చానిసిగ్గోసేరి; దాన్ని పట్టుకోవడం నాకెందుకు, నాకంటే నాకిప్పించెయ్యండి!

హెడ్—యేనిటి నీఘాటులూ, ఆకంటే పట్టుకు ఆపిల్ల పదాలీ ఆయిలపని చెపితివి, నేను కంటే దొలా యిప్పిస్తాను?

రామ—మూసలాణ్ణి అడిగితే, అది పట్టుకుపోయిపింటాడు; గాని నిజంగా వాడు పెట్టెలో దాచేశి యివ్వకుండా వున్నాడు.

హెడ్—నన్నేం చెయ్యమంటావు?

రామ—గానీ నేని మూసలాణ్ణి పెరిస్తే, నాకంటే నాకిచ్చేస్తాడు; మీ చెయ్యికూడా తడౌతుంది.

హెడ్—అలాగనా—గాని నువ్వన్నట్లు ఆపిల్లగానీ, కంటే పట్టుకుపరాది అయిపోయి వుంటే—

రామ—పోనీండి—దానిఖరీదు యిప్పించెయ్యండి.

హెడ్—వాడిస్తాడా?

రామ—మరి మీసాయం యెందుకు కోరాను?

హెడ్—ఇస్తాడని నాకు నమ్మకంలేదు. ఏనా చూస్తాను, కేసరియెత్తు యెత్తడానికి యిద్దరుముగ్గురు సాక్షులుండాలి?

రామ—మందిరంలో ఉన్నవాళ్ళో?

హెడ్—వీరేశం మనవాళ్ళయ్యా, మూడోకాలంలో వున్నారు. హవల్దారు ఆబద్ధం ఆడమంటే తంతాడు. మునసబుగారయితే యింకరాత్రివేళ అంతదూరం నడిచి రాలేడు, యిూ ఆడనూ పాడనూ రామందాను వొక్కడేగదా?

రామ—ఆబైరాగాడు పాత్యం పలకడేం?

హెడ్—వేషం వేసుకు యుష్టెత్తుకునే బైరాగాడనుకున్నావాయేవిటి? ఆయన గొప్ప సిద్ధుడు, నిలువెత్తు ధనంబొస్తే అబద్ధవాడ్డు.

రామ—సాక్ష్యం పలకావొద్దు. యేవీ వొద్దు. దగ్గిర నిలబడితే చాలును పిల్చుకురండి.

[కనిస్టీబు వెళ్ళి దుకాణదారునూ బైరాగినీ తీసుకువచ్చును.]

బైరాగి—సాక్ష్యం అంటే మావంటివాళ్ళే చెప్పాలి. యోగదృష్టివల్ల చూశావంటే. యెక్కడ జరిగినదీ యెప్పుడు జరిగినదీ కళ్ళకి కట్టినట్లు అప్పుడు కవపడుతుంది, గనక మేంకూడావస్తాం. యేవైనా దొరికితే హరిద్వారంలో మఠానికి పనికొస్తుంది.

రామ—జరిగినదాని ముండామోశిరి కొంచం కల్పనుంటే గాని కథ నడవదు. అంచేత హెడ్డుగారు నునేఁడితో చెప్పేకూటలు నిజంఅని మీరు శలవివ్వాలి.

బైరాగి—వెట్టి! వెట్టి! నిజవేవిటి, అబద్ధవేవిటి మేం సిద్ధులం ఆబద్ధంనిజం చేస్తాం. నిజం అబద్ధం చేస్తాం—లోకవే పెద్దఆబద్ధం. పదండి—(నిష్క్రమించును)

ఏవస్థలము: దేవాలయం గుమ్మం దగ్గర.

[హెడ్డుకనిస్టేబు, రామప్పంతులూ మాట్లాడుతూ వుండగా]

(మరివక కనిస్టేబు, బైరాగి, గుర్రాణదారు కొంచెం దూరంగా నిలుచుంటారు.)

హెడ్డు—నానాఖరి పోగొట్టుకుంటానా భాయీ?

రామ—కొంచం చెదిరిస్తే నాఖరీపోతుందా అన్నాను? పోలీసుడూటీ అంటే చెదిరించే గదా? మీరు అలా తప్పించుకుంటే నేనేం అనుకోను?

హెడ్డు—(చేతిలో నులుపుతున్న కాగితపుముక్కలు విసిరేసి) భాయీ, లుబ్ధావధాన్లు చంటిపిల్లడా? దుక్కిపుచ్చా చెదిరించడానికి—కూనీకేసని నాకేవైనా ఆశవుంటే, పోలీసువాణ్ణి. నేను వూరుకుంటానా? పట్టుకుంటే నాకు యెంతకారక్టు కాదు? ఈజవాన్ని యీచీకటి రాత్రిలో నూతిలో దింపానుకానా? కూనీ గీనీ అంటే యెవరైనా నవ్వుతారు. మీనాక్షీచేతికి చెరచి, ఆపిల్ల యిరుగింట్లోనోపారుగింట్లోనో పడుంది. మీయింట్లో నేఉండేమో మనలాడు ఆన్నట్లు?

రామ—దేవుడు తోడు మాయింటికి రాలేదు. యిరుగింటో, పొరుగింటో ఆని మీరు వూరుకుంటే యలాగ మీధైర్యవేమిటో నాకు బోధపడదు. వెతికించవయ్యా అంటే వెతికించారుకారు, ఆయిరుగింటివాళ్ళూ, పొరుగింటివాళ్ళూ, పిల్ల నిద్దర పోతూవుండగా కంటె చెపాయిస్తే నాగతేవిటి? కంటె యింటికి పట్టుకు వెళ్ళక పోతే మధురవాణి గుమ్మంలోంచి గెంటుతుంది—అనగా, గెంటుతుందని కాదు—యేడుస్తుంది, ప్రాణం తినేస్తుంది విన్నారా?

హెడ్డు—నాలనహా విన్నారా?

రామ—యేదో చెప్పండి మరి.

హెడ్డు—ఆకంటె యిచ్చించాకా, కడలకుండా లుబ్ధావధాన్లుఇంటిమీద కూర్చోండి.

రామ—యిదా సలహా? పీకమీదకూచున్నదాకా నాకేం పట్టింది? యింటికెళ్ళి సుఖంగా పడుకుంటాను.

హెడ్డు—మధురవాణి బాధపెడుతుందని కదూ?

రామ—ఆని మీరు కనికారం కాబోలు? రప్పుగాని వాడు కంటె యివ్వకపోతే, అవుధాన్లుమీద సివిల్ దావా పడేస్తాను. మీదగ్గిర కంటెమాట వొప్పుకున్నాడు గదా మిమ్మల్ని సాక్ష్యంవేస్తాను.

హెడ్డు—ఓహో యిదా వేసం? పోలీసు ఆఫీసర్ని నేను సాక్ష్యాలకీ సంపన్నాలకీ తిరిగితే నానాఖుకీ నిలుస్తుందా? కావలస్తే లంబ్ధావుధాన్లు కంటె అపహరించాడని నాడగ్గిర ఫిరియాదు చెయ్యండి. కేసుచేసి నాతిమి పూ చూపిస్తాను.

రామ—కంటెమాట మీడగ్గిర ఇతడు వొప్పుకున్నతరవాత, మీరు బోనెక్కి యలా అబద్ధం ఆడగల్రో చూస్తానుగదా.

హెడ్డు—పంతులూ, అక్కరమాలినలౌక్యాలు చెయ్యకు. వాడు కంటెమాట తనకేవీ౦ తెలియదన్నాడు. కావలిస్తే ఆమాట సాక్ష్యం పలుకుతాను.

రామ—యిదా మీరు చేసిన సాయం?

హెడ్డు—యెందుకు అక్కరచూలినఆందోళన పడతావయ్యా - లేపు నీకంటె నీఇంట్లో వుండకపోతే నన్ను అను.

రామ—మధురవాణితో యిప్పుడు యేం జెప్పను?

హెడ్డు—నన్నేం జేయమంటారు?

రామ—మళ్ళీ లుబ్ధావధాన్లు యింటికి రండి. యీమాట ఘనవిద్వదరం వెళ్ళి పీడిద్దాం.

హెడ్డు—రెడ్డొచ్చాడు, మొదలాడు అన్నట్ట. నిరర్థకంగా రాత్రల్లా నిద్దర్లేకుండా చంపావు-మరిసేను రాజాలను. నువ్వెళ్ళి వాడియింటిమీన కూచోనయ్యా, అని చెప్పానుకానా? నామాట విని ఆలాచెయ్యండి. అజేసలహా. పీసెరిగొట్టుముండా కొడుకు మానలుగురికీ నాలుగుమూళ్ళు పన్నెండు రాళ్ళు పారేశాడు. యివి పెగి లేటప్పటికి నాతలప్రాణం తోకకి వొచ్చింది. నావొంతు మూడూ మీకిచ్చేస్తాను.

రామ—కంటెపోయి ఏడున్నావుంటే, ఈచెడ్డ మూడు రూపాయలూ నాకెందుకూ?

హెడ్డు—మీకు అక్కర్లేకపోతే పోనియ్యండి. గురోజీగారికి యిద్దాం.

రామ—కొంచం చిల్లరఖుర్చుంది. యేం చెయ్యను, యిలా పారెయ్యండి. (పుచ్చుకొనును)

హెడ్డు—గురోజీ తమకో తులసీపళం.

బైరాగి—తృణం కణం యేవొచ్చినా మతానికే అర్పణం.

హెడ్డు—దుకాణదారుతోనూ, కనిస్టీబుతోనూ) మీకో మూడు, నీకో మూడూ (చేతులు దులిపి) సాధ్యమూడా-నాకు తిప్పలే మిగిలింది.

దుకా—(బైరాగిని పక్కకి పిలిచి) యావేళ చేన్నాపట్టణంనించి ఫస్టురకం బ్రాందీ వొచ్చింది. చిత్తగించి మరీ కాశీ వెళ్ళుదురుగాని.

హెడ్డు—గురోజీ రాం! రాం! పంతులూ, ముసలాణ్ణి వెళ్లి పట్టుకోండి. భాయీ, స్టేషనుకు పోవాలి. (జవానుతో) రావోయి కావయ్యా. (హెడ్డూ, జవానూ, ఒకవైపున్నూ, దుకాణదారూ, ప్రైవేటుగా మరివైపున్నూ వెళ్ళుదురు)

రామ—కంటె పోయింనంటే మూడురూపాయలూ చెతులో పెడతాడు! (విరసంగా నవ్వును.) వీడితాళం పడతాను. (హెడ్ పారేసిన కాగితపు ముక్కలు యేరి) యినస్పెక్టరుకి వొకటి, తాసిల్దారుకి వొకటి, ఆకాశరామన్న అర్జీలు పంపుతాను. వెధవమధువాణిదగ్గిరికి వెళ్లతాడేమో? నేను యింటికిపోతే అరుగుమీద పడుకోవాలిగాని ఆతిక్కలంజ తలుపుతియ్యను. లుబ్ధాపుభాన్లు యింటికి వెళ్ళితే వాడు కట్టుమ్మీకుంటాడు. యాడేవాలయంలో పరుందునా?—పురుగూ బుట్టా కరిస్తే—కరిస్తే—ఛీ! యీపానినుండని వొదలేస్తాను—ఆగుంట యూవైనట్టు? నాఆదృష్టంవల్ల యనళ్ళింట్లోనైనా దాగి రేపుగాని కళ్ళబడితే, కంటె పోకూ ఒకవేళ చస్తే?—చచ్చుడపు—నూతులోపడలేదు గవరయ్యా, కావయ్యకూడా గాలించారు—ఒకవేళ అది చెండోకెళ్ళిపిల్ల అయి, దాని ఆతండ్రి కానికేగా వొచ్చి బండీ యెక్కించుకు పొడాయించుకపోడేమో? అలా ఐతే కంటె కూడా పుడాయించడా?—మీనాక్షిని పట్టుపంచే కొంత ఆచోకే తెలుస్తుంది—అది కనపడ్డవేలాగ?—తలుపుతట్టితే ముసలాడే వొస్తాడేమో?—రోడ్డుదాటి లుబ్ధావభాన్లు యింటిగుమ్మంయదట నిలుచుని) అళ్ళెడపించేస్తూంది—మీనాక్షి దొరికితే యేవైనా ఫలహారం యిచ్చును—యవడు చెప్మా! దానిచెట్టుకింద చుట్ట కాలుస్తున్నాడూ? (నాలుగు అడుగులు ముందుకువెళ్ళి) ఆసిరీ, నువ్వా?

ఆసిరిగాడు—నానుబాబు (చుట్ట పారవైచును)

రామ—నిమ్మళంగా వున్నావురా?

ఆసిరి—యేట్నిమ్మళంబాబూ సానమ్మొచ్చింది-ఈయమ్మకాసి సూడ్డం మానేసీనారు. డబ్బిచ్చే దాతేడి బాబూ?

రామ—ఆసిరిఆడక్క—పోతే, ఆమ్మైనా పెడుతుందిరా?

ఆసిరి—ఆసానమ్మ మూసెడ్డమనిషి బాబూ.

రామ—యేవిటీ? యేవిటీ? చెప్పారే. చాలా రోజులైంది నీకు డబ్బిచ్చి-యింక యీరూపాయి పుచ్చుకో.

ఆసిరి—నూరు దండాలు బాబూ?

రామ—మధురవాణి మాట యేవిట్రా చెప్పబోయినావు?

ఆసిరి—మూసెద్దమనిషి బాబూ.

రామ — యవడెళ్ళాడ్రా దాంసగ్గిరికి? అసిరి — యవడెళ్ళాడ్రా?

అసిరి — యవడెళ్తే. యీపు పెట్లగొడతాది బాబూ.

రామ — చెడ్డమనిషన్నావు?

అసిరి — కాదా? మొన్న సోద్దుగారొస్తే యేసికూన్ని ఉసుగలిపింది కాదా?

రామ — నిజం చెప్పావు. సమీాద మనిష్యైనా కోప్పడదట్రా?

అసిరి — మాలాటోళ్ళమీద యెందుకు కోప్పడతాది? బాపనోళ్ళొస్తే తిడతాది.

రామ — నువ్వు యెప్పుడూ నిజవేఁ చెబుతావురా అసిరిగా.

అసిరి — సీ! అబద్దవాడితే బగమంతుడు ఒగ్గెసుంటాడా బాబూ?

రామ — మీాబంగత తోంజేస్తున్నాడ్రా?

అసిరి — తొంగున్నాడు బాబూ.

రామ — నీకు మరో రూపాయి యిస్తాను-మీానాక్షిని సావిట్లోకి పిలుస్తావురా?

అసిరి — నాకెక్కడాఁ, బాబూ? ఆయమ్మ అయ్యగదులో పక్కేసుకు తొంగున్నారు

రామ — నువ్వు చిటికేస్తే యక్కడున్నా లేచొస్తుంది. నే నెరగనట్రా.

అసిరి — తెండి బాబూ చూస్తాను. రామప్పంతులు రూపాయి యిచ్చును. (ఉభయులూ యింట్లో ప్రవేశింతురు.

౬-వ స్థలము: లుబ్ధావధానులు యింటినడవ.

[తలుపు జారవేసి యుండును.]

[మీానాక్షి ప్రమిదతో దీపం తెచ్చి గూటిలో వుంచును]

(రామప్పంతులు వొత్తి తగ్గించి, మీానాక్షిని ముద్దుబెట్టుకొనును.

మీానాక్షి — తోవ తప్పొచ్చారే?

రామ — బుద్ధితక్కువచేత, గడ్డితిని యిన్నాళ్ళూ తోవమరచాను.

మీానా — మధురవాణి యలా రానిచ్చింది?

రామ — మధురవాణి శిగ్గోశిరి, దాన్ని వొదిలేస్తాను. ఆకలి దహించుకు పోతూంది ఫలారం యేమైనా వుందీ?

మీానా — యేవుంది? — వొడపప్పూ, కొబ్బిరిముక్కా కావాలా?

రామ — యేదో ఒకటి తెస్తూ. (మీానాక్షి మూకుడుతో వడపప్పూ కొబ్బరిముక్కలు తెచ్చును. రామప్పంతులు తినుచుండును.)

మీానా — మధురవాణిని వొదిలేస్తారా?

రామ — [illegible] పోయింది.

మీ—కనిపించిందా ?
రామ—తెలిసింది.
మీ—ఎవరు చెప్పారు ?
రామ—అసిరిగాడు.
మీ—మా అసిరిగాడా ?
రామ—మీ అసిరిగాడే.

[అసిరిగాడు పీఠితలుపు కొంచెం తీసి తొంగిచూసి]

అసిరి—దెయ్యానికెట్టింది. తింతున్నావయ్యా ?
రామ—దెయ్యానికా పెట్టారు ?
మీ—(అసిరిగాడితో) వూరుకో వెధవా ?
రామ—నీకు న్యాయమేనా, దిగదుడుపుకూలు పెట్టడం ?

(పీఠంలోకివెళ్ళి వమనంచేసుకొనుటకు ప్రయత్నంచేసి తిరిగి ప్రవేశించి)

వమనమైందికాదు. యేం సాధనం ?
మీ—దిగదుడుపుకాదంటే నమ్మరుకదా ?
రామ—మాకళ్ళో తగలేశావు ?
మీ—దెయ్యం తిని సచ్చిందా, యేవిటి ?
రామ—ఆడవాళ్ళు చారుణం మనుషులు !
మీ—అసిరిగాడేం చెప్పాడు మధురవాణిమాట ?
అసిరిగాడు—(తిరిగి తొంగిచూచి) ఆపాదేసింపట్టుకపోమనా బాబు ?
రామ—పట్టుకపో.

[అసిరిగాడు పట్టుకపోవును]

మీ—వాడికి మీకంటె ధైర్యవుంది.
రామ—అపవిత్రం ముండాకొడుకు యేవైనా తింటాడు. బ్రాహ్మలం పవిత్రమైన వాళ్ళంగదా ?
మీ—పవిత్రం అంటే, మీదీ నాదే !
రామ—ఆదేం అలా అంటున్నావు ?
మీ—నేను వెధవముండనీ, మీరు సరసులున్నా, మనకంటే మరీ పవిత్రం అయిన వారు యవరుంటారు ?
రామ—ఆకళంకం తీసెయ్యడానికే యీవేళొచ్చాను.
మీ—యలా తీసేస్తారు ?
రామ—మనయిద్దరం పెళ్ళాడితే మరి అపవిత్రత యెక్కడుంటుంది ?

మీ—యేవిటట!

రామ—మనం పెళ్ళాడదాం?

మీ—నిజంగానా?

రామ—యేంవొట్టు వేసుకొమ్మన్నావు?

మీ—ఆదీపం ఆర్పెయ్యండీ.

రామ—యీకాగితం ముక్కలు చదివి మరీ ఆర్పేస్తాను. (కాగితం ముక్కలు జేబులోంచి తీసి చదివి) గాడిదకొడుకు తనబాకీ తాలూకు నోటి లాగి, నన్ను దగా చేశాడు; వీడితాళం పడతాను.

మీ—యవడు?

రామ—ఆది వేరేకథ.

మీ—అసిరిగాడు కనిస్టీబుమాట యేం జెప్పాడు?

రామ—మధురవాణి హెడ్డుమీద కుక్కని పుసిగలిపించని చెప్పాడు.

మీ—యెందుకూ?

రామ—నేను లేనప్పుడు వాడు యింట్లో చొరబడబోతేను.

మీ—అయ్యో తెలివా! అసిరిగా!

రామ—(ప్రవేశించి) యేటమ్మ?

మీ—వెధవా, నిజం చెప్పు, పంతులుయింట్లో లేనప్పుడల్లా కనిస్టీబు మధురవాణి లో ఉంటాడని నువ్వు నాతో చెప్పలేదూ?

అసిరి—(బుట్టగోకుకుంటూ) చెప్పినాను.

రామ—దొంగవెధవా! కుక్కని పుసిగలిపిందన్నావు?

అసిరి—జాబు – నాకరోడు నోరుమూసుకోవద్దా బాబు? సానమ్మడిగితే, మీమాట చెప్పుతాన బాబు?

మీ—వెధవా, నువు చెబితే నాకు భయవనుకున్నానా యేవిటి?

రామ—ఓరి అబద్ధపువెధవా యెవరితోనూ మామాట మాత్రం చెప్పకు. రూపాయి యిచ్చాను కానూ?

మీ—యెందుకిచ్చారూ, రూపాయి?

అసిరి—పిల్లలోణిగదా? (పైకి వెళ్ళును.)

రామ—దొంగముండ ద్రోహం చేస్తాందేం?

మీ—తెలుసునన్నారు?

రామ—యింతని యెరగను.

మీ—ఆడజి నీతితప్పినతరవాత అంతేవిటి? యింతేవిటి? తెగించినదానికి సగుడు మొకాలుబంటి అందులో సొంది భాయిబాగా వుండాలనుకోవడం మీదీ బుద్ధి తక్కువ.

రామ—బుద్ధితక్కువంటె బుద్ధితక్కువా! ముండని బుల్లి చితక్కొడితే చెయ్యాలని వుంది. దీనికేదయెంతసొమ్ము తగలెట్టానూ!

మీ—యెప్పుడు తోలేస్తారు?

రాము—యెప్పుడోనా? రేపే. లంజ యెంతపతివ్రతవేషం వేసిందీ!

మీ—మనవెప్పుడు వెళ్లిపోవడం?

రామ—యెక్కడికీ!

మీ—మతిపోతుందా యేవిటి? రాజమేంద్రం?

రామ—ఆవును. రేపు తోలేస్తానా? యెల్లుండి మనం వుడాయిద్దాం గాని నీసరుకులు తెచ్చుకుంటావా, ముసలాడికి వొదిలేస్తావా?

మీ—నాకున్నవల్లా నాసరుకులే. పొలా లొదిలేస్తాను? నారుకులపెట్టె తాళం మా నాన్నదగ్గిరుందిగదా యేవిటగతి.

రామ—నాప్రయోజకత్వం నీకేం తెలుసును? యిదుగో యీకొంగున ఉన్న యినుప ములికీతో నీచిత్తవొంచిన పెట్టెతాళం తీసేస్తాను. గాని నాకంటె యెక్కడుంది?

మీ—గుంటకి పెట్టిందా? రాత్రివేళ, నాబట్టలపెట్లో పెట్టేది.

రామ—నీపుణ్య వుంటుంది. ఆబట్టలపెట్టె ఓసూటు తీసిచూతూ. రేపు గానికంటె మధురవాణికిచ్చి నుండని, తెలిస్తాను.

మీ—అగుంట బట్టలపెట్టె తాళం పారేశిందిగా?

రామ—ములికీతో తీసేస్తాను.

మీ—నాసరుకులపెట్టె తాళంకూడా తీసేసి పెడతారూ?

రామ—అద్దే!

మీ—నన్ను పెళ్ళాడతానని ప్రమాణం చేశారుకారే?

రామ—దీపం ఆర్పేస్తే పెట్టెతియ్యడం యలాగ?

మీ—అగ్గిపుల్లవుంది.

రామ—అయితే యిదిగో, నిన్ను తప్పకుండా పెళ్ళాడతానం యీదీపం ఆర్పేస్తున్నాను.

[రామప్పంతులు దీపం ఆర్పి మీనాక్షిని కౌగిలించుకొని యెత్తును]

రామ—యిలా యెత్తుకు తీసుకుపోతాను రాపమహేంద్రవరం.

[లుబ్ధావధాన్లు చీకటిలో వచ్చి కఱ్ఱతో రామప్పంతులు కాళ్ళమీదకొట్టును. మీనాక్షి కింద పడును.]

లు—బందిపోటు గాడిదుకొడకా!

రామ—చచ్చాన్రా (వీధిలోకి కుంటుకుంటూ పోవును.)

లు—పో. ముండా నువ్వుకూడా నాయింట్లోంచి. (మీనాక్షిని పైకి తోసి తలుపు గడియ వేయును.)

రామ—అసిరిగా చంపేశాడ్రా—కాలెక్కడ విరిగిపోయిందిరా.

అసి—(నిమ్మళంగా) కయ్యానికెట్టింది తింతే యేపాతకవిబాబూ? (గట్టిగా) కానేళ యిల్లు జొరబడితే, బుగత తన్నాడా?

రామ—మీనాక్షితో నువ్వు యింట్లోకి వెళ్ళిపో.

మీ—మరి యింట్లో అడుగుపెట్టను. నాసరుకులు లేకపోతే పాయెను రండి రాజమేంద్రం పోదాం.

రామ—తలచినప్పుడేనా తాతకి పెళ్ళి?

మీ—మీయిష్టవొచ్చినప్పుడు పెళ్ళాడుదురుగాని, యింట్లోంచి లేవదీసుకొచ్చాడు గదా? యిహ నేను మీతో ఉండవలసినదాన్నే; పదండి.

రామ—వెఱ్ఱి కుదిరింది రోకలి తలకి చుట్టుకోమన్నాట్ట! బతిమాలుకుంటాను యిప్పటికి యింట్లోకి వెళ్ళిపో.

మీ—మరి యీజన్మంలో యీయింట్లో అడుగుపెట్టను.

రామ—అసిరిగా, మీనాక్షి వొక్కర్తా వుంటుంది. కాపాడి, బుగత తలుపు తియ్యగానే లోపలికి తీసికెళ్ళు. (పరిగెత్తును. మీనాక్షి వెంటబడును.)

[రామప్పంతులు యింటియెదట]

రామ—(తలుపుతట్టి) వేగిరం; వేగిరం తియ్యి.

మధురవాణి—(తలుపు అవతలనుంచి) యేవిఁటా తొందర?

రామ—ఆపచిట్టెడ వెంట తరుముతూంది.

మధు—చిట్టెడ కనపడగానే తలుపుతీస్తాను.

రామ—తలుపేసుకు, కూచుంటే నీకు కనపడ్డం యెలాగ? నువు తలుపు తీసేలోగా నన్ను కాలేస్తుంది.

మధు—నాకంటేది?

రామ—కంటె, కంటె, అని తపిస్తున్నావేవిఁటి? నిలబడ్డపాటున నూరు కంటెలు కురిపిస్తాను.

మధు—మీనూరుకుంటేలూ మీరు పురమాయిస్తే, నాకొక్కడికే నాకిచ్చి మీరీ ఇంట్లో అడుగుపెట్టండి.

రామ—లేపు పొగలుగాని కంటె యివ్వనన్నాడు బ్రహ్మాదులన్నా?

మధు—లేకే యింట్లోకొత్తురుగాని, మించిపోయిందేవీ లేదు.

రామ—యింతట్లో చిట్టెడ మీదపడిలే.

మధు—నకేళా? ఆకేళా?

రామ—పిల్లికి చెలగాటం. ఎలుకక్కి ప్రాణపోకటా!

[మీనాక్షి ప్రవేశించి, రామప్పంతులు చెక్కి పట్టుకొనును]

మీనా—దీపం ఆర్పి ప్రమాణంచేశావు-తప్పితే తల పగిలిపోతుంది.

రామ—పో మండా!

మీ—మీకాగల పెళ్లాన్నిదా యెక్కడికి పోతాను?

మధు—కాగల పెళ్ళాలేటి?

మీ—నిన్ను వొదిలేసి, రాజుహేంద్రం తీసుకుపోయి పెళ్ళాడతా ననన్నాడు దీప మార్పి ప్రమాణం చేశాడు - మరెలా తప్పుతాడు?

మధు—యీవిడేనా ఆమచిట్టెడ?

రామ—మండా, నాచెయ్యిదిబె.య్యినిన్ను నే పెళ్ళాడతానన్నానేని కలగన్నావా యేవిటి? (మీనాక్షిని విడిపించుకొనగా మీనాక్షి కిందపడును.)

మధు—ఆడదానిమీదా చెయిజేసుకుంటారు? యేమి పౌరుషం! అబద్ధమాడకు అన్న మాటు నిలబెట్టుకోండి. కులం తక్కువా? రూపం తక్కువా? ఆమె బ్రతుకు భ్రష్టు చెయ్యనే చేశారు, పెళ్లాడి తప్పు దిద్దుకోండి. ఆవిణ్ణి పెళ్ళాడి వొస్తేనే నేను తలుపు తీస్తాను;

మీ—పంతులు నన్ను కాగలించుకుని యెత్తుకుంటే మానాన్నచూసి, తన్ని, యిద్దర్నీ యింట్లోంచి తగిలేశాడు. నువ్వు హెడ్ కనిస్టీబుతో పోతున్నావు. నిన్నొదిలేసి నన్ను పెళ్ళాడతానని వొట్టేసుకున్నాడు. నన్ను లేవదీసుకొచ్చి, నన్ను పెళ్ళాడక తప్పుతుందా యేమిటి?

మధు—అవశ్యం పెళ్ళాడవలసిందే-పెళ్ళాడకపోతే నువ్వుమాత్రం వూరుకుంటావూ? దావా తెస్తావు - పంతులుగారికి దావాలంటే సరదాసే.

రామ—మధురవాణీ - నీకు మతిపోతూంది - మాయింటికి నువ్వా యజమానివి? తలుపు తియ్యి.

మధు—నిలవబడి కర్పూరం వెలిగించి మంగళహారతి పళ్ళెం తెస్తాను. (తలుపుదగ్గిర నుంచి లోనికి వెళ్ళును)

రాను—(తలుపుసందులోనుంచి చూసి, తరవాత మీనాక్షిని ముద్దెట్టుకుని) యెంతపని చేశావూ! దాంతో చెప్పేశావు! ధైర్యంగా లేచిపోయి పెళ్ళి చేసుకోవాలి గాని ఆల్లరిచేసుకుంటే యలాగ?

మీ—యెప్పుడైనా ఆంటరికీ తెలిసేగదా?

రామ—నామాట విని యిప్పుడు యింటికి వెళ్ళిపో.

మీ—యిహ మాయింటికి వెళ్ళను. యిదే మాయిల్లు; మధురవాణి తలుపు తీస్తుంది; లోపలికి వెళ్ళదాం.

రామ—అయితే యిక్కడ వుండు యిప్పుడే వొస్తాను. (కొన్ని అడుగులు వీధంట నడచి, నిలచి, నిజంగా మంగళహారతి తెస్తుంది కాబోలు పెంకెలంజ? అది తలుపు తియ్యకపోయినా, మీనాక్షి నన్ను వెతకడానికి బయల్దేరుతుంది.) తెల్లవార వచ్చింది - చెరువుగ్గట్టుపోయి కాలకృత్యాలు తీర్చుకుని ఆపైచర్య ఆలోచిద్దాం. రెండ్రోజులు పైకి వుడాయించానంటే, మళ్ళీ వొచ్చేసరికి కొంతఅల్లరి సద్దుకుంటుంది. తలుపుతీసినట్టు కానరాదు యవడిల్లు? యవర్తె యిది నన్ను అడ్డడానికి? ఆశ్చర్యం! (కొంతదూరంగా వీధిలో నిలబడి, చూసరిపీఠంతో శిష్యుడు చితార మీటి పాడును.)

చరణం. "యిల్లు యిల్లనియేవు। యిల్లు నాదనియేవు।
నీయిల్లు యెక్కడే చిలుకా?

రామ—యిది నాయిల్లు కాచా?"

శిష్యుడు—"ఊరికి ఉత్తరాన । సమాధిపురములో । కట్టెయిల్లున్నదే చిలుకా॥"

రామ—వొల్లకాట్లోనా?

శిష్యుడు—పల్లవి. యెన్నాళ్ళు బ్రతికినా । యేమి సామ్రాజ్యమే।
కొన్నాళ్ళకో రామచిలుకా?"

అనుపల్లవి. "మన్నాళ్ళ బతుకునకు । మురిసేవు త్రుళ్ళేవు!
ముందుగతి కానవే చిలుకా?"

రామ—యేవిటీ ఆపశకునం పాటా!

శిష్యుడు—"కట్టలే చుట్టాలు । కట్టెలే బంధువులు ।
కన్నతల్లెవ్వరే చిలుకా?"

రామ—చుట్టాలా? వొక్క ఆప్పవుతుంది, అది యెప్పుడూ నాగుప్పంలో అడుగు బెట్టలేదు. యిప్పుడు యింటికి యజమానియెవరూ? తలుపతల సానిలంజా! తలు

పెద్దల సంసారి వెధవలంజానా; యిద్దరూ కలిసి యిల్లు చేరకుండా నన్ను తగు ల్తున్నారు.

శిష్యుడు—"నిన్ను మోసేసు వలగుచు ; వెంబడిని పడకుండ!"

రామ—వెత్తిముండా పాటా! పోదాం, (గబగబ రొండు మూడడుగులు నడచి, నిలుచుని) యీతోవనే వొస్తున్నాడు కాబోలు— ఆమనో పాట వినబడుతూంది?

పాట "నువ్వు కాలిపోయెదాక !
కావలుందురుగాని !
కడకు తోలగొత్తురు !
వెంట నెవరూ రారు చిలుకా ॥

రామ—వెత్తిముండాపాటా!

శిష్యుడు—పంతులుగారూ! యెక్కడున్నారు?

రామ—ఆరుగుము లేకపోతే పట్టుకుంటాను. (పరుగెత్తును.)

విశ్వస్వారాజ్యం

(వేదాంతకవిగారి సాంఘిక నాటకము)

ఇది సమస్త ధాత్రీచక్రానికి సంబంధించిన కష్టసుఖాలను చూపిస్తుంది. మతాలన్నీ యెట్లా తలయెత్తి ప్రజాసంఘాల్ని యేలాదిరిగా తయారుచేస్తున్నవో విప్పి చెబుతుంది. జ్ఞానంగల మానవులంతా ఎంచేత కొట్టుకు చస్తున్నారో నిర్మోహమాటంగా నిక్కచ్చిగా నిజాన్ని చూపిస్తుంది. తుట్టతుదకు విశ్వమానవకోటికి స్వారాజ్యసింహాసనము వేస్తుంది.

వెల రు 1—8—0

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.

కన్యాశుల్కము — షష్ఠాంకము

౧-వ స్థలము : రామచంద్రపురం అగ్రహారం.

[చెఱువుగట్టున వున్న తోటలోనికి పెళ్ళివారి బళ్ళువచ్చును. గట్టుమీద ఒక వైపు అగ్నిహోత్రావధాన్లు, రెండవవైపు బళ్ళు తోమికొనుచు రామప్పంతులును.]

అగ్ని—బళ్ళుదింపండి. బళ్ళు దించండి. సాయేబూ యేనుక్కి— కావలసినంత రొడ్డ. చెఱువు స్నానానికి బహుబాగావుంది. యెవరయా చెఱువుగట్టుమీద?

రామప్పంతులు...(తనలో) అరే! మరచితిని. యీవేళకేదా పెళ్ళివారు రావలసిన రోజు? (వైకి) నా పేరు రామప్పంతులంటారు.

అగ్ని—లుబ్ధావధాన్లుగారు మిమ్మల్ని పంపించారా యేమిషి?

రాము—యెందుకండి?

అగ్ని—మేవొచ్చేస్తున్నామని యెదురుగా యవర్నీ పంపలేదా? నాపేరు అగ్నిహోత్రావధాన్లు అంటారు.

రాము—మీరేనా అగ్నిహోత్రావధాన్లుగారు యేం వచ్చారేవిటి?

అగ్ని—పెళ్ళిమాట మీకు తెలియదా యేమిషి?

రాము—పెళ్ళెవరికండి?

అగ్ని—మీదివూరుకాదా? యేమిషండి? మాపిల్లని లుబ్ధావధాన్లుగారి కిస్తావుట.

రాము—లుబ్ధావధాన్లుగారికి పెళ్లైపోయిందే?

అగ్ని—తెమరు హాస్యాలాడుతున్నారు — హాస్యాలకేం గాని, ప్రయత్నాలు యలా జరుగుతున్నాయి యేమిషండి?

రాము—మీరే హాస్యాలాడుతున్నట్టుంది. పెళ్ళిఅయి పదిరోజులైంది. లుబ్ధావధాన్లుగారి సంబంధం అక్కర్లేదని మీరు రాశారట. అందుపైని యవడో గుంటూరునుంచి వొచ్చిన ఓశాస్త్రుల్లు కొమార్తెని పన్నెండు వొందలిచ్చి పెళ్ళాడాడు.

అగ్ని—అన్నగారూ — హాస్యం ఆడుతున్నారు. న్యాయం కాదు, మనకి బావగారి వరసా యేమిషండి?

రాము—యేమిటి మీమాటలూ? నేను యెన్నడూ అబద్ధవాడి యెరగను. నామాట నమ్మకి పోవడం ధర్మవేనా?

అగ్ని—ప్రమాణం చెయ్యండి.

రాము—గాయత్రీసాక్షి.

అగ్ని—అయ్యో! అయ్యో! యేవీఁదురంతం! రండీ, వెళ్ళి గాడిదకొడుకు యెవిఁ కలు విరగ్గొడతాను.

రామ—నేను రానండి. ఆగుంటూరు సంబంధం చెయ్యవొద్దన్నానని నాతో మాట్లాడడం మానేశాడు. మీరు వెళ్ళండి. — మీరు తిరిగీ వొచ్చిందాకా యిక్కడే కూచుంటాను.

అగ్ని—ఆ గాడిదకొడుకు యింటికి నాకు తోవ తెలియుదే?

శిష్యుడు—(చెరువుగట్టు యెక్కుతూ పాడును)

"తా నెవ్వరో తనవా రెవ్వరో?—చూయజీవికి తనువుకు తగులాటగాకా!"

[రామప్పంతులు నిలబడి భక్తుడు కనుపర్చును.]

అగ్ని—యేవిఁ అలా చూస్తున్నారు?

రామ—శివాన్ని మోసుకపోదేపాట!

శిష్యుడు—"దినమూ, మరణమని తెలియుడీ"

రామ—(శిష్యునితో) వూరుకో (అగ్నిహోత్రావధాన్లుతో) అన్నా ఓకాని వుండా?

శిష్యుడు—మిమ్మల్ని తీసుకురమ్మంది.

రామ—వచ్చానే—వొస్తుందా యేవిఁటి?

శిష్య—కంటె పోతే పోయింది, రమ్మంది.

రామ—బతికాను.

అగ్ని—చావడం యెందుకు; బతకడం యెందుకు?

రామ—అది వేరేకథ.

శిష్యుడు—చిట్టిపులి పిల్లని తండ్రొచ్చి వంటకి తీసుకుపోయినాడట.

అగ్ని—యావూళ్ళోకి పుల్లాస్తాయా యేవిఁటి?

రామ—విరగడైపోయింది (శిష్యునితో) యింద రూపాయి (శిష్యుడు తీసుకుని) చానుణ్ణి బాబూ!

(పాడును) "చిత్తా స్వాతివాన, జోడించి కురియగ"

అగ్ని—యేవిఁటీ వెధవపాట? వూరుకుంటావా వూరుకోవా? నీకు రూపాయి చాలదురా గుంటకక్కగట్టా?

శిష్యుడు—తమరు దయచెయ్యరా బాబూ?

అగ్ని—నేనివ్వను—అన్నా, తోవ యవరు చూపిస్తారు.

రామ—(శిష్యుడితో) నీకు లుబ్ధావధాన్లు యిల్లు తెలుసునూ.

శిష్యుడు—తెలుసును—తండ్రీ.

రామ—అవుధాన్లుగారు ఓ కానిడబ్బిస్తారు. ఇల్లు చూపించు.

శిష్యుడు—ముందిస్తే గాని చూపించను.

అగ్ని—యిందా - యేడు.

[శిష్యుడు ముందూ, అగ్నిహోత్రావధాన్లు వెనకా వాగ్, శకునులు వెళ్లిన తరవాత శిష్యుడు పాడును]

శిష్యుడు—"ఏలాలకా యేల నీయలుకా?"

అగ్ని—మూలకేదంటే శ్రీశార్ధం?

శిష్యు—యలక్కాము పిల్లి

(పాడును) "పిల్లన్న లెయి శుక్రవారంగనూ । యుబక లేనూగట్టి నున్నంగనూ"

అగ్ని—యేవిటటే?

శిష్యు—"మేకపిల్లలెండు మేళాంగట్టుపని । మేరంగితీర్థాని కెళ్ళంగనూ॥"

అగ్ని—యేవిటటే నీశ్రీశార్ధంపాట!

శిష్యు—తొండాయనేస్తాడు, దొనిగఅబట్టుకుని । తోటమల్లీ పువ్వు లేరంగనూ!!

అగ్ని—పాడావంటే తంతాను.

శిష్యు—అయితే నీపు మరి యిల్లు చూపించను.

అగ్ని—పాడగట్టా - (కొట్టబోవును)

శిష్యు—(తప్పించుకు పారిపోతూ) "గట్టుకిందా నున్న । పందాయనేస్తాడు - మరి గబుకూ । మరిగబుకూ॥"

(నిష్క్రమించును.)

అగ్ని—వీడిశ్రీశార్ధం చెట్టుకింద బెట్టా । తోన యిటా? అటా?

(తెర దించవలెను)

౨-వ స్థలము: చెఱువుగట్టు తోట.

[అగ్నిహోత్రావధాన్లు, రామప్పంతులు, వెంకమ్మ, యితరులూ]

అగ్ని—గాడిదెకొడుకుని మాచెడ్డదెబ్బలు కొట్టేశాను. వీనుగులూ, గుత్తాలూ, వీడిశ్రీశార్ధంమీదికి! తోవఖర్చయినా వొక గమ్మిడీ ఇయ్యడమ.

వెంకమ్మ—మనప్రాయుబ్బం నేనొచ్చిన నోవుడు ఇలాఉండగా, మరోలా యలా అవుతుంది? యీసమ్మంధం వొద్దని పోరితే వినారూ? నేను భయపడుతూనే ఉన్నాను. బయలుదేరేటప్పుడు పిల్లి యెదురుగుండా వొచ్చింది.

అగ్ని—పింజారీ! వూరుకో - ఆడముండలకేం తెలుసును? అన్నగారూ, క్రిమినల్ కేసు తనడానికి అవకాశంఉంటుందా? మాదగ్గిర అయ్యవారుఒకాయనఉన్నారు. ఆయనకి లాబోగట్టా మాబాగా తెలుసును. ఆయన్నికూడా సలహాచేదాం.

రామ—కోర్టువ్యవహారాల్లో ఆరితేరిన మీకు ఒకడు సలహా యివ్వాలండీ? స్వజ్ఞాతి గనక సాక్ష్యం గిక్ష్యం తేవడానికి నేను సాయంచేస్తున్నానుగానీ, అయ్యవార్లూ గియ్యవార్లూ మీకూ నాకూ సలహాచెప్పేపాటివాళ్ళా? గుంటకక్కకట్లు రెండు ఇంగిలీషుముక్కలు చదువుకున్నారు గనక ముక్కస్య ముక్కార్థః అని తర్జుమాలు మట్టుకు చేస్తారు; గాని యేదయినా యెత్తు యెత్తావంటే, తమలాంటియోధులు యెత్తాలి. నాలాంటి నియ్యోగపాడు నడిపించాలి. క్రిమినలుకి అవకాశం ఉందా అని అడుగుతారేవిటి? మీకు తెలియదా యేవిటి! ఒట్టుపైని సులభసాధ్యంగా మూడునాలుగువేలు డామేజీకూడా సివిల్లో లాగేస్తారు.

అగ్ని—అదే, నా ఆలోచన.

రామ—తీరిపోయె; మళ్ళీ సలహా యేవుంది. వెంటనే వెళ్ళి ముక్క తగిలించేదాం. ఖర్చులికి సొమ్ముపట్టుకుని బయలుదేరండి.

అగ్ని—నాదగ్గిర దమ్మిడీలేదు; యేమిసాధనం? యీ గాడిదకొడుకు రూపాయ లిస్తాడని నమ్మి, నేనేమీ తేలేదు.

రామ—ఇంటికి వెళ్ళి లెక్కపట్టుకు వొచ్చేటప్పటికి పుణ్యకాలం మించిపోతుంది. "శుభస్య శీఘ్రం" అన్నాడు, మీ ఆలోచనేవిటి?

అగ్ని—ఇదేదో అయితేనేగాని ఇంటిమొహం చూసేదిలేదు. మా అమ్మి సరుకేదైనా యీవూళ్ళో తాకట్టు పెడదాం.

రామ—అయితే పట్టుకురండి, పోలిసెట్టిదగ్గిర తాకట్టు పెడదాం; పోలిసెట్టిని మనం కొంచం మంచిచేసుకోవటం అవశ్యకం. మీరు లుబ్ధావధాన్లుని కొట్టినప్పుడు పోలిసెట్టి ఉన్నాడుగనక, లుబ్ధావధాన్లు మీమీద ఛార్జీచేసినప్పుడు, పోలిసెట్టిని తప్పకుండా సాక్ష్యం వేస్తాడు. సెట్టిని మనం విడతియ్యడం జరూరు. యేవంటారు?

అగ్ని—మీసలహా మంచిగా ఉంది. నాకూ అదే భయవేస్తూంది.

రామ—చూశారా, ప్రతివాడికీ సలహా చెప్పడం చాతౌతుందండీ? అందులో యీ యింగిలీషు చదువుకున్న అయ్యవార్లని సలహా అడిగితే, కేసులే తేవొద్దంటారు. దొంగసాక్ష్యాలు తేవొద్దంటారు. వాళ్ళసొమ్మేంపోయింది? యేవాలకూడా లేక పోతే కేసులు గెలవడం యలా?

అగ్ని—మా అయ్యవారుమట్టుకు మంచిబుద్ధిమంతుడూ తెలివైనవాడూ నండి. కోర్టు వ్యవహారాలలో అతనికి తెలియనిసంగతి లేదండి. అంత బుద్ధిమంతుణ్ణి నేను యెక్కడా చూడలేదు. ఆయన్ని చూస్తే మీరలాగే అంటారు.

రామ—యెంతబుద్ధిమంతుడైనా మీకో మాకు సలహా చెప్పేవాడున్నాడండీ? చెవులో

మరోమాట—మీఆయ్యవారు గిరీశంగాడు కాడండీ? వాడు లుబ్ధావధాన్లు పింతల్లి కొడుకుగదా? మీకావాడు, యీకేసుల్లో సర్దైన సలహా చెబుతాడు?

అగ్ని—అవునండోయి!

రామ—నెయ్యోగపాణ్ణి—నామాట క్రొంచం భాతకీచెయ్యండి. గనక, ఆఅయ్యవార్ని తోడిచ్చి పిల్లల్ని యింటికి పంపించెయ్యండి. యెకాయెకిని మనం తక్షణం వెళ్ళిపోయి లుబ్ధావధాన్లుకన్న ముందు కుక్క—తగిలించెయ్యాలి, దేవుడో ఓకబురు వేగిరం పట్టుకురండి.

అగ్ని—యేడీ, అమ్మిని యిలా పిలవు.

వెంకమ్మ—అమ్మేం చెప్మా? బద్ధకించి బండిలో పడుకుందికాబోలు. పిలువమ్మా.

అగ్ని—మనకి డామేజీ దిట్టంగా వొస్తుందా?

రామ—వొస్తుందంటే అలాగి యిలా గాగా?

ఓకడు—ఆమ్మన్న గారిబండి.యెక్కడా కనపడదు; బండీ వెనకనడిపోయిందికాబోలు

వెంకమ్మ—అడుగో అబ్బిఉన్నాడు? వీడెలా వొచ్చాడు? అబ్బీ నువ్వు అక్కయ్య బండిలో కూచోలేదురా?

వెంకటేశం—లేదు. నేను యేనుగెక్కేను.

అగ్ని—దొంగగాడిదకొడకా అయ్యవారేడా?

వెంకటేశం—యెక్కడా కనపడ్డు—

అగ్ని—గుఱ్ఱంవొచ్చిందా? గుఱ్ఱపాడేడీ?

వెంకటేశం—గుఱ్ఱపాడు చెప్పాడు—

అగ్ని—యేమిటా, వెధవా, చెప్పాడూ?

వెంకటేశం—మూట్టరూ—రాత్రి—

అగ్ని—నోటంట మాట వెళ్ళదేం?

వెంకటేశం—గుఱ్ఱం దిగి—బండియెక్కాట్ట.

వెంకమ్మ—అయ్యో దాన్ని లేవదీసుకు పోలేదుగదా?

దగ్గిరున్నవారు—ఆఁ! ఆఁ!

వెంకమ్మ—కొంప ములిగిపోయింది. మహేవిటి!

[చతికిల బడును]

అగ్ని—(కోపముచేత వణకుచు) ఆయ్యవారు పక్కీరుకుండని లేవతీసుకు పోయాడూ? నగళ్ళపెట్టె? నాతోర్టుకాగితాలూ!

వెంకటేశం—ఆక్కయ్యపెట్లో నాపుస్తకాలు కూడా పెట్టాను.

అగ్ని—దొంగగాడిదెకొడకా! నువ్వే వాణ్ణి యింట్లో పెట్టావు. రవంత ఆచోకీ తెలిసిందికాదు దొంగవెధవని చంపేసిపోదును. గాడిదెకొడుకును అమాంతంగా పాతిపెట్టేదును.

రామ—(దగ్గిరకు వచ్చి) అయ్యవారు మహాదొడ్డవాడని చెప్పాచే? యేమి యెత్తుకుపోయినాడేమిటండి?

అగ్ని—యెవిఁయెత్తుకపోయినాడా? నీశ్శాద్ధం యెత్తుకపోయినాడు. పక్కీరుముండని యెత్తుకుపోయినాడు, యీ గాడిదెకొడుకు యింగిలీషు చదువు కొంప ముంచింది.

(వెంకటేశం జుత్తుపట్టుకుని కొట్టబోవుచుఁడగా తెర దించవలెను)

3-వ స్థలము : విశాఖపట్టణములో మధురవాణి బస యెదటివీధి.

[రామప్పంతులు, అగ్నిహోత్రావధాన్లు ప్రవేశింతురు]

అగ్ని—మనం పోలిశెట్టిదగ్గిర బదులెత్తిచ్చిన రూపాయలన్నీ అయిపోయినాయి. యెప్పటికీ ఖర్చులు ఖర్చులే అంచారు; నాదగ్గిర వకచమ్మిడీలేదు.

రామ—ఖర్చుకాందీ కార్యాలవుతాయటయ్యా? మీకడియం యెక్కడైనా తాకట్టు పెట్టండి.

అగ్ని—యీవూళ్ళో మనది యెరిగినవాళ్ళెవరున్నారు?

రామ—రండి మధురవాణిదగ్గర తాకట్టుపెడదాం.

అగ్ని—చేసేవి మాఖుస్సానాలూ, దూరేవి దొమ్మరికొంపలూ అని, జటాంతస్వాధ్యాయిని నన్ను ముండలిళ్ళకి తీసుకువెళ్తావషయ్యా?

రామ—మరి యేకొంపలూ తిరక్కపోతే కేనులు గెలవడం యెలాగ? అది అందరు ముండల్లాంటిది అనుకున్నాకా యేమిటి? సంసారివంటిది. ఐనా మీకు రావడం ఇష్టం లేకపోతే నాచేతి కివ్వండి. నేనే తాకట్టుపెట్టి సొమ్ము తీసుకొస్తాను.

అగ్ని—అలాకాదు; నేను కూడా వస్తాను.

రామ—యేదీ కడియం ఇలాగివ్వండి.

అగ్ని—యిది మాతాతగార్నాటిది. ఇది యివ్వడమంటే నాకేమీ యిష్టం లేకుండావుంది. డబ్బు వూరికే ఖర్చుపెట్టించేస్తున్నాక; మీరు కదిర్చిన వకీలు తగినవాడు కాడష; యింగ్లీషూరాదు ఏమీరాదూ.

రామ—అయ్యాంటిచెయ్యి యీజిల్లాలో లేదు. ఆచూన్ని చూస్తే డిప్టీకలెక్టరుగారికి ప్రాణం. ఇంతకీ మీరేదో పట్టుదల మనుష్యులనుకున్నాను గాని; మొదటున్న వుత్సాహం మీకు యిప్పుడు లేదు. మీకు డబ్బు ఖర్చుపెట్టడం యిష్టం లేకపోతే మాసేపాయెను. "యావత్తేయం, తావద్వాఖ్యానం" అన్నాడు. మరి నాకు శలవిప్పించెయ్యండి.

అగ్ని — (ఆలోచించి) అయితే తాకట్టుపెట్టండి. (అని నిమ్మళముగా కడియము తీసి యిచ్చును.)

రామ — (తనచేత నొక్కించుచు) యీకేసుల్లో యిలాగా శ్రమపడు చున్నానుకదా? నాకొక దమ్మిడీ అయినా యిచ్చారుకారుగదా?

అగ్ని — అయితే నాకడియం వుడాయిస్తావా యేమిటి?

రామ — నేను మీకు యెలాంటి వకీల్ని కుదిర్చాను! ఆయన మీవిషయమై యెంత శ్రమపడుతున్నాడు! ఇదుగో ఆయన వస్తున్నాడు.

[నాయడు ప్రవేశించును]

రామ — (తనలో) యేమిటి చెప్మా వీడు మధురవాణిబస పెరటిదొడ్డివేపునుంచి వస్తున్నాడు? వీడుకూడా మధురవాణిని మరిగాడాయేమిటి? వీణ్ణి యీ కేసులోనుంచి తప్పించెయ్యాలి.

నాయుడు — యేమండి రామప్పంతులుగారూ మిగతాఫీజు యిప్పించారుకారుగదా?

అగ్ని — మీరు రాసిన డిఫెన్సు బాగుండలేదని భుక్తగారన్నారట.

నాయుడు — ఎవడా అన్నవాడు? గుడ్డుపీకించేస్తాను. రామప్పంతులుగారూ చూశారండీ — డిఫెన్సు యెంత జాగ్రతగా తయార్ చేశానో. నాదగ్గిర హైకోర్టుకూడా క్లయింట్లు రాసుకువెళ్ళిపోతారు. యీకాస్త కేసనగా యేపాటిది? నే చెప్పినట్టల్లా పార్టీ నడిపిస్తే నేపట్టినకేసు పోవడమన్నమాట యెన్నడూ లేదు. యీడిఫెన్సు చిత్తగించండి. (చంకలోని హమాల్ పెట్టె తీసి విప్పి అందులో ఒక కాగితము తీసి చదువును.)

"ఫిర్యాది చెప్పిన సంగతులు యావత్తూ అబద్ధంకాని యెంతమాత్రం నిజంకావు" చూశారా ఆవక్కమాటతోటె ఫిర్యాదీవాదం అంతా పడిపోతుంది. "ఫిర్యాదీ నామీద గిట్టక దురుద్దేశంతో కూహకంచేసి కేసు తెచ్చినాడు కాని యిందులో యెంతమాత్రం నిజం లేదు."

రామ — డిఫెన్సుమాటకేమండిగాని అవధాన్లుగారు పైసాలేదంటున్నారు.

నాయు — పైసా లేకపోతే పనెలా జరుగుతుంది?

రామ — ఒకసంగతి మనవిచేస్తాను యిలారండి. (రామప్పంతులు, నాయుడు వేరుగా మాటలాడుదురు.)

రామ — నాయుడుగారూ మీపక్తీ యీయనకేమీ సమాధానం లేదు. నేనెంత చెప్పినా వినక భీమారావుపంతులుగారికి వకాల్తీ యిచ్చాడు. మీకు యింగ్లీష్ రాదనీ, లా రాదనీ, యెవడో దుర్బోధ చేశాడు.

నాయడు—స్మాలెట్ దొరగార్ని మెప్పించిన ముండాకొడుకుని నాకు లా రాకపోతే యీసుంటవెధవలకుటోయ్ లాపస్తుంది, పాపం పేసని రెండు యింగ్లీషు ముక్కలు మాట్లాడడంతోటే సరా ఏమిటి? అందులో ప్రమడిష్టకలక్టరుగారికి ఇంగిలీషు వకీలంటే కోపం. అందులో బ్రాహ్మడంటే మరీని. ఆమాట ఆలాచరికి బోధపర్చండి.

రామ—మరి కార్యం లేదండి. నేయెంతో దూరం చెప్పాను; తిక్కముండాకొడుకు వినాడు కాదు.

నాయడు—అయితే నన్నిలాగు అమర్యాద చేస్తారూ? యీ బ్రాహ్మడి యోగ్యత యిప్పుడే కలక్టరుగారిబసకు వెళ్ళి మనవిచేస్తాను.

(తెర దించవలెను)

ర-వ స్థలము : లుబ్ధావధాన్లు బస.

లుబ్ధావధాన్లు—(ప్రవేశించి) ఏమి గుర్రాన్ని వచ్చింది! నాఆస్తి దురదృష్టవంతుడు లోకంలో యవడూ లేడు. ఏదన్నాడీకి కాగానే కాశికి బయల్దేరిపోవలిసింది. బుద్ధితక్కువపని చేశాను. ఇలా రాశివుండగా యెలా తప్పుతుంది. సౌజన్యరావు పంతులు దేవుడు. ఆయనలాంటివాళ్ళు ఉండబట్టే వర్షాలు కురుస్తున్నాయి. ఆయన శలవిచ్చినట్టు తప్పంతా నాయందు ఉంచుకుని కధని నిందించడ వేందుకూ? ఇంత డబ్బుడిన్నీ, డబ్బుకి లోభపడి ఒక్కడూ వొక్క కూతుర్ని ముసలివాడికి అమ్మను. నాజీవానికి ఉసురుమంటూ అది కాని తిరుగులు తిరిగించంటే దాని తప్పా? బుద్ధితక్కువ వెధవని, ముసలితనంలో నాకు పెళ్ళేం? దొంగముండాకొడుకని తెలిసిన్నీ ఆరామప్పంతుల్ని నేన్నమ్మడవేవిఁ? ఆమాయగుంట పారిపోవడవేంవి? కంటెకి, ఆఆల్లరేమి? అయినిసిపిక్కటరు కూనీ చేశావని మమ్మల్ని సలక్కెట్టవేవిఁటి? అంతా భూతాకలి; కలి నిండిపోతూంది. ఒక్క సౌజన్యారావుపంతులు సత్యసంధుడు నాకు కనపడుతున్నాడు. కడపటంతా వకీళ్ళూ, పోలీసులూ, పచ్చిదొంగలు—అయనచక్రం అడ్డువేసి మమ్మల్ని యీఆపదలోంచి తప్పించారంటే కాశీవాసం పోతాం—ఏమిచిత్రాలు వెధవలకి మతంకట్టారట! యన్నడూ వినలేదు. అమ్మినివెళ్ళి ఆమతం చూడమంటాను. దానికి ఇష్టం కలిగిందా, దానికి కావలసిన డబ్బుయిస్తాను. ఆమతంలో ఉంటుంది లేకుంటే, నాతోపాటు కాశీవాసం.

[రామప్పంతులు ప్రవేశించును]

లు—కంటెగింటె అని ప్రశంసించి కార్యంలేదు.

రామ—ఆకంటె మాట ప్రశంసించడానికి రాలేదు. మావాడు. ఆకంటె మధురవాణిది. మీరెరుగరా? ఆదీ మీరూ యేంజేసుకుంటారో నాకేం కావాలి? కంటె సిగ కోసిరిగాని, మీపని ఓగొప్ప సాయం చెయ్యడానికి వొచ్చాను. మీఅవస్థ చూస్తే నాగుండె నీరై పోతూంది.

లు—మహాప్రభో! నీపద పదివేల నమస్కారాలు. యిక యీ పక్షిరాజవధని వదిలెయ్యి.

"రామనామ తారకం।
భక్తకల్పభూజాయకం। జానకీమనో"—

రామ—రామ! రామ! యంతమాట అంటివయ్యా! మీరు ఆపదలో నుండి విరక్తిచేత యేమినూటలన్నా అవిబడి, పనిచెయ్యడం నాకు విధి. చెప్పేమాట చెవినిబెట్టండి. ముందూ వెనకా చూడడానికి యిహా టైములేదు. వ్యవహారం అంతా నూక్ష్మంగా పొక్తపరుచుకు వొచ్చాను. రెండు సంచులతో, కూనీకేసంతా మంచు కిడిపోయినట్టు విడిపోతుంది. ఒక్క యినస్పెక్టరుతో కుదరలేదు. డిప్టీకలక్టరికి కూడా చెయ్యి తడిచెయ్యాలి. మీదిగ్గిర యిప్పుడు సొమ్ము లేదంటిరా, ఒకచోట వ్యవహారం కూడా పొక్తపర్చాను. ప్రాంసరీనోటుమీది యెన్ని రూపాయలు కావలిస్తే అన్ని రూపాయలిస్తాను.

లు—నేను వకదమ్మిడీ యివ్వను. 'రామనామతారకం భక్తకల్పభూజాయకం। జానకీమనోహరం। సర్వలోకనాయకం॥'

రామ—నామాట వినం. యెంతో ప్రయాసంమీది యీఖుట్టం కుదిర్చాను. తాసీల్దారు మీదగ్గిర లంచం పుచ్చుకొని కూనీకేసు కామాపుచేశాడని, యినస్పెక్టరు, డిప్టీకలక్టరికి గట్టిగా బోధపర్చాడు. కలక్టరుసలహామీద యినస్పెక్టరు చాలా పట్టుదలగా పనిచేసి. సాక్ష్యం అంతా నిడిచేశాడు. కేను రుజువైనట్టాయనా యాపౌతుందో ఆలోచించుకోండి.

లు—నీకెందుకు నాయేడుపు?

రామ—డిప్టీకలక్టరు బ్రహ్మద్వేషి—తాసిల్దారు తాడు మీదు తెగుతుంది. తరవాత మిమ్మల్నీ, నిన్నాక్షినీ కమ్మెంటు కట్టేస్తాడు—వూరి సిద్ధం నాకూ యినస్పెక్టరికీ వుండొచ్చేహంచేత యీఖుట్టానికి వొప్పించాను. గనక నామాటకి చేవొగ్గి యీ ఆపదు తప్పించుకోండి.

లు—నిన్ను బోధపెట్టగ నీమాటాన్ను నువ్వు పోదూ. "రామనామ తారకం। భక్తకల్పభూజాయకం।"

రామ—నీ అంతట నువ్వొకణ్ణీ యెంచక్కా నేను చూడలేను. కిందటేడే పెద్ద వాడివి—పసిపిల్ల, కడుపున కన్న మీనాక్షికి పునస్సంధం అయితే, ముండా మోపుకి ముందు నేనకా చూస్తావు! తలుచుకుంటే నా ప్రాణం కరిగిపోతూంది.

[సౌజన్యారావు పంతులు ప్రవేశించును]

రామ—తమరు ధర్మస్వరూపులు లుబ్ధావధాన్లుగారియందు అకారణమైన దయచేత యీ కేసులో పని చేస్తున్నారు. కేసంతా పట్టి అన్యాయమైనది. కిస్కా పిసరైనా నిజం లేదు. కలవైతే గట్టి డిఫెన్సు సాక్ష్యం—

సౌజ—నీసంగతి నాకు తెలుసును ఆవతలకి నడువు.

రామ—తమరు యోగ్యులూ గొప్పవారూ అయినా, పేచపనప్రయోగ—

సౌజ—నడువు.

[రామప్పంతులు నిష్క్రమించును]

సౌజ—ఈడౌల్భాజీని తిరిగి యెందుకు రానిచ్చారూ?

లుబ్ధా—పొమ్మంటే పోడు బాబూ!

సౌజ—యేవొచ్చాడు?

లు—యినస్పెక్టరీ డిప్టీకలకటరికి లంచం యిమ్మంటాడు.

సౌజ—డిప్టీకలక్టరుగారు లంచం పుచ్చుకోరు. ఆయన నాకు స్నేహితులు; నాకు తెలుసును. లంచాలూ పంచాలూ మీరు యిచ్చేటట్టయితే, మీ కేసులో నేను పని చెయ్యను.

లు—తమశలవు తప్పి నడిస్తే చెప్పుచ్చుకు కొట్టండి. నాకు భగవంతుడిలాగ తమరు దొరికారు. "పాలను ముంచినా మీరే నీళ్ళను ముంచినా మీరే" అని మిమ్మల్నే నమ్మి వున్నాను.

సౌజ—మీరు నేరం చెయ్యలేదని నాకు పూర్తి అయిన నమ్మకం వుంది. నిజం కనుక్కోడానికి చాలా ప్రయత్నం చేస్తున్నాను గాని ఆ గుంటూరి శాస్తుల్లు యెవడో భేదించ లేకుండా వున్నాను. మీరు జ్ఞాపకం మీద చెప్పిన వవారా గుంటూరు వ్రాసి పంపించాను. అక్కడ అలాంటి మనిషి యెవడూ లేడని జవాబు వొచ్చింది.

లు—ఆదేవఁమాయో బాబూ! మీ సాయంవల్ల యీగండం గడిచి, నాపిల్లా నేనూ యీ ఆపదలోంచి తేలితే, నాడబ్బంతా, మీపాదాలదగ్గిర దాఖలుచేసి కాశీ పోతాను.

సౌజ—మీడబ్బు నాకక్కరలేదని మీతో మొదటే చెప్పాను నే చెప్పిన మాటలు మీకు నచ్చి ముసలివాళ్ళు పెళ్ళాడకూడదనీ, కన్యాశుల్కం తప్పనీ, యిప్పటికైనా మీకు నమ్మకం కలిగితే, యిలాంటి దురాచారాలు మాన్పడానికి రాజమ

హేలాపురనగరంలో వకగాథవుంది. ఆ కథకి కొంచెం గొప్ప మీకు తోచిన డబ్బు యివ్వండి. పితృతుష్టంమాతాసకి మీకిల్లాగ పంపడం నాసలహా.

లు—తచుచిత్తం, తమాషబవు, చేసినతప్పులు తప్పులని శల్యాల్ని పట్టిపోయింది. బుద్ధి వొచ్చింది బాబూ.

సౌజ—ఆగుంటూరుశాస్త్రుల్లుకి సరవంటజేశోపు యేమైనవుండేదా? బాగాజ్ఞాపకం చేసుకు చెప్పండి.

లు—(ఆలోచించి) లేదండి.

సౌజ—బాగా జ్ఞాపకం తెచ్చుకోండి.

లు—లేదండి.

(తెర దించవలెను.)

౫-వ స్థలము: విశాఖపట్టణములో

[మధురవాణి యింటి యెదటి వీధికొసను కరటకశాస్త్రి, శిష్యుడూ ప్రవేశింతురు]

కరట—నువ్వు ఆకంటె నెత్తిని కొట్టుకుంటూ లేచి రావడంనుంచి, యీ ముప్పంతా వొచ్చినట్టు కనబడుతుంది.

శిష్యుడు—మధురవాణికంటె మధురవాణికి ఇవ్వడం తప్పాఅండి?

కరట—తప్పుకాదా? నువ్వుయిచ్చావని, మరి అది వొప్పుకుందా? తే, ధగిడీకేకంటె తెస్తావా చస్తావా?" అని రావప్పంతుల్ని పీక పిండెట్టింది. దానిబాధ పడలేక, ఆరావప్పంతులు కూనీకేసని యెత్తుకెత్తాడు. ఆముసలాడికి శిక్ష అయిపోయిందంటే, బ్రహ్మహత్య నా మెడకి చుట్టుకుంటుంది. నువ్వు అంటూ ఆకంటె వాళ్ళ యింట వొదలేస్తే, నాకు యీ చిక్కు లేకపోవునుగదా ?

శిష్యుడు—వెధవముండని గూబగసలేస్తుంటే కంటెగింటె జ్ఞాపకం వొస్తుందండి? చెయికరచిపెట్టెతీసి, మొహురు అంకించుకుని, చెంగున గోడగెంతాను. పజ్యాండు వొందలు మీరు పట్రాగా, నాకు పెళ్ళిలో పెట్టినకంటే నేను తెచ్చానవా, తప్పు పట్టుతున్నారు? ఆకంటెఅయినా దక్కిందా? చూస్తూ నేమధురవాణి లాక్కుంది.

కరట—నేను హాస్యగాణ్నే గాని, యీకూనీ గడబిడతో నాహాస్యమంతా అణగిపోయింది. గనక యిక హాస్యం మాను_నేను తీసుకున్న రూపాయలు లుబ్ధావధాన్లుకి యెప్పటికైనా పంపించడానికే తలచాను। అంతేగాని అపహరిద్దామని అనుకోలేదు. మధురవాణిని యెలాగైనా లయలేసి, కంటె యెరువు పుచ్చుకుని, ఆకంటె

యీరూపాయలూ, బంగారప్పట్టీ వుప్పుద్ధాన్లుకి పంపించేస్తే, కూసే నిజంకాదని పోల్చుకుంటారు. నాకీ యీ బ్రహ్మహత్య తప్పిపోతుంది.

శిష్యుడు—మీ నేస్తులు సౌజన్యారావు పంతులుగారితో నిజం చెప్పెయ్యరాదాఅండీ.

కరట—వెర్రి కుదిరింది. రోకలి తలకి చుట్టమన్నాట్ట! కాళ్ళకట్టికి గొంతుకో పోలీసుతల్లి కూరగాయలు పుచ్చుకుంటే, జుల్మానా వేశాట్ట; సౌజన్యారావు పంతులు అలాంటి వాడు. ఆయనతో మనం వున్నమాట చెప్పామంటే, ఆయన నిజం కోర్టులో చెప్పేస్తాడు. ఆపైని లుబ్ధావధానులు పీకవురి మనపీకకి తగులుకుంటుంది.

శిష్యుడు—"మన" అంటున్నారేవిటి?

కరట—మాట పొరపాటురా. రావప్పంతులు వూరికి వెళ్ళినమాట నిజవేఁనా?

శిష్యుడు—నిజవేఁ.

కరట—వాడికంట పడ్డావంటే—

శిష్యుడు—పడితే?

కరట—మరేంలేదు. మధురవాణిగాని కంటె మనకి యెరువు యివ్వడానికి వొప్పుకుంటే ఆంజనేయస్వామికి పదిశేర్ల నెయ్యి దీపారాధన చేస్తాను.

శిష్యుడు—కడుపులోనికి వెళ్ళవలసిన నెయ్యి కాల్చెయ్యడం నాకేవీఁ యిష్టం లేదు. అమృతగుండీ మొక్కుకోండి.

కరట—హాస్యంచాలించు బెడిసిగొడుతుంది.

(నిష్క్రమింతురు)

౭-వ స్థలము : మధురవాణిబసలో గది

[మధురవాణి కుర్చీమీద కూచుని యుండును. కరటకశాస్త్రుల్లు, శిష్యుడూ, ప్రవేశింతురు. మధురవాణి నిలబడును.]

మధు—గురువుగారికి పదివేల దండాలు; శిష్యుడికొక చిన్నముద్దు. (శిష్యుని ముద్దు బెట్టుకొనును.)

కరట—నీపుణ్యం వుంటుంది. నాఅల్లుణ్ణి చెడగొట్టకు.

మధు—అల్లుడెవరు?

కరట—నాపిల్లని యితగాడికి యిచ్చి కన్యాదానం చేస్తాను.

మధు—జెయిలునుంచి వచ్చినతరవాత పెళ్ళా? లేక, పెళ్ళిచేసుకుని, మరీ మత ప్రవేశవాఁ?

శిష్యుడు—జయిలేవిఁటండోయి?

కరట—వొట్టినే హాస్యానికంటూంది.

మధు—చూపం ఆపసిపిల్లవాడికి ఉన్న నిజస్థితి చెప్పండి తనవాళ్ళని వెళ్ళి చూస్తేనా వస్తాడు.

శిష్యుడు—(కరటకశాస్త్రితో) కొంపముంచారా?

మధు—ముంచడం అంటే ఆలాగా యిలాగానా?

కరట—నీపుణ్యంవుంటుంది హాస్యం చాలించు. లేకపోతే కుఱ్ఱవాళ్ళకి పెద్దలయందు భక్తి చెడుతుంది.

శిష్యుడు—నేనేం తప్పచేశాను? గురువుగారు చెప్పినపని చేశాను. అతఫ్పునొప్పు ఆయుండే.

మధు—యవరేని చేసితిరో, నాకు తెలియదుగాని, మీయిద్దరికోసం హెడ్‌కనిస్టీబు గాలిస్తున్నాడు. దొరకగానే మక్కపవేశం చేస్తాడట యీ మాటమట్టుకు నాకు రూఢిగా తెలుసును.

శిష్య—యిదేనా మీరు నాకు చేస్తానన్న పెళ్ళి?

కరట—యేమైనా జట్టివస్తే, నీప్రాణానికి నాప్రాణం అడ్డువెయ్యనట్రా?

మధు—వొస్తే జట్టి గురుశిష్యులకు యిద్దరికీ వొక్కమారే వస్తుందిగాని, ఒకరికి రావడం ఒకరు అడ్డుపడడం అన్నమాట వుండబోదు. యెప్పుడైనా మీయిద్దరి ప్రాణాలకీ నేను కనికరించి, అడ్డుపడాలిగాని, మరియపడికి సాధ్యం కానుపుంటాను.

శిష్య—మాగురువుగారి మాటకేం; ఆయన పెద్దవారు; యేవోచ్చినా సర్దుకోగలరు. నేను పాపం పుణ్యం యెరగని పసిపిల్లవాణ్ణి. నాప్రాణానికి నీప్రాణం అడ్డువేళావంటే కీర్తి వుండిపోతుంది.

మధు—నీగురువుని వొదిలేసి నాదగ్గిర శిష్యరికం చేస్తావా?

శిష్య—యిదిగో—యీనిమిషం వొదిలేస్తాను. (బుగ్గలు గాలితో పూరించి పిడికిళ్ళతో తట్టిగురువుతో) మీనేస్తం యీవేళతో సరి మరి ఆడవేషం యీజన్మలో వెయ్యను.

మధు—నాటకంలో కూడా వెయ్యవా?

శిష్య—మరి నాటకం గీటకం నాకొద్దు.

మధు—నాదగ్గిర శిష్యరికం అంటే యేవేం జెయ్యాలో తెలుసునా?

శిష్య—నీళ్ళుతోడుతాను. వంటచేస్తాను. బట్టలుతుకుతాను. గాని బ్రాహ్మణిగదా కాళ్ళు పట్టమనవుగద.

మధు—(విరగబడి నవ్వి) యిదా నీగురువుదగ్గిర చేసే శిష్యరికం?

శిష్యు—మరిచిపోయినాను. చిడతప్పాకుక్కలు కూడా గోలపెడతాను.

మధు—(నవ్వి) పెంకా ?

శిష్యు—యేనౌఖరీ చెయ్యమంటే ఆనౌఖరీ చేస్తాను.

మధు—నన్ను ముద్దెట్టుకొమ్మన్నప్పుడల్లా ముద్దెట్టుకోవాలి.

శిష్యు—ముద్దెట్టుకుంటాను.

కరట—వాడు కట్టివాడు—వాణ్ణెందుకు చెడగొడతావు ? ఆశిష్యరికం యేదో వాడి తరఫునా నాతరఫునా కూడా నేనే చేస్తాను. చూతమైతే చక్రం ఆడ్డెయి.

మధు—"గురువూ శిష్యుడాయె. శిష్యుడూ గురువాయె"

మీరు శిష్యుడు కావాలంటే యీసూక్తులు జీతం యిచ్చుకోవాలి.

కరట—పిల్లికి చలగాటం; యలక్కి ప్రాణపోకటా; !

మధు—మీరా యలక ?

కరట—అవును.

మధు—మీరు యెలక కారు. పందికొక్కులు. మీశిష్యుడు యలక.

కరట—పోసి—వాణయినా కాపాడు.

మధు—అదే ఆలోచిస్తున్నాను.

కరట—బుద్ధి బుద్ధి కలిస్తే రాపాడుతుంది. నీఆలోచన యేదో కొంచం యనా నాఆలోచన కూడా చెబుతాను. కలబోసుకుందాం.

మధు—మీఆలోచన ముందు చెప్పండి.

కరట—మరేమీలేదు. నేపుచ్చుకున్న పజ్యండుపొంచలరూపాయలనోట్లూ,ఆకంటా, పోస్టుద్వారా భీమూచేసి గుంటూరు కాస్తుల్లుపేరట లుబ్ధావధానులకి పంపిస్తాను. దాంతోటి కానీకేను నిజంకాదని సోజన్యారావు పంతులుగారు పోల్చుకుంటారు. ఆపైని దైవాధీనం !

మధు—మీకు కంటె యఱా వొస్తుంది ?

కరట—నువ్వు అనుగ్రహిస్తేను.

మధు—(ముసుక్కుమాడ పేలుపుంచుకుని) చిత్రం ! బ్రాహ్మలు యంతకైనా తగుదురు.

కరట—యేవిఁ అలా అంటున్నావు ?

మధు—నాకంటె తిరిగి నేను కళ్ళుచూడడం యెలాగ ?

కరట—సోజన్యారావు పంతులుగారు నీవన్నవ నీకు యిచ్చేస్తారు. ఆయన బహు న్యాయమైన మనిషి.

మధు—అంత మంచివాడా ?

కరట—అందులకు సందేహమేవిఁటి ?

మధు—యెంత మంచివాడు?

కరట—అంత మంచిమనిషి యిరి లోకంలో లేడు.

మధు—ఆయన్ని నాకు చూడాలనుంది. తీసికెళ్తారా?

కరట—నా ఆబోరుంటుందా? అయిన సానివాళ్ళని చూడరు.

మధు—ఆంటీ నాచ్చి కాబోలు?

కరట—యింగిలీషు చదువుకున్న వాళ్ళకి లంచరికి పట్టుకుంది యీచాదస్తం! ఐనా అందులోనూ దోషకాలాలనుబట్టి రకరకాలు లేకపోవడంలేదు.

మధు—సౌజన్యారావుపంతులుగారిది యేరకం? గిరీశంగారిది యేరకం?

కరట—ఏమి సాపత్యం? తెచ్చావు? కుక్కకీ గంగిగోవుకూ యెంతవారో, వాడికీ ఆయనకు అంతవార, సౌజన్యారావు పంతులుగారు కర్మణా, మనసా, వాచా, యాంటీనాచి "వేశ్య" అనేమాట, యేమరి ఆయనయెదట పలికితే వట్టాయనా, "అసందర్భం" అంటారు. ఆయనలాంటి అచ్ఛాణీలు అరుదు. మిగిలినవారు యధాశక్తి యాంటీనాచులు, ఘోరజు ఫొజంతో మాట్లల్లో మహావీరుళ్ళే. అందులో గిరీశం అగ్రగణ్యుడు. కొందరు బంట్లు పొగలు యాంటీనాచి, రాత్రి ప్రొనాచి, కొందరు ఉన్నఊళ్ళో యాంటీనాచి, పరాయిఊళ్ళో ప్రొనాచి; కొందరు శరీరదారుఢ్యం ఉన్నంతకాలం ప్రొనాచి, శరీరంచెడ్డనరవాత యాంటీనాచి; కొందరు బ్రతికేఉన్నంతకాలం ప్రొనాచి; చచ్చిపోయిన తరినాతి యాంటీనాచి; కొందరు అదృష్టవంతులు చచ్చినతరవాత కూడా ప్రొనాచే అనగా యజ్ఞంచేసి పరలోకంలో భోగాలికి టిక్కట్లు కొనుక్కుంటారు; నాబోటి అల్ప పజ్ఞులవాళ్ళు లభ్యం కానప్పుడల్లా యాంటీనాచే.

మధు—మీయోగ్యత చెప్పేదేవిటి! గాని, హెడ్డుగారిమాటలు చూస్తే, సౌజన్యారావుపంతులుగారు లఛ్ఛావుధాన్లుగారిని కాపాడడానికి, విశ్వప్రయత్నం చేస్తూవున్నట్టు కనబడుతుంది. యేమి కారణమో?

కరట—చాపలు యీడడానికి, పిట్టలు యెగరడానికి, యేంకారణమో అదే కారణం.

మధు—పరోపకారం ఆయనకు సహజగుణమనా?

కరట—కాకేవిఁ?

మధు—మీరెందుకు కొంచం ఆయీడడం, యెగరడం నేర్చుకోకూడదు.

కరట—నీమాట అర్థంకాదు.

మధు—యీ కేసులో నిజవేదో సౌజన్యారావు పంతులుగారితో చెప్పి మీరు కూడా కొంచం పరోపకారం చెయ్యరాదా?

కరట—నీకు మంచి సలహా చెప్పాన్రా! తెలుసుకోలేక ధుర్మతుడా? "స్వయం తీర్థాః పరాం స్తారయంతి" అన్నాడు. నిజం చెబితే పంతులు యేమంటాడో నీకు తెలుసునా? "శాస్త్రులు గారూ మీరు నేరం చేశారు. నేనేమి చెయ్యగలను? మిమ్మును గురించి నాకు చాలా విచారంగా వున్నది." అని వగుస్తూ, పోలీసువాళ్ళతో చెప్పి, జెయిలు లోకి వప్పచెప్తాను. జైయిలునుంచి తిరిగి వచ్చిందాకామాత్రం నెలకో పాతికో, పరకో కనికట్టించి నాభార్యకు యిస్తూవుంటాడు. అలాంటి ప్రమాదం లేకుండా కార్యసానుకూలం కావడంకోసమే యీయెత్తు యెత్తాను.

మధుర—నరె. సోజన్యారావు పంతులుగారు మంచివాడు గనక ఆయనగారికా వస్తే నాకంటె నాకు యిప్పించేస్తారు గాని, బుద్ధిహీనుల్ని ఆరూపాయలూ, కంటా, పెట్లో పెట్టుకుని మూగిలా మాట్లాడకుండా వూరుకుంటేనో?

కరట—దానికిఖరీదు నేనిచ్చుకుంటాను.

మధు—తమరు ఒకవేళ మళంలో ప్రవేశిస్తే మరి నాకు కంటెఖరీదు యిచ్చేవారెవరు? అందుచేత ఆకంటె నాకు తిరిగివచ్చేవరకూ మీశిష్యుణ్ణి నాదగ్గిర తాకట్టువుంచండి.

కరట—అలాగనే.

శిష్యుడు—మీసొమ్మేంబోయింది. మాపెళ్ళో?

కరట—నాలికా తాటిపట్టెరా?

శిష్యుడు—మీరోవేళ — జయిల్లోకి వెళితే—

మధు—గురువుకు తగిన శిష్యుడివేవుదువు!

కరట—అంత ఉపద్రవమొస్తే, నీపెళ్ళిమాటట మాపెళ్ళాంతో యాచేంజిసెంటుచేసి మరీ వెళతాను.

శిష్యుడు—యేమో! ఘోరమైన ప్రమాణం చేశారుగదా?

కరట—మధురవాణి కొంచం శ్రమచేసి కంటె తేవా?

మధు—యేమొచ్చింది తొందరా?

కరట—పెండ్లుగాని, రావడప్పంతులుగాని, మొచ్చాడంటే నాకొంప ములుగుతుంది.

మధు—ములిగితే తేలుస్తాను.

కరట—అంత చొరచక్యం నీకు లేదని కాదు.

[మధురవాణి లోనికి వెళ్ళును]

కరట—అది చెప్పించల్లా చెయ్యటం, కొంచంపై ఒచ్చేది కాసు, మరీ నడుస్తూ వుండు. యేపైనాఉంటే, నాచేవిని పడేస్తుండు.

శిష్యుడు—యివరిచ్చిగిన వున్నప్పుడు వారు చెప్పిందల్లా చెయ్యడవేఁ, నానిర్ణయం. మీరు యేంపైకాని, నాచేత ఆడవేషం వేయించి పెళ్ళిచేశారో?

కరట—ప్రహాదోధీమతామపి, యెంతటివాడికైనా ఒకప్పుడు కాలు జారుతుందిరా?

[మధురవాణికంటె పట్టుకు ప్రవేశించి]

మధు—తాకట్టువస్తువ తప్పించుకు పారిపోతేనో? కుక్కా, నక్కా కాదుగదా? గొలుసులు వేసి కట్టడానికి?

కరట—నీవలల్లోపడ్డప్రాణి మరి తప్పించుకు పారిపోవడం యెలాగ? వానికి వున్న పటుత్వం యేవుక్కు—గొలుసులకూ ఉండదు.

మధు—వలలో మత్స్యపుచిప్పలు పడితే లాభంగాని, నత్తగుల్లలు పడితే మోతచేటు.

కరట—యంతనేపూ డబ్బూ, డబ్బేనా? స్నేహం వలపూ అనేవి వుంటాయా?

మధు—స్నేహం మీలాటివారిచోట; అందుచేతనే కష్టపడి ఆర్జించినకంటె మీపాలు చేస్తున్నాను. మాతల్లి చూస్తే భవిష్యం వుంచునా? యిక వలపో? బతుకనేది వుంటే, వలపువన్నె తెస్తుంది. అంగణివాడికి మిఠాయిమీద ఆశా, సానిదానికి వలపూ, మనస్సులోనే మణగాలి; కొద్దికాలంవుండే యవ్వనాన్ని జీవనాధారంగా చేసుకున్న మాకులానికి వలపు ఓక్కచోటే.

కరట—యక్కడో?

మధు—బంగారంమీద శృంగారం వన్నె చెడినదగ్గిరినుంచీ, బంగారంగదా తేటుతే వాలి? ఆబంగారం మీకు ధారపోస్తూవున్నప్పుడు నాస్నేహం యెన్నవేల?

కరట—నీస్నేహం చెప్పేదేవిటి! నీయౌవ్వనం, నీశృంగారం దేవతాస్త్రీలకువలె శాశ్వతంగా వుంటాయి.

మధు—మాతల్లి ధర్మవాఁ అని, ఆమె నాచెవిలో గూడుకట్టుకుని బుద్ధు చెప్పబట్టిగాని, లేకుంటే మీలాంటి విద్వాంసులయిచ్చకాలకి మైమరచి, యీపాటివూళ్ళో సానులవలె చెడివుండనా?

కరట—మాతల్లి అనగా యెంత బుద్ధివంతురాలు! దాని తరిఫీదుచేతనే నువ్వు విద్యా సౌందర్యాలు రెండూ దోహదం చేసి పెంచుతున్నావు?

మధు—ఆంతకన్న కాపురునిషిసైపుట్టి, మొగుడిపొలంలో వంగమొక్కలకూ, మిరప మొక్కలకూ దోహదంచేస్తే, యావజ్జీవం కాపాడే తనవాళ్ళున్నవాళ్ళు వుందురేమో?

కరట—యేమి చిన్నమాట అన్నావు! మధురవాణి అంటూ ఒక వేశ్యశిఖామణి యీకళింగ రాజ్యంలో వుండకపోతే, భగవంతుడి సృష్టికి యంతలోపం, వచ్చి వుండును?

మధు—సృష్టికి లోపం వచ్చినా రాకపోయినా, యిప్పటిచిక్కులలో మీకు పుట్టుపు కించిత్ లోపం వచ్చివుండును.

కరట—మమ్మల్ని తేల్చడానికి నీఆలోచన యేదో కొంచెం చెప్పావుకావుగదా?

మధు—నన్ను సోజన్యారావు పంతులుగారి దగ్గిరకు తీసుకువెళ్ళడానికి వొప్పారు కాదుగదా?

కరట—ఆయన నిన్నూ, నన్ను యింట్లోంచి కట్టిపుచ్చుకు తరుముతారు.

మధు—కోపిష్టా?

కరట—ఆయనకి కోపవన్నమాటేలేదు.

మధు—అయితే భయమేల?

కరట—చెడ్డవారివల్ల చెప్పుదెబ్బలు తినవచ్చును గాని, మంచివారివల్ల మాటకాయడం కష్టం.

మధు—కొత్తసంగతి వకటి యీనాటికి నాకు తెలిసినది. సృష్టిశిల్లా వస్తు తెచ్చిన మధురవాణి అనే వేశ్యశిఖామణి గిరీశంగారివంటి కుక్కలపాత్తుకే తగివున్నది. గాని, సోజన్యారావుపంతులుగారివంటి సత్పురుషులను చూడడమునకైనా ఆర్హత కలిగివుండలేదు. గిరీశంగారు దానియింట అడుగుపెట్టగానే మీచెల్లెలుగారియింట అడుగుపెట్టడానికి ఆయనకు యోగ్యత తప్పిందని మీసిరయం. తమలాంటి పండితోత్తములు మాత్రం కార్యావసరం కలిగినప్పుడు వూహూవాడా వెతికి, మధుర వాణిదగ్గర లాబీరీపడవచ్చును. ఆయితే డిప్టీకలక్టరు కుక్కేనా?

కరట—లంచం తినడుగాని, ఆయనకు స్త్రీవ్యసనం కద్దు. పెద్ద ఉద్యోగస్థుడు గనక, సీమకుక్క అని ఆలదాం. ఆయన్ని గాని పలలో వేశేవా యేంటి?

మధు—వేస్తే?

కరట—బతికానన్నమాట! ఆయనసాయం ఉంటే, కేను మించులా విడిపోతుంది. తెలిసింది. యిదా నువు చేసిన ఆలోచన? యింత గొప్పదానివి!

మధు—ఆయన నాయుడుచేత రాయబారాలు పంపుతున్నాడు.

కరట—వెళ్ళు, వెళ్ళు, వెళ్ళు, వెళ్ళు, యింకా ఆగోచిస్తావేంటి? నీఅదృష్టం నా అదృష్టం దోవదని చెప్పను!

మధు—వెళ్ళతలుచుకోలేదు.

కరట—చంపిపోతివే! ఆయన ఒక్కడే మమ్మల్ని కాపాడకలిగినవాడు.

మధు—యిటుపైని ఊరకుక్కలనూ, సీమకుక్కలనూ దూరంగా వుంచడానికి ఆలోచిస్తున్నాను.

కరట—ఆయనని హాస్యానికి సీమకుక్క అని అన్నానుగాని, ఎంత రసికుడనుకు

మధు—పట్టం వొదిలి పల్లెటూరు రాగానే, మీదృష్టిలో, పటుచవైతినో? పొడ్డును నొఖరులా తిప్పకున్నానుగాని అధికంజేదే. ఆనాలుగురోజులూ సర్కారుకొలువు మాని ఆతడు నాకొలువుచేశాడు. ఆతడిసాయం లేకపోతే, మీరు ఆడూరిపాలిమేర! దాటుదురా? యీదాసరి దాటునా? లోకంఅంతా యేమి స్వప్నయోనన్నపరులూ

కరట—అపరాధం, అపరాధం! కలక్టరుని చూడనంటే మనన్ను చివుక్కుమని అలా అన్నాను. నువ్వు ఆగ్రామం గ్రామం సమూహం రాణీలాగ యేలడం నేను యీ కళ్ళతో చూడలేదా?

మధు—నేను కలక్టరుని చూడనంటే, మీమనస్సు చివుక్కుమనడం యెట్టిది? యేమి చిత్రం! సౌజన్యారావుపంతులుగారు యీమాట వింటే సంతోషిస్తారుకాబోలు?

కరట—పీక వుత్తరిస్తారు.

మధు—ఆదేదో చూస్తాను.

కరట—బ్రహ్మహత్య కట్టుకుంటావా యేమిటి?

మధు—ఆహా! యేమి బ్రాహ్మలూ!—అయినా పోలిశెట్టి చెప్పినట్టు, యెంత చెడ్డా బ్రాహ్మలుగదా? యిందండి; (కంటె యిచ్చును.) తిలోదకాలేనా?

కరట—యెంతమాట! పువ్వులలో పెట్టి మళ్ళీ రాదా? నీయెడటఅనవలసినమాట కాదు. నీలాంటి మనిషి మరిలేదు. కించిత్ తిక్క లేకుంటేనా!

మధు—ఆతిక్కేగదా యిప్పుడు మీకు ఉపచరిస్తూంది?

కరట—యేం ఉపచరించడం? చంపేశావు! ఆడిప్టీకలక్టర్ని ఒక్కమాటుచూసి యీ బీదప్రాణిని కాపాడితే.—

మధు—చాలించండి. యిక విజయం చెయ్యండి. (వెళ్ళిపొమ్మని చేతితో సౌజ్ఞ చేయును. కరటకశాస్త్రుల్లు, శిష్యుడు నిష్క్రమించుచుండగా) శాస్త్రులుగారూ!

[కరటకశాస్త్రుల్లు తిరిగి ప్రవేశించును]

మధు—మీపిల్లని మహేశానికి యిస్తారా?

కరట—యిస్తాను.

మధు—అయితే నాకో ఖరారు చేస్తారా?

కరట—చేస్తాను.

మధు—యిక ఆతణ్ణి నాటకాలాడించీ, గుండలిళ్ళకి తిప్పీ చెడగొట్టకండి.

కరట—యిటుపైని చెడగొట్టను—నాకు మాత్రం అక్కర్లేదా?? (పొడుం పీల్చి) నీది గురూపదేశం మధురవాణీ।

మధు—బ్రాహ్మలతో ఉపజోకంలావూ, అచరణ తప్పుతావా, ఖరారేనా?

కరట—ఖరారే.

మధు—బ్రాహ్మలుకాగానే, దేవుడికంట్లో బుగ్గిపాయ్యలేరు అనుకుంటాను.

కరట—చీవాట్లకి దిగాపేవిటి?

మధు—చిత్రగుప్తుడికి లంచం యివ్వగలరా? అతడిదగ్గిరికి మధురవాణిని పంపి, చేసిన పాపాలు అన్నీ తుడుపుపెట్టించడానికివీలువుండదు గాబోలు?

కరట—మధురవాణి! పనివకటుంది. మరిచిపోయినాను—వెళ్ళి రేపు మళ్ళీ వస్తాను.

మధు—(నవ్వుచేత కుర్చీమీద విరగబడి, తరవాత నవ్వు సమాళించుకొని) ఒక్కనిమిషం ఆగండి. శిష్యుడా! (శిష్యుడు ప్రవేశించును) యేదీ వాడు నువ్వు రామచంద్రపురం అగ్రహారంలో, రామప్పంతులు యింటిపైనూ, నేనూ, మీనాత్తమ్మతలుపు యివతలా అవతలా ఋణాయించిందరడగా తెల్లవారుఝామున నిశ్శబ్దంగా ఆకాశవాణిలా పాడిన చిలకపాటపాడి సీమవారికి బుద్ధిచెప్పు. తమాషాలంగా ఒక మునిబ్రాహ్మడికి మోక్షంవస్తావుంటే తమశోకం దాచిఘంటున్నారు.

శిష్యుడు—(పాడును) యెట్టనిమక్కుగలది రామచిలుక! దాని

మధు—(బెత్తముతో కొట్టబోయినట్టు నటించి) చెప్పినపని, చెయ్యకపోతే జయిలు సిద్ధం.

(శిష్యుడు—"యెన్నాళ్ళు బ్రతికినా" అనుపాట పాడును. రెండు చరణములు పాడినతరువాత.)

కరట—అతిజయారు పనివుంది మధురవాణీ మరోమాటువస్తాను. (నిష్క్రమించుతూ) తలవాయగొట్టి ని. తలవెంట్రుకలు లాపయినాయి - మనను కొంచం మళ్ళించుకుందాం.

2-వ స్థలము: సోజన్యారావుగారియింట్లో కచేరీగది.

[సోజన్యారావు పంతులుగారు, అగ్నిహోత్రావుధాన్లు ప్రవేశింతురు]

సోజ—ఇక మిమ్మలను జయించినవాడులేడు. పిల్లల్ని అమ్మకోపడం శిష్టాచారం అంటారండీ?

అగ్ని—ఆహా మామేనత్తల్ని అందరినీ కూడా అమ్మారండి. వాళ్ళంతా పునిస్త్రీ చావే చచ్చారు. మాతండ్రి మేనత్తల్నికూడా అమ్మడవేడ జరిగిందను. యిప్పుడు

యీ వెధవ యింగిలీషు చదువుకుంచి ఆవకీరు వెధవ దాన్ని లేవదీసుకు పోయినాడు గాని, వైధవ్యం అనుభవించిన వాళ్ళంతా పూర్వకాలంలో యెంత ప్రతిష్ఠగా బతికారు?

సోజ—పసిపిల్లల్ని కాలంగడిచినవాళ్ళకి పెళ్ళి చేస్తే వైధవ్యం రాక తప్పుతుందా? నిలపాదిచేసి కొంచం యోచించండి.

అగ్ని—ప్రాలబ్ధం చాలకపోతే ప్రతివాళ్ళికి వస్తుందండి. చిన్నవాళ్ళకిచ్చినా పెద్ద వాళ్ళకిచ్చినా, రాసినరాత యెవడైనా తప్పించగలడా?

సోజ—మీరు చదువుకున్నవారుగదా, ప్రారబ్ధమని పురుషప్రయత్నం యేవ్యవహారంలో మానేశారు? కేసు, "విధికృతం; యలావుంటే అలా అవుతుం" దని పక్కిల్ని పెట్టటం మానేశారా? కన్యలని అమ్ముకోవడం శాస్త్రమామ్యం కాదా? డబ్బుకి లోభించి పిల్లల్ని ముసలివాళ్ళకి కట్టబెట్టి విధికృతం అవశం న్యాయవేనా? శలవియ్యండి.

అగ్ని—యిప్పుడు మీ లౌక్యంలో పెయ్యేసి, రెండేసిసేలు, వరకట్నాలు పుచ్చుకుంచున్నారు కాదండీ? గిరీశంగారు చెప్పినట్లు—వాడి పిండం పిల్లులికి పెట్టా!—మీలో ఆడపిల్లలికి యిన్నితులాలు బంగారంపెట్టాలి యిన్నితులాలు వెండిపెట్టాలి అలి నిర్ణయించుకోవడంలేదా? ఆదిమాత్రం కాదేం కన్యాశుల్కం?

సోజ—అలాచెయ్యడం నేను మంచిదన్నా నాయేమిటండి? "గిరీశంగారు చెప్పినట్లు" అని అన్నా రేవిటి?

అగ్ని—ఆవెధవపేరు నాయెదట చెప్పకండి.

సోజ—కానీండిగాని-మీరెండోపిల్లకి తగినవరుణ్ణిచూచి పెళ్ళి చెయ్యండి. యేం సుఖపడుతుందని ముసలివాళ్ళకి యివ్వడం? శలవియ్యండి.

అగ్ని—అదంతా మీకెందుకయ్యా? ఓహో యిందుకా నన్ను పిలిపించారు? మీ గృహకృత్యాలవూనుకి నేవొచ్చానా యేమిటి? నాగృహకృత్యాలవూను మీకెందుకూ?

సోజ—తొందరపడకండి అవుధానులుగారూ, దూరం ఆలోచించండి. మీకడుపున బుట్టినపిల్లయొక్క సౌఖ్యం ఆలోచించి సలహాచెప్పానుగాని నాస్వలాభం ఆలోచించి చెప్పలేదుగదా పెద్దపిల్లకి సంభవించినఆవస్థ మీకళ్ళతో చూడనేచూశారు యిక్కనైనా వృద్ధులకు పిల్లని కట్టబెట్టడపు ప్రయత్నం చాలించండి.

అగ్ని—నాపిల్ల భారం అంతా మీదైనట్లు మాట్లాడుతున్నారేమిటి? ఆసంత మీకెందుకూ?

సోజ—నన్ను తమ స్నేహవర్గంలో చేర్చుకోండి - పరాయివాణ్ణిగా భావించకండి - దయచేసి నాలవో వినండి-మర్యాదగలయింట పుట్టిన బుద్ధివంతుడగు తుట్టివాణి

చూసి మీచిన్నపిల్లని పెళ్ళిచెయ్యండి. యిక పెద్దపిల్లమాట. ఆమెకు వితంతువుల మఠంలో – సంఘసంస్కారసభవారు విద్యాబుద్ధులు చెప్పించుతారు మీకడుపున పుట్టినందుకు యొక్కడనయినా ఆమె సుఖంగా ఉండడం గదా తండ్రినవారు కోరవలసినది. ఆమెతాలూకు కొంత ఆస్తి తమవద్ద ఉన్నది. మరొక్కపైతులున్నూ స్త్రీపునర్వివాహసభాకార్యాధ్యక్షులున్నూ అయిన రామమ్మయ్యంతులుగారు నాకు పేర వ్రాసినారు. ఆఆస్తి చిక్కుబెట్టక, తాను ఆపిల్లకి పంపించి వెయ్యడం మంచిది.

అగ్ని—యేవిటీ ముండా యేడుపునంత; వాడెవరు? వీడెవరు? మీరెవరు? అదెపర్తి? నాపిల్లేవిటి? పక్కీముండ! రేపు యింటికి వెళ్ళుతూనే ఘటాశ్రాద్ధం పెట్టేస్తాను.

సోజ—యిప్పటి ఆగ్రహంమీద మీరు అలా శలవిచ్చినా, నిడివిమీద మీకే కనికరం పుడుతుంది. ఇప్పట్లోనే కనికరిస్తే కొంత మీకు నేను ఉపకారం చెయ్యగలను.

అగ్ని—కనికరం గాకేం; కడుపులో యేడుస్తున్నానుకానూ? ఆస్తీ గీస్తీ యిమ్మంటే మాత్రం యిచ్చేవాణ్ణికాను. ఆవెధవని పెళ్ళిచేసుకోకుండా యిల్లు జేరితే, యింట్లో పెట్టుకుంటాను. అంతే.

సోజ—అది మరి జరగదు.

అగ్ని—యిది అంతకన్నా జరగదు.

సోజ—ఆమెఆస్తి మీరు యిచ్చివెయ్యకపోతే దావాపడుతుంది నిష్కారణంఖర్చులు తగులుతవి.

అగ్ని—నేను అగ్రహారపుచెయ్యినిదావాగీవా అని బెదిరించితే భయపడేవాణ్ణికాను.

సోజ—నామాటవిని ఆస్తి యిచ్చివేసి గిరీశంగారిమీద గ్రంథంచెయ్యడపుప్రయత్నము మానుకుంటే, లుబ్ధావధాన్లుగారు మీమీది తెచ్చినకేసు తీయించివేస్తాను. మీపిల్ల దయాదాక్షిణ్యాలు లేకపోతే, స్వతాభవైనా ఆలోచించుకోండి.

అగ్ని—వెధవముండని లేపదీసుకపోయిన పకీరు వెధవపక్కం మాట్లాడుతావు. యేవిడ పెద్దమనిషివయ్యా? నేనా కేసు వొదులుకుంచాను? ఆవెధవగానీ కంటికి కనబడితే కూనీచేస్తాను. పెద్దపీడరు ప్రత్యుత్థానంచేసి పిలిచాడంటే కేసుల్లో యేవిడ సలహా చెబుతాడో అని భ్రమపడ్డాను. వెధవముండకిచ్చి పెళ్ళిచేయడపుపోయీకాలం పటుకుండేవిడ, పెద్దవాళ్ళకి కూడానా?

సోజ—లుబ్ధావధాన్లుగారితరఫున మీమీన గ్రంథం నేనడిపించవలసి ఉంటుంది. మీకు వృధాగా డబ్బు తట్టుబడీ, శిక్షా, తూణతా కూడా సంభవిస్తాయిగదా అని ఇంత దూరం చెప్పాను. మంచికి మీరు మనుషులైనట్లు కనపడరు గనక నాసాయశక్తులా పనిచేసి మీకు గట్టి శిక్ష అయేటట్లు గ్రంథం నడిపిస్తాను. పిల్ల దాని ఆస్తివిషయమయి దావా కూడా నేనే పడేస్తాను.

అగ్ని—నీయింట కోడి కాల్చా!

సోజ—మీరు యేమన్నా, నాకు కోపం లేదు. యింటికి వెళ్ళి ఆలోచించుకొని, నా సహాయం కావలసివుంటే తిరిగీ రండి.

అగ్నిహోత్రావధాన్లు (నిష్క్రమించుతూ తనలో) వీడికి వెట్టిగాబోలు!

(తెర దించవలెను)

ఓ స్లీ డా ట ర్

రచయిత: కోపల్లి వేంకటరమణారావుగారు

బాలవితంతూద్వాహ విప్లవాన్ని లేవదీసి తెలుగుదేశానికంటా వీరేశలింగంగారాంధ్రాపనికి నగరాదిత్య మనబగిన రాజమ్రహేంద్రవరంలో ప్రథమ వితంతూద్వాహం జరిపించి వారి మానప్రాణధనాలను ధారవోసి ధన్యులైనారు. అప్పటికీ గోపాలరావు వంటి మూఢాత్ములుండి కన్నభూతుళ్ళను కట్టళ్ళు పెడుతూనే ఉన్నారు. ఓస్లీడాటరయిన తన కూతురు నుండరమెంత ప్రాధేయపడినా సంఘపిశాచానికి భయపడి గోపాలరావు ద్వితీయం చెయ్యకపోతే గానవిద్యాభ్యాసనెపంబున ఓసంగీతమాష్టర్ని తెప్పించుగాని గానకళకు మాఱుగా కామకళాభ్యాసం మొదలెట్టించింది. ఈనాటకంలో ధనికుల యిండ్లలో చనవుగా సంచరించే దాసీల దారుణచర్యలు—యాయివారబ్రాహ్మణుని దుర్మడతలు, బాలవితంతువులకు మళ్ళీ పెళ్ళిళ్ళు చెయ్యకపోతే కలుగే అగచాట్లూ కళ్ళకు కట్టినట్లుగా చిత్రింపబడి సంఘసంస్కారమనే మబ్బుదొంతరను విడగొట్టే బంగ్లామారుతం చెలరేగించారు. నీకు ఓస్లీ డాటరున్నా డబుల్ ట్రబుల్ ఘోరఘోల్లు డాటర్సున్నా, పిల్లల్లేకపోయినా, ఆడపిల్లలు గలవాడవైనా ఓస్లీడాటరు నీయింట్లో ఉండవలసిందే.

వెల రు 1—0—0

కన్యాశుల్కము — సప్తమాంకము

౧-వ స్థలము : విశాఖపట్టణంలో వీధి.

[బైరాగీ, వెనుక పదిమంది యాత్రులూ ప్రవేశింతురు]

రామన్న—యెక్కణ్ణుంచి యిజయం చేస్తున్నారు గురూ?

బైరాగి—కాశీనుంచిరా.

రామ—యెన్నాళ్లైంది గురూ?

బైరాగి—ప్రాతఃకాలం గంగసేవించి బయల్దేరామురా.

బుచ్చన్న—యీగులకి సిద్ధులుండవుగా? యీయూసేంరా, ఉప్పాకలోనూ, సింహాచలంలోనూ మొన్న శివరాత్రికి ఒక్కమారే అగుపడ్డాము.

లచ్చన్న—తెల్లోడు తీగిట పాయేసినాడుకాడా? నిమేటికి ఉత్తరం దేశదేశాలకి యెల్లదా?

బైరాగి—పామరులు! పామరులు!

రామ—ఊరుకొన్సినీకేటెరిక—యెట్టినాకొడక.

బైరాగి—యీవూళ్ళో తీర్థపురేవున రెండుమైళ్ళులోసబురున ధర్మరాజువారు ప్రతిష్ఠ చేసిన శివాలయం, కంచుదేవాలయం ఒగటిఉన్నది. రాత్రి ఆదేవుణ్ణి సేవించుకుని; రేపు రామేశ్వరం వెళ్ళిపోతాం. సదావృత్తి యక్కడ దొరుకుతుంది?

రామ—యీవూళ్ళో మఠం లేదు గురూ. మేవంతుండగ తమకి లోసవేటి గురూ? కాశీకబుర్లేటి గురూ?

బైరాగి—నాలుగు రోజులుకింపట విశ్వేశ్వరుడి కోవిలలో ఒక బంగారపురేకు ఆకాశంమించి పడ్డది. దానిమీపు ప్రాసాదలపి బ్రాహ్మలికి బోధ అయించికాదు. మేం చిత్తగించాం. సిద్ధులభాషని దానిమీద బంగారం చేసే యోగం వకటి కలకాలం బతికే యోగం వకటి వ్రాసిఉన్నాయి.

రాము—యేవాడచ్చేస్తాం! గురూ భోజనం యేమారగిస్తారు?

బైరాగి—పాలూ, పంచదారా, తిరటిఫలములూ, యీప్రకారం ఒకపూటం ఫలహారం చేస్తాము. మరి సదీహేను రోజులు వాయుభక్షణ నేస్తాము.

రాము—ఒక్కమిట్టకాయలో పలారం చూగర్త చేస్తాం గురూ. మారాంమగదిరానికి దయసెయ్యాలి.

బైరాగి—పన. యీవూరి వింతలేవీటి?

లుబ్ధన్న—యేటిలేవ్—రావఁశంద్రపురం ఆగ్రహారంలో ముసలబావనోడు ఆల్నిచంపే సినాట్ట. ఆడికీ దొంగ సాచ్చీకం పలికి నోళ్ళకి తాసీలుగోరికీ సిచ్చేపోతాడిట?

బైరాగి—యీవూరు పాపఁతో నిండివున్నట్టు కనపడుతూంది. యీవూళ్ళో మేము నిలవము.

రామ—లచ్చువుఁడు వెఱ్ఱోడు గురూ. ఆడిమాట నమ్మకండి. మీరెళ్ళిపోతే మాలా టోళ్ళు తరించడం యులాగ్గురూ? ఆళ్ళీ వూరోళ్ళు కారు.

బుచ్చన్న—ఆవూరిదుకాణదారుగారు అదుగో వొస్తున్నారు.

బైరాగి—యీవూళ్ళో తాగడం లావుగా ఉన్నట్టు కనపడుతుంది. మేము తాగుబోతులతో మట్లాడం. ఆదుకాణదారు వచ్చేలోగా యీసందులోకి మల్లిపోదాం రండి. (దుకాణదారు పరుగునవచ్చి కలిసి బైరాగిమొలలో చెయివేసి పట్టుకొనును.)

దుకా—రూపాయలు కక్కి మరీ కచలాలి!

బైరాగి—యేమిటే వాళకం, వీడు తప్పతాగి వేలుతున్నాడు—నేను మొరటే చెప్పలేదా యీవూరి సంగతి అంతా పాపంతో నిండివుంది! వేమన్న యేమన్నాడు?

"తాగుబోతుతోడ తగదెందు నేస్తంబు"

రామ—(దుకాణదారునితో) భాయీ! మీకేటీ, మతోయిందా? గురువుగారికి దణ్ణం వెట్టి లెంపలోయించుకొండి.

దుకా—గురువూలేదు గుట్టాలేదు. వూరుకొస్సి యీడెక్కడ గురువు? నాదుకాణంలో సారాఅంతా చెడతాగి డబ్బియ్యకుండా యెగేసినాడు.

రామ—నీకు మతోయిందా భాయి? ఆరేటి మీకుకాణంలో తాగడవేటి. కాశినించి యిప్పుడే ఓచ్చినారుగదా?

దుకా—ఆకాశం బొక్కచేసుకుని వొచ్చాడుకాడూ? (బైరాగితో) డబ్బిచ్చి మరీ కదులు.

బైరాగి—మావంటి సాధులతో నీకు వాడెందుకు అబ్బీ? యెవర్ని చూసి మే పడనుకున్నావో! మమ్మల్ని పోలిన దాసరివాడొకడు, బైరాగివేషం వేసుకుని యీదేశంలో తిరుగుతున్నాడు. కిందటిమాటు మేం దేశసంచారం చేసినప్పుడు చూసి చీవాట్లు పెట్టాం. నీకు డబ్బుమీద అంత కాపేనం ఉంటే తులం రాగి తెచ్చుకో బంగారం చేసియిస్తాం. సంగోరు ధర్మఖర్చుచేసి సంగోరు తిను లేకుంటే తల పగిలిపోతుంది.

రామ—యేం యెట్టిమండాపని చేసినారు భాయీ; బంగారం చేసేసిద్ధులకి డబ్బు లచ్చంటోయి! ఆరికాళ్ళమీనపడి అలక తీరుసుకొండి.

దుకా—వుండొస్సి – యేడిసినట్టేవుంది. నీసామ్మేంపోయింది?

[హెడ్‌కనిస్టేబు ప్రవేశించును]

హెడ్—యేమండోయి గురోజీ! మీరు దొరకడం నాను దేవ్వుడు దొరికినట్టుంది. ఇక బతికాను. మీతో కొన్ని జరూరుసంగతులు మాట్లాడాలి, రండి.

బైరాగి—భాయీ! మీరు వెనక్కుండండి. (దుకాణదారు తప్ప తక్కిన వారు దూరముగా వెళ్ళుదురు)

దుకా—నాడబ్బిచ్చి మరీ మాట్లాడండి.

బైరాగి—నలుగురిలోనూ మర్యాదతియ్యడంధగ్మవేనాతెమ్మడా? యోగరహస్యాలు పామరులదగ్గిరా వెల్లడిచెయ్యడం?

దుకా—డబ్బు యెగెయ్యపుయోగం నాదగ్గిర పారదు. రహస్యవేటి? ఆవిద్యకి ఆంతా గురువుజే.

బైరాగి—వెట్టినరుడా! బైరాగివాళ్ళకీ మాకు డబ్బుమీద తనువుండటంటోయి? ఒకళ్ళకి యిచ్చేదీ కానం–పుచ్చుకున్నదీ కానం.

హెడ్—భాయీ! నీరూపాయలు నేనిస్తాను. తెలివిమాలిన మాటలాడకు. గురువుగారికి కళ్ళుమెయ్యా, ఆగ్రహోదస్తే మనం మండిపోతాం. మీరటుండా, వెళ్ళండి (బైరాగితో) గురోజీ! కూనీకేసు పీకలమీదికొచ్చింది. కేసూ యేబుగ్గీ లేనిదే ఆరాత్రి నాలుగుళ్ళు తడువుకుండావడని మనం ఆమనలాణి ఆల్లరి పెట్టావాడి? ఆతరవాత, తాసిల్దారొచ్చి "హాత్ హూత్" అని బెదిరించి ఖదిరాళ్ళు లాగేడు. తనతాలూకుకంపె పెగిలిందికాదని రావడప్పంతులుగాడు ఇనస్పెక్టరికీ పోలీసు సూపరెంటుకీ ఆర్జీలుకొట్టాడు. నిజంగా కూనీకేసు జరిగిఉండగా, మేవుడ కామాపు చేశానడని తాసిల్దారుమీదా, నామీదా యిప్పుడు పితూరీచేస్తున్నారు.

బైరాగి—మేవుండగా మీకేం భయం భాయీ?

హెడ్—అందుకేగదా నా పాలిటిదేవుడ్నాళ్ళా మీరు దొరికారన్నాను.

బైరాగి—మీశత్రువులకు వాగ్బంధంచేస్తాను. వాళ్ళపేర్లు వ్రాసియివ్వండి. యినస్పెక్టరుకి మీమీద యిష్టవడని చెప్పేవారేరి?

హెడ్—మీ పెద్దఉద్యోగస్థులకి దయలూ, దాక్షిణ్యాలూ యేవిటీ గురూ? వాళ్ళకి యెంత మేపినా, వాళ్ళకి కారక్టరు వొస్తుందని గాని, ప్రమోషను వొస్తుందని గాని

ఆశపుట్టినప్పుడు, తెగనిశ్చయంతో పేకలు తెగగోస్తారు. కూయిన స్పెక్టరికి నూపు తెంటుపని కావాలని ఆశుంది. తాసిల్దారికీ వాడికీ బలవద్విరోధం వుంది. ఆవిరోధం మధ్య నన్ను కొట్టేస్తూంది.

బైరాగి—చూస్తూవుండండి. రేపటినుంచి పక్షకం తిరిగిపోతుంది.

హెడ్—మీదయ గురూ. సొజన్యారావు పంతులుగారని ఓగొప్ప వకీలుగారున్నారు. ఆయన నాకు చాలాసాయం చేస్తున్నారు. కేసు తేలిపోయే సాధనం ఆయన వొకటి చెప్పారుగాని, ఆడి ఖదరక్క తల్లడిల్లుతున్నాం.

బైరాగి—యేమిటండి, ఆసాధనం?

హెడ్—పరారీ అయిపోయిన ఆపిల్ల వానితండ్రి గుంటూరుశాస్త్రుల్ని బిక్కిడువున్నాడు. అతగాడు దొరికితే, కేసుపోతుంది. వాడు యెక్కడా కనపడ్డు.

బైరాగి—యిదెంతపని. రాత్రి అంజనంవేసి ఒక్కక్షణంలో కనుక్కుంటాను.

హెడ్—అలా రక్షించుగురూ. ఆకుట్టాడు—అనగా ఆచిన్నది—యిప్పుడుయెక్కడుందో కనుక్కోగలరూ, గురూ?

బైరాగి—అదీ అంజనంలోనే కనపడుతుంది.

హెడ్—ఆదీ మొగాడయినా ఆడదయినా కూడా కనపడుతుందా గురూ?

బైరాగి—ఆడది మొగాడెలా అవుతుంది భాయీ?

హెడ్—(తనలో) చెబితే యేం ప్రమాదమో! (వైకి) యీ చిక్కుల్నించి మతిపోతూంది గురూ. దయచేండి యింటికెళదాం.

బైరాగి—యీశిష్యులకి కొంచం జ్ఞానూపదేశం చేసి మరీ వస్తాను. మీరు ముందు నడవండీ.

హెడ్డు—యీకార్యం అయిందాకా మీపాదాలు వొదలను. కార్యవైతే తమరు హరిద్వారంలో కట్టిస్తున్నమఠానికి నూటపదహార్లు దాఖలుచేస్తాను.

(అందరూ నిష్క్రమింతురు.)

ఎనిమిదవ స్థలము : డిప్యూటీ కలెక్టరు కచేరీ.

[డిప్టీకలక్టరు, వకీళ్ళు, బంట్రోతులు, మొదలైనవారు ప్రవేశింతురు]

భీమారావు—నాను మునసబుకోర్టులో కేసున్నది. వొక ఆర్జీ దాఖలుచేసి శలవుపుచ్చుకుంటాను.

కలెక్టర్—కోర్టువారికి అవకాశం అయేవరకూ వుండలేని వకీళ్ళు కేసు యెందుకు దాఖలుచేయవలె? ఇది చెప్పినట్లా వచ్చేకోర్టనా మీఅభిప్రాయము.

భీమా—చిత్తం, చిత్తం, తను ప్రిడిశెసర్లు అలానే గమప్రతూపచ్చేవారు.

కలె—ఆఫీస్‌పని చూచుకుని పిల్చేవరకూ ఉండండి.

అగ్నిహో—(రామప్పంతులుతో) యేమండోయ్ మన కొత్తసకేల్ని కోప్పడుతున్నారే?

రామప్ప—(అగ్నిహోత్రావధానులుతో) యీఅధికార్లనైజం యేమిటంటే యెవళ్ళ మీద దయవుండి యెవళ్ళపక్షం కేస్ చేయ్యాలంటే వాళ్ళని కరవ్వొచ్చినట్టు కన పడతారు. మీరు కోర్టల్లసంగతంతా తెలుసునంటారే? యిదేనా మీఅనుభవం?

అగ్నిహో—(గట్టిగా) అవునవు న్నాకు తెలుసును.

కలె—యెవరా మాట్లాడుతున్న మనిషి?

నాయడు—(లేచి) తక్‌షీర్ మాఫ్ చేస్తే మనవిచేస్తాను. యీయన కృష్ణారాయపురం అగ్రహారం కాపురస్తుడు, నులక అగ్నిహోత్రావధానులుగారు; ముహా(అ)యోగ్యమైన బ్రాహ్మణుడు, జటాంతస్వాధ్యాయి? యీయనే లఁబ్ధావధానులుగారికి తన కొమార్తెను వద్దెనిమిదివందల రూపాయలకు, కన్యాదానం చేయడానికి బేరమాడుకుని, కాబోయేఅల్లుడికి జేహూశుద్ధిచేశారు; అందుకే యీమధ్య లుబ్ధావధానులుగారు యేలినవారికోర్టులో ఛార్జీ దాఖలుచేశారు. అందులో ముద్దాయీ యీమహానుభావుడే! మల్లవరంలో సహస్రసూనజీవైన వళ బ్రాహ్మణశ్రేష్ఠుడుంటే ఆయనకు తన పెద్ద కుమార్తెను కన్యాదానంచేసి, రెండు పిల్లిశూనలు స్వీకరించేటప్పటికి పెళ్ళిలోనే బ్రాహ్మడిపుణ్యం అంతాముడి వరంపడం వేంచేశాడు. ఆపిల్లదానితరఫున భూములకొరకు దావా తెచ్చాడు. వీరు తమవంటి గవర్నమెంటు ఆఫీసర్లకి తరుచుగా సరిగలుగచేసి ప్లీడర్లని పోషిస్తూ వుంటారు. వీరి యోగ్యతలేమి, వీరి యంతఃకరణలేమి, వీరి సరసతలేమి, మరి యెన్నడమునకు శేషుడికైనా అలవికాదు. వారితరఫున కేసు దాఖలు చెయ్యడంకోసమే భీమారావు పంతులుగారు కోర్టుకు దయచేశారు. (విరసముగా నవ్వి కూరుచొనును.)

కలె—బలేశాబాస్ (గుమాస్తాతో) ఏది భీమారావు పంతులుగార్ని ప్రియాదు అర్జీ దాఖలుచేయమను. (గుమాస్తా పుచ్చుకొని దాఖలుచేయును.)

కలె—(కాగితమందుకొని) యేమిటయ్యా కేసుస్వభావం?

భీమా—చిత్తం, యీయన వెధవకొమార్తెని, యీయన కొమారుడికి చదువుచెప్పే గిరీశం ఆనేఆయన ఆలంకారాలూ, ఆస్తితోకూడ లేవతీసుకు వెళ్ళిపోయినాడు.

అగ్ని—దస్తావేజులూ, కోర్టుకాయితాలూ కూడానండి.

కలె—యేమిటి! ఆ, హా, హా, హా, హా, (నవ్వుచు బూట్సు నేలపై తట్టును) బలే శాబాస్ (అర్జీ చూచుకొని) యిన్నాళ్ళేమి చేస్తున్నారు?

భీమా—తహసీల్దార్ గారివద్దిర నేరం జరిగిన మూడో రోజునే మున్సబుకోర్టు వకీలు వెంకట్రావుపంతులుగారు, ఛార్జి దాఖలుచేస్తే ఆ తహసీల్దార్ గారు కేసు స్వభావం యేమిటని ఆడిగినారు. ఎబ్‌డక్షన్ అని వెంకట్రావు పంతులుగారు చెప్పేసరికి యింగ్లీషు రాకపోవడంచాత, తహసీల్దారుగారు ఆమాటయెప్పుడూ పిల్లనేపని చెప్పారు. తర్వాత కేస్ స్వభావం తెలుగున చెప్తే యీలాటి నేరం మాజూరిస్ డిక్షన్‌లో జరగదు, తోవలో రోడ్డుమీద యేతాలూకా సరిహద్దులో యెత్తుకు బోయినాడో ఆని ఆర్జీ దాఖలు చేసుకున్నారుకారు. లుబ్ధావధాన్లుగారి కూసీకేసు కామూప్ చేసిన తహసీల్దారుగారే యీయనండి.

నాయుడు—ఇంగ్లీషు రాకపోతేనేమండి? తహసీల్దారుగారు యెంతప్రాజ్ఞులు. పూర్వపు యూరోపియన్ అధికారుల్ని యెంతమందిని మెప్పించారు! ఆయన లుబ్ధావధాన్లుగారి కేసు కామూప్ చేశారని భీమారావు పంతులుగారు అంటున్నారు. యింకా యింక్వైరీ అవుతూఉన్న కేసులో అలా అన్నందుకు యీయనపైని తహసీల్దారుగారు పరువునష్టం ఛార్జి తేపడమునకు వీలుఉన్నది.

కరె—(భీమారావువైపుచూచి) పిల్లకు పదహారు సంవత్సరములకు లోపు యీడని రుజువున్నదా?

భీమా—జాతకం ఉందండి.

నాయుడు—కోర్టువారికి ఆజాతకం దాఖలుచేసుకోవాలి.

భీమా—యీకేసులో ఆయన మాట్లాడుతూ ఉంటే నే ఎంతమాత్రం నోచ్చేదిలేదు.

నాయుడు—యీకేసులో నాకూడా వకాల్తినామా ఉందండి (అని దాఖలు చేయును.)

భీమా—(అగ్నిహోత్రావధాన్లుగారితో) ఏమయ్యా యీయనకూడా వకాల్తీ యిచ్చావయ్యా.

అగ్నిహో—మొదటా, రామప్పంతులు యీయన కిప్పించారు.

భీమా—(అగ్నిహోత్రావధాన్లుగారితో) అయితే యేడువు.

[అగ్నిహోత్రావధాన్లు తెల్లపోయి చూచును.]

కరె—యేదీ జాతకం దాఖలు చెయ్యండీ.

[భీమారావుపంతులు దాఖలుచేయును.]

నాయుడు—కోర్టువారితో వకసంగతి మనవిజేసుకుంటాను. యీజాతకం విశ్వామిత్రుడంత యోగ్యుడైన బ్రాహ్మడిచేత తయారుచేయబడ్డది. అదుగో ఆమూల నిలబడ్డ రామప్పంతులుగారికి యీజాతకంలో మంచిప్రవేశం ఉందండి.

భీమా—నేను పేపర్డ్ పకీల్ని కేసు హీరింగు నేనే చేయవలెగాని, నాయుడు గారు చేస్తే నే నెంతమాత్రం వొప్పేదిలేదు.

నాయ—స్మాలెట్ దొరగారిదగ్గిర్నుంచీ యేజన్సీకోర్టులో పకాల్తీచేస్తున్నాను, డబ్బు చ్చుకున్నందుకు నాపార్టీతరఫున నాలుగు మాటలు చెప్పితీరుతానుగాని యింగిలీష్ చదువుకున్న కొందరువకీళ్ళలాగ నోబంటా మాట్లాకుండా కొయ్యలాగ నిలబడ నండి.

కలె—(అగ్నిహోత్రావధానులవైపుజూచి) మీకొమా ర్తె, యే సంవత్సరమందు పుట్టిం దయ్యా?

అగ్ని—అంగిరస.

కలె—జాతకంలో భావవుందే? బ్రాహ్మణ్యం పరువంతా తీసే స్తిరే గడ్డితిని పిల్లనమ్మా కున్నావు సరే కాని, యీలాటి ఫోర్జరీలు కూడా చేయిస్తావూ? బ్రాహ్మల్లో ఉన్నంత, ఖంగాళీ, మాలకూడూ మరెక్కడాలేదు. నీకుర్మార్గతవల్ల నీపుమార్తెను యీఅవస్థలోకి తెచ్చి మళ్ళీ ఎబ్డక్షన్ కేను కూడానా? నీపొట్ట కరిగించేస్తా నుండు. (గుమాస్తాతో) కేనులో నోటీస్‌లు చెయ్యి.

గుమా—(ఛార్జీ కాగితము జూచి) యిందులో ముద్దాయీ యింటిపేరూ సాకీనూ లేదండి.

నాయ—(లేచి) యీఅర్జి వల్లకాట్లో రామనాధాయ వ్యవహారం లాగుంది. ఇంగ్లీషు వకీళ్ళు దాఖలుచేసే కాకితాలు యీరీతినే ఉంటాయండి.

భీమా—(గుమాస్తాతో రహస్యముగా) తరవాయిలు నింపించలేదటయ్యా? (పైకి) యిలా నాయుడు గారు నన్ను తూలనాడుతూంటే కోర్టువారు ఊరుకోడం న్యాయంకాదు.

కలె—నాయుడుగారు మిమ్మ్ల నేమీ అన్లేదే?

భీమా—(తనలో) యిక్కడికి నేను రావడం బుద్ధిపొరపాటు.

క్లార్క్—(భీమారావు పంతులుగారితో) ఇంటిపేరూ, సాకీనూ యేమిటండీ?

భీమా—(అగ్నిహోత్రావధాన్లుగారితో) ఏమిటయ్యా?

అగ్ని—ఆయనపేరు గిరీశం, మరంతకంట నాకు తెలియదు.

కలె—చాబాష్; బాగాఉంది! అవధాన్లు గారికొమా ర్తెని యెవడో తీసుకుపోయినాడు కనక వాడి వూరూ పేరూ యెరిగినవాళ్ళు తెలియచెయ్యవలసినదని, దండోరా కొట్టించి గేజట్లో వేయించండి. పోలీసువారికి యెందుకు నోటీ సివ్వలేదూ! సాకీ నూ మొదలైనవి లేనిదీ కేను యడ్మిట్ చేయడానికి వీలులేదు. టిఫిన్‌కి వేళ యింది లేదాము (అని లేచి వెళ్ళిపోవును.)

అగ్ని హోత్రం—(భీమారావు పంతులుగారితో) ఏమండోయ్ కేసు ఆడ్డంగా తిరిగిందే?
(భీమారావు పంతులుగారు మాట్లాడరు.)
అగ్ని—యేమండోయి మీతోటి, మాట్లాడుతున్నాను.
భీమా—ఇచ్చినఫీజుకు పనైపోయింది; మళ్ళీ ఫీజిస్తేకాని మాట్లాడేదిలేదు.
అగ్ని—యేంపనైంది అఘోరంపని? కలక్టరు చీవాట్లు పెడుతూంటే ముంగిలా మాట్లాడక ఊరుకున్నావు!
భీమా—బంట్రోత్! యితన్ని నాపల్లిరికి రాకుండా గెంటేయ్.
అగ్ని—ఓహో బాగుంది వ్యవహారం! రామప్పంతులేడీ?
నాయుడు—(మెల్లగా వెనకనుండి వచ్చి) పోర్టరీమాట రాగానే వన్నసన్నంగా జారాడు యీపాటికి వారిఊరికి సగంతోవలో ఉంటారు.
అగ్ని—అయ్యో కొంపతీశాడే!
నాయుడు—ఇంగ్లీషువకీలుపరదాతీరిందా? పోర్టరీకి తమకూ—డా మతప్రవేశం అవుతుంది.
అగ్ని—అయ్యో సీయింట కోడి కాల్చా.
నాయుడు—రోజూ కాలుస్తూనే వుంటారు.

(తెర దించవలెను)

3-వ స్థలము : సోజన్యారావు పంతులుగారి కచేరీగది.

[సోజన్యారావు పంతులుగారూ, పోలిశెట్టి ప్రవేశింతురు]

సోజ—చూశారా శెట్టిగారూ యిప్పటిరోజుల్లో దేవబ్రాహ్మణభక్తి కోమట్లలోనే ఉన్నది. లుబ్ధావధాన్లుగారు బ్రాహ్మలు, వృద్ధులున్నా - ఆయనను కాపాడితే మీకు చాలానుకృతం ఉంటుంది.
పోలిశెట్టి—బాబు; తమశలవు కబ్బెంతర వేటి?
సోజ—చూశారా, మీరు సాక్ష్యంచెప్పి ఆయన్ని యీఆపదలోంచి తప్పించకపోతే నిజం దాచినందువల్ల ఆయనకి యేమి ప్రమాదం వచ్చినా, ఆపాపం మిమ్మల్ని చుట్టుకుంటుంది.
పోలి—అబ్బెంతరవేటి? బాబూ!
సోజ—నిజంగా కూనీజరగలేదని మీనమ్మకి పెళకదూ?
పోలి—అబ్బెంతరవేటి? బాబూ!
సోజ—ఆపిల్ల గోడదాటి పారిపోవడం మీరు చూశారుగదూ?
పోలి—అబ్బెంతెర వేటి బాబూ?

సోజ—మీరు అప్పుడు గుడ్డిమీదికి బాహ్యానికి వెళ్ళి ఉన్నారు.

పోలి—ఆబ్బెంతరవేటి బాబూ?

సోజ—మీరు బాహ్యానికి వెళ్ళినప్పుడు, సహాయానికి మీనాథుడును కూడా తీసుకు వెళ్ళారు?

పోలి—ఆబ్బెంతరవేటిబాబూ?

సోజ—(కలం కాగితం తీసి) యీసంగతులే వ్రాస్తాము చెప్పండి.

పోలి—యేటి బాబూ?

సోజ—మీరు చెప్పబోయే సాక్ష్యానికే స్టేటుమెంటు కట్టుకుంటాను; జరిగినది అంతా చెప్పండి — వ్రాస్తాను.

పోలి—మాయింట్లోళ్ళకి ఊడ్డోలవైద్యం బాగా ఉందని కబురెట్టారు. బాబూ నాకు నేతుబు కాళ్ళు ఆడకుండున్నాయి. బండీ పిదుర్చుకొచ్చాను — శల విప్పించండి — యీసాచ్చీకాల్లో తిరిగితే పిల్లాపేకా బతుకుతారా బాబూ?

సోజ—యింతసేపూ చెప్పారుకారేమి? ధర్మతనిజమే ఐతే చాలవిచారవైనసంగతి. మీరు సాక్ష్యం యలాగా తప్పుతారు. చెప్పేమాటలు ముందు వ్రాసుకుంటే మంచిది. లేకుంటే బోనెక్కినతరవాతతిత్తరపడిపోతారు, పదినిమిషములు పట్టదు. చెప్పండి వ్రాస్తాను.

పోలి—సాచ్చీకం తప్పదు బాబూ?

సోజ—యలాతప్పుతుందీ? నిజం చెప్పినవారు సాక్ష్యం పలకకపోతే మరి యవరు పలుకుతారు?

పోలి—బాబూ—తమరు పెద్దవొకీళ్ళూ. కోవటోడిమాటని కొట్టేయక, యింటారా?

సోజ—వినకేమి?

పోలి—నిజవేటి బాబూ? అబద్దవేటి బాబూ? నేను చూసి నిజవాఁ చెప్పినాను? గుడ్డిమీదికేటి నిశిరాత్రివేళ నేను బైటకెల్లవేటి? జొవ్వికెట్టుమీద పిశాచం అమాంతంగా సంపేసిపోదా! బాబూ! యేటిబాబూసాచ్చీకానికి ముండపోలిశెట్టి పోలిశెట్టే సెప్పాలా సాచ్చీకం బాబూ? తమవంటి అధికార్లని చూస్తే, పాణం యెగిరిపోతుందిగదా? తమరు తలిస్తే సాచ్చీకానికొక్కదవా? బాపనోళ్ళు నచ్చాప నచ్చలు. కొంచం సెయి తడిజేస్తే సాచ్చీకం చెప్పేసిపోతారు బాబూ.

సోజ—యీపాటికి చాలించండి. దొంగసాక్ష్యాలు నాదగ్గిర పనికిరావు. నిజం తెలిసిన సాత్రులే నాకు కావాలి.

పోలి—ఆపాటిమాట యెవరు సెప్పినారుకారు బాబూ, నిజంగా నాకేమీ తెల్దు, యేదేవుడు నెత్తి కొట్టమంటే ఆదేవుడు నెత్తి కొడతాను బాబూ.

సాజ—మరి యెరుగుదువని యెందుకు చెప్పావూ?

పోలి—బాబూ, నెప్పరంటే కనిష్టీబోళ్ళు ఊరుకున్నారా?

సాజ—యిప్పుడూమాత్రం ఊరుకుంటారా?

పోలి—చెప్పితే, యిన్నీ సిపికటరు పీకపిసికెయ్య బాబూ!

సాజ—చెప్పకపోతే హెడ్‌కనిస్టీబు పీక పిసకడా?

పోలి—ఆధికారాలంటి చెయ్యలంటే, మాలాటోళ్ళు అదల్లా సెయ్యాలిగదా బాబూ. లేకుంటే పీక్కురిగదా. 'పోలిశెట్టి సాచ్చీకం సెప్పాలి' అని హెడ్డుగారంటే, సిత్తం బాబూ అనాలి; "పోలిశెట్టి కబడదారు. సాచ్చీకం చెప్పితే పంపేస్తాను" అని యిన్నీ సిపికటరుగారయ అంటే, సిత్తం బాబూ అనాలి. హెడ్డుగారిని బదిలీచేస్తాం మరి భయపడకు" అంటే, సిత్తం బాబూ అనాలి. ఆరాత్రి నే నూళ్ళోనే ఉన్నానా బాబూ? లింగోరం సంతకి పోలేదా?

సాజ—మీ పాఠ్యాన్ని, నమ్మకాన్ని, లుబ్ధావధాన్లుగారికి నేను ధైర్యం చెప్పేనే?

పోలి—గొప్పధికార్లు! తమరు తలుస్తే ఆరికినోటేటి బాబూ? కోవిటాడిమాట కొట్టెయ్యండి బాబూ. తమనంటోరు తలుస్తే బాపన సాచ్చీకాలు నచ్చాపనక్కలు.

సాజ—మీయోగ్యత తెలిసిందనీ. చాలు, యీపాటికి వెళ్ళండి.

పోలి—(లేచి నిలబడి) కోపవాడ బాబూ? మేం బత్తగ్గలవా? ఆవు సెయ్యి బాబూ గుమగుమలాడేది ప్రతోరం పంపించుకుంటనా బాబూ?

సాజ—యీయినస్పెక్టరికి పంపండి.

పోలి—(వెళ్ళిపోతూ) ఆరతోరుఆరూ; తమంతోరుతమరూ. మాకిద్దరోహటిగాదా?

సాజ—చాలును వెళ్ళండి. వెళ్ళండి.

పోలి—తమకోవవస్తే బత్తగ్గలవాడ బాబూ. (గుమ్మందాటి) బతికాలనాదేవుడా? పెందరకాళే యింటికిపోయి యెంకటేశ్వర్లుకి అరిశటాపు సెయ్యి దివ్వెలిగిస్తాను.
(నిష్క్రమించును)

రంగస్థలము: వీధి

[అగ్నిహోత్రుడు, ధూర్తనాయుడు ప్రవేశింతురు]

అగ్ని—అప్పటికి కాస్త మానుకోమ్మంచారూ?

నాయడు—లేకపోతే మీకు చాలా ఉపద్రవం సంభవిస్తుంది. ఆ యింగిలీషు వకీలు అంతా పాడుచేశాడు.

అగ్ని—అయితే రావప్పంతులు వుడాయించేసినట్టేనా?

నాయడు—అందుకు సందేహావేటికి?

అగ్ని—నాకడియం పట్టుకుపోయి తాకట్టుపెట్టాడు?

నాయడు—దానికి నీళ్ళధారే.

అగ్ని—అయ్యో! అకడియం మూతాతనాటిది. మీరు మొన్న పిడ్డీతోవంట వొచ్చారే ఆసాండానియింట్లో తాకట్టుపెట్టాడు.

నాయ—రామ! రామ! ఆసరుగు దానిదగ్గిర వుంచేలేను. మీరుమిక్కిలి దానతాలూకు కంటె వకటి వాడే తీసుకుపోయి యెక్కడో తాకట్టు పెట్టాడు. ఆతానుబోతు మీకెలా దొరికాడు?

అగ్ని—రావప్పంతులు తాగుచాడా?

నాయ—మరి కడియం, కంటెకూడా తాగేశాడుకాడా?

అగ్ని—వీడిసిగతరగా!

నాయ—అవునుగాని, మీమీద పోర్జరీకేసు ఖణాయించరుండా డిప్టీకలక్టరుగారితో సిఫార్సుచేశానుగదా, నాకేమిస్తారు?

అగ్ని—యేవిచ్చేది? నాభి కొనుకోక్కడానికి దమ్మిడీ అయినా నాదగ్గిరలేదు. వూరికి చేరితేగాని డబ్బు పెగల్దు.

నాయ—పోనియ్యండి. ఒక ప్రామిసరీ నోటు రాయండి; రూపాయలు యిప్పిస్తాను.

అగ్ని—నాప్రాణం పోతే నోటురాయను. అప్పుపత్రం రాయనని మాతండ్రి చచ్చిపోయేటప్పుడు నాచేత ప్రమాణం చేయించాడు.

నాయ—అయితే మీతోకూడా మీవూరువస్తాను. ఒకబండెడు ధాన్యం యివ్వండి.

అగ్ని—డబ్బూ, దినుసూకూడా వొకేళ్ళనెత్తిన కొడితే, యేటి కేడాదీ బతకడం యెలాగు? రెండుపుట్లు మిరపకాయలిస్తాను.

నాయ—అదైనా యెంతకాదు. ఖరారేనా?

అగ్ని—అగ్నిహోత్రావధాన్లు అన్నమాట తప్పుచాండ్ర లుబ్ధావధాన్లు నన్ను ఖరార్చు చేశాడు. వాడికి శిక్షకాదేం?

నాయ—అవునుగాని, సోదిన్యారావుపంతులుగారు అతడికి సాయంచేస్తున్నాడు అధికారంతో ఆపంతులుమాట వింటారు.

అగ్ని—ఆపంతులు అవుధాన్లుకూతుర్ని పెళ్ళాడచాడా యేమిషి?

నాయ—ఆయనప్రారబ్ధం, దాన్ని పెళ్ళాడతాడా?

అగ్ని—మరియొందుకు, లుబ్ధావధాన్లు మీదపడి యేడుస్తాడు?

నాయ—సొజన్యారావు పంతులుగారు మహాదొడ్డవారు. కోట్లలో యెన్నవలిసిన మనుషులు. ఆపదలోవున్న యెవరికైనా ఆయనఉపకారం చెయ్యవలసినవారే?

అగ్ని—అవునైతే, వెధవముండని పెళ్ళాడిన చానాపుపీనుగును వెనుకేసుకొని నాపీక యెందుకు నొక్కుచున్నారు?—అడుగో ఆగాడిదకొడుకు!

[గిరీశం తొందరగా ప్రవేశించును. అగ్నిహోత్రావధాన్లు పక్కనుంచి గిరీశం మీదపడును. గిరీశం తప్పించుకుని కిందికి జారి, అగ్నిహోత్రావధాన్లు కాళ్ళుబట్టి లాగి "మావగారికి నమస్కారం" అని పరుగుచ్చుకొనును. అగ్నిహోత్రావధాన్లు కిందపడును.]

నాయ—అల్లుడుగారా యేమిటండీ? (లేవదీసి వొళ్ళు దులుపును.)

అగ్ని—వీడిశ్రాద్ధం చెట్టుకిందబెట్టా! యేడీ, వెధవని చంపేస్తాను?

నాయ—అల్లుణ్ణి హతవారిస్తే, కూతురు డబ్బిల్ వెధవౌతుంది శాంతించండి.

అగ్ని—నీయింట కోడిగాల్చా!

నాయ—అమోఘాశీర్వచనము పదండి.

౫-వ స్థలము: లుబ్ధావధానులు బస.

లు—రామనామతారకం। భక్తిముక్తిదాయకం॥

[గిరీశం ప్రవేశించి లుబ్ధావధాన్లును కాగలించుకొని 'అన్నయ్యా' అని యేడ్చును]

లు—యిదేవింట్రా?

గిరీశం—నీమీద కూనీకేసు వొచ్చిందని తెలిసి నిద్రాహారం లేకుండా యకాయకీని వొచ్చాను. మాఅన్నయ్యకీ వాళ్ళకీ కబురు పంపించావు కాదేవిఁ.

లు—యెవడేంజెయ్యాలి? అన్నిటికీ సొజన్యారావు పంతులుగారే వున్నారు అయితే అబ్బీ, అగ్నిహోత్రావధాన్లుగాడి భూతుర్ని లేవదీసుకు పోయినావట్రా? వాడికి తగినశాస్తిచేశావు. దాన్నిగానీ పెళ్ళిచూతం జడలేదుగదా?

గిరీశం—నేనెంత తెలివితక్కువపని చేస్తానునుకున్నావా అన్నయ్యా? నువ్వు నన్నే దో పెంచుకుంటావనీ, పెళ్ళిచేస్తావనీ మా వాళ్ళు కొండంత ఆశ పెట్టుకున్నారు గదా?

లు—యీగండం గడిస్తే పెంపకంమాట ఆలోచించుకోవచ్చును.

గిరీ—(గద్గదస్వరంతో) సొజన్యారావు పంతులుగారు చెప్పినమాటలు చూస్తే, యీ గండం గడుస్తుందని నాకు ధైర్యం తాళకుండా వుంది. నీకు కావలసినవాణ్ణి,

చదువుకున్నవాణ్ణి, బుద్ధిగుంతుణ్ణి గనక నీకు మంచి సలహా చెప్పమని సౌజన్యారావు పంతులుగారు నాతో మరీమరీ చెప్పారు.

లు—ఆయన్ని చూశావురా?

గిరీ—"చూశావా" అనా అడుగుతున్నారు? ఆయనదగ్గిరికి పెద్ద సిఫార్సు తీసుకు వొచ్చాను. ఆయనకి నామీద పుత్రప్రేమ, ఆ సంగతేమీ పాలుపోకనే, నన్ను మీతోటీ, పెద్దకనిస్టీబుతోటీ మాట్లాడి, మంచి సలహా యిమ్మని పంపించారు. గనక నామాట విను. యెందుకైనా మంచిది. ఒక వృత్తపత్రిక రాయి - కన్న కొడుకు లేనందుకు. ఉత్తరగతి చూసుకోవాలా లేదా?

లు—నాకువున్న బంధువులంతా నాదగ్గిర డబ్బు లాగాలని చూసేవారేగాని, నాకష్ట సుఖాలికి పనికిఒచ్చేవాడు ఒక్కడైనా కనపడ్డు.

గిరీ—ఒహ ణ్ణెతిస్తే నాయెన్నడైనా, ఓ దమ్మిడీ కొట్టిన పాపాన్ని పోయినావూ? నేచొక్కణ్ణేగను. నీమీద అభిమానం పెట్టుకు దేవులాడుతున్నాను మిగతా నీబంధువులకి యెవరికైనా నీమీద పిసరంత అభిమానం ఉందీ చెప్పు.

లు—లేకపోతే పీడా నాడా కూడా పాయెను.

గిరీ—నేమట్టుకు నీనగ్గిర ఒక్కదమ్మిడీ యెన్నడూ ఆశించలేదు. పిసరంకోసం దత్తత చేమకోమన్నాను. నన్ను కాకపోతే మరొకణ్ణి చేసుకో.

లు—యిహం యింతబాగా పెలగింది; పరంమాట బతికిఉంటే ముందు చూసుకుందాం.

గిరీ—సౌజన్యారావు పంతులుగారు నీకు మంచి సలహా యిమ్మని శలవిచ్చారు గనక నీతో యీమాట చెప్పాను; అంతే గాని ఆప్తులుచెప్పినమాట నువ్వు వినవన్నమాట నాకు బాగా తెలుసును-పోసెయ్యి-పరోమాట చెబుతాను, అదిఐనా చెవినిపెట్టు- నీకొకపెళ్ళి శీఘ్రం అయితే నీతరఫున నీవ్యవహారాలూ, సవహారాలూ చూడడానికి యవడైనా ఒకడుఉండాలా లేదా? నీబంధువుల్లోకల్లా యింగ్లీషు వొచ్చినవాణ్ణి, వ్యవహారజ్ఞానం కలవాణ్ణి నేను ఒక్కణ్ణేగదా? నాకో పవర్ ఆఫ్ టర్నీమాగొలికి యిచ్చెయ్యి.

లు—నువ్వెందుకు నన్ను దుక్కలిలో ఉన్నవాణ్ణి, మరింత దుక్కపెడతావు? అన్నిటికీ నాకు సౌజన్యారావు పంతులుగారు ఒక్కరే ఉన్నారు. ఆయన యేలా చెబితే ఆలా చేస్తాను.

గిరీ—నేనన్నమాటా ఆడేకదూ? ఆయన చెప్పినట్టు నువ్వేవిటి, యెవరైనా వినవల సిందే. ఈ రెండు సంగతుల విషయమయీ, ఆయన సలహా తప్పకుండా అడిగి, వారు యలా శలవిస్తే ఆలాచేదాం? యేవంటావు?

లు—ఇప్పటి నాచిక్కుకు పనికొచ్చేమాట ఒక్కటి లేదుగడ.

గిరీ—మరియెందుకొచ్చానను కున్నావు యింతదూరం? నేను వాడు వ్రాసిన ఉత్తరపు సంగతులు నువ్వు ఆలోచనలోకి తెచ్చిఉంటే, ఈచిక్కులు నీకు రాకపోనుగదా?

లు—అప్పుడు గడ్డితిన్నాను.

[హెడ్డుకనిస్టేబు, దుకాణదారు ప్రవేశించి]

హె—ఆవుధాన్లూ—ఈయనెవరు?

లు—నాతమ్ముడు.

హె—నాకేం తోచకుండాఉంది బైరాగి మాయమైపోయినాడు.

లు—అయ్యో! మరేవిటి సాధనం?

హె—అదే ఆలోచిస్తున్నాను.

లు—యెక్కడికి వెళ్లాడో?

హె—శ్రీ జగన్నాథస్వామివారి కలవోతూంది అని యీ ఉదయంనుంచీ అంటూ వొచ్చాడు.

దుకా—సారాదుకాణాల్లో యెతికితే, దొరుకుతాడు.

హె—అదేమాట భాయీ సిద్ధులు యేంజేసినా, వారికి తప్పులేదు. యేదుకాణంలో కూడా కానరాలేదు.

లు—ఆలాగైతే అనకాపిల్లిగోడ్డుగాని యెంతకండి.

గిరీ—బైరాగి యెందుకయ్యా?

హె—ఆయన అంజనంవేసి గుంటూరు శాస్త్రుల్నీ, వాడికూతుర్నీ చూపించాడు.

గిరీ—డామ్ నాన్సెన్సు గ్రోస్ సూపర్‌స్టిషన్—యీవెట్టికంట్లో యేదొరనమ్మ్తాడు?

హె—దొర్లు నమ్మకపోతే పోయేరు. అగుంట బతికి ఉందనీ, ఫలానాచోట ఉందనీ మనకి ఆచోకి తెలిస్తే చాలదా?

గిరీ—ఇగ్నోరెన్స! ఏమి ఆచోకీ తెలిసింది?

హె—ఆపిల్ల ఒక పూరియింట్లో కుక్కిమంచంమీద కూచుని యేడుస్తూన్నట్టు కనపడ్డది.

గిరీ—మీకే కనపడ్డదా?

హె—నాకెలా కనపడుతుంది? పాపం పుణ్యం యెరగని చిన్నపిల్లవాళ్ళకే కనపడుతుంది.

గిరీ—లోకం అంతటా పూరియిళ్ళూ కుక్కిమంచాలూ ఉన్నవిగదా, యేవూరని పోల్చడం?

హె—యీకాతి మళ్ళీ అంజనంవేసి ఊరుపేరు చెప్పిస్తానన్నారు.

గిరీ—యవిడెన్సు ఆక్టులో ఆంజనాలూ, పిళాచాలూ సాక్ష్యానికి చలికొస్తాయిటయ్యా?

హె—ఆబ్బెరాగిని మీరెరుగరు; ఆయన గొప్పసిద్ధుడు యేంజెయ్యాలంటే అది చెయ్యగల్డు. ఆతడు పక్కనిఉంటే నాకు కొండంత ధైర్యం ఉండేది. జగన్నాధస్వామిని సేవించుకుని సాయంత్రానికి ఆయన వొస్తే, నేను ఆదృష్టవంతుణ్ణి.

గిరీ—పదినోజులు ప్రయాణంగదా, ఒక్కరోజుకి పోవడం రాకడం యలాగ?

హె—ఆయనకీ వాయువేగం ఉంది.

దు—అప్పులాళ్ళు ఆగుపడితే, వాయువేగంగా యెగేస్తాడు. నాబాకీ వసూలు చేసుకోనిచ్చినారుకారుగదా భాయీ!

హె—వెధవబాకీ - యీగడం తప్పితే, నేను యిచ్చేస్తాను భాయీ.

దు—గడం తప్పేదేటి, నాసొమ్ము నాచేతిలో పడేదేటి భాయి?

హె—మీఅందరిసాయం ఉంటే దాటకేం భాయి?

దు—ప్రాణం పెడతాను భాయి. సాక్షెంమాట మాత్రం శలవియ్యండి?

హె—సాక్ష్యం పలకరా యేపిటి?

దు—దుకాణవేసుకు బతికేవాళ్ళకి సాక్షీకాలెందుకు భాయీ? యీతిరగడంనించి బేరంచెడ్డాది. యీవేళ ఊరికి పోకుంటే దుకాణం యెత్తిపెట్టాలి.

హె—యిదేనా మీస్నేహం, నేస్తం?

దు—మీవెంట తిరిగితే కొత్తహేడ్డుగారు—

హె—కొత్తహెడ్డేవిటి భాయి?

దు—యినసిపిక్టరుగారు, చెప్పినారు. నాసొమ్ము మాటేటి భాయి?

హె—యినస్పెక్టరుగాడు అన్నిందాలా నాకొంప తీసాడు!

దు—ఆబ్బెరాగాడు నాకొంప తీసినాడు. యిహ నాడబ్బునాచేతులో పడేదేటి?

(నిష్క్రమించును)

[అసిరిగాడు ప్రవేశించి]

అసిరి—(బుట్ట గోకుకుంటూ) బాబు, మా ముసల్దోనికి సాలొచ్చిందట - కబురెట్టింది బాబూ.

హె—వెధవా, సాక్ష్యం యివ్వందీ వెళ్ళిపోతావాయేమిటీ?

అసిరి—సాచ్చీకం అయిందాకా బతికుంతాదా బాబు?

హె—ఓరి, వెధవా, దొంగమాటలాడుతున్నావు. గుండె పగలగొడతాను. నీకెవ్వడా కబురు తీసుకొచ్చాడు?

అసిరి—మవవూరు బండోళ్ళొచ్చినారుబాబు.

హెం—గాడిదకొడకా, యిల్లు కదిలావంటే వీపు పెట్లగొడతాను.

అసిరి—యెళ్ళితే మీరు తంతారు, యెళ్ళకపోతే ఆరుతంతారు.

హెం—ఆరెవర్తా?

అసిరి—యినీసిపిక్కటోరు.

హెం—యీ యినస్పెక్టరు మరి సాక్ష్యం రానివ్వడు.

గిరీ—అసిరీ నాదెబ్బ నీకు తెలుసును _ యినస్పెక్టరూ గినస్పెక్టరూ జాంతేనై విన్నావా, తిన్నగా బోనెక్కి నిజవేదో సాక్ష్యం పలక్కపోతివట్టాయనా, పీక నులివేసి నిన్ను నూతిలో పారేస్తాను.

అసిరి—యేటిబాబూ! మీరో తెన్నాళ్ళు, ఆరోతెన్నాళ్ళు, యీరోతెన్నాళ్ళు, నాకేటెరిక బాటు? మీనాకరీకిదణ్ణం పోతాను, బాబూ ఆయమ్మ గోడగెంతడం నాకుసూపు లేదుబాబూ. గవరయ్యగోరు దెయ్యాన్ని సీసాలో యెడితే, గోడగెంతడం యేటి బావ? వొట్టిఅబద్ధం! నాకు సూపులేదు బాబు.

గిరీ—వాడు చూడందీ సాక్ష్యం ఆలా పలుకుతాడు, అన్నయ్యా?

లు—నాప్రాణంబ్ధం _ యేవరని జెప్పను?

హెం—యెవరీయనా? కేసులమొహం అంటే యీయనకేమైనా తెలుసునా?

గిరీ—కేసులమొహం నాకూ తెలియదు. నిజంమొహం పోలీసువాళ్ళకీ తెలియదు. అబద్ధసాక్ష్యాలశల్ల తప్పించుకోవడం కన్న, జెయిల్లో కూచోడవే ఉత్తమం. ధన ప్రాణాలు రొండూ పోయిన మనిషి అన్నవాడు అసత్యం ఆడకూడదు. ఆడించ కూడదు.

హెం—యేవిటండీ ఈయన శౌర్యసాహస్యం! యవరితడు?

గిరీ—నేను లుబ్ధావధాన్లుగారి తమ్ముణ్ణి _ నాపేరు గిరీశం అంటారు. నేను పరీక్షలు పాసైనవాణ్ణి, తెలిసిందా?

హెం—వెధనముండని తనులుకుపోయిన మహానుభావుడివి నువ్వేనా?

గిరి—డిఫమేషన్ అంటే మీకేమో తెలుసునా? నేను సొజన్యారావు పంతులుగారి స్నేహితుణ్ణి సాక్ష్యాలు యేరీతిగా ఉన్నాయో కనుక్కుని, అన్నయ్యగారికి మీకూ సలహాచెప్పమని పంతులుగారు నన్ను పంపితే వచ్చాను.

హెం—ఆలా అయితే మాకు మీరు సాయంచెయ్యాలిగాని, అబద్ధంలేకుండా సాక్ష్యం కావాలంటే యీభూప్రపంచకమందు యెక్కడైనా సాక్ష్యంఅన్నది వుంటుందా? నా నెత్తిమీద యెన్ని వెంట్రుకలున్నాయో, అన్ని సాక్ష్యాలు చూశాను. పెద్ద పెద్దవకీళ్ళు తయారుచేసిన సాక్ష్యాలు గూడా చూశాము. మీరు అనుభవం లేక నీతులు చెబుతున్నారుగాని, హైకోర్టు వకీళ్ళు కూడా తిరగేసి కొట్టమంటారు.

నీపుణ్యంవుంటుంది బాబూ, నిజం అబద్ధం అని తేలగొట్టక, యీవో ఒక కడకఅల్లి తయారుచేస్తేగాని ఆబోరు దక్కదు.

గిరీ—అన్నయ్యకీ, మీకూ సహాయం చెయ్యడంకోసం కాకపోతే అంత మూరంనుంచి నేను యెందుకు వచ్చానుగా? మీయిష్టం వొచ్చినట్టల్లా మీకు పనికివొచ్చే అబద్ధాలు మీరు పలికించడముకు నాఆశ్యంతరం యెంతమాత్రం లేదు. ఎబ్‌స్ట్రాక్టు ట్రూత్ అనగా సుద్ధసత్యవనేది, సాపేక్షత్వ భగవంతుడితో సమానమైన వస్తువ అన్నమాట మాత్రం మరిచిపోకూడదని నాఅభిప్రాయము. నేనుమట్టుకు నిజంకోసం సమయం వొస్తే సంతోషముతో ప్రాణం యిచ్చేస్తాను. "లోకోభిన్నరుచిః" అన్నాడు. కొందరికి కందిపప్పు పచ్చడి రుచి; కొందరికి పెసరపప్పు పచ్చడి రుచి; కొందరు అదృష్టవంతులికి రెండుపచ్చళ్ళు రుచి. అలాగనే, కొందరికి అబద్ధం రుచి; కొందరికి నిజం రుచి; చాలామందికి రెండింటి కలగలుపు రుచి. యిది లోకస్వభావం. గనక అవసరం గలిగినప్పుడు తెణుకూ వెణుకూ లేకుండా, అబద్ధం ఆడవలసిందే. ప్రస్తుతాంశంలో, అసిరిగాడిచేత అబద్ధం ఆడించడం నాది పూచీ. అసికీ నాత డాభా జ్ఞాపకం ఉండా, కబడ్దార్ - సాక్ష్యం యివ్వకపోతే చంపేస్తాను.

హెడ్—అలా తోవలోకి రండి భాయీ - చక్కం చెప్పులు కుట్టియిస్తాను. (లుబ్ధావధాన్లుతో) ఆఫండాలుడు కావడప్పుతులని నమ్మక, యిలంటి కావలసినవాళ్ళ మాటవింటే; మీకు యీగతి రాకపోవునుగదా?

గిరీశం—మావాడు కావలసినవాళ్ళ సలహాపంబూడండీ దత్తత చేసుకుంటానని యెన్నాళ్ళాయో అంటున్నాడు; దత్తతచేసుకుంటే కనిపెట్టి ఉండనా? "పోనీ, ఓపవ రాఫ్ ఎటర్నామా అయినా నాపేరి వ్రాయి, నీవ్యవహారాలు చూస్తాను" అంటే చెవిపెట్టడు.

హెడ్—యేవండీ అవుధాన్లుగారూ అలా చేయరాదటయ్యా?

లుబ్ధా—వెనకనుంచీ ఆలోచించాం.

గిరీశం—అధాత్తుగా, జెయిలులోకి లాగుపోతే, ఆపై నేనవేవిటి?

హెడ్—జయిలు సిద్ధపరిచారూ?

గిరీ—మాటపరసన్నాను. కీపించి పెలెంచాలి - యిన్‌స్పెక్టరుకు ప్రబలంగా వుంది. పోలిశెట్టి సాక్ష్యం బలకనని సోజన్యారావు పంతులుగారితో చెప్పి వూరికి వెళ్ళిపోయినాడు.

హెడ్—అయ్యో మరేమిటి గతి?

గిరీ—ఆజే పంతులుగారూ నేనూ, విచారిస్తూన్నాం.

[పూజారి గవరయ్య ప్రవేశించును]

హెడ్—గవరయ్యగారూ, గుర్తోజీ కనపడ్డారా?

గవ—యిదుగో నాతో వొస్తూ వుండే! మీ వెరటి అరుగుమీదే యింతసేపూ సమాధిలో వున్నారు.

హెడ్—నాకు వెరటి అరుగుమీద కనబడలేదే? పోనీండి ఆయన వొచ్చారంటే బతికానూ అన్నమాట _ యేరీ?

గవ—యేమి ఆలా ఆడుగుతున్నారు? యిదుగో మీరొచటా (కాళీజాగావేపు చూపును) మీకు కనబడలేదా యేమిటి? కాళీజాగావైపు చూసి) యేంగురోజీ తిరస్కరిణీవిద్య అవలంబించారేమి? ఓహో, మీగురువుగారి ఆజ్ఞ ఐందనా?—అయితే నాకెలా కనబడుతున్నారు?—నాకు మంత్రసిద్ధి కలదనా?—అయితే యెన్నాళ్ళు యిలా కనపడకుండా ఉంటారు?—ఒక్కపక్షమా? (హెడ్డుతో) ఆదీ వారు శలవిచ్చినమాట.

హెడ్—యీలోగా మాపిక్కి ఊరి అయిపోతుందే?

గవ—(కాళీజాగావైపు చూచి) యేమి శలవు? గురూ!—(హెడ్డుతో) మీకేమీ ఫర్వాలేదన్నారు.

హెడ్—యీరాత్రి అంజనం వేయిస్తానన్నారుగదా యెలాగ?

గవర—(కాళీవైపు చూచి) యేం శలవు?—(హెడ్డుతో) అన్నిపనులూ నాచేత చేయిస్తామన్నారు.

హెడ్—వారు కనపడితే బాగుండును.

ఆసిరి—ఆడేటి బాబూ, ఆరు నాకగుపడుతున్నారు!

గవర—సిద్ధులూ, పిశాచాలూ, మాలాంటి మాంత్రికులకి కనపడతారు. వాడిలాంటి మూఢభక్తులకు కనపడతారు; పాపం పుణ్యం యరిగని పసిపిల్లలకి కనపడతారు. ఇతరులకు కనపడరు.

గిరీ—డామ్, హంబగ్. (కట్టతో గవరయ్యపక్కని కాళీ జాగాకొట్టి) యడుగున్నా డిక్కడే హెడ్ గారూ, యిదంతా గ్రౌండ్‌చీ ఆఫ్ బేడెన్.

గవర—నువ్వు రెండు యింగిలీషీ ముక్కలు చదువుకుని నాస్తికుడివికాబట్టే, మావో తాత్పర్యాలు పోతాయనుకున్నావా దేవీవిటి? నువ్వు సొట్టకుర్చీ తిప్పితే సిద్ధులకి తగుల్తుందా? నీలాగే పెద్దకాయితాలు చెప్పిన రిజిస్టరికి, స్మశానంలోకి తీసికెళ్ళి దెయ్యాన్ని చూపించేసరికి, ఆర్నెల్లు వూపిరం పెట్టుకున్నాడు. సిద్ధుల్ని నిందిస్తే బుట్టపగుల్తుంది.

ఆసిరి—ఆడేటి బాబూ, బైరాగోరు!

గిరీశం—(ఆసిరిగాడిపైని ఉరుకు) వెధవా, దేనికిరా?

ఆసిరి—లేదుబాబూ, లేదుబాబూ ఊత్తినన్నాను.

గిరీశం—దొంగగాడిదకొడకా. (హెడ్డుతో) మీరు సాక్ష్యానికి పదుకోవడం మానేసి యీగసరయ్య మాయల్లో పడితే మరి తేల్తారా?

హెడ్—అన్నా—ఆలా అనకండి. వీరిసాయంవల్లే మనం వొడ్డెక్కాలి. (చెవిలో) గవరయ్యగారు మనకి ముఖ్యమైన సాక్షి.

గవర—శిరస్తాపన భ్రష్టులు చేరనిచోట మాంత్రికులూ, సిద్ధులూ పుడజగదు-(కాళ్ళ వైపుచూసి) రండి గుర్తోజీ మనతోపని మూం పోదాం.

లు—గవరయ్యన్నా, యెక్కడికి వెళ్తారు!

గవర—నాకు తోచినచోటికి.

లు—మరి సాక్ష్యమో?

గవర—అవధాన్లుగారు వెళ్ళాడినది కామినీపిశాచం 'అది మనిషి, గోడగెంతి పారిపోయిందీ' అని నేను అబద్ధపుసాక్ష్యం చెప్పానంటే మరి మంత్రం అన్నది నాకు మళ్ళీ పలుకుతుందా? నావొంతు ఆగిరీశాన్ని సాక్ష్యం పలకమను.

"నమ్మి చెడినవారు, లేరు।
నమ్మక చెడిపోతే పోయేరు॥"

(గిరీశంతో)—యిన్నిపికటరుగారు నీకంటే యింగిలీషు చదువుకున్నా ఆయనకి మన శాస్త్రాల్లో నమ్మకాలు పోలేదు.

హెడ్—ఆయనదగ్గిరికి వెళ్తారా యేమిటి?

గవ—(వెళ్ళుతూ) కబురంపించారు.

హెడ్—రండి రండి గవరయ్యగారూ చిన్నమాట.

గవర—(వెళ్ళుతూ) చిన్నమాటేదో (గిరీశమును చూసి) ఆ మహానుభావుడుతో చెప్పండి. (నిష్క్రమించును)

హెడ్—(గిరీశంతో) యీసాక్ష్యం మీరు మాట దక్కించుకున్నారు - మరి సాక్ష్యవన్నది లేదు.

గిరీశం—ఆమాటకొస్తే నేనే సాక్ష్యానికి దిగి, నేను నీళ్ళు గారించేస్తాను. నాశక్తి చూతురుగాని, సోజన్యారావు పంతులుతోమాత్రం ఆమాట యింకా చెప్పకండి. (తెర దించవలెను)

ఉ-వ స్థలము : సోజన్యారావు పంతులుగారియిల్లు.

మేడపైని పంతులుగారి పడకగది. ఒక బల్లపైని సన్ననిగాజుదీపము కొంచము వెలుతురు కలుగజేయును. గదిమధ్యను మెట్లపైపునున్న గుమ్మమునకు యెదురుగా దోమతెర మంచముండును, దానిపైని సోజన్యారావుపంతులు మేలుకుని పరుండి

యుండును. మంచము చెండవప్రక్కను చిన్న కౌన్సుబల్లపైని గిల్టుకవరూ అంచులో గల భగవద్గీతా పుస్తకము ప్రక్కని కుర్చీమీద గిరీశం కూర్చుని యుండును.

గిరీ—నామనస్సు జైలమ్మాలో చాలా ఖేదిస్తూందవండి. యేరీతినైనా నాఅన్నగారు యీఆపద దాటుదురా అని ఆతృత ఒకపక్కా, అసత్యమునా కార్యసాధనంగా చేసుకోవడంఅనే జిఘాస ఒకపక్కా నన్ను పీడిస్తూన్నవండి. "అబద్ధపుసాక్ష్యం వొద్దు. నిజమైనసాక్ష్యం జాగ్రత చెయ్యండి" అని హెడ్‌కనిస్టీబుతో నేను అనే సరికి నాపైన కొండంత కోప్పడ్డాడండి. నిజమైన సాక్ష్యం ప్రయత్నిస్తే దొరకదా అండి?

సోజ—నిజమైన సాక్ష్యం! యేం సత్యకాలం! నిజవాడేవాడు సాక్ష్యానికి రాడు. సాక్ష్యాని కొచ్చినవాడు నిజవాడ్కేడు.

గిరీ—యెంచేత అట్కేడండీ?

సోజ—వాదికి బాధించే నిజం వాదితరపు వకీలికి అక్కరలేదు. ప్రతివాదిని బాధించే నిజం ప్రతివాది వకీలుకి అక్కరలేదు. క్రాసెగ్జామినేషను ఆరంభం అయేసరికి యెంతటిసాక్షి కవిత్వం ఆరంభిస్తాడు. అంచేతనే పెద్దమనుషులు బోనెక్కడానికి భయపడతారు.

గిరీ—వకీళ్ళు అబద్ధాలాడస్తో న్యాయం కనుక్కోడానికి జీతం పుచ్చుకునే జడ్జీ యేం జేస్తాడండి?

సోజ—ఉభయపార్టీల వకీళ్ళు ఆడించేఅబద్ధాలూ చెయిపీకేట్టు రానుసుంటాడు.

గిరీ—అయితే యెందుకండి యీకోర్టులు?

సోజ—నేను అదే చాలాకాలవాయి ఆలోచిస్తూ వుంటిని. పెద్దపెద్ద వకీళ్ళు కూడా సిగ్గుమాలి బరిపెట్టి దొంగసాక్ష్యాలు పాఠం చెబుతారు, కొందరు మృదువర్లు తిరగేసి కొట్టమంటారు. నావంటి భూదస్తులం యింకొక కొందరం ఆట్టి సాహసానికి వొడిగట్టుకోంగాని మూపార్టీలతరపున సాక్ష్యులుకూడా అబద్ధం చెబుతున్నారని యెరిగిస్నీ వూరుకుంటాం. యిలాటి అసత్యానికి అంగీకరించ వలసివస్తుందనే, నేను ప్రాక్టీసు చాలా తగ్గించుకున్నాను. క్రమంగా యీవృత్తే మానుకోవడము సంకల్పం కూడా ఉంది.

గిరీ—అందరూ తమవంటి వకీళ్ళే అయితే అసత్యం అన్నది వుండనే వుండదండి వకాల్తీలో యింత అక్రమం ఉందన్నమాట నేనెరగనండి. యేమైనా సహించగలను గాని అసత్యం అన్నది సహించలేనండి.

సోజ—ఒక్క అసత్యంతో కుదరలేదు. సాధారణంగా వకాల్తీలో చాలా ఉన్నాయి. అంటినాచ్‌లాగనే, అంటీ వకీల్ అని వక మూవ్‌మెంటు మనదేశంలో సారు

చెయ్యడము ఆవశ్యకత కలిగేటట్లు కనబడుతుంది. హెడ్‌కనిస్టీబుది తప్పుకాదు, దొంగసాక్ష్యం కల్పిస్తేనేగాని కేసులు గెలియవు. మీరు సత్యమార్గంలో తరిఫీదైన మనుష్యులు ఔటచేత, మీరు కేసులు నడిపించేమార్గాలు వీళ్యంగా ఉన్నాయి.

గిరీ—మరి మాఅన్నగారి గతి యేవిఁటండి?

సోజ—ఒక్కటే సాధన వుంది. ఆ గుఁటూరుశాస్త్రులు యెవరో పోల్చినట్లుగుంటే, యితరసాక్ష్యం అవసరం ఉండదు.

గిరీ—పట్టుపడే మార్గం దేవుఁదో తమరు కలవిస్తే మాఁవు లోకాలూ గాలించి అయినా పట్టుకుంటానండి.

సోజ—మీయౌదార్యతకు నాకు చాలా సంతోషంగాఉంది. మీలాఁటి యెంగ్ మెన్ రావుగాఁఉంటే, మనదేశం బాగుపడును. మీప్రయత్నం సానుకూలంగా తగిన బందోబస్తు యీవత్తూ నేను చేస్తాను. మీస్వంత చిక్కులు కూడా వదిలినవిగనుక మీరు వెంటనే బయలుదేరి వెతకడం ఆరంభించవచ్చును. యీకారణంచేత మీ వివాహం పోస్టుపోన్ కావలసివొస్తుందిగదా అన మాత్రం విచారిస్తున్నాను.

గిరీ—అట్టివిచారం తాము పడనక్కరలేదు. మాగురువుగారిఉపదేశం డ్యూటీముందూ ప్లెజర్ తరవాతానండి అందులో నేను చిన్ననాటినుంచీ కోంచం కాన్‌సెన్‌ట్రేషనూ ఇంద్రియనిగ్రహమూ అభ్యాసం చెయ్యడంచాతనూ, వొళ్ళు మరిచి యెల్ల ప్పుడూ యేదో ఒకవ్యాపకంలో కొట్టుకుంటూ మండడంచాతనూ స్త్రీనుఖములు యెడల నాకు విముఖతలానండి. అందుచేతనే మావాళ్ళంతా నాకు నెపోలియన్ ఆఫ్ ఆంటీనాచ్ అని పేరుపెట్టారు. యీజీవితకాలపంతా సోషల్ రిఫారమ్‌కింద వినియోగపరుద్దామనే నిర్ణయంతో వివాహం మాని మాగురువుగారిదగ్గిర లెక్చెసెంటుగా ప్రవేశించానండి. బుచ్చమ్మయొక్క హృదయసైర్మల్యమూ, ఆమెయెదురపసాచూచిన్నీ, నాశిష్యుడియందు నాకు ఉండే ప్రేమాతిశయంచేతనున్నూ, ఆమె యందుకూడా ప్రేమాతిశయం నాకు కలిగి, ఆమెను వివాహం కావడముకు వొప్పుకున్నానుగానండి. ఇంద్రియసుఖముల నపేక్షించి కాదు. ఆమె కూడా నన్ను ప్రేమించి, విధవావివాహము కూడుననే నిశ్చయముతో నన్ను వివాహము కావడముకు అంగీకరించారండి. గనక మామారియేజి అనేది, ట్రూ లవ్ మారియేజిగాని సాధారణపు విడో మారియేజి కాదండి.

సోజ—మాగురువుగారూ ఆలాగే వ్రాశారు. గాని మీరు విడో మారియేజి చేసుకుంటే మీఅన్నగారు మిమ్మల్ని పెంచుకోరేమో?

గిరీ—తమమాటను ఆయన అతిక్రమించబోరండి. ఒకవేళ ఆయన తప్పుకపోతే, దత్తత వదులుకుంటాముగాని, ప్రాణసమానురాలైన బుచ్చమ్మను విడవనండి.

సోజ—ఆమె అదృష్టవంతురాలు.

గిరీ—ఆట్టి స్త్రీరత్నము (చడిలేకుండా ఒక మనిషి మెల్లెక్కి వచ్చి ద్వారముదగ్గిర తనకు యెదురుగా నిలిచిఉండడముచూచి గిరీశం నిర్ఘాంతపోయి మాటమాని నోరు తెరచును. ఆవైఖరి సోజన్యారావుపంతులు కనిపెట్టి)

సోజ—యేవిటి అలా చూస్తున్నారు? (గిరీశంచూస్తూఉన్నవేపు తానును దృష్టితిప్పి వచ్చినమనిషిని చూచును.)

గిరీ—యిటిస్త్రీరత్నము కొరికిన కారణంచేత నేనే అన్నట్టవంతుణ్ణి అని భావిస్తాను. అయితే 'పగోపకారః పుణ్యాయ। పాపాయ పరపీడనం' అన్న న్యాయప్రకారం, ఒకర్ని కాపాడి ఉపకారంచెయ్యడం ఉత్కృష్టమైన పుణ్యం. నిష్కారణంగా, వాడిమానాన్ని వాడు బతుకుతున్నవాడికి అపకారం చెయ్యడం పాపానికి కారణం, గనుక మాఅన్నయ్యని ఎంతకష్టపడి అయినా నేను కాపాడడం విధి అని యెరుగుదునండి.

సోజ—(కొత్తగా వచ్చిన మనిషితో) యెవరు మీరు?

కొత్తమని—జరూరు ప్రయోజనం కలిగి వచ్చానండి — వర్తమానం చేయకుండా వచ్చినందుకు క్షమించవలెను — కింద నౌఖర్లు కానరాలేదండి.

సోజ—రండి కూచోండి.

గిరీ—(లేచివెళ్ళి ఒక కుర్చీ తెచ్చి తనకుర్చీ ప్రక్కనువేసి) దయచెయ్యండి.

కొత్తమనిషి—(కూచోక) అక్కర్లేదు.

సోజ—కూచోండి. (కొత్తమనిషి కూచొనును) తాము యెవరండి?

కొత్తమనిషీ—నేనెవరో మనవిచేయక తీరదాఅండి?

సోజ—యేకారణంచేతనైనా పేరుచెప్పడం యిష్టం లేకపోతే, చెప్పనక్కరలేదండి.

కొత్తమనిషి—నేవచ్చినపనికి నాపేరుతో పనిలేదండి. కొన్ని కారణములచేత నా పేరు చెప్పడముకు వీలులేదండి. క్షమించవలెనని ప్రార్థన.

గిరీ—షేక్‌స్పియర్ అన్నాడుకాదాఅండి. 'వాట్సినెనేమ్?' అని? దానిని నేను చిన్నగీత ముక్కగా తర్జుమాచేశానండి. 'పేరులోనేమి వెన్నిధి యున్నది' మన శాస్త్రాల్లో కూడా యెవరిపేరు వారు గట్టిగా ఉచ్చరించితే పాపమన్నారు. తమకు విశదమే.

కొత్తమనిషి—మరివొకరితో అయితే కల్పించి మారుపేరు చెప్పుదును. తమచోట అబద్ధం ఆడజాలనండి.

గిరీ—భోజరాజు ముఖంచూస్తే కవిత్వంపుట్టినట్టు, తమముఖంచూస్తే యెట్టివాడికైనా నిజవే నోటంట వొస్తుందండి.

కొత్తమనిషి—ఒకవొకరికి తప్పు.

గిరీ—"సచేమాన్ ఈజ్ టుబిపిటీడ్" అనగా అట్టి మనిషి ఉంటే ఆమనిషియెడల మనం కనికరం కలుగజేసుకోవాలి — అంతే.

సోజ—అసత్యమేది యెవరితోనూ ఆడకూడదు.

కొత్తమనిషి—మంచివారియెడల మంచిగానూ, చెడ్డవారియెడల చెడ్డగానూ, ఉండమని మాతల్లిగారు ఉపదేశం చేశారు. అంచేత తమతో అబద్ధమాడవన్నాను.

సోజ—మీతల్లిగారు పూజ్యులేగాని, వారి ఉపదేశంలో మీరు కొంచెము సవరణ అవలంబించి కడుం నయమూ మార్చి, మనం చెడ్డవారని అనుకునేవారియెడల కూడా మంచిగా ఉండుటకు ప్రయత్నముచేస్తే, దయాపరిపూర్ణుడైన భగవంతుడు సృజించిన యీలోకము మీకు మరింత యింపుగా కనపడుతుంది. మీకూ మీ పరిచయం కలిగినవారికి మరింత సౌఖ్యము కలుగుతుంది. కాక మంచిచెడ్డలు ఏర్పర్చగలిగినవాడు యెవడు? మంచిలోనూ చెడ్డ ఉంటుంది. చెడ్డలోనూ మంచిఉంటుంది.

గిరీ—యేమి విలక్షణమాటలు! ఒక చెడ్డమనిషి ఉన్నాడనుకొండి. ఒక్కణి అనడవేం దుకు? నేనే ఆచెడ్డవాణ్ణి అనుకొండి. అట్టిచెడ్డవాడనైన నాయెడల మంచిగా ఉండడమే నాయోగ్యత. తమవంటి మంచివారియెడల అంతా మంచిగానే ఉంటారు. "తిరస్కారికి నుపకారము నెప సెన్నక చేయువాడు నేర్పరి సుమతీ" అని కవి అన్నమాట పర్ ఫెక్ట్ జెమ్ కాదాఅండి?

సోజ—నాభావం మాబాగా ఉపన్యసించారు.

కొత్తమనిషి—(సోజన్యారావుపంతులుతో) తమవాక్యం గురూపదేశంగా భావించి యిటుమీదట చెడ్డవారియెడల కూడా మంచిగా ఉండడమనుక ప్రయత్నిస్తాను. తమశిష్యరికం లభించడం నాకు పెన్నిధి. సత్పురుషులసర్శనం సకలైశ్వర్యం కలది. తాము మంచిలో చెడ్డ ఉంటుందని శలవిస్తిరి. పరిపూర్ణమైన తమ మంచిలో చెడ్డ లేదని వింటున్నాను.

సోజ—పరిపూర్ణమైన మంచి ఒక్క భగవంతుడియందే కలదు. నాచెడ్డ లోకవేద వెరుగును?

గిరీ—ఖిసనరీ ఒరిజినల్ సీన్ అంటాడండి. మనవాళ్ళు దుష్కర్మ అంటారు. దాం తస్సాగొయ్యా (ఔగ్ యువర్ పార్డన్) ఆ ఒరిజినల్ సిన్, లేక కర్మ, అనేది యెంతమంచివాడినైనా, యెంత కట్టుదిట్టవేదనవాడినైనా రెక్కపట్టుకుని తప్పు తోషలోకి లాగుతుంచండి. తమకు పిశేదముకానిది యేమన్నది?

సోజ—"బలవానింద్రియగ్రామో విద్వాంసమపికర్షతి" అని గీత చెబుతూంది. యెవడిచెడ్డ వాడు చూచుమని, మంచినే పైకి కనపర్చుతాడు.

కొత్తమనిషి—ఒకానొకరు లేని మంచిని కూడా ఉన్నట్లు ప్రచురపరిచి లోకాన్ని భ్రమింపచేస్తాను.

సోజ—సత్యం. అందుచేతనే మంచిచెడ్డలు మనసే యెరగవలెగాని లోకమేవెరుగును అని అన్నాను.

కొత్తమనిషి—నటనవల్ల కొద్దికాలమే లోకానికి కర్పూ కప్పవచ్చునుగాని, నిడివిమీద బంగారాన్ని, యిత్తడినీ లోకం యేచ్చిస్తుందండి. (గిరీశంతో) యేమంటారు?

గిరీ—పంతులుగారికి నిద్రాభంగవౌతుంది, మీరు వచ్చినపనేదో—

కొత్తమనిషి—సౌజన్యారావు పంతులుతో స్వాభావికంగా మంచికి లోకం గుడ్డీ, చెడ్డవెతకడానికి చారెడుకళ్ళు; గనక, చూచ్చూచ్చి, లోకం ఈయన మంచివారు అని నిర్ధారణచేసినతరవాత, వారు మంచివారు కాకతీరదండి _ తమవంటి మంచి వారు వలవేస్తే యొక్కడా కనపడడం కష్టంఅండి. గనక తమ దర్శనం నాకు కావడంవల్ల యీరోజు, నాజన్మానికల్లా మదినంగా భాగించి సంతోషిస్తున్నాను.

గిరీ—(సందేహవేదనీటి!)

సౌజ—మంచిగా ఉందాపని ప్రయత్నిస్తున్నాను. అంతకన్న నాయందు యోగ్యత యేమీలేదు. మీరు వచ్చినపని చెప్పారుకారు.

గిరీ—నేను కనుక్కొని తమతో ఉపయం మనవిచేదునా?

సౌజ—జరూరు పనిమీద వచ్చినవారూ, పేరుచెప్పనివారూ, మీతో వారి కార్యం చెబుతారా? మీది యెంత సత్యకాలం!

గిరీ—వారికి నేనేమైనా సాయంచేయడానికి అవకాశం ఉంటుందేమో అనీ, తమకు నిద్రవేళైందని మనవిచేశాను.

కొత్తమనిషి—గిరీశంగారు లోకోపకారపరులు.

సౌజ—మీకు కృతపరిచితులా?

కొత్తమనిషి—వారిని యెరగనివారెవరండీ?

గిరీ—వారు నాయందు ఉండేపక్షపాతంచేత అలా శలవిస్తున్నారుగాని, నన్ను అంతా యెరగడానికి నేనేపాటివాణ్ణినిడి. అయినా తరుచుగా లెక్చర్లు యిస్తూ ఉండడం చాత, వీరివంటి సత్పురుషులు నన్ను యెరిగిఉండడం కద్దు; సత్కరించడం కద్దు. వీరిని కూడా నేను చూచిఉందును. అందుచేత నే వీరు కనపడగానే, యెవరు చెప్మా చూచినట్టుందీ! అని కలవరపడ్డాను. వారు కూడా ప్రచ్ఛన్నులై ఉందామని నిశ్చయించుకున్నారు గనక, నేను జ్ఞాపకం తెచ్చుకోడానికి ప్రయత్నం చెయ్యను; నేను పోయి పరుంటాను. తామ ఉభయులు నూట్లాడుకోవొచ్చును.

సౌజ—అలాగే చెయ్యండి.

గిరీ—(సౌజన్యారావు పంతులుతో) నమస్కారం, (కొత్త మనిషితో) మీరు బ్రాహ్మలా?

కొత్తమనిషి—కాను.

గిరీ—(కొత్త మనిషితో) అయితే, దాసోహం!—టుదిఅన్నోన్! నిశ్చయించుతూ గుమ్మునుదగ్గరకు వెళ్ళి తిరిగిచూసి కొత్తమనిషిని బతిమాలుకున్నట్లు శలైన యించి వెళ్ళును.

సౌజ—గిరీశంగారు కవి _ మహాయోగ్యుడైన చిన్నవాడు.

కొత్తమనిషి—వితంతువులను పెళ్లాడడం, యాంటీనాచిలకూడా మంచికిఅవశ్యకవేనా అండీ?

సౌజ—వితంతువులను, యిష్టమైతే పెళ్ళాడవొచ్చును లేకుంటే మానవొచ్చును.

మంచితో దానికి పనిలేదు. గాని వేశ్యాసంసర్గ కలవాడు యెన్నడూ మంచివాడు కానేరడు.

కొత్తమనిషి—అంతేనా అండి, లేక వేశ్యను చూడరాదు; వేశ్యతో మాటాడరాదు; వేశ్యపాట వినరాదు; అని నిర్నయంకూడా వున్నదాఁండీ?

సొజ—అలాటి నిర్నయం ఉంటే మరీ మంచిది.

కొత్తమనిషి—తమరు యాంటినాచ్ అనుసంటాను.

సొజ—ఔను.

కొత్తమనిషి—(చిరునవ్వు నవ్వుతూ) గిరీశంగారూ యాంటీనాచేకదా అండి?

సొజ—మీకు తెలియదా? ఆయన యాంటినాచికి గురువు.

కొత్తమనిషి—ఆయన నాకుకూడా గురువులేనండి.

సొజ—అలాగనా? నాకు చాలా సంతోషం.

తమనిషి—యీవిషయంలో చాలాకాలవాయి నాపు వక్క సందేహం వుండిపోయింది; తుమిస్తే మనవిజేస్తాను'

సొజ—చెప్పండీ - తప్పేమి?

కొత్తమనిషి—వేశ్యలను పాటకు పిలవఁబోతే, వాళ్ళు బతకడం యెలాగండి?

సొజ—పెళ్ళి చేసుకుంటేసరి.

కొత్తమనిషి—గిరీశంగారిలాంటివారిని అనాశ్రయు అభిప్రాయం?

సొజ—యేమిమాట అన్నారు! రేపో నేడో ఆయన ఒక పవిత్రమైన వితంతువును పెళ్ళికానైయున్నారుగదా, వేశ్యనా పెళ్ళాడుతారు?

కొత్తమనిషి—జపానుదేశంలో గెయిషాలని వేశ్యలువున్నారనీ, వాళ్ళనిగొప్ప గొప్ప వారు కూడా పెళ్ళాడతారనీ యీ గిరీశంగారే కాబోలు చెప్పగా విన్నాను. జపాన్ దేశం గొప్పదేశం అని అంటాఁరండీ?

సొజ—ఔనుగాని, గొప్పదేశంలో ఉన్న చెడ్డనే మనం అవలంబించాలా? గిరీశంగారు అట్టి అపవిత్రమైన పనికి ఇయ్యకొనరు.

కొత్తమనిషి—అయితే పెళ్ళిచేసుకోగోరిన వేశ్యలకు కోరతగిన వరులు దొరకడం యెలాగండి? లేక యెట్టివారైనా సరే అని తమ అభిప్రాయమా అండి?

సొజ—యీసంగతి యింకా నేను ఔనా ఆలోచించలేదు—వేశ్యలు విద్యలు నేర్చి యితరవృత్తులవల్ల సంక్రమించే పనులు చెయ్యరాదా?

కొత్తమనిషి—అట్లాచేస్తే, తమవంటివారు వాళ్ళను వివాహమాడుదురా?

సొజ—యేం ప్రశ్న? నేను యెన్నడూ వేశ్యను పెళ్ళాడను. నాయెత్తు ధనం పోస్తే వేశ్యను మాట్టను.

కొత్తమనిషి—ప్రమాదంవల్ల వేశ్యశరీరం తమకు తగిలితే?

సొజ—(నవ్వుతూ) తగిలిన శరీరం కోసేసుకుంటాను. చిత్రమైన ప్రశ్న లడుగుతున్నారు?

కొత్తమనిషి—వేశ్యజాతి చెడ్డ కావచ్చును గాని తాము శలవిచ్చినట్లు చెడ్డలో మంచి ఉండకూడదా? మంచి యొక్కడనున్న గ్రాహ్యంకాదా అండి?

సోజ—మంచి యొక్కడనున్నా గ్రాహ్యమే గాని మీరు వచ్చినపని చెప్పేరుకారు?

కొత్తమనిషి—నాపనిమట్టుకు మిమ్మల్ని చూడడమే.

సోజ—చూడడానికి నిశీధివేళ రావలెనా?

కొత్తమనిషి—మీపని మించిపోకూడదని అట్టివేళ వచ్చాను.

సోజ—మించిపోయేపనులేవీ నాపనులలో లేవే?

కొత్తమనిషి—దరవస్థలో ఉన్నవారి పనులల్లా తమ స్వంతపనులుగానే యోచింతురని లోకులల్ల విన్నాను. నాకేం లేదు. ఆపద్ధాన్లుగారి కేసులో గట్టి సహాయం చెయ్యగలిగినవారి నొకరిని నేను యెరుగుదునండి.

సోజ—అలాగైతే మిమ్మల్ని మాపాలిట దేవుణ్ణిగా భావిస్తాం.

కొత్తమనిషి—అంతమాట నాకు దక్కాలిగదా అండి?

సోజ—యేమి అలాగ అంటున్నారు?

కొత్తమనిషి—మరేమీలేదు. ఆకార్యసాధనము ఒక వేశ్యవల్ల కావలసి ఉన్నది. అదీ చిక్కు.

సోజ—డబ్బు యిద్దాం.

కొత్తమనిషి—ఆవేశ్య ద్రవ్యానికి సాధ్యురాలు కాదండి.

సోజ—అయితే మరేమి కోరుతుంది?

కొత్తమనిషి—ఆమెకోరిక అసాధ్యమని తలుస్తానండి.

సోజ—అయినా యేమిటో చెప్పండి.

కొత్తమనిషి—చెప్పితే మీకు ఆగ్రహం రావడమేకాని, కార్యం ఉండదనుకుంటానండి.

సోజ—తనను ఊంచుకోమంటుందాయేమిటి! అది యెన్నడూ జరిగేపనికాదు.

కొత్తమనిషి—ఆముసల్మాన్ బాహ్మడి చూడ్డదృష్టం! మనవేం చేయగలవండి?

సోజ—యెంతబుద్ధిహీనురాలు! అసందర్భమైన యిలాటికోరిక కోరతగునా? మీరెలా మోనుకొచ్చారు యింత అసంభావితమైనమాట?

కొత్తమనిషి—వ్యవహార విషయములు మాట్లాడుతూన్నప్పుడు మంచైనా చెడ్డయినా ఉన్నమాటలు నాలుగూ అనుకోవడం విధాయకం కనండి. ఆమనిషితలకి తగనివెట్టి కోరిక పెట్టుకుంది అనేమాట అన్నంతిసే మనిషల్లా యెరగడాఅండి?

సోజ—నేను మన్మథుణ్ణనా నన్ను పరించింది?

కొత్తమనిషి—మిక్కిలి మంచివారని కాబోలు.

సోజ—సానిదానికి మంచితో పనిఉండదు. ఇది యేదో యెత్తయి ఉండాలి.

కొత్తమనిషి—బృహ్మటికి చదివింపబోనండి.

సోజ—వసంతసేనలాంటి మనిషివెట్టికి వీధ్వారకల్పనలో ఉండాలి గాని లోకంలో ఉండదు. యేదోపెద్ద. అందుకు సందేహం ఉండదు—సాధనాంతరం లేదా?

కొత్తమనిషి—తమరు ప్రశ్నలు ఆడుగుతారు. చిన్నమాట మనవిచేస్తే ఆగ్రహిస్తారు యేం సాధనం?

సోజ—శ్రీకృష్ణుడిఅనుగ్రహంవల్ల ఆగ్రహమనేవస్తువును చంపుకోవడముకు సదా ప్రయత్నం చేస్తున్నాను. స్థాలిప్యం కనపర్చారు. కృతజ్ఞుడను చెప్పవలసినది చెప్పండి.

కొత్తమనిషి—తమరు ఊంచుకోవడం మనస్కరించకపోతే తనను వివాహము కావచ్చునని కూడా ఆమనిషి అభిప్రాయము.

సోజ—మంచివారిని హేళనచెయ్యవలసినదని కూడా మీతల్లిగారిఉపదేశం కాబోలు?

కొత్తమనిషి—మీశ్రీకృష్ణునిమీద అనగా మీయెడల నాకు ఆసూయకాని భక్తికలదు.. తమరియెడల తృణీకారిభావము నాహృదయమందు యెన్నడూ పుట్టదు నమ్మండి. రాయభారి మోసుకువచ్చేమాటలకు రాయభారిని తప్పు పట్టడం ధర్మంకాదు. ఇవి జరిగేమాటలని నేను మనవిచెయ్యలేదు. ఉన్నమాట మనవిచేస్తే, వకీళ్ళు గనక వేశ్యపెట్టిన చిక్కు విప్పజాలకపోతారా అని మనవిచేశాను.

సోజ—వేశ్యలకు వకీళ్ళు సమయంతా అనా? (నవ్వి) నేనుమట్టుకు వోడిపోయినానని వొప్పుకుంటున్నాను. యెగతాళీలో దించకండి – వేశ్య డబ్బుల్లకపోదు. ద్రవ్యం కోరమనండి. ఆకునైనా యిస్తారు, నేనైనా యిస్తాను.

కొత్తమనిషి—అందాకా యెందుకండి? తమదాకా అక్కరలేదు. ఆబ్రాహ్మడికి ఉపకారార్థం నేనే యిస్తాను. ఆమనిషి ద్రవ్యానికి సాధ్యురాలుకాదని మనవిచేశాను; నమ్మరా?

సోజ—అన్నట్టూ, మీరు గిరీశంగారి శిష్యుల మండలిగదూ? మీరు యాంటినాచ్ కావాలి అయితే వేశ్యవల్ల యాభోగట్టా చూపత్తూ మీకు యేలా వొచ్చింది? యిదంతా యెగతాళీ? కుట్రా?

కొత్తమనిషి—నమ్మనిచాగితో యేమిచెప్పను? యిది కుట్రాకాదు; యెగతాళీ కాదు. నేను అక్షరాలా యాంటీనాచ్ నే. వివేకలేశం ఉన్నవారు యెవరు యాంటీనాచ్ కారండి? కాని విధికృతంచేత నాకు వేశ్యాసంసర్గం తెప్పించిందికాదు.

సోజ—యేమిటో ఆవిధికృతం?

కొత్తమనిషి—ఇది! (కొత్తమనిషి నెత్తిని ఉన్న పాగాతీసి జుత్తును జారవిడచి; చెనకకు తిరిగి తొడుగుకున్న కోటు విడచి, కప్పుకున్న శాలును వలెవాటుగా వేసుకొని సోజన్యారావుపంతులువేపు తిరిగి) నావూరూపేరూ అడిగితిరి. ఊరు విజయనగరం; పేరు మధురవాణి!

సోజ—(మొదట ఆశ్చర్యనిమగ్నుడై, యోచనచేసి కోపావేశముకలిగి నిలిచి) యేమి మోసము జరిగినది!

మధు—గురువుల ఉపదేశం గురువులే మరవకూడదు. చెడ్డలోకూడ మంచి ఉండవచ్చును. కాక మంచిచెడ్డలు యెంచేవా రెవరు?

సోజ—యేమి దగా?

మధు—నిర్మలమైన అంతఃకరణతో వస్తిని నిజం చెముడెకుగవలె. చగా అని తోచినది; యేమి చెయ్యగలను? వెళతాను.

సోజ—శీఘ్రంగా వెళ్ళవచ్చును.

[మధురవాణి పొగా కోటూ విడిచి గుమ్మమువరకు వెళ్ళును.]

సోజ—నిలు - నిలు - (మధురవాణి తిరిగి వచ్చి, కొంచెము యెడముగా యెదట నిలుచును.)

సోజ—పాగా కోటూ మరిచిపోయినావు.

మధు—ఆంతేనా? మనసేమరిచిపోయినాను; కోదవేవిటి? (తిరిగి రెండడుగులు వెళ్ళును)

సోజ—మాట!

మధు—(తిరిగిచూచి) యీమాటు యేం మరిచానండి?

సోజ—నువ్వు మరవలేదు, నేనే మరిచాను. లుబ్ధావధాన్లుగారి మాటేమిటి?

మధు—తమ మంచి లోకప్రసిద్ధమైనప్పటికీ, ఆయనయందు తమకు అట్టే అభిమానం భగవంతుడు పుట్టించలేదు.

సోజ—ఆయనను కాపాడడముకు న్యాయవైరనపని యేమి చెయ్యమన్నా చేస్తాను. ఆసేకసంవత్సరములాయ, వేశ్య అన్నది నాయింటికి రాలేదే? నేను వేశ్యతో యెన్నడూ మాట్లాడలేదే? యీనాటికి వ్రతభంగమైనదిగదా. అపారమైన విచారములో మునిగిఉన్నాను.

మధు—తమకు వ్రతాలుట్టి వ్రతభంగమేది?

సోజ—నిశారాత్రివేళ పడకటింటిలో వేశ్యను పెట్టుకుని మాట్లాడడం కన్న యింకా యేమి కావలెను?

మధు—తమరు నన్ను రప్పించలేదే? వేశ్యతో పార్టీలైతే, వకీళ్ళు కేసులుపట్టరా?

సోజ—పడతాం, పట్టం; యేమైనా నువ్వు పార్టీవైనా కావే?

మధు—కాను గాని మీపార్టీని కాపాడే మనిషిని నేను యెవతె నైతేనేమి - నన్ను చూడకూడదా? అది అలా ఉండగా వేశ్యలము దేవాలయములలో భగవంతుణ్ణి చూడడముకు పోవచ్చునుగదా సత్పురుషులైన తమవంటివారి దర్శనమునకు మాత్రం నిరోధమా?

సోజ—"మంచివారు, మంచివారు" అని పదుమారు అంటూ ఉంటే నాకు లజ్జగా ఉంది. ఆమాట మరి అనకు - చూడ రావచ్చునుగాన రాత్రివేళ పడకింట్లోనా!

మధు—వేశ్యనని వర్తమానంచేస్తే పగటివేళ చూతురో?

సోజ—నాశత్రువులు యెవళ్ళో నిన్ను నాదగ్గిరకు పంపారు. (నఖసిఖపర్యంతం నిజానించి) యెంతటివాళ్ళయినా ఉంటారు!

మధు—ఆలాగైతే తమ్మంచే తమకు శత్రువైఉండాలి. మీకార్యం నిర్వహించి డబ్బు ఒల్లనప్పుడు కుట్రా కూహకంలేదని నమ్మరురా?

008778

సోజ—అంత మంచిమనిషివి అయితే, పాపము ఆబ్రాహ్మడికి ఉపకారం నీవు చెయ్యరాదా? మధ్య నాగండకత్తెరేమి?

మధు—నేను మంచిడాననని నమ్మగలరా?

సోజ—ఆబ్రాహ్మణ్ణి కాపాడితే నమ్మనా?

మధు—అయితే, ఓకతుని తగువు మనవిచేస్తాను.

సోజ—అట్లైనేపు నువ్వు నాయెదుట గానీ నిలిచిఉంటే, నువ్వు యేతగువు తీసినా ఆతగువుకు వొప్పుదల అవుతానేమో అని భయపడుతూంది.

మధు—(ముఖము ప్రక్కకు తిప్పి) ఒక్కచిన్నచూదుకు కరువో?

సోజ—అంతటితో కార్యం నిర్వహిస్తానా?

మధు—యేంజెయనూ, మరి?

సోజ—నాప్రతిభంగం చెయ్యడవేఁవా నీపట్టుదల?

మధు—అడుగుమెట్టుకు దిగానని మెప్పులేదుగదా? యిష్టం లేనిపని యేల చేయించవలె? శలవు. (రెండు అడుగులు వెళ్ళును)

సోజ—ఆగు (మంచముమీద కూర్చుని దుప్పటి కప్పుకుని) కూచో.

మధు—కూచోను.

సోజ—వెయ్యిరూపాయలిస్తాను తీసుకుని బ్రాహ్మణ్ణి కాపాడు.

[మధురవాణి తిరిగి వెళ్ళబోవును]

సోజ—వెళ్ళకు - నీకు ముద్దా కావాలి? యేం వెట్టిమనిషివి! యేమి కావాలి?

మధు—నాకు తెలియదు.

సోజ—తప్పదూ?

మధు—తప్పదనుకుంటాను.

సోజ—అయితే విధిలేక వొప్పుకుంటున్నాను. చిత్రం! వెయ్యిరూపాయలకంటె ఒక ముద్దు రొక్కవిలవా?—సరే-నువ్వు చేసే సాయవేదో చెప్పు.

మధు—తెల్లబియ్యం, పాటిమానికా - లుబ్ధావధానులగారు వివాహవైనపిల్ల ఆడపిల్ల కాదు.

సోజ—(ఆశ్చర్యముతో) యేమిటో!

మధు—మరచితిని - అందుతో సంబంధించినవారికి యెవరికిన్నీ హానిరాకుండా కాపాడతానని శలవిస్తే నేకాని పేర్లు చెప్పజాలను.

సోజ—లేకుంటే చెప్పవా?

మధు—చెప్పను.

సోజ—లుబ్ధావధానులుగారివల్ల యెవరికిన్నీ బాధలేకుండా కాస్తాను. ఆయనకు కాక యితరులు యెవరైనా హానిచేసిఉంటే, నావశం కాదు.

మధు—చాలును. యిహ చెబుతాను. కరటకశాస్త్రులుగారు వారిశిష్యుడికి ఆడవేషం వేసి పెళ్ళిచేశారు

సోజ—కరటకశాస్త్రుల్లా గుంటూరు శాస్త్రుల్లు!

మధు—అవును. కొంచం చిరిగెడ్డం అంతే భేదం—

సోజ—ఔరా! ఆతగాడి దారుణం!

మధు—ఇతనివల్ల తప్పు లేదండి, అగ్నిహోత్రావధాన్లుగారి కూతురు ఆయన మేన కోడలు ఆపిల్లని లుబ్ధావధానులుగారికి యివ్వడానికి నిశ్చయమైన సంగతి తమకు విశదమే. ఆసమ్మతం తెప్పించుటకు కరటక శాస్త్రుల్లుగారు యీయెత్తు యెత్తారు. ఆయనకు మాత్రం హాని రానీకండి.

సోజ—ఔరా! యేమిచిత్రము! మేలుకున్నానా నిద్రబోతున్నానా?

మధు—నాఫీజు యిచ్చి నన్నీనిద్రపొండి.

సోజ—బీదవాణ్ణి యిన్నుకోలేనే?

మధు—నాకు లోకంలో ధనవంతా అనే అనుకున్నానే?

సోజ—నీవు సాగసరివి. ముద్దుచేదనికాదు. వ్రతభంగం గదా అని దిగులు.

(ముద్దుపెట్టుకొనబోవును)

మధు—ఆగండి.

సోజ—ఏమి?

మధు—నావ్రతమో?

సోజ—యేమిటది?

మధు—చెడనివారిని చెడగొట్టవద్దని మాతల్లి చెప్పింది.

సోజ—చెప్పితే?

మధు—అందుచేత ముద్దుపెట్టుకోనివ్వను.

సోజ—కృశోజ్జుడనైతిన్నాను!

మధు—ఆపుస్తకము నేను చూడవచ్చునాఅండి?

సోజ—చూడు.

(మధురవాణి పుస్తకము విప్పి చదువును)

మధు—భగవద్గీతలు. యిది మంచివారు చదివే పుస్తకమాఅండి?

సోజ—యిది చెడవారిని మంచివారినిగా చేసే పుస్తకం.

మధు—దానిలో యేముందండి?

సోజ—అది చదివినవారికల్లా విలక్షణమైన గొప్పస్నేహితుడొకడు దొరుకుతాడు.

మధు—యెవరండి ఆస్నేహితులు?

సోజ—శ్రీకృష్ణుడు.

మధు—శ్రీకృష్ణుడు సాధిదానితో కూడా స్నేహం కడతాడాఅండి?

సోజ—శ్రీకృష్ణుడు తన్ను నమ్మినవారితో అల్లా స్నేహం కడతాడు పరమాత్మకు జాతిభేదం లేదు.

మధు—శ్రీకృష్ణుడు ఆంటీనాచికాడాఅండి?

సోజ—యేమి పెంకెవు!

మధు—అయితే యీపుస్తకం చదువుతాను. చదివి మంచిదానను అవుతాను.

సోజ—కావలిస్తే ఆపుస్తకం తీసుకువెళ్ళు.

మధు—కృతార్థురాలను—శలవా?

సోజ—(కన్నుకుప్పవైపు చూచించి) నువ్వు మంచిదానివి. ఇటువంటి కాలు జారిన సత్పురుషుడిపిల్లవైఉంటావు. యీవృత్తి మానలేవా స్థితిలోపమా?

మధు—దైవానుగ్రహంవల్ల లోపంలేదు. నావృత్తియొక్క హైన్యత గుర్తెరుగుదును. సత్పురుషులపట్ల సంప్రాప్తమైనతరువాత దుర్వృత్తి లోనవుతుందిది?

సోజ—(భగవద్గీతాపుస్తకమువిూదనున్న శ్రీకృష్ణుని చిత్రపటమును చేలున జూపి) సత్పురుషడనేనామము సార్థకముగాగల యీసత్పురుషుణ్ణి నీకు యిచ్చాను. ఆయన స్నేహం బలమైనకొలదీ, మాబోట్లను తలచవు,

మధు—అప్పటప్పుడు తమదగ్గినము చేసుకోవచ్చునా?

సోజ—(తటపటాయించును.)

మధు—వృత్తినుగానినా మంచిది.

సోజ—అయితే రావచ్చును.

మధు—కృతార్థురాలను. (పుస్తకము వక్షస్థలమున చేతులు జోడించి) శలవు!

సోజ—మగోమాట! (మధురవాణి ప్రశ్నార్థకమున కనుబొమలెత్తి చూచును) నీకు గిరీశంగారి పరిచయం యెక్కడ?

మధు—క్షమించండి.

సోజ—చెప్పవా?

మధు—తాము చెప్పకతీరదని ఆజ్ఞాపిస్తే దాటగలనా? పాపము ఆయుసును బగుక నియ్యండి.

సోజ—అతడి బతుకుమాట ఆలోచించుతున్నావు. వాడు అన్యకుడైతే, పాపము ఆబుచ్చమ్మ బతుకు చెడుతుంది. అది ఆలోచించావుకావు.

మధు—(ఆలోచించి) అవును. ఆయన నాకు కొంతకాలం యింగిలీషు చదువుచెప్పే వారు. కొంతకాలం ఉంచుకున్నారు కూడాను.

సోజ—యెన్నాళ్ళకిందట?

మధు—మొన్న మొన్నటిదాకా.

సోజ—చిత్రం! ఒక్కనిమిషము ఆగు. (పైకివెళ్ళి గిరీశమును వెంబడిబెట్టుకొని వచ్చి) నెపోలియన్ ఆఫ్ యాంటీనాచ్ గారూ! యీమెను మీరు యెరుగుదురా?

గిరీ—కొంతకాలం కింద గిరీశం అనే ఫూలిష్ యంగ్‌మాన్ వొకడు ఉండేవాడు. మధురవాణి అనే ఆబ్యూటిఫుల్ నాచిడెవిల్ ఒకతెఉండేది వాడి దురదృష్టంవల

దానివలలోచిక్కి, మైమరచి అంధకారంలో పడిపోయినమాట సత్యం. ఉపదేశం కొంతకాలానికి జ్ఞప్తికితెచ్చుకొని ఆ అంధకారంలోంచి కొన్ని వులపాపములు చేరుకొని గతంకలగా భావించి మరిచి మంచిత్రోవ ఆగిరీశవే యీగిరీశం. ఆమధురవాణే యీమధురవాణి. స్వప్నానికి ఒక్క చెయ్ వాయిగా ఉన్న నన్ను నరకానికీ లాగడానికి తిరిగీ యిక్కడ నాపు ఆవిర్భవించింది! ఐటరన్డ్ ఆల్టుగెదర్ ఏన్యూలైఫ్—పాపంలో పశ్చాత్తాపపడి, రిఫార్మ్ అయినాను. నావంటి సిన్నర్స్‌ని సహాయంగ వాళ్ళని చెయ్యడం తమ బిరుదుగాని, బ్రతుకు చెరచడం న్యాయం కాదు. యువర్ మెర్సీ!

సోజ—యెన్నాళ్ళయింది చీకట్లోంచి వెలుతురులోకి వునికి?

గిరీ—(వూరకుండును.)

సోజ—(మధురవాణితో) నువు చెప్పగలవు.

గిరీ—యెన్నాళ్ళయితేనేమండీ? ట్రూరిపెంటెన్స్‌ట్వంటిఫోర్ అవర్స్ చా

సోజ—ఓరా? నీలాంటి ఆపాషభూతులవల్ల నీసురువుగారు యంతసులభం సడతారూ! ఆరు, నన్నుకూడా భ్రమింపజేస్తివే! నిన్ను మరి చేరనివ్వ మ్మను పూనాలో విడోసు హోమునకు పంపమనీ మీగురుప్రభు గారిచేగ యిస్తాను. ఆపె చమవునుని ప్రాజ్ఞురాలై తనయిష్టం వచ్చిన వారిని పెళ్ళి టుంది. లేకుంటే మానుతుందీ రిఫారమ్ అయితివనిగదా నీవు చెప్పితివి. కాలేజీలో ప్రవేశించి, పైపరీక్షలకు చదువుకో. నీప్రవర్తన బాగున్న ద్రవ్యసహాయం చేస్తాను. బుద్ధితెచ్చుకుని బ్రతుకు. మధురవాణిని డెవిల్. ఆమె నీఆయోగ్యత అయినా నొక్కి ఆశిగిలేనేగాని చెప్పిన పకసత్యకాలపుబ్రాహ్మడివి కాపాడడమే కాకుండా, సుశ్శార్డుడవైన పడకుండా బుచ్చమ్మను కాపాడింది. నాకు ఒక మహోపకారం కూడా గనుక, నాసంతోషమును తెలియచేయుటకు యిదిగో ఆస్మెంట్ (చేయును.) సెపోలియన్! తక్షణం యింట్లోనుంచి పైకి పో!

[గదిగుమ్మము దాటి]

గిరీ—డామిట్! అడ్డంగా తిరిగింది!

(తెర)